ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-9-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 217, పేజీలు : 10+6 వెల : 6.50

బెంగళూరులో వర్ష బీభత్సం
గుజరాత్ ఓటర్లకు రాహుల్ భారీ హామీలు
5లో

## బ్రిటన్ కొత్త ప్రధాని లిజ్‌ట్రస్

### 20వేల ఓట్ల ఆధిక్యతతో రిషి సునాక్‌పై గెలుపు



**లండన్, సెప్టెంబరు 5:** బ్రిటన్ కొత్త ప్రధాన మంత్రిగా ఇప్పటివరకూ విదేశాంగ మంత్రిగా పనిచేసిన లిజ్‌ట్రస్ ఎన్నికయ్యారు. భారత సంతతికి చెందిన రిషి సునాక్ లిజ్‌ట్రస్‌లకు మధ్య హోరాహోరీగా సాగిన ఈ పోరులో ఆమెకే ఎక్కువ అవకాశాలున్నాయంటూ సర్వే లన్నీ ఘంటాపథంగా చెపుతూ వచ్చాయి. సర్వేల అంచనాలను నిజంచేస్తూ మార్గరెట్ థాచర్, థెరిస్సామే తర్వాత బ్రిటన్ పగ్గాలు చేపట్టినమూడో మహిళాప్రధానిగా లిజ్‌ట్రస్ రికార్డుసాధించారు. కన్సర్వేటివ్‌పార్టీ నేతలను ఎన్నుకునేందుకు గడచిన ఆరు వారాలుగా సాగిన హోరాహోరీ ప్రచారంతోపాటు పార్టీలో అంతర్గతంగా పోలింగ్ జరగ్గా తాజాగా తుది ఫలితాలు వెల్లడించారు. ఈఎన్నికల్లో లిజ్ ట్రస్‌కు 81,326 ఓట్లు రాగా, రిషిసునాక్‌కు 60,339 ఓట్లు వచ్చాయి. దీనితో దాదాపు 21 వేల ఓట్ల తేడాతో సునాక్‌పై లిజ్‌పైచేయి సాధించారు. బ్రిటన్‌ప్రధానిగా ఎన్నికైన సందర్భంగా లిజ్‌ట్రస్ తన ఆనందాన్ని వ్యక్తం చేసారు. తనకు ఓటువేసిన అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తానుప్రజల ప్రధానిగా ఉంటానని ప్రకటించారు. ≫2

### హైదరాబాద్-తిరుపతి మధ్య

## నేటినుంచి వీక్లీ ఎక్స్‌ప్రెస్

### పలు రైళ్లకు అదనపు బోగీలు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్-తిరుపతిల మధ్య నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 06, 13, 20, 27 తేదీల్లో ప్రతి మంగళవారాల్లో సాయంత్రం 6-15 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి, బుధవారం ఉదయం 8:45 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. ఈ రైలు మార్గ మధ్యంలో వికారాబాద్, తాండూరు, సూలేహళ్ళి, రాయచూరు, మంత్రాలయం, గుంతకల్లు, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రేణిగుంట, రైల్వే స్టేషన్లలో నిలుస్తోంది.

**పలు రైళ్లకు అదనపు బోగీలు..**
ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే పలు రైలు సర్వీసులకు ఈనెల ఆఖరు వరకు అదనపు బోగీలను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్-దర్భాంగ-సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 17007/08 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 27 వరకు అదనంగా మరో రెండు స్లీపర్ క్లాస్ బోగీలను ఏర్పాటు చేశారు. ≫2

## కరోనా సమాచారం

| ప్రపంచంలో |
|---|
| మొత్తం బాధితులు 61.05 కోట్లు |
| మరణాలు-65.04 లక్షలు |
| దేశంలో |
| తాజా కేసులు - 5903 |
| మరణాలు - 9 |
| తెలంగాణలో |
| తాజా కేసులు- 129 |
| మృతులు -0 |

## చదువే ఆస్తి.. గురువే రూపశిల్పి



చక్రాలబండిలో వేదికపైకి వచ్చిన ఉపాధ్యాయుని అవార్డును అందిస్తున్న సిఎం జగన్

- విద్యకు రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యం
- ఇప్పటిదాకా రూ. 53 వేల కోట్ల వ్యయం
- గురువులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా..
- సంస్కరణలవల్ల టీచర్లకు ఇబ్బంది లేదు
- 176 మందికి ఉత్తమ ఉపాధ్యాయ, అధ్యాపక అవార్డులు ప్రదానం
- విజయవాడలో ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్న సిఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యారంగంలో ప్రభుత్వం తీసుకునివస్తోన్న సంస్కరణలు ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టేవికావని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. సామాజికంగా విలువ, గౌరవం పెంచే దిశలో విద్యావిధానంలో మార్పులున్నాయన్నారు. ఉపాధ్యాయులను తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో ఇతర భోధనేతర విధులకు వినియోగించదని తెలిపారు. ఉపాధ్యాయుల పెన్షన్ అంశంతో సహా అన్ని సమస్యలు పరిష్కరించే విషయంలో చేసిన వాగ్దానానికి తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఎస్జీటీ ఉపాధ్యాయులను స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులనుంచే మండల విద్యాశాఖాధికారులను పదోన్నతులపై నియమిస్తున్నామన్నారు. నాడు,నేడు ద్వారా పాఠశాలలను అత్యుత్తమంగా, ఆధునీకంగా తీర్చిదిద్దామన్నారు. రాష్ట్రంలో విద్యకోసమే ఇప్పటికి వరకు రూ.53వేల కోట్లు వ్యయం చేసామన్నారు. పేదల పిల్లలు మాత్రమే కాకుండా టీచర్ల పిల్లలను కుడా అదే ప్రభుత్వ పాఠశాలల్లో చదివించే పరిస్థితి రావాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. విజయవాడ ఎ కన్వెన్షన్ సెంటర్‌లో భారత మాజీ రాష్ట్రపతి, దివంగత సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ (గురుపూజోత్సవం) దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వేదికపై ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులను అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసారు. ఉపాధ్యాయులందరి సభావేదిక నుంచి గురుపూజోత్సవ శుభాకాంక్షలుతెలిపారు. ఈ వేదికపై ≫2



## విశ్వాస పరీక్షలో నెగ్గిన సోరెన్

### కూటమి సర్కార్‌కు 48 మంది ఎమ్మెల్యేల ఓటు

**రాంచీ, సెప్టెంబరు 5:** జార్ఖండ్ అసెంబ్లీలో సోమవారం జరిగిన విశ్వాస పరీక్షలో సిఎం హేమంత్ సోరెన్ నెగ్గారు. సోరెన్ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా 48మంది ఎమ్మెల్యేలు ఓటేశారు. విశ్వాస పరీక్షపై చర్చ సందర్భంగా బిజెపిపై నిప్పులు చెరిగారు సోరెన్. మైనింగ్ స్కాంలో అనర్హత వేటు వెంటాడుతున్న వేళ అసెంబ్లీలో బల పరీక్షకు సిద్ధమయ్యారు హేమంత్ సోరెన్. అయితే సిఎం ప్రసంగాన్ని అడ్డుకునేందుకు బిజెపి ఎమ్మెల్యేలు ప్రయత్నించడంతో గందరగోళం చెలరేగింది. జార్ఖండ్ అసెంబ్లీలో మొత్తం ఎమ్మెల్యేల సంఖ్య 81. మెజారిటీ కావాలంటే 42 ≫2



ఘటనా స్థలంలో పరిశీలన జరుపుతున్న పోలీసులు

## ఫైనాన్స్ వ్యాపారిపై పేలిన తూటా

### తృటిలో తప్పించుకున్న వైనం

### రావులపాలెంలో టెన్షన్.. టెన్షన్

### కిడ్నాప్ యత్నం వికటించి కాల్పులు జరిపారా?

**రావులపాలెం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రావులపాలెంలో ఆదివారం అర్ధరాత్రి ఇద్దరు గుర్తు తెలియని దుండగులు ఒక ఫైనాన్స్ వ్యాపారిపై కాల్పులకు తెగబడటం కలకలం రేపింది. అయితే ఈదాడిలో తృటిలో వ్యాపారి తప్పించుకోగా దుండగులు పరారయ్యారు. ఆవివరాల్లోకి వెళితే.. రావులపాలెం మండలం రావులపాడు గ్రామ పరిధిలోని రవాణా శాఖ కార్యాలయంపై అంతస్థులో ఉన్న ఇటీవల మరణించిన ఫైనాన్స్ వ్యాపారి గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి (కాటా బాస్) ఇంటి వద్దకు ఆదివారం రాత్రి 10.30 గంటల సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చారు. చీకట్లో దాక్కున్న వారిని చూసిన సత్యనారాయణ రెడ్డి చిన్న కుమారుడు ఆదిత్యరెడ్డి ఎవరు ≫2

## గ్రీన్ ఎనర్జీలో రాష్ట్రం ఆదర్శం

### రూ. 81 వేల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపిబి ఆమోదం

### రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రం మారుతోంది: సిఎం జగన్



**విజయవాడ,సెప్టెంబరు5, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటవుతున్న గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ ఆర్ధిక ముఖచిత్రాన్ని మార్చబోతున్నాయని సిఎం జగన్ స్పష్టం చేసారు. తద్వారా దేశానికే గ్రీన్ ఎనర్జీలో రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆయన వ్యక్తిగత కార్యాలయంలో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపిబి) సమావేశం జరిగింది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఆహ్వానం,పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి సహకారం, రాష్ట్రాభివృద్ధి ఆదాయ వనరులను సమకూర్చడం వంటి అంశాలు ఈ సమావేశంలో కీలకంగా చర్చకు వచ్చాయి. గ్రీన్ ఎనర్జీరంగంలో ఆరు ప్రాజెక్ట్‌ల కోసం రూ.81వేల కోట్లు పెట్టుబడులకు ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. ఆస్త్రా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ 4వేల మందికి ఉద్యోగాలు కల్పించే దిశలో ముందుకు వచ్చింది. 2029నాటికి పూర్తయ్యే ఈ ప్రాజెక్ట్‌కు రూ.8.200కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ ప్రతిపాదనతో పాటుగా సోమశిల,ఎర్రవరం వద్ద పంప్డ్ హైడ్రోస్టోరేజీ పవర్ ప్లాంట్లుకు, అవుకు, సింగనమల వద్ద రెండు పంప్డ్‌స్టోరేజీ ప్లాంట్లుకు ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ వల్ల రైతులకు, రాష్ట్రానికి పెద్ద మేలు జరుగుతోందని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. ఆర్థిక వ్యవస్థకు గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ద్వారా గట్టి ఊతంలభిస్తోందన్నారు. అంతేకాకుండా భారీ సంఖ్యలో రైతులకు ఉద్యోగాలు,రైతులకు మేలు జరుగు తుందన్నారు. రాష్ట్రంలో సుమారు 30,000 మెగావాట్లకు పైగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి అపార అవకాశాలున్నాయని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఇందుకోసం సుమారు 90వేల ఎకరాలు అవసరం అవుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్దిచెందిన కంపెనీల తయారీ కేంద్రంగా రాష్ట్రం మారాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో భారీ స్థాయిలో పెట్టుబడులను ఆహ్వానిస్తోంది. ఇందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి కంపెనీల నుంచి మంచి స్పందన లభిస్తోంది. వైఎస్సార్ కడప జిల్లా కొపర్తిలో కాసిస్ ఇ-మొబిలిటీ ప్రైవేటు లిమిటెడ్ రూ.386.23 కోట్లు పెట్టుబడులను పెడుతుంది. ఇందులో ఎలక్ట్రికల్ బస్సుల తయారీ కోసం రూ.286.23 కోట్లు, ఛార్జింగ్ మౌలిక సదుపాయాల కోసం రూ.100కోట్లు పెట్టుబడి పెడతారు. తొలి విడుతలో 1000 ఎలక్ట్రికల్ బస్సులు తయారు చేస్తారు. 1200 మందికి ఇక్కడ ప్రత్యక్ష ఉద్యోగవకాశాలు కల్పిస్తారు. కాకినాడలో ఎస్ఇజెడ్‌ను లైఫీజ్ ఫార్మా ఏర్పాటుచేస్తోంది. మొత్తం రూ.1900కోట్లు పెట్టుబడిని పెడతారు. ఈ ప్రాజెక్ట్ వలన రెండువేల మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు కల్పిస్తారు. 2024 ఏప్రిల్ నాటికి ఈ కంపెనీ అందుబాటులో రావాలన్నది లక్ష్యం. నెల్లూరు జిల్లా రామాయపట్నంలో 5,147 ఎకరాల్లో మెటలార్జికల్ గ్రేడ్ సిలికాన్,పాలీ సిలికాన్. ఫ్లోట్,రోల్డ్ గ్లాసెస్ తదితర తయారీ కోసం పరిశ్రమతో ఏర్పాటు చేస్తోంది. దీంతోపాటు సోలార్ విద్యుత్తు ప్రాజెక్ట్‌రు ఏర్పాటు చేయడానికి ఇండో సోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. మూడు విడుతల్లో 43,143 కోట్లు పెట్టుబడి పెడుతుంది. 11,500కి ప్రత్యక్షంగా , 11వేలమంది పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. కృష్ణాజిల్లా మల్లవెల్లి ఫుడ్‌పార్క్‌లో రూ.150కోట్లతో అనిసా ఫుడ్స్ ప్రయివేట్ లిమిటెడ్ పెట్టనున్న రొయ్యల ప్రాసెసింగ్ పరిశ్రమకు ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. 2500లమందికి దీని వలన ప్రత్యక్ష ఉద్యోగాలు లభిస్తాయి. ప్రాజెక్ట్2023 నాటికి పూర్తవుతుంది. ఇందుకోసం 11.64 ఎకరాలు కేటాయించారు. గ్రీన్‌ఎనర్జీ ప్రాజెక్ట్‌కు భూములను లీజుకు ఇచ్చే రైతులకు ప్రతి ఎకరాకు కనీసం రూ.30 వేలు లీజు లభిస్తోంద ≫2

## టీచర్లకు ఇచ్చిన హామీలు అన్నీ నెరవేరుస్తాం

### విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



**విజయవాడ.సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో తీసుకుని వస్తున్న సమగ్రమార్పులకు ఉపాధ్యాయులు అండగా ఉండాలని ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. వారి సహకారం ప్రభుత్వానికి అవసరమన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. స్ఫూర్తి దాయకమైన వ్యక్తిత్వం మూర్తిభవించిన మహానేతలు చరిత్రగతుల్లో చిరస్మరణీయులుగా నిలిచి ఉంటారని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రగతి, ఖ్యాతీ విశిష్టతలను సుస్థిరం కావడానికి బాటలు వేసిన నేతల్లో మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ మన తెలుగు జాతిరత్నమన్నారు. దేశం, రాష్ట్ర శాస్త్ర సాంకేతిక, వైజ్ఞానిక రంగాల్లో పురోభివృద్ధి చెందడాని పునాదులుగా నిలుస్తున్న ఉపాధ్యాయుల దినోత్సవం ఆయన జయంతి రోజున జరగడం అందరికి గర్వకారణమైన విషయమన్నారు. విజయవాడలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన గురుపూజొత్సవంలో బొత్సా మాట్లాడుతూ పేద ప్రజలకు చదువే నిజమైన ఆస్తి,సంపద అని ఏపీ సీఎం జగన్ నమ్మి విద్యా విధానంలో మార్పులు తీసుకుని వచ్చారన్నారు. తెలిపారు. ప్రతి పౌరుడు దేశభక్తి పెంచుకోవాలన్నారు. ప్రజాస్వామ్యం ప్రకారం వ్యవస్థలు నడుచుకోవాలన్నారు. రాజ్యాంగం, చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. సామాజిక ఆర్ధిక భరోసాను రాజ్యాంగం కల్పించింది. ప్రజల కనీస అవసరాలు తీర్చాలన్న సీఎం జగన్‌దన్నారు.. పేదరికం నిర్మూలన లక్ష్యంలో అత్యంత కీలకమైన చర్యగా అక్షరాస్యత నిలుస్తోందన్నారు.

ప్రతి పేద విద్యార్ధి ఉన్నత విద్యను అది కుడా జాతీయ. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో చదువుకునే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మనో వికాసానికి చిన్నప్పటినుంచి విద్యార్ధులకు సమగ్ర విద్యావిధానాన్ని అమలు చేసినప్పుడే సాధ్యమగుతుందని తెలిపారు. ప్రభుత్వం పూర్వప్రాథమిక విద య,ప్రాథమిక విదా ్యస్థాయి నుంచే విద్యతో పాటు సామాజిక అవగాహన కలిగించే దిశలో పాఠ్యప్రణాళికను రూపొందించి విద్యను అందిస్తుందని స్పష్టం చేసారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా విధానం అమలు చేస్తున్నామన్నారు. విద్యావ్యవస్థలో అత్యంత కీలకమైన భాగస్వామ్యం ఉపాధ్యాయునిదన్నారు. గురువులేనిదే ఏ జీవన జ్యోతి వెలుగుదన్నారు. విజ్ఞానం వికసించాలంటే ఉపాధ్యా యుని అవసరం ఎంతో ఉందన్నారు. ఒక పరిపూర్ణమైన వ్యవస్థీకృత సమాజ నిర్మాణానికి బాటలు వేసేది ఉపాధ్యాయులన్నారు.



సోమవారం తాడేపల్లిగూడెం సభలో ప్రసంగిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

## ఆలయ భూముల పరిరక్షణకు దేవాదాయ చట్టంలో మార్పులు

### దేవుడి సంపదకు కాపలాదారుడిని : డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,సెప్టెంబరు 5,ప్రభాతవార్త:** ఆలయ భూముల పరిరక్షణకు దేవాదాయ చట్టంలో మార్పులు తీసుకువస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, దేవాదాయ, ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. తాడేపల్లి గూడెం బి.వి.ఆర్. కళాకేంద్రంలో ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ జి.ఆర్.రెడ్డికి వైద్య సేవారత్న పురస్కార ప్రదానోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొట్టు మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. రాష్ట్రంలో దేవుడి ఆస్తులకు తాను కాపలాదారుడినని ప్రకటించారు. ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని చెప్పారు. లక్షలాదిఎకరాల దేవాదాయ భూములు న్యాయపరమైన వివాదాల్లో ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ఆలయ భూములను పరిరక్షించాలంటే ప్రస్తుతం ఉన్న దేవాదాయ చట్టంలో కొన్ని మార్పులు చేయవలసిన అవసరం ఉందని గుర్తించామన్నారు.

ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. దీనికి అనుగుణంగా రాష్ట్రంలో ఉన్న దేవాలయాల భూములు అన్నింటినీ పరిరక్షించి, వాటి ఆదాయాన్ని పెంచేందుకు వీలుగా ప్రస్తుతమున్న దేవాదాయచట్టంలో మార్పులు, చేర్పులు చేయడానికి నిర్ణయించామన్నారు. దీనికి అనుగుణంగా చట్టం లోని కొన్ని సెక్షన్లు మార్చబోతున్నామని దేవాదాయ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలియజేశారు. దీనికి సంబంధించి క్యాబినెట్ కు తీసుకువస్తామన్నారు. రాష్ట్రంలో గత పన్నెండేళ్లుగా ధార్మిక పరిషత్‌కు పాలకవర్గం వేయలేదని, ≫2

06-09Pg2exHMNWJQE:Layout 1 9/6/22 12:29 AM Page 1





ప్రత్యర్థుల దాడిలో తీవ్రంగా గాయపడిన చెన్నుపాటి గాంధీని పరామర్శిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు

# రాష్ట్రం ఆదర్శం

≫ న్నారు. వర్షాభావ ప్రాంతాల్లో రైతుకు ఆదాయం రావడం వలన కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయులు కుదుర్చుకున్న మిగతా ప్రాజెక్టులు కుడా వీలైనంత త్వరగా సాకారమయ్యే చూడాలన్నారు. సుబాబుల్, జామాయిల్ లాంటి సాగు చేస్తున్న రైతులకు గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్ వలన మంచి లాభం పొందవచ్చున న్నారు. సోలార్ ప్రాజెక్టులాంటి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుకు భూములను లీజు ఇవ్వడం వలన ఏడాదికి కనీసం ఎకరాకు తాను ముందుచెప్పినట్లు ఎకరానికి రూ.30వేలు నికరాదాయం లభిస్తోందన్నారు. కొప్పర్తిలో 6వేల ఎకరాల్లో శీఘ్రగతిన పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎలక్ట్రానిక్ తయారీ పరిశ్రమలు విరివిగా వస్తున్నాయన్నారు. ఈ పరిశ్రమలకు అవసరమైన సామగ్రిని, అలాగే ఉత్పత్తులను సులభంగా తరలించేందుకు వీలుగా కొపర్తిలో రైల్వేలైను ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. దీంతో పాటుగా ప్రతినోడ్‌ను రైల్వేలైన్లుతో అనుసంధానం చేయాలన్నారు. దీని వలన పరిశ్రమలకు మంచి జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టులన్ని యుద్ధ ప్రాతిపదికన జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామికరణ దిశలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలన్ని కార్యచరణలోకి రావాల్సి వుందన్నారు. కొత్త,కొత్త పరిశ్రమలకు అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంపై ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో వారికి మన పరంగా అందించే సహకారాన్ని అందించే అధికారులు కార్యచరణ సిద్ధం చేయాలన్నారు.

పరిశ్రమలకు మనం భారీగారాయితీలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, గనులు, ఇంధన శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, ఆర్థికశాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్, పురపాలకశాఖా మంత్రి ఆదిమూలపు సురేష్,, ఉపాధి శిక్షణా శాఖా మంత్రి గుమ్మనూరు జయరామ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# వీక్లీ ఎక్స్‌ప్రెస్

≫ సికింద్రాబాద్-హిసర్-సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే 22737/38 బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు అక్టోబర్ 02 వరకు అదనంగా మరో స్లీపర్ క్లాస్ బోగీని ఏర్పాటు చేశారు.

హైదరాబాద్-హడప్సర్(పూణే)-హైదరాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 17014/13 త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 30 వరకు అదనంగా మరో స్లీపర్ క్లాస్ బోగిని ఏర్పాటు చేశారు. విజయవాడ-విశాఖపట్నం-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 12718/17 రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌కు ఈన ఎల 30 వరకు అదనంగా మరో ఎసి చైర్‌కార్ బోగీని, తిరుపతి-విశాఖపట్నం-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 22708/07 త్రై వీక్లీ డబుల్ డెక్కర్‌ఎక్స్‌ప్రెస్ రైలుకు అక్టోబర్ 1 వరకు అదనంగా మరో ఎసి డబుల్ డెక్కర్ చైర్‌కార్ బోగీని ఏర్పాటు చేస్తామన్నారు.

# రూపశిల్పి

≫ నుంచి రాష్ట్రంలోని 176 మంది ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు సిఎం జగన్ అవార్డులను అందజేసారు. వారందరితో ఆత్మీయంగా మాట్లాడారు. పాఠశాలవిద్యనుంచి 58 మంది ఉపాధ్యాయులు, ఇంటర్ విద్యనుంచి19 మంది అధ్యాపకులు, ఉన్నత విద్యనుంచి 60మంది అధ్యాపకులు, భాషా సాంస్కృతిక శాఖ నుంచి ఐదుగురు, కేజీబీవీల నుంచి ముగ్గురు. జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలనుంచి ఐదుగురు అవార్డులను సిఎం జగన్ చేతుల మీదుగా స్వీకరించారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయరాళ్లతో ఆయన పలు అంశాలపై చర్చించారు. చక్రాల బండిలో వేదికపైకి వచ్చిన ఉపాధ్యాయులకి సిఎం జగన్ వినమ్రతతో ఒంగి నమస్కరించి, అవార్డును స్వయంగా అందజేసారు. అవార్డులు తీసుకునేసందర్భంలో ఒక ఉపాధ్యాయురాలి విజ్ఞప్తి మేరకు ఆమె భర్తను నవ్వుతూ వేదికపైకి ఆహ్వానించారు. భర్తతో కలిపి ఆమెకు అవార్డును అందించారు. అవార్డు అందుకుంటున్న ఒక టీచరు కళ్లజోడు కిందపడిపోతే సీఎం జగనే స్వయంగా కిందకుఒంగి తీసి ఉపాధ్యాయునికి అందజేసారు. మంచి శిల్పిచేతిలో పడితే రాయి కుడా శిల్పంలా మారుతుందన్నారు. అద్భుత శిల్పాలను చెక్కే శిల్పులు మన ఉపాధ్యాయులన్నారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ విద్యార్థులకు పాఠ్యంశాలతో పాటు వివేకాన్ని కుడా పెంచుతారన్నారు. విద్యార్థులందరికి భవిష్యత్తులో సుస్థిర జీవితంకోసం బాటలను ఉపాధ్యాయులు వేస్తారన్నారు. మన విద్యారంగాన్ని గమనించినప్పుడు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కుడా మనకు మనం విద్యారంగంలోను, దేశాన్ని, రాష్ట్రాన్ని అభ్యుదమ పథంలోకి నడిపించే మౌలిక మార్పులు తీసుకుని రాలేక పోయామన్నరు. ప్రపంచంతో పోటీపడలేని పరిస్థితి ఉందన్నారు. విద్యార్థులు తమపై బలవంతంగా రుద్దిన చదువును మరో గత్యంతరం లేక చదువుకుంటున్న దుస్థితి ఉందన్నారు.

ఈ పరిస్థితులను తమ ప్రభుత్వం పూర్తిగా మార్చేసిందన్నారు. ప్రతి పేదకుటుంబానికి చెందిన విద్యార్థి అత్యాధునీక విద్యావిధానంలో చదువుకునే అవకాశం తమ ప్రభుత్వం కల్పించిందన్నారు. పూర్వ ప్రాథమిక విద్యాదశ నుంచే విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంతో నాణ్యమైన విద్యను అందిస్తోందన్నారు. గత మూడేళ్ళ తమ పరిపాలనా కాలంలో ప్రభుత్వం విద్యారంగ పురోగతిపై అత్యధికంగా సమీక్షలు నిర్వహించిందన్నారు. ఉపాధ్యాయులను ఇబ్బందిపెట్టే ఏ నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకోలేదన్నారు. ఉపాధ్యాయుల చేతిలో శిల్పులుగామారే పిల్లల భవిష్యత్తును మరింత మెరుగ్గా ఉంచేందుకు విధానంలో తీసుకుని వస్తున్న మార్పులు, అట్టడుగనఉన్న పేద సామాజిక వర్గాల చరిత్రను పూర్తిగా మార్చేవన్నారు. పేద విద్యార్థులకు మరింత అర్థవంతమైన భవిష్యత్తు తరాలకు అవసరమైన చదువుల కోసం అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. మంచి చదువులకు పేదరికం అడ్డు కాకూడదన్నారు. విద్య అందరికి అందుబాటులో ఉండాలని చేస్తున్నమార్పులివన్నారు. గతప్రభుత్వం బడులను, ఉపాధ్యాయ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. ఆ ప్రభుత్వం చేసిన మార్పులు ఉపాధ్యాయులకు. పేద విద్యార్థు లకు ఇబ్బందిగా పరిణమించాయన్నారు. వాటిని తాము నిలిపివేసామన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు మంచిచేసే దిశలో విద్యారంగాన్ని తీర్చిదిద్దుతూ అడుగులు వేస్తున్నామన్నారు. ప్రభుత్వ బడికి ఆ గుర్తింపు, వైభవం రావాలన్న తపనతో మార్పులు చేస్తున్నామన్నారు. విద్యార్థుల హాజరు శాతం, అక్షరాశ్యత పెంచడం, నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్పోరేట్ స్కూల్ కంటే ప్రభుత్వ బడి బాగుండాలని మార్పులు తీసుకుని వస్తున్నామన్నారు. ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత గౌరవం, శ్రద్ధ, బాధ్యత ఉన్నాయన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే దిశలో చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ విధానాలను ఓర్వలేని విపక్షాలు, వారి అనుకూల మాధ్యమాలు ఉపాధ్యాయులను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఉపాధ్యా యులు అడక్క పోయినా వారిపదవి విరమణ వయ స్సును 62 ఏళ్లకు పెంచామన్నారు. ఉపాధ్యాయు లకు శిఖరం వంటి మహానీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు. తనకు విద్యనేర్పిన గురువులకు జీవిత కాలం రుణపడిఉంటానన్నారు. ఉపాధ్యాయులతో పాఠ్యంశాల వారిగా పిల్లలకు బోధన అందించబోతున్నామన్నారు. పూర్వ ప్రాథమిక, ప్రాథమిక పాఠశాలల స్థాయి నుంచే విద్యార్థులో పరిపూర్ణ అక్షర జ్ఞానాన్ని పెంపొందిం చాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశించారు. క్షేత్రస్థాయి నుంచే విద్యాపునాదులు పటి ష్ఠంగా ఉంటేనే పరిపూర్ణ విద్యార్థిని తీర్చి దిద్దుతామన్నారు. ఫౌండేషన్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మనో వికాసానికి చిన్నప్పటినుంచి విద్యార్థులకు సమగ్ర విద్యావిధానాన్ని అమలు చేసినప్పుడే సాధ్యమగుతుందని తెలిపారు. గురువులేనిదే ఏ జీవన జ్యోతి వెలుగదన్నారు. విజ్ఞానం వికసించాలంటే ఉపాధ్యాయుని అవసరం ఎంతో ఉందన్నారు. చదువే తరగని ఆస్తి, గురువే రూపశిల్పి, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న గురువులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని సీఎం వ్యాఖ్యానించారు. విద్యామంత్రి బొత్స సత్య నారాయణ, గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఘటనా ప్రదేశాన్ని పోలీసు జాగిలంతో పరిశీలిస్తున్న దృశ్యం

# పేలిన తూటా

≫ మీరంటూ కేకలు వెయ్యడంతో అతనిపై దాడి చేశారు. వారి మధ్య తీవ్ర పెనుగులాట జరిగింది. ఈ క్రమంలో దుండగుల్లో ఒకరు తుపాకి తీసి కాల్చేందుకు ప్రయత్నించగా, ఆదిత్యరెడ్డి అతని చేతిని పట్టుకోవడంతో తుపాకీ ఒక రౌండ్ గాలిలోకి పేలింది. ఈ పెనుగులాటలో తుపాకిలో బుల్లెట్లు ఉండే మేగజైన్ కింద పడి పోగా, ఇద్దరు దుండగులకు, ఆదిత్యరెడ్డికి గాయాలయ్యాయి. ఆదిత్యరెడ్డి పెద్దగా కేకలువెయ్యడంతో సమీపంలోఉన్న కొందరు అటుగా రావడం చూసి దుండగులు పరారయ్యారు. ఆ సమయంలో దుండగులు తమ వెంట తెచ్చుకున్న బ్యాగ్, బుల్లెట్లుఉన్న మ్యాగజిన్ అక్కడ వదిలేశారు. సమాచారం అందుకున్న ఇంచార్జి సిఐ డి.ప్రశాంత్‌కుమార్, ఎస్సై చంటి, ఆత్రేయపురం, కొత్తపేట ఎస్సైలు సుధాకర్, మణికుమార్ పోలీసు బలగాలతో అక్కడికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. దుండగులు వదిలి వెళ్లిన బ్యాగ్‌లో ఒక జామరు, మూడునాటుబాంబులు ఉన్నట్లు అనుమానిస్తూ బాంబు స్క్వాడ్‌కి సమాచారం అందించారు. రాత్రంతా ఘటనా స్థలంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**బాంబులు నిర్వీర్యం.. కీలక ఆధారాలు లభ్యం..**

సోమవారంఉదయం దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు కీలక ఆధారాలు లభించాయి. ఘటన జరిగిన రావులపాడు రవాణాశాఖ కార్యాలయం సమీపంలోని ఆదిత్య రెడ్డి ఇంటి వద్ద అమలాపురం నుంచి వచ్చిన క్లూస్ టీం, కాకినాడ నుంచి వచ్చిన డాగ్ స్క్వాడ్ సభ్యులు ఆధారాలు కోసం అన్వేషించారు. ఇంచార్జి సిఐ ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో ఆయా బృందాలు దర్యాప్తు చేపట్టాయి. దుండగులు వదిలి వెళ్లిన బ్యాగ్‌లో మూడు సిరంజీలు, రెండు మత్తు ఇంజెక్షన్ బాటిళ్లు, ఒక నైట్రిక్ యాసిడ్ బాటిల్, ఐదు బుల్లెట్లు లోడ్ చేసి ఉన్న తుపాకీ మ్యాగజిన్, లోడ్ చెయ్యకుండా ఉంచిన 6 బుల్లెట్లు, రెండు ప్లాస్టర్లు, మూడు నాటు బాంబులు స్వాధీనం చేసుకున్నారు. దీనిని బట్టి దుండగులు కిడ్నాప్ చేసేందుకే వచ్చినట్లు భావిస్తున్నారు. దుండగులు వదిలిన చెప్పులు వాసన చూపించి పోలీసు డాగ్స్ విరాట్, లైకాలతో దర్యాప్తు చేపట్టగా భవనం వెనుక వైపుకు, సమీపంలోని బ్రాందీ షాపు వద్దకువెళ్లి ఆగింది.

ఈ కేసు దర్యాప్తు చేస్తున్న ఇంచార్జి సిఐ డి.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పలు కీలక ఆధారాలు లభించాయన్నారు. దర్యాప్తు కొనసాగుతోందని, త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి (కాటా బాస్) గతంలో చేసిన స్థల కోనుగోలులో అంబాజీపేట మండలం కె.పెదపూడికి చెందిన వ్యక్తులతో సత్యనారాయణ రెడ్డి కుమారులు వెంకట కృష్ణారెడ్డి, ఆదిత్య రెడ్డిల మధ్యఉన్న వివాదం, అలాగే ఈ ఏడాది జనవరిలో మారేడు మిల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంతో ఆదిత్య రెడ్డితో కొందరు ఘర్షణ పడిన ఉదంతాలను దృష్టిలో ఉంచుకుని ఆకోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఆదిత్యారెడ్డి అతని కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్న అనుమానాలతో పాటుగా మరేమైనా ఇతర కారణాలు ఉన్నాయా అన్న దానిపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం.

**కోనసీమలో గన్ కల్చర్ కలకలం..**

గతంలో ఎన్నడూ లేని విధంగా ఫ్యాక్షన్ సంస్కృతిని గుర్తు తెచ్చే విధంగా రావులపాలెంలో ఫైనాన్స్ వ్యాపారి గుడిమెట్ల ఆదిత్య రెడ్డిపై తుపాకీతో దుండగులు కాల్పులు జరిపిన ఘటనతో జిల్లా మొత్తం ఉలిక్కి పడింది. అదృష్టవశాత్తు వ్యాపారి తప్పించుకోగా కాల్పులు జరపాల్సినంత కారణం ఏమై ఉంటుందన్న చర్చ సాగుతోంది. గన్ కల్చర్ ప్రారంభం కావడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:05/09/22

DAY - SINGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 838465
2nd Prize Rs.7000/- 55616
3rd Prize Rs.3500/-
04610 08051 12060 16633 18168
18189 41560 47638 65343 85032
4th Prize Rs.200/-
0655 0831 2103 3093 3211 3538 3911
6218 8508 9315
5th Prize Rs.100/-
0523 0689 1698 3784 5682 6124 6310
6738 7199 8879
6th Prize Rs.50/-
0077 1460 3473 5377 6275 7809 8921
0096 1665 3729 5459 6433 7815 9003
0169 1804 3796 5557 6541 7836 9184
0183 2037 3839 5587 6692 7859 9214
0313 2530 3871 5702 6727 7894 9256
0354 2699 4056 5764 6861 7896 9260
0398 2888 4498 5796 6881 7897 9266
0402 3172 4544 5814 7024 8043 9288
0733 3187 4597 5827 7338 8137 9729
0868 3229 4615 5937 7392 8262 9893
0961 3265 4849 5959 7440 8271
1094 3304 4966 6039 7456 8318
1353 3306 5006 6055 7555 8327
1407 3371 5030 6119 7609 8535
1419 3466 5316 6181 7696 8787

DAY - KUIL SERIES Dr No:151
1st Prize Rs.100000/- 741358
2nd Prize Rs.7000/- 58597
3rd Prize Rs.3500/-
00617 09110 32819 42836 56609
62903 78404 81248 81410 81758
4th Prize Rs.200/-
1381 1717 1981 2996 3268 5609 6178
7951 8929 9729
5th Prize Rs.100/-
0812 1444 2739 3699 6274 6944 7324
9296 9684 9844
6th Prize Rs.50/-
0141 1322 3758 5059 6390 7553 9119
0227 1702 3810 5100 6421 7599 9196
0327 1792 3836 5264 6604 7816 9231
0341 2083 4152 5268 6708 7845 9260
0351 2519 4348 5274 6717 7897 9376
0427 2774 4414 5307 6776 8251 9609
0741 2837 4546 5396 6838 8293 9639
0746 3275 4579 5468 6921 8298 9784
0764 3298 4618 5623 6951 8338 9789
0846 3341 4651 5672 7112 8492 9905
0979 3461 4818 5888 7131 8613
1020 3598 4840 5983 7209 8763
1058 3599 4883 6040 7250 8818
1080 3650 4942 6229 7454 8843
1211 3695 5029 6263 7465 8885

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:05/09/22

DAY - ROSA SERIES Dr No:151
1st Prize Rs.100000/- 459586
2nd Prize Rs.7000/- 39460
3rd Prize Rs.3500/-
10730 18201 23794 25366 45683
51159 62063 68205 71750 73771
4th Prize Rs.200/-
0056 0397 1654 2894 3694 4299 5789
7832 8253 8685
5th Prize Rs.100/-
1619 2000 2806 2943 3410 4338 4379
4891 8479 9185
6th Prize Rs.50/-
0024 1192 3087 4974 6462 7379 9014
0062 1221 3110 4987 6531 7405 9312
0063 1253 3217 5002 6581 7438 9477
0186 1580 3274 5090 6610 7483 9506
0373 1724 3379 5243 6730 7555 9523
0404 1895 3534 5291 6789 7671 9662
0549 1916 3635 5309 6910 7833 9823
0592 2231 3702 5414 6924 7834 9836
0622 2253 3724 5434 7028 8044 9902
0647 2450 4096 5495 7041 8050 9964
0668 2547 4141 5625 7070 8174
0760 2556 4228 5976 7240 8307
0822 2871 4407 6307 7247 8565
0965 3008 4527 6388 7297 8779
1058 3059 4530 6431 7304 8816

DAY - DEER SERIES Dr No:151
1st Prize Rs.100000/- 678297
2nd Prize Rs.7000/- 27782
3rd Prize Rs.3500/-
08679 15711 17072 26039 37073
42785 46500 49014 49950 74257
4th Prize Rs.200/-
0528 1698 2798 4391 5081 5289 5342
8499 9164 9229
5th Prize Rs.100/-
0460 1092 2504 2533 4214 4815 4978
5539 5899 9800
6th Prize Rs.50/-
0328 1009 2943 4518 6313 7632 8845
0392 1078 3074 4521 6325 7819 9008
0442 1137 3089 4840 6406 7845 9026
0504 1281 3127 5002 6566 7893 9060
0523 1329 3192 5120 6586 7933 9095
0537 1347 3367 5136 6640 8023 9106
0595 1356 3554 5432 6720 8052 9129
0606 1376 3821 5581 6752 8096 9331
0616 1615 3922 5601 6918 8100 9386
0627 1680 4178 5642 6923 8109 9405
0695 1822 4334 5834 6979 8272
0710 1842 4357 6028 7132 8474
0731 1984 4473 6240 7183 8509
0800 2284 4474 6243 7503 8556
0899 2547 4514 6294 7606 8661

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:05/09/22

DAY - THANGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 376724
2nd Prize Rs.7000/- 46966
3rd Prize Rs.3500/-
08773 13467 15448 23048 51940
59843 71718 76034 83888 99296
4th Prize Rs.200/-
0495 1724 3668 5622 5931 6252 6558
6638 8354 9423
5th Prize Rs.100/-
2833 3135 3804 4488 4824 5027 6253
6708 7411 7679
6th Prize Rs.50/-
0177 1411 2618 4205 5850 7515 8991
0275 1462 2635 4605 6094 7637 9049
0345 1528 2701 4635 6097 7749 9343
0720 1574 2760 4688 6216 7835 9390
0728 1736 2991 4942 6324 7962 9421
0734 2148 2995 4974 6350 8060 9429
0812 2201 3102 5069 6357 8081 9483
0841 2202 3277 5303 6451 8085 9484
0902 2223 3313 5326 6787 8132 9586
1007 2283 3342 5356 6974 8183 9709
1165 2336 3766 5394 7196 8514
1283 2353 3839 5396 7236 8706
1286 2394 3848 5476 7359 8866
1287 2408 4092 5711 7396 8917
1323 2451 4204 5751 7428 8938

DAY - VAIRAM SERIES Dr No:10
1st Prize Rs.50000/- 164739
2nd Prize Rs.7000/- 88013
3rd Prize Rs.3500/-
19173 22186 25468 33617 36517
54755 59346 60095 67966 85121
4th Prize Rs.200/-
0967 1752 3419 4483 5517 6411 6661
7694 8178 8857
5th Prize Rs.100/-
1906 2830 3552 3623 5524 6387 6764
7363 7908 8167
6th Prize Rs.50/-
0140 1763 4154 4962 6440 8110 9113
0142 1887 4156 5106 6655 8201 9306
0198 2048 4196 5119 6732 8276 9398
0200 2444 4235 5145 6799 8294 9450
0354 2450 4306 5184 7173 8365 9466
0484 2564 4407 5213 7176 8548 9553
0757 2651 4453 5441 7183 8554 9608
0809 3006 4549 6021 7449 8587 9718
0965 3055 4562 6038 7587 8669 9842
1003 3065 4733 6145 7747 8702 9896
1069 3313 4801 6179 7818 8807
1172 3400 4803 6182 7925 8903
1296 3528 4836 6224 7989 8921
1565 3643 4925 6227 8010 8950
1669 3941 4943 6359 8072 8959

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:05/09/22

DAY - NALLANERAM SERIES Dr No:151
1st Prize Rs.50000/- 571923
2nd Prize Rs.7000/- 01703
3rd Prize Rs.3500/-
31726 36651 38142 41188 42954
49386 55702 70352 83590 90942
4th Prize Rs.200/-
0369 1401 3011 3452 3913 4658 4923
5055 6397 9290
5th Prize Rs.100/-
2404 2743 3067 4214 4770 5563 5604
6686 7379 7955
6th Prize Rs.50/-
0039 0974 2752 4262 5449 7585 9003
0050 1152 2836 4263 5920 7622 9012
0230 1613 2861 4302 5978 7683 9337
0244 1647 2924 4334 6381 7766 9418
0284 1764 3058 4394 6390 7916 9425
0291 1815 3256 4415 6472 7976 9536
0394 1928 3328 4461 6541 8100 9671
0412 1953 3376 4617 6592 8129 9680
0457 1976 3393 4805 6630 8358 9684
0538 1990 3533 4813 6721 8473 9921
0662 2062 3596 4883 6814 8479
0676 2199 3792 4984 6837 8714
0716 2348 3821 4988 6933 8747
0730 2673 3846 5105 7551 8751
0910 2702 3953 5385 7556 8976

DAY - MANI SERIES Dr No:10
1st Prize Rs.50000/- 354161
2nd Prize Rs.7000/- 54990
3rd Prize Rs.3500/-
16321 21327 23075 33968 38579
43724 47673 55333 66514 83251
4th Prize Rs.200/-
1493 1632 2670 2737 2905 4733 5426
5531 7690 9542
5th Prize Rs.100/-
0076 1449 1456 1855 3194 4771 5403
5785 6776 7444
6th Prize Rs.50/-
0025 1253 3099 4791 6247 7735 8506
0058 1350 3131 4805 6359 7763 8554
0105 1515 3156 5057 6375 7784 8932
0230 1677 3322 5119 6517 7860 9090
0321 1699 3347 5124 6719 7884 9322
0353 1748 3431 5328 6994 7897 9451
0435 1878 3447 5386 6996 7990 9490
0503 1912 3641 5425 7090 8049 9539
0537 2163 3668 5471 7258 8087 9578
0649 2268 3721 5483 7317 8158 9963
0745 2320 3800 5613 7450 8190
0754 2375 3825 5631 7457 8196
1038 2412 3953 6166 7585 8364
1092 2659 4416 6224 7619 8375
1169 2866 4506 6241 7639 8496

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:05/09/22

DAY - KUMARAN SERIES Dr No:151
1st Prize Rs.50000/- 635386
2nd Prize Rs.7000/- 26846
3rd Prize Rs.3500/-
11989 18439 21144 21370 50392
52791 53018 75354 92805 98279
4th Prize Rs.200/-
0715 0900 0948 1861 2557 2962 5322
5571 9433 9882
5th Prize Rs.100/-
0933 1819 2191 2776 3894 3905 4075
6037 8425 8692
6th Prize Rs.50/-
0051 1962 3263 4525 6161 7427 9245
0092 2299 3390 4678 6232 7477 9277
0225 2347 3404 4873 6428 7583 9291
0292 2424 3507 5062 6467 8098 9352
0518 2446 3562 5188 6629 8132 9524
0572 2533 3662 5337 6697 8236 9554
0919 2582 3762 5359 6877 8510 9625
0975 2599 3861 5757 6905 8603 9938
1164 2717 3998 5781 7094 8857 9951
1200 2888 4132 5849 7168 8875 9992
1404 2903 4259 5868 7240 8880
1667 2960 4313 5874 7288 8884
1692 3103 4379 5930 7296 8991
1903 3116 4382 5947 7332 9083
1926 3121 4384 5989 7423 9123

DAY - VISHNU SERIES Dr No:151
1st Prize Rs.50000/- 635111
2nd Prize Rs.7000/- 42399
3rd Prize Rs.3500/-
01268 02576 03323 51600 54846
58793 69974 74916 86894 88178
4th Prize Rs.200/-
0077 0500 1026 1891 3664 5502 5696
6040 7472 8660
5th Prize Rs.100/-
0847 0997 1676 1983 2615 4871 6095
6679 9462 9594
6th Prize Rs.50/-
0030 1233 2312 3756 5954 7696 9327
0228 1290 2390 3999 6010 7697 9328
0242 1359 2742 4216 6039 7769 9341
0320 1454 2827 4375 6120 7900 9357
0482 1528 3015 4439 6559 8005 9398
0506 1561 3016 4783 6577 8054 9434
0559 1620 3084 4813 6617 8364 9458
0646 1660 3137 5005 6665 8582 9534
0751 1770 3208 5220 6793 8636 9813
0805 1857 3226 5376 6811 8733 9914
0839 1952 3299 5378 7095 8914
1020 2097 3387 5442 7278 9170
1096 2193 3429 5506 7288 9176
1098 2248 3671 5765 7473 9220
1099 2279 3677 5823 7515 9236

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:05/09/22

DAY - SWARNALAXMI SERIES Dr No:151
1st Prize Rs.50000/- 454227
2nd Prize Rs.7000/- 32785
3rd Prize Rs.3500/-
19362 21714 32498 43622 54777
65518 76826 87337 98114 98825
4th Prize Rs.200/-
1369 4316 5644 5645 7102 9046 9099
9215 9374 9870
5th Prize Rs.100/-
1012 1070 1831 2204 2216 4377 4633
6189 7141 8860
6th Prize Rs.50/-
0115 2218 3856 5196 6287 7334 8782
0177 2227 3921 5277 6385 7438 8797
0519 2334 4125 5335 6386 7559 9140
0856 2519 4304 5337 6411 7656 9277
0857 2525 4414 5452 6467 7677 9443
0957 2682 4441 5497 6543 7870 9453
0980 2691 4684 5579 6759 7902 9574
1301 2755 4833 5609 6777 8097 9576
1471 2928 4897 5814 6887 8130 9661
1581 3002 4991 5971 7090 8144 9817
1666 3136 5026 6076 7144 8287
1786 3219 5062 6094 7151 8310
1855 3628 5112 6161 7161 8522
1868 3707 5169 6231 7221 8740
2055 3804 5189 6261 7250 8754

DAY - LION SERIES Dr No:10
1st Prize Rs.50000/- 153768
2nd Prize Rs.7000/- 42610
3rd Prize Rs.3500/-
18435 29869 31811 53165 53527
64397 75456 86866 97783 97991
4th Prize Rs.200/-
0828 1626 5895 6170 6420 7931 8064
8666 9352 9602
5th Prize Rs.100/-
1459 2175 2338 3218 4945 5917 7010
8733 9365 9772
6th Prize Rs.50/-
0166 1488 2649 4684 6060 8052 9630
0382 1521 2747 4836 6225 8438 9650
0398 1644 2774 4929 6244 8461 9690
0490 1658 2787 4954 6249 8532 9711
0569 1676 3276 4965 6530 8579 9729
0576 1809 3277 4992 6609 8624 9732
0762 1815 3425 5029 6616 8780 9853
0797 1826 3496 5096 6867 8841 9883
0864 1866 3806 5344 7205 9052 9891
0897 1949 3901 5488 7223 9125 9991
0955 1959 3909 5560 7407 9128
0987 2399 3916 5567 7694 9129
0998 2400 4089 5574 7886 9484
1033 2452 4403 5986 7908 9516
1326 2483 4615 6027 8033 9567

# హైదరాబాద్‌లో సాగుతున్న గణేశ నిమజ్జనం

**హైదరాబాద్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** జంట నగరాలలో గణేష్‌నిమజ్జనం సందడిగా సాగుతోంది. సోమవారం నాడు ఆరవ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ట్యాంక్‌బండ్‌లో వందల సంఖ్యలో వినాయక విగ్రహాలను ఆయా ప్రాంతాల ప్రజలు నిమజ్జనంకోసం తీసుకురాగా ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్ చుట్టూ కోలాహలం నెలకొంది. మరోవైపు గణేష్ నిమజ్జన సందడి కారణంగా నగరంలోని అనేకచోట్ల వరుసగా రెండవరోజు కూడా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ఇక ఖైరతాబాద్ వినాయ కుడిని దర్శించుకునేందుకు సోమవారం కూడా భారీగా భక్తులు తరలిరావడంతో పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి.

హైదరాబాద్ నగరం వరుసగా రెండవ రోజు కూడా ట్రాఫిక్ జాంలో ఇరుక్కున్నాయి. ఆదివారం నాడు గణేష్ వేడుకలు ఐదవ రోజు పురస్కరించుకుని నిమజ్జనం సందర్భంగా అనేకచోట్ల గంటల తరబడి వాహనదారులు ట్రాఫిక్ జాంలో చిక్కుకుని విలవిలలాడడం తెలిసిందే. ఆదివారంతో పోలిస్తే సోమవారం ట్రాఫిక్ జాంలు వుండవని వాహనదారులు అనుకున్నా పరిస్థితులు మాత్రం దీనికి భిన్నంగా వుండడంతో పాటు ఆదివారంనాటి పరిస్థితులే పునరావృత్తమయ్యాయి. సోమవారం ఉదయం నుంచి అనేక ప్రాంతాల నుంచి వినాయక విగ్రహాలతో లారీలు, ఇతర వాహనాలలో భక్తులు పెద్ద సంఖ్యలో ట్యాంక్‌బండ్ వద్దకు తరలిరావడంతో ట్యాంక్‌బండ్ పరిసరాలలో సందడి వాతావరణం నెలకొనడంతోపాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. సోమవారం నాడు పనిదినం కావడంతో ఉద్యోగాలకు వచ్చేవారు, ఇతర పనుల మీద వచ్చిన వారు ఈ ట్రాఫిక్ జాంలో ఇరుక్కుని తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇదే సమయంలో సోమవారం కూడా వేలాది మంది ఖైరతాబాద్ గణేషుడిని చూసేందుకు తరలిరావడంతో ఇక్కడ కూడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి.

దీంతో భక్తులు తమ వాహనాలను రోడ్లపైనే నిలిపి వేయడంతో లక్డికాపూల్ ప్రధాన మార్గంతో ఇతర మా ర్గాలలో భారీగా వాహనాలు నిలిచిపోవడంతో గంటల తరబడి ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. ఖైరతాబాద్ గణేషుడి విగ్రహంవుండే పరిసర ప్రాంతా లలోనూ వందల సంఖ్యలో కార్లు, ద్విచక్ర వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. ఖైరతాబాద్ గణేషుడిని పూజించేందుకు తరలిరావడంతో అక్కడ క్యూ లైన్లు సైతం క్రిక్కిరిసి పోయాయి.

# నెగ్గిన సోరెన్

≫ మంది ఎమ్మెల్యేల మద్దతుఅవసరం. విశ్వాసపరీక్షలో హేమంత్ సోరెన్‌కు మద్దతుగా 48 మంది ఎమ్మెల్యేలు ఓటేశారు. యుపిఎ కూటమికి 50 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. బిజెపికి 26 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. మైనింగ్ స్కామ్‌లో సిఎం హేమంత్ సోరెన్ అసెంబ్లీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఇసి సిఫారసు చేసింది. అయితే ఇప్పటివరకు గవర్నర్ ఇసి నివేదికపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కావాలనే బిజెపి తమ ప్రభుత్వానికి అడ్డంకులను సృష్టిస్తుందని హేమంత్ సోరెన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తమ ముగ్గురు ఎమ్మెల్యేలు బెంగాల్‌లో ఉన్నారని, బెంగాల్‌కు వారు వెళ్లడం వెనక అస్సోం సిఎం హిమంత్ బిస్వా శర్మ హస్తం ఉందని ఆరోపించారు. దీనిపై విచారణకు వెళ్తున్న పోలీసులకు ఆయా రాష్ట్రాలు సహకరించడం లేదని జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్ మండిపడ్డారు. రెండు రాష్ట్రాలు తలపడే వాతావరణం సృష్టించాలనుకున్నారని, హింసాత్మక వాతావరణాన్ని సృష్టించడానికి ప్రోత్సహించాలని చూశారంటూ విమర్శించారు. ఇక్కడ యుపిఎ ప్రభుత్వం ఉన్నంతకాలం ఇలాంటివి చెల్లవని, త్వరలోనే తగిన సమాధానం లభిస్తుందంటూ జార్ఖండ్ సిఎం బిజెపిపై ధ్వజమెత్తారు. ఇటీవల కేబినేట్ ప్రవేశపెట్టిన తీర్మానం ప్రకారం, సోమవారం జరిగిన అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తన బలాన్ని నిరూపించుకున్నారు.

కాగా అక్రమ మైనింగ్ స్కామ్‌లో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ శాసనసభ సభ్యత్వంపై వేటు పడనుందని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో జెఎంఎం కాంగ్రెస్, కూటమి ఎమ్మెల్యేలంతా సోరెన్‌కు మద్దతుగా నలిచారు.

# లిజ్‌ట్రస్

≫ వచ్చే రెండేళ్లలో పన్నులు తగ్గించి ఆర్థికవ్యవస్థను బలోపేతంచేసేందుకు సాహసోపేతమైన ప్రణాళికలు రూపొందిస్తానని, ఇంధన సంక్షోభాన్ని పరిష్కరించగలనని ఆమె వెల్లడించారు. కన్సర్వేటివ్‌పార్టీనేత ఎన్నికల ప్రక్రియ మొదలైన తర్వాతప్రారంభ దశలో రిషి సునాక్ ముందంజలో దూసుకెళ్లారు. ఎంపిల్లో ఎక్కువ మద్దతు ఆయనకే లభించింది.

విదేశాంగ మంత్రి ట్రస్‌కు టోరి ఎంపిల మద్దతు తక్కువనే చెప్పవచ్చు. వారి పోలింగ్‌లో ట్రస్ రెండో స్థానంలోనిలిచారు. అయితే పార్టీసభ్యులు వేసే ఆన్‌లైన్ పోస్టల్ బ్యాలెట్‌ద్వారా పోలింగ్ ప్రారంభం అయినప్పటినుంచి ట్రస్‌కు ఆధిక్యం పెరిగింది. అధికారంలోకి వస్తే వెంటనే పన్నుల భారం తగ్గిస్తానని ట్రస్‌చేసిన ప్రకటన అందరినీ ఆకర్షించింది. ప్రత్యర్థి రిషిసునాక్ మాత్రం ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడంపై ప్రధానంగాదృష్టిపెడతాననే నినాదంతో ముందుకు వచ్చారు. ఇలా ప్రచారం ముగింపుదశకు చేరుకున్న సమ యంలో వచ్చిన సర్వేలు లిజ్‌ట్రస్‌కే విజయావకా శాలు ఎక్కువగా ఉన్నాయని అంచనా వేసాయి. అయినప్పటికీ విశ్వాసంకోల్పోని సునాక్ చివరిక్షణం లోనూ ప్రచారాన్ని దూకుడుగానే కొనసాగించారు. తాను ఎన్నికైతే ఇంధన సంక్షోభం సమర్థంగా ఎదుర్కొంటామని ఇద్దరూ వేరువేరుగా ప్రకటించారు.

హోరాహోరీసాగిన ఎన్నికల ప్రచారంలో ఇద్దరు నేతలు మంచి స్ఫూర్తితోప్రచారం నిర్వహించారని కన్సర్వేటివ్‌పార్టీ ఛైర్మన్ ఆండ్రూ స్టీఫెన్సన్ పేర్కొన్నారు. ఈ క్రమంలోపార్టీ సభ్యులు అడిగిన దాదాపు 600 ప్రశ్నలకు ఇరువురునేతలు సమాధానాలుకూడా ఇచ్చారని ఆండ్రూ తెలిపారు.

# చట్టంలో మార్పులు

≫ అలాంటిది తాను మంత్రిగా వచ్చాక ఇటీవలే ధార్మిక పరిషత్ ను వేయడం జరిగిందన్నారు. అలాగే సిజిఎఫ్ కమిటీని కూడా వేశామన్నారు. ప్రభుత్వానికి దేవుడి డబ్బులు అవసరం లేదని, దేవుడి డబ్బులు దేవుడికే ఖర్చు పెడతామన్నారు. దేవుడి ఆస్తులకు తాను కాపలాదారుడిగా ఉంటానని మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రకటించారు.

## వారం - వర్జ్యం

6-9-2022 మంగళవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం

భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తె పుబ్బ

ఏకాదశి రా.12-16; పూర్వాషాఢ సా.4-25

వర్జ్యం రా.11-51 ల 01-20

రా.కా. మ.3-00 ల 4-30 వ

యమగండం ఉ.9-00 ల 10-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. అనుకోని ప్రయాణ సూచన.

**మిథునం:** విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు. స్త్రీలకు శుభ యోగం.

**కర్కాటకం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. వాహన యోగం.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**కన్య:** ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం. స్త్రీలకు స్థిరాస్తి లభిస్తుంది.

**తుల:** విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది. ప్రముఖులతో పరిచయం.

**వృశ్చికం:** వివాదాలకు దూరంగా ఉండండి. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**ధనుస్సు:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మకరం:** సామాన్యంగా ఉంటుంది. దూర ప్రాంత ప్రయాణం లాభిస్తుంది.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకు రుణాలు లభిస్తాయి.

**మీనం:** చిరకాల కోరిక తీరుతుంది. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# బ్రహ్మోత్సవాలలో సామాన్యభక్తులకు ప్రాధాన్యత

## అన్ని ప్రివిలేజ్ దర్శనాలు రద్దు

## ముందస్తు గదుల బుకింగ్ ఉండదు

**తిరుమల,సెప్టెంబర్ 5 ప్రభాతవార్తప్రతినిధి:** రెండేళ్ళ తరువాత ఈనెల 27నుంచి తిరుమలకొండపై మొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తులకు ప్రాధాన్యతకల్పించి, పెద్దపీటవేయడానికి టిటిడి సిద్ధమవుతోంది. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు సర్వదర్శనాలకే పెద్దపీట వేసి, అన్ని ప్రివిలేజ్ దర్శనాలు రద్దుచేశారు. సెప్టెంబర్ 27నుంచి మొదలయ్యే సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో 26న అంకురార్పణ, 27న ధ్వజారోహణం, సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. తొలిరోజురాత్రి పెద్దశేషవాహనసేవ, అక్టోబర్ 1న గరుడసేవ, 2న స్వర్ణరథం, 4న రథోత్సవం, 5వతేదీ ఉదయం చక్రస్నానం ప్రధాన ఘట్టాలు. రెండు సంవత్సరాల తరువాత తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు భక్తుల మధ్య ఆలయ మాఢవీధుల్లో వాహనసేవలు నిర్వహించేందుకు ఏర్పాట్లుచేస్తున్నారు. సామాన్యభక్తులకు పెద్దపీట వేస్తూ సర్వదర్శనం మాత్రమే కల్పించి, మిగిలిన 300రూపాయలు ప్రత్యేక దర్శనాలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలు అన్నీ రద్దుచేస్తున్నట్లు టిటిడి ఇప్పటికే ప్రకటించింది. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలు ఉదయం 8గంటలకు,రాత్రి 7గంటలకు మొదలవుతాయి. గదుల ముందస్తు బుకింగ్ కూడా రద్దు చేశారు. వాహనసేవలతోబాటు మూలవిరాట్టు దర్శనం మాత్రమే ఉంటుంది.

# కనక దుర్గమ్మ ఆలయ మహాకుంభాభిషేకం

## వేదమంత్రాలతో పునీతం



**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయ మహాకుంభాభిషేకం భక్తి శ్రద్ధలతో సోమవారం నిర్వహించారు. వేద పండితుల వేద మంత్రాలతో పట్టణం పునీతమైంది. సాధారణంగా ఏ ఆలయానికి అయినా 12 సంవత్సరాలకొక మారు కుంభాభిషేకం నిర్వహించటం ఆనవాయితి.అయితే శ్రీకాళ హస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాలకు మహాకుంభాభిషేకాలు నిర్వహించటంలో ఎందుకో అధికారులు ఆలసత్వం వహించారు.ఈ నేపధ్యంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయానికి అనుబంధంగా ఉన్న అన్ని ఆలయాల కుంభాభిషేకాలు నిర్వహించుటకు తీర్మానించారు.ఈ నేపధ్యంలో మూడు రోజులుగా కనకాచలంపై వెలసి దుర్గమ్మ ఆలయం కుంభాభిషేకం అంకురార్పణ,కలశ స్థాపన కార్యక్రమాలు నిర్వహించారు.

**శాస్త్రోక్తంగా కుంభాభిషేకం:** కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన తరువాత కుంభాభిషేకం నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి కుంభాభిషేకం కార్యక్రమాలు ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ పర్యవేక్షణలో పొరోహితులు అర్ధగిరి,ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో కుంభాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజుల పాటు హోమాలు నిర్వహించారు.యాగశాలలో మూడు రోజుల పాటు వేద మంత్రాలతో పునీతమైన కలశాలను ఊరేగింపుగా తీసుకెళ్లి కలశాలను అభిషేకించారు. విశిష్ట హారతులిచ్చారు. తరువాత మూల విరాట్టు అమ్మవారికి కలశాల నీటితో షోడషాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి దివ్యరూపానికి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న అన్ని ఆలయాలకు మహాకుంభాభిషేకం నిర్వహించబడుతుందని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.ప్రజా సంక్షేమానికి, లోక కళ్యాణానికి ఆలయాల్లో పూజలు నిర్వహిస్తున్నామని ధార్మికతను పెంపొందించుటకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ,ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండు, ఎంపి లక్ష్మి, నీల, అధికారులు అసిస్టెంట్ కమిషనన్ మల్లికార్జున ప్రసాద్,ఎఇఇ ప్రవీణ్,ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, దుర్గా ప్రసాద్, స్థపతి కుమార్ వైకాపా నాయకులు కోళ్ళూరు హరినాయుడు, పాలమంగళం రవి, బాల,తేజ,ప్రసాద్,మహర్షి తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య సేవలో బెల్లంకొండ కుటుంబం పూజలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ,రాహుకేతుదోష నివారణ పూజలకు దేశ నలుమూలల నుంచి విశేష స్పందన వస్తుంది. రాజకీయ నాయకులు,జ్యూటిషియల్ అధికారులు, వ్యాపార వర్గాలు, సినివర్గాల నుంచి విశేష స్పందన లభిస్తుంది.ఈ నేపథ్యంలో సోమవారం ఆలయానికి భక్తుల తాకిడి అధికంగా ఉంది.ఈ నేపథ్యంలో ప్రముఖ దర్శకుడు, సినీ నటులు సోమవారం ఆలయంలో నిర్వహించే కాలసర్పదోష నివారణ పూజల్లో పాల్గొన్నారు.ప్రముఖ నిర్మాత బెల్లం కొండ సురేష్,యువ హిరో బెల్లం కొండ శ్రీనివాస్‌లు కుటుంబసభ్యులతో విచ్చేసారు. అల్లుడుశ్రీను, జయజానకీ నాయక, రాక్షసుడు, సీత చిత్రాలతో పాటు పలుచిత్రాల్లో నటించిన బెల్లంకొండశ్రీనివాస్ పది సినిమాల వరకు నటించారు. ఆయన రాకతో ఆలయంలో అభిమానుల సందడి పెరిగింది.



వారు భక్తి శ్రద్దలతో ఆలయంలో నిర్వహించే ప్రత్యే విఐపిల రాహుకేతుదోష నివారణ పూజల టిక్కెట్లు రూ.5వేలువి కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులతో పూజలు జరిపించుకున్నారు.తరువాత స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్నారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు, స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా ఆలయ ఇన్సెపెక్టర్ శ్రీనివాసులు రాజు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

**పెరుగుతున్న భక్తులు, నాలుగువేల రాహుకేతుదోష నివారణ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు,అతిధుల సంఖ్య పెరుగుతుంది.గత వారం రోజులుగా వెల వెల బోయిన ఆలయం సోమవారం భక్తుల రద్దీతో కళ కళ లాడింది. వారంరోజుల పాటు 15వేలు దాటని భక్తులు సోమవారం 20 వేలు దాటారు. ఆలయానికి సంబంధించిన నాలుగు గేట్లలోజనం కళ కళ లాడారు. సన్నిధివీధిలో వాహనాల పార్కింగ్‌తో నిండింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వచ్చిన భక్తులు,అతిధులకు సుదర్శనం,సత్వర దర్శనం చేసుకొనుటకు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబులు ప్రణాళికలు రచించుకున్నారు.ఓ వైపు కార్యక్రమాల రద్దీలో కూడా ఎప్పటి కప్పుడు ఇఓ వికె సాగర్‌బాబు భక్తుల సదుపాయాల్ని సమీక్షించారు. దేవస్థానం అందించిన సమాచారం మేరకు 20వేల మందిభక్తులు సాయంత్రం వరకు దర్శనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో రూ.200దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి 527 మంది, రూ.50వ దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి నాల్గవ గేట్ ద్వారా 1080 మంది ప్రవేశించారు. కాగా రూ.500ల టిక్కెట్లతో రాహుకేతుదోష నివారణ పూజలు 2095 మంది, రూ.750ల టిక్కెట్లు కొనుగోలు చేసి 879మంది, రూ.1500ల టటిక్కెట్లతో 249పూజలు, రూ.2500ల టిక్కెట్లతో 196 రూ.5వవేల టిక్కెట్లతో 51 మంది దర్శనం చేసుకున్నట్లు ప్రకటించారు. కాగా అభిషేకాలు విశేష సంఖ్యలో జరిగాయి. 133 మందిని అనుమతించారు. మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 59 జరిగాయి. ఇక శనీశ్వరునికి విశేష సంఖ్యలో పూజలు జరుపుకొనుటకు ముందుకు వచ్చారు. 18 మంది అభిషేకాలు జరిపించుకున్నారు.



## గుండెమార్పిడి శస్త్రచికిత్సలకు అవసరమైన యంత్రాలను విరాళంగా ఇస్తా

**- పద్మావతిచిన్నపిల్లల హృదయాలయంలో సేవలు భేష్**

**- అపోలో చైర్మన్ డాక్టర్ ప్రతాప్‌రెడ్డి**

**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలోని పద్మావతి చిన్నపిల్లల హృదలయాలయంలో గుండెశస్త్రచికిత్సల సేవలు భేష్‌గా ఉన్నాయని అపోలో ఆస్పత్రి అధినేత డాక్టర్ ప్రతాప్‌రెడ్డి కొనియాడారు. ధార్మికసంస్థ టిటిడి ఎంతో సేవాభావంతో చేస్తున్న ఈ సేవలకు మరింత మెరుగ్గా శస్త్రచికిత్సలకు అవసరమైన అత్యాధునిక యంత్రాలను విరాళంగా అందిస్తానని ప్రకటించారు. చిన్నపిల్లలకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు చేయడం టిటిడి చరిత్రలోనే గొప్ప అధ్యాయమన్నారు. సోమవారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్న అపోలో చైర్మన్ డాక్టర్ ప్రతాప్‌రెడ్డి కుటుంబం అనంతరం తిరుపతికి చేరుకుని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంను సందర్శించారు. టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ఆస్పత్రి సేవలు అపోలో ఆస్పత్రికి ఏ మాత్రం తీసిపోని విధంగా ఉన్నాయని డాక్టర్ ప్రతాప్‌రెడ్డి చెప్పారు. ఆస్పత్రి ప్రారంభించిన ఏడాదిలో 600మంది చిన్నపిల్లలకు గుండె శస్త్రచికిత్సలు చేయడం అద్భుతమన్నారు. బంగ్లాదేశ్ వంటి ఇతరదేశాల నుంచి కూడా తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకువచ్చి శస్త్రచికిత్సలు చేయించుకుని వెళ్ళారని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి చెప్పడం సంతోషనీయమన్నారు. త్వరలోనే గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేయనుండటం శుభపరిణామమన్నారు. చిన్నపిల్లల హృదయాలయంలో శుభ్రత, ఇన్‌ఫెక్షన్ సోకకుండా నివారించే చర్యలు, వైద్యసేవలు, సర్జరీలు చేయడం ,వైద్యుల,సిబ్బంది ఆత్మవిశ్వాసం ఎంతో గొప్పగా ఉన్నాయన్నారు. గుండెమార్పిడి శస్త్రచికిత్సలకు అవసరమైన యంత్రసామాగ్రి మొత్తం పూర్తిగా విరాళంగా అందిస్తానని డాక్టర్‌రెడ్డి తెలిపారు. అలాగే అపోలో ఆస్పత్రుల నుంచి వైద్యులు ఇక్కడకు వచ్చి ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తారని తెలిపారు. విదేశాల్లో తమ ఆస్పత్రులకు సాంకేతిక, వైద్యసహకారం అందిస్తున్న పేరొందిన చిన్నపిల్లల ఆస్పత్రుల సేవలు కూడా అందేలా ఏర్పాట్లు చేస్తానని డాక్టర్ రెడ్డి చెప్పారు. శ్రీవేంకటేశ్వరస్వామి తనకు ఇచ్చిన గొప్ప అదృష్టంగా బావిస్తున్నానని ఆయన తెలిపారు. ఆయనతో బాటు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, హృదయాలయం ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాధరెడ్డి,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# జలదంకిలో వృద్ధురాలి దారుణ హత్య

**జలదంకి,సెప్టంబర్5,ప్రభాతవార్తః** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలోని జలదంకిలో వృద్ధురాలు దారుణహత్యకు గురైంది.పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో,విద్యుత్ సబ్‌స్టేషన్‌కు అతి సమీపంలో ఈఘటన చోటుచేసుకుంది. ఆదివారం రాత్రి జరిగిందని భావిస్తున్న ఆహత్య గ్రామస్తులను ఉలికిపాటుకు గురిచేసింది. ఏడుపదులు దాటిన ముదుసలిని అత్యంత కిరాతకంగా గొంతుకోసి ఉసురుతీసిన దుండగుల దుశ్చర్యను అందరు ముక్తఖంఠంతో ఖండిస్తున్నారు. దీనికి సంబంధించి స్తానికులు కదనం మేరకు వివరాలు ఇలావున్నాయి. జలదంకి పంచాయతీ పరిధిలోని కమ్మపాళెం వాసి మానీడు పుల్లపనాయుడు,కొండమ్మ దంపతులు తమకు గల వ్యవసాయ పొలం గట్టున కె.యు రోడ్ సమీపంలో రేకుల షెడ్ వేసుకొని వ్యవసాయంతో పాటు చిన్న బడ్డీ కొట్టు నిర్వహిస్తూ జీవనం సాగించేవారు. అయితే గత మూడేళ్ళ క్రితం యజమాని పుల్లపనాయడు మృతి చెందాడు.అనంతరం ముసలామె కొండమ్మ(70) కొంతకాలం షెడ్‌లోనే వుంటూ వుండేది.ఇటీవల ఆమెకు అనారోగ్య సమస్య తలెత్తడంతో నెల్లూరులో వుంటున్న తన తమ్ముడి వద్దకు వెళ్ళి ఆసుపత్రిలో నయం చేయించుకొని తిరిగి గ్రామానికి విచ్చేసింది.వచ్చినప్పటినుంచి మృతురాలు రాత్రివేళ గ్రామంలోనే తలదాచుకొని పగటివేళ షెడ్ వద్దకు వెళ్ళి బీడీ,చుట్ట అమ్ముకొని మరలా రాత్రికి గ్రామంలోని వచ్చేది. యదా విదిగా ఆదివారం ఉదయ ఆమె షెడ్ వద్దకు వెళ్ళి రాత్రికి గ్రామానికి రాలేదని తెలుస్తోంది. సోమవారం ఉదయం గ్రామానికి చెందిన మరో వృద్ధురాలు తన పొలంలోకి వెళుతూ రోడ్‌పై నిలబడి కొండమ్మను పిలువగా, పలకక పోయేసరికి అనుమానం వచ్చిన ఆమె సబ్‌స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్‌కు విషయం చెప్పింది. వారిరువురు వచ్చి పరికించి చూడగా కొండమ్మ రక్తపు మడుగులో పడి వుండడాన్ని గమనించి ఆమె చిన్నకుమారుడు మాధవకు సమాచారం అందజేశారు.దీంతో హత్య విషయం దావనంలా వ్యాపించింది. పరిశీలించిన కలిగిరి సి.ఐ: హత్య ఉదంతం తెలుసుకున్న కలిగిరి సి.ఐ సాంబశివారావు హుటా హుటిని జలదంకి విచ్చేసి ఘటనా స్తలాన్ని పరిశీలించా రు.వివరాలు సేకరించారు.కమ్మపాళెం వెళ్ళి గ్రామస్తులను వాకబుచేశారు.మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.డాగ్ స్క్వాడ్‌ను రప్పించారు.నేరుగా డాగ్ మృతురాలి వద్దనుంచి షెడ్ వెనుకబాగంలో తచ్చాడి అనంతరం వ్యవసాయ పంపసెట్ షెడ్‌లోకి వెళ్ళింది.అక్కడనుంచి సబ్‌స్టేషన్ ప్రాంగణంలో కలియ తిరిగింది .నెల్లూరునుంచి క్లూస్‌టీం బృందం కూడా పరిశీలించి వేలిముద్రలు సేకరించారు. నెల్లూరు క్రైమ్ డి.ఎస్.పి శివాజీరాజు ఘటనా





# రోడ్లపై గుంతలను పూడుస్తున్న స్థానికులు

**సచివాలయం సెప్టెంబర్05, ప్రభాతవార్తః** రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ప్రధాన రహదారులలో గోతులమయం కావడంతో ప్రమాదాలకు నెలవుగా మారుతున్నట్టు ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారు. విమర్శలకు తగ్గట్టుగానే రోడ్లపై ఏర్పడిన గోతుల కారణంగా ప్రమాదానికి గురై పలు చోట్ల మృత్యువాత పడిన సంఘటనలు రాష్ట్రంలో చోటు చేసుకున్నాయి. గత రెండేళ్ళుగా కనీస మరమ్మత్తులు కూడా చేపట్టడం లేదనే విమర్శలు ఉన్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో బాధితులే పూనుకుని మరమ్మత్తులు చేసిన సందర్భాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్రంలో రోడ్డు భవనాలు శాఖ ద్వారా వందల కోట్లు కేటాయించామంటూ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఇంకా వందలాది రోడ్లు గోతులమయంగానే ఉన్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా పలు జిల్లాల్లో స్థానికులే రోడ్లుపై ఉన్న గోతులను పూడ్చుకున్న సంఘటనలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలంటూ ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. జాతీయ రహదారులకు అనుసంధానం చేయాల్సిన రహదారులు వందలాదిగా రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖలో దరఖాస్తు రూపంలోనే ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చాలా రహదారులకు సంబంధించి కనీస విద్యుత్ సౌకర్యాలు లేకపోవడంతో పలు ప్రమాదాలు జరిగిన విషయం కూడా తెలుసుకోలేకపోతున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత శాఖలు స్పందించి రహదారులు మరింత గోతులమయం కాకముందే మేల్కొని ప్రమాదాలను అరికట్టే విధంగా రహదారులు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



**నిరుద్యోగులకు జగన్ దగా**

# యువతకు అండగా నిరుద్యోగ రణం యాత్ర



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు సిఎం జగన్మోహన్‌రెడ్డి దగా చేశారని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చిన్నబాబు ధ్వజమెత్తారు. ప్రజా సంకల్ప యాత్రలో జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత విడుదల చేసిన జాబ్ కేలండర్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగు యువత ఆధ్వర్యంలో శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు నిర్వహించ తలపెట్టిన నిరుద్యోగ రణం యాత్రను నగరంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి కింజరాపురం రామ్మోహన్‌నాయుడుతో కలిసి స్థానిక ఏడు రోడ్ల జంక్షన్ వద్ద ఎన్‌టిఆర్, ఎర్రన్నాయుడు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం తెలుగు యువత ఆధ్వర్యంలో జాబ్‌మేళా అజెండాలో జగన్ జబా ఎక్కడ అనే అంశంపై టీడీపీ నాయకులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాం చిన్నబాబు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు అమలు చేసినంత వరకు, సిఎం జగన్‌ను గద్దె దింపే వరకు తెలుగు యువత పోరాటం కొనసాగిస్తామన్నారు. ఎంపీ రాము మాట్లాడుతూ నిరుద్యోగులను మోసం చేసి వారి ఓట్లుతో సిఎంగా ఉద్యోగం పొందిన జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మిదేవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష, మాజీ ఎమ్మెల్యే బొగ్గు రమణమూర్తి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ను నాగార్జున ప్రతాప్, ఉపాధ్యక్షులుగా బి.శశిభూషణరావు, అన్నెపు రామకృష్ణ, బలగ శంకర్ భాస్కర్, టీడీపీ నాయకులు మెండ దాసునాయుడు, మాదారపు వెంకటేష్, ముద్దాడ కృష్ణమూర్తినాయుడు,పిఎంజె బాబు, రోణంకి కళ్యాణ్, తోణంగి వెంకన్నయాదవ్, తెలుగు యువత ప్రతినిధులు పాల్గొన్నారు.

# తిరుమలలో నటి అర్చనాగౌతమ్ రగడ!

## ఆలస్యంగా వెలుగులోకొచ్చిన దర్శన టిక్కెట్లు వివాదం

**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటి అర్చనాగౌతమ్ తన అనుచరులతో కలసి కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి రావడం, సిఫార్సులేఖపై విఐపి బ్రేక్ దర్శనాలు మంజూరుచేయలేమని టిటిడి ఇఓ కార్యాలయం అధికారులు చెప్పడం పెద్ద దుమారంగా మారింది. సినీనటి స్థాయిలో ఆమె వ్యవహారం ఘటన ఇప్పుడు దుమారాన్ని రేపింది. వారంరోజుల క్రిందట తిరుమలలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి సోషల్‌మీడియాలోకి రావడంతో ఆలస్యంగా సోమవారం వెలుగుచూసింది. దర్శనం టిక్కెట్ కోసం అడిగితే టిటిడి ఉద్యోగులు తనపై దాడిచేశారని, అంతేగాక తననే లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారని ఆరోపణలు చేయడంపై టిటిడి తీవ్రంగా ఖండించింది. ప్రతిశుక్రవారం తిరుమల ఆలయంలో ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాలు మాత్రమే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అనుమతిస్తారు. ఇందుకు ముందురోజు గురువారం ఎలాంటి సిఫార్సులేఖలు స్వీకరించరు. అయితే ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివకాంత్‌తివారి, సినీనటి అర్చనా గౌతమ్ మరో ఏడుమంది భక్తులకు సంబంధించి కేంద్రసహాయమంత్రినుంచి సిఫార్సులేఖను తీసుకుని గతనెల 31న తిరుమలకు వచ్చారు. ఈ సిఫార్సులేఖను స్వయంగా శివకాంత్‌తివారీ పూర్వపు జెఇఓ కార్యాలయం (ప్రస్తుతం ఇఓ కార్యాలయం)లో సమర్పించారు. దీనిపై అదేరోజు వినాయకచవితి పర్వదినాన వారందరికీ మధ్యాహ్నం దర్శనం కల్పించాలని కోరారు. తొమ్మిదిమందికి 300 రూపాయలు సుపథం ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు జారీచేశారు. దర్శనం కోసం సుపథం మార్గంలో టిక్కెట్లు జారీచేసినా స్వామివారి దర్శనానికి వెళ్లకుండా టిక్కెట్లు వినియోగించుకోలేదు. పైగా అదే సిఫార్సులేఖపై మరుసటిరోజు విఐపి బ్రేక్ దర్శనాలు కావాలని కోరారు. కానీ ఆ లేఖపై గురువారం విఐపి బ్రేక్ దర్శనాలు జారీచేయలేమని, అవసరమైతే 10,500 రూపాయలు శ్రీవాణి ట్రస్ట్ విఐపి బ్రేక్ దర్శనం టిక్కెట్ తీసుకోవాలని కార్యాలయం ఉద్యోగులు సూచించారు. దీనిపై స్వయంగా అర్చనాగౌతమ్ తనకే దర్శనాలు మంజూరుచేయరా !అంటూ ఉద్యోగులపై మండిపడ్డారు. దురుసుగా ప్రవర్తించారనేది వాదన, నటి ఓవర్‌యాక్షన్‌ను శివకాంత్‌తివారీ చూస్తూ ప్రేక్షకపాత్ర వహించారనేది టిటిడి ఉద్యోగులు తీసిన వీడియో దృశ్యాలు. అయితే గతనెల 31న సాయంత్రం ఇదే విషయంపై నటి అర్చనాగౌతమ్ స్వయంగా తిరుమలలోని 2టౌన్ పోలీసుస్టేషన్‌కు వెళ్ళి టిటిడి ఉద్యోగులపై ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును తీసుకుని సిఐ జరిగిన విషయంపై ఆరా తీశారు. ఉద్యోగులు వీడియోను పరిశీలించిన సిఐ ఇద్దరి మధ్య వివాదాన్ని సద్దుమణిచి పంపారు. తాజాగా సోమవారం తిరుమలలో నటి వివాదం చేసిన రగడ దృశ్యాన్ని సోషల్‌మీడియాలో పోస్టుచేయడంతో వెలుగులోకి వచ్చింది. తిరుమల ఇఓ కార్యాలయంలో నటి వీరంగం ,దురుసుప్రవర్తన చేసినట్లు . సిబ్బందిపై ఘాటు వ్యాఖ్యలు వీడియోఆధారాలు ఉండటంతో అంతటితో సద్దుమణిచారు. కానీ ఈ వీడియో బయటకు రావడంతో సంచలనంగా మారింది. భక్తులపట్ల టిటిడి తీరు ఏ పాటిదని పలువురు మండిపడుతుండగా సమాజంలో గౌరవప్రదమైన నటిగా ఉన్న అర్చనాగౌతమ్ ఇలా చేయడం మంచిదికాదని కొందరు భక్తులు తప్పుపడుతున్నారు. తిరుమలలో జరిగిన ఘటనపై నటి రాష్ట్రముఖ్యమంత్రికి కూడా వీడియోలో వెల్లడించింది. ఈ ఘటనపై సోమవారం మహిళ కమిషన్ రాష్ట్ర సభ్యురాలు గజ్జలలక్ష్మి కూడా నటి వ్యవహారాన్ని తప్పుపట్టారు. వారంతా అదేరోజు స్వామివారిని దర్శించుకుని తిరుగుప్రయాణమై వెళ్ళారని సమాచారం సేకరించారు. మొత్తంమీద ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన వివాదం సమసిపోయిందనే అంటున్నారు.



**నటి దాడి హేయమైన చర్య: టిటిడి** ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివకాంత్‌తివారీ, నటి అర్చనాగౌతమ్ గతనెల 31న తిరుమలకు వచ్చారని, కేంద్రసహాయమంత్రి సిఫార్సులేఖపై 300 రూపాయలు సుపథం దర్శనం టిక్కెట్లు జారీచేశారు. ఈ విషయంగా శివకాంత్‌తివారీ చరవాణి 9454807006 నంబర్‌కు మెసేజ్ పంపారు.

**కొమురవెల్లిలో ఇళ్ల ముందు**

# క్షుద్ర పూజల కలకలం

## తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల ఆవేదన

**కొమురవెల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందిన పాత మూఢా చారాలు మాత్రం మానడం లేదు. ఎక్కడో ఒకచోట క్షుద్ర పూజలు చేతబడులు భానుమతి అనే ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో తెల్లవారుజామున కొంత మంది ఇండ్ల ముందు గురు_ తెలియని వ్యక్తులు పసుపు, కుంకుమతో పట్టు రాసి ముగ్గులు వేసి నిమ్మకాయలు కోసి మధ్యలో పెట్టి కొబ్బరికాయ కొట్టి మరీ ఇళ్ళ ముందు వేసి వెళ్లిపోయారు. ఉదయం లేవగానే అది చూసిన స్థానికులు మహిళలు భయాందోళనకు గుం య్యారు. అనంతరం గ్రామ సర్పంచ్ సార్ల లత కిష్టయ్యకు తెలపడంతో అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారం చేశారా లేదా ఇంకా ఎవరైనా కావాలనే ప్రజలనే గ్రురి చేయడానికి ఇలా చేశారా గుర్తిస్తామని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
నిట్ నెం. 69/2022-23 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేదీ: 30.08.2022
అనకాపల్లి వద్ద విశాఖపట్నం (R&B) డివిజను యందు రూ.2,23,615/-ల అంచనా వ్యయంతో 1 పనికిగాను ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానింపబడుచున్నది. ఆన్‌లైన్ యందు బిడ్‌ల జారీకి చివరి తేదీ: 05.09.2022న మ.3.00గం.ల నుండి 12.09.2022న మ.3.00గం.ల వరకు. మరిన్ని వివరములను ఇ-మార్కెట్ ప్లేస్ http://www.apeprocurement.gov.in పై చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B) విశాఖపట్నం @ అనకాపల్లి
DIPR.No. 5787/CL/Advt/1/1/2022-23 తేదీ: 05.09.2022

వార్త

రచయిత ఆవేశం రచన చేసేవరకే కాదు, సమాజం మారే వరకూ ఉండాలి.

-చార్లెస్ డీగాల్

# విజేత లిజ్‌ట్రస్

బ్రిటన్ ప్రధానమంత్రిగా ముందునుంచి అంచనావేసిన ప్రస్తుత విదేశాంగమంత్రి లిజ్‌ట్రస్ ఎన్నికయ్యారు. తన సమీపప్రత్యర్థి భారత సంతతికి చెందిన రిషి సునక్‌పై కన్సర్వేటివ్ పార్టీపరంగా ఆమె ఆధిక్యత సాధించి విజేతగా నిలిచారు. 2015లో ఎన్నికలు జరిగిన తర్వాత నాలుగో ప్రధాన మంత్రిగా లిజ్‌ట్రస్ ప్రమాణంచేస్తున్నారు. ప్రస్తుతం బ్రెగ్జిట్ అనంతర సమస్యలతోపాటు, జీవన వ్యయభారం, పారిశ్రామిక అశాంతి, ఆర్థికమాంద్యం వంటి సమస్యలతో సతమతం అవుతున్న బ్రిటన్‌లో లిజ్‌ట్రస్ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ఆర్థిక వృద్ధికి బాటలు వేస్తామని, పన్నులను తగ్గించి సామాన్య,మధ్యతరగతి వర్గాలకు మేలుచేస్తామని ఆమె ఎన్నికల ప్రచారం నుంచీ హామీలు కురిపించారు. పన్నులు తగ్గించడం ద్వారా ఆర్థికవృద్ధిని కూడా ప్రోత్సహిస్తామని చెప్పారు. అంతేకాకుండా ప్రజల ఇంధన బిల్లులు తగ్గింపునకు కూడా మద్దతిస్తామని, అంతేకాకుండా బ్రిటన్‌ను దీర్ఘకాలికంగా సతమతం చేస్తున్న ఇంధన సరఫరాపై కూడా దృష్టి సారిస్తామని ట్రస్ స్పష్టం చేసారు. ఎన్నికల ఫలితాల అనంతరం ట్రస్ మాట్లాడుతూ బ్రెగ్జిట్‌తోపాటే ప్రస్తుతం బ్రిటన్‌ను వేధిస్తున్న ఆర్థిక సమస్యలను సత్వరమే పరిష్కరించాల్సిన అవసరం ఉంది. 1.60 లక్షల మంది ఆన్‌లైన్, పోస్టల్ బ్యాలట్లను టోరీపార్టీ సభ్యులు లిజ్‌ట్రస్‌కే ఎక్కువ మద్దతునిచ్చారు. భారత సంతతికి చెందిన మాజీ ఆర్థికమంత్రి రిషిసునక్ కూడా ఆమెకు చివరి వరకూ పోటీనిచ్చారు. బ్రిటన్‌లో మూడో మహిళా ప్రధానమంత్రిగా ఆమె ఇపుడు బాధ్యతలుచేపడుతున్నారు. మార్గరెట్ థాచర్, థెరెస్సామే తర్వాత ఇపుడు లిజ్‌ట్రస్ ప్రధానిగా ప్రమాణంచేస్తున్నారు. ఆక్స్‌ఫర్డ్‌లో 1975 జులై 26న జన్మించిన లిజ్‌ట్రెస్ గణితశాస్త్రంలో ప్రొఫెసర్ కుటుంబంలో జన్మించారు. ఆమె తల్లి కూడా ఒక నర్సుగాను ఉపాధ్యాయురాలిగా పనిచేసారు. కుటుంబం తర్వాత స్కాట్లాండ్‌కు మారిన తర్వాత 1985నుంచి కొద్దికాలం కెనడాలో నివసించారు. ఛార్టర్డ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్‌గా కూడా అర్హతసాధించిన ట్రస్ తదనంతరం రాజకీయాల్లోకి వచ్చారు. 1996లోనే ఆమె కన్సర్వేటివ్ పార్టీలో చేరి లండన్‌లోని గ్రీన్‌విచ్ బరో మండలికి పోటీ చేసి పరాజయం పొందారు. అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చిన లిజ్‌ట్రస్ బోరిస్‌జాన్సన్ మంత్రివర్గంలో విదేశాంగ మంత్రిగా పనిచేసారు. ముందు బ్రెగ్జిట్‌ను తీవ్రంగా వ్యతిరేకించిన ఆమె ఆర్థిక భారం పెరుగుతుందని చెపుతూ వచ్చారు. అయితే తర్వాత తన వైఖరిని మార్చుకున్నారు. ఐరన్‌లేడీగా తనకున్న భావాలను నిర్మొహమాటంగా చెప్పే మనస్తత్వం ఉన్న లిజ్‌ట్రస్‌కు ఇపుడు బ్రిటన్ ప్రధానమంత్రి పదవి సవాళ్లతో కూడుకున్నదే. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను అంతర్జాతీయ వేదికలపై కూడా నిర్మొహమాటంగా ఖండించారు. రష్యా వైఖరిని ముందునుంచి బ్రిటన్ వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. రాజరిక వ్యవస్థను రూపుమాపాలని మొట్టమొదటిసారి 1994లోనే ఆమె లిబరల్ డెమొక్రాటిక్‌పార్టీలో ప్రసంగించారు. తర్వాత కొన్నాళ్లకు కన్సర్వేటివ్‌పార్టీలో చేరి ముందు కౌన్సిలర్‌గా గెలిచి తన కెరీర్‌కు బాటలు వేసుకున్నారు. ముందు ఇంధన కంపెనీ షెల్‌లో పని చేసిన ఆమె తర్వాత టెలికమ్యూనికేషన్స్ రంగంలో పనిచేసి రాజకీయాల్లోకి వచ్చారు. ఆగ్నేయలండన్‌లో నాలుగేళ్లపాటు కౌన్సిలర్‌గా వ్యవహరించిన ట్రస్ 2010లో ఎంపిగా వచ్చారు. అప్పటి పార్టీ నేత డేవిడ్ కేమరూన్ మైనార్టీ అభ్యర్థులను ప్రోత్సహించిన క్రమంలో లిజ్‌ట్రస్ క్రమేపీ పార్టీలో ఎదిగారు. ఆమె తనతో పనిచేస్తున్న అకౌంటెంట్‌నే వివాహమాడి తన వైవాహిక జీవితంపై వస్తున్న ప్రచారానికి చెక్‌పెట్టి విమర్శకుల నోళ్లు మూయించారు. లిజ్‌ట్రస్ ఎన్నిక కావడానికి ప్రధాన కారణాలు కూడా లేకపోలేదు. బోరిస్ జాన్సన్‌ను తీవ్రంగా వ్యతిరేకించిన రిషి సునక్ ఎట్టి పరిస్థితుల్లోను ప్రధానిగా రాకూడదన్న కృతనిశ్చయంతో మాజీ ప్రధాని జాన్సన్ ఉన్నారు. రిషిసునక్ కంటే లిజ్‌ట్రస్ మేలన్న భావన తీసుకురావడంలో టోరీ ఎంపిలకు ఆయన అవగాహన కల్పించడంలో కూడా సఫలీకృతులయ్యారు. అంతేకాకుండా పార్టీగేట్ కుంభకోణాలు,తన సొంత ఇంటికి వేసిన ఖరీదైన చిత్రాలకు ప్రభుత్వ నిధులు వినియోగం వంటి వాటిపై ఆయన ఆరోపణలు ఎదుర్కొనడంతోపాటు విపక్ష లిబర్ డెమొక్రాట్స్ నుంచి అవిశ్వాసం వరకూ వెళ్లారు. యూరోపియన్ యూనియన్ నుంచి వీడి బ్రిటన్‌ను స్వతంత్ర వ్యవస్థగా మార్చేందుకు ఇపుడిపుడే ప్రణాళికలు వేస్తున్న బోరిస్ జాన్సన్‌కు ఎదురైన ఈ అంతర్గత తిరుగుబాటు ఆయన్ను తీవ్రంగానే బాధించింది. అందుకు ప్రధాన కీలక భాగస్వామి రిషిసునక్ అనే ఆయన విశ్వసించారు. అందువల్లనే చివరి వరకూ పోటీలో నిలిచిన సునక్, లిజ్‌ట్రస్‌లలో ఆయన లిజ్‌ట్రస్‌కే మొగ్గుచూపించారు. అందులోనూ దేశాన్ని 200 యేళ్లకుపైగా పాలించిన వలస వాదుల రాజ్యంలో ఒక భారత సంతతికి చెందిన వ్యక్తిని ప్రధానిగా నిలిపేందుకు కన్సర్వేటివ్ పార్టీలో కూడా భిన్నాభిప్రాయాలు వచ్చాయన్నది నిర్వివాదాంశం. ఏది ఏమైనా చిట్టచివరి వరకూ గట్టిపోటీ ఇచ్చిన రిషిసునక్‌ను లిజ్‌ట్రస్ తన మంత్రివర్గంలోకి తీసుకుంటారా లేదా అన్నది కూడా సందిగ్ధమే. సునక్ తాను బ్రిటన్ ఆర్థిక వృద్ధికి పాలక ప్రభుత్వంతో కలిసి పనిచేస్తానని ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ప్రకటించారు. మొత్తంగా చూస్తే ఎన్నికలు జరక్కుండానే బ్రిటన్‌లో నాలుగో ప్రధానిగా బాధ్యతలు స్వీకరిస్తున్న లిజ్‌ట్రస్ సవాళ్ల బాటలో ముందుకు సాగాల్సిందే. అందుకు ఆదేశంలో ఎదుర్కొంటున్న సమస్యలే అని చెప్పకతప్పదు.

విధుల నిర్వహణ మార్గమే పేరుప్రతిష్ఠల సంపాదనకు దారితీస్తుంది.



మహాత్మాగాంధీ

సాధన లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్ల కోసం వెతకడం వంటిది.



విశ్వేశ్వరయ్య

# రిజర్వేషన్ల ఎత్తివేతకు కుట్ర?

*బ్రిటిషు ప్రభుత్వ కాలంలో 1931లో జరిగిన జనాభా గణన సమయంలో కులాల వారీగా జనాభా గణన చేశారు. మండల కమిషన్ బిసి గణన చేసినప్పటికీ, ఈ కమిషన్ కూడా 1931 సంవత్సరం నాటి జనాభా గణాంకాలనే ప్రామాణికంగా తీసు కొంది. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా కులాలవారీగా బిసివర్గాల జనాభా వివరాలు సేకరించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. త్వరలో జరగబోయే జనాభా లెక్కల సేకరణలో భాగంగా వెనుకబడిన కులాల వివరాలు సేకరించనున్నారు. ఓబిసి కులాల జనాభా వివరాల సేకరణ నిర్ణయంతోపాటు ఓబిసిలకు రాజకీయంగా కూడా రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయం చేసినట్లయితే దేశ చరిత్రలోనే కాకుండా ఒబిసిల హృదయంలో ప్రధానమంత్రి మోడీ శాశ్వతంగా నిలిచిపోతారు.*



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ జర్నలిస్టు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం క్రమంగా విద్యాపరంగా రిజర్వేషన్లు ఎత్తివేయాలనే ఆలోచన చేస్తోంది. కేంద్రప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న జాతీయ విద్యా విధానం 2020 అందుకు ఉదాహరణగా చెప్పవచ్చు.జాతీ విద్యావిధానం 2020లో 1.1, 1.4, 2.3, 3.4, 4.44, 6.2,6.9, 6.16, 12.4, 14.4(బి),21.9,26.3 చాప్టర్లలో రిజర్వేషన్లు ఎత్తివేతకు సంబంధించిన అంశాలు ఉన్నాయి. ప్రస్తుతం రాజ్యాంగపరంగా ఎస్సీ, ఎస్టీ, ఒబిసి వర్గాలకు లభిస్తున్న రిజర్వేషన్ సదుపాయాలను జాతీయ విద్యావిధానాన్ని ప్రాతిపదిక చేసుకొని కేంద్రప్రభుత్వం కేవలం ఒక జీ.వోతో ప్రాథమిక విద్య నుంచి విశ్వవిద్యాలయం వరకు విద్యాసంస్థలలో రిజర్వేషన్లు నిలిపివేసింది. అదేవిధంగా కేటగిరిల ప్రాతిపదికన ప్రస్తుతం అందిస్తున్న స్కాలర్‌షిప్‌లను కూడా రద్దుచేసి, కేవలం మెరిట్ ఆధారంగా మాత్రమే స్కాలర్ షిప్‌లు అందిస్తారు. బి.పి మండల్ సమర్పించిన నివేదిక మేరకు కేంద్రప్రభుత్వం విద్య,ఉద్యోగాలలో ఒబిసిలకు కేవలం 27శాతం అమలు చేయడం ప్రారంభించినా (27సంవత్సరాలలో) నేటివరకు ఏవిభాగంలోనూ ఒబిసిల సంఖ్య 27శాతానికి చేరలేదు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని విభాగాలలో నేటికీ ఒబిసిలు కనిపించని స్థితి ఉంది. కేంద్రప్రభుత్వం ఓబిసి విభాగం సమాచారం ప్రకారం కేంద్ర ప్రభుత్వంలో గ్రూప్‌-ఎ అధికారుల సంఖ్య 84,705 మంది కాగా అందులో ఒబిసిలు 11,016 మంది(13.1 శాతం) మాత్రమే. గ్రూప్‌-బి అధికారులు 2,90,941 మందిగా ఉండగా వారిలో ఒబిసిలు 42,995 మంది(14.78 శాతం) మాత్రమే. చివరికి క్లరికల్ పోస్టులలో కూడా ఒబిసిలు 22.65 శాతం మాత్రమే. ఐఐటి, ఐఐఎంలను భారతదేశంలో ఉన్నతశ్రేణి విద్యాసంస్థలుగా భావిస్తారు.ఈ సంస్థలలో పనిచేసే ప్రొఫెసర్లలో కూడా ఒబిసిల సంఖ్య నామమాత్రమే. దేశంలో ఉన్న మొత్తం 23ఐఐటిలలో మొత్తం 8,856 మంది ప్రొఫెసర్లు పనిచేస్తుండగా అందులో ఒబిసిలు 329 మంది, ఎస్సీలు, 149 మంది, ఎస్టీలు 21 మంది ఉన్నారు. ఇక దేశంలో ఉన్న 18 ఐఐఎంలలో మొత్తం 784 ప్రొఫెసర్లలో ఒబిసిలు 27మంది, ఎస్సీలు 8మంది, ఎస్టీలు ఇద్దరు పనిచేస్తున్నారు. ఇంకా చెప్పాలంటే దేశంలో 40 సెంట్రల్ యూనివర్సిటీలు ఉన్నాయి.వీటిలో ప్రస్తుతం 1125 మంది ప్రొఫెసర్లు పనిచేస్తుండగా వీరిలో ఒబిసిలు ఒక్కరు కూడాలేరు. ఎస్సీలు 39మంది, ఎస్టీలు 8మంది ఉన్నారు. ఈ సంస్థలలో పని చేస్తున్న మొత్తం 2620 మంది అసోసియేట్ ప్రొఫెసర్లలో కూడా ఒబిసిలు ఒక్కరు కూడా లేరు. ఎస్సీలు 130 మంది, ఎస్టీలు 34 మంది ఉన్నారు. ఇక అసిస్టెంట్ ప్రొఫెసర్లు మొత్తం 7741 మంది ఉండగా అందులోఒబిసిలు 1113 మంది, ఎస్సీలు 931 మంది, ఎస్టీలు 423 మంది పనిచేస్తున్నారు. అదేవిధంగా కేంద్రప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలకు సంబంధించిన కార్యాలయాలలో మొత్తం 89 మంది సెక్రటరీలు, 93మంది అడిషనల్ సెక్రటరీలు పనిచేస్తుండగా వీరిలో ఒక్కరు కూడా ఒబిసిలు లేరు. న్యాయ స్థానాల విషయానికి వస్తే భారతదేశంలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులు చీఫ్ జస్టిస్ లలిత్‌తోసహా మొత్తం34 మంది న్యాయమూర్తులు ఉండగా వీరిలో ఒబిసి,ఎస్సీ సామాజిక వర్గాల నుంచి కేవలం ఒక్కొక్కరు మాత్రమే సేవలందిస్తున్నారు. వెనుకబడిన తరగతులు విభజనకు సంబంధించి ఉత్తర్వుల కోసం దేశ వ్యాప్తంగా బిసివర్గాలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నాయి. ఓబిసి జాబితాలోని అన్నికులాలకు న్యాయం జరిగే విధంగా ఓబిసి వర్గీకరణ చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను ఢిల్లీ హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ జి.రోహిణి నేతృత్వంలో అక్టోబర్ 2, 2017న కమిషన్ ఏర్పాటు చేశారు.ఆనాడు నిర్ణయించిన ప్రకారం ఈ కమిషన్ 12వారాల నివేదిక సమర్పించాల్సి ఉంది. కానీ



మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ నివేదిక సిద్ధం కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇటీవల కేంద్రప్రభుత్వం కమిషన్ పదవీకాలంలో ఆరు నెలల పొడిగింపునకు కేంద్రమంత్రివర్గం పొడిగించింది. ఈ గడువు కూడా జులై 31వ తేదీతో ముగిసింది. ఇతర వెనుకబడిన తరగతుల వర్గీకరణ అంశం రాజకీయపార్టీల ఓట్లు సమీకరించే సాధనంగా మారినట్టుగా కనిపిస్తోంది. వెనుకబడిన తరగతులకు సంబంధించి తెలుగు రాష్ట్రాలతో సహా అనేక రాష్ట్రాలలో బిసి రిజర్వేషన్లను ఎబిసిడివర్గాలకు విభజన చేసి అమలు చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం మాత్రం ఒబిసి రిజర్వేషన్లను అమలుచేసే సమయంలో ఒబిసిలందరిని ఒకే కేటగిరిగా పరిగణిస్తోంది.ఒబిసి జాబితాలో 2,600కుపైగా కులాలు ఉన్నాయి. అయినా రిజర్వేషన్ ఫలాలను మాత్రం అభివృద్ధి చెందిన నాలుగైదు బిసికులాలవారే అందిపుచ్చుకుంటున్నారు.జస్టిస్ రోహిణి కమిషన్ ప్రాథమికంగా సేకరించిన సమాచారం ప్రకారం మొత్తం ఒబిసికులాలలో దాదాపు900బిసి కులాలు విద్య,ఉద్యోగం,స్వయం ఉపాధి వంటి అంశాలలో ఒక్క ప్రయోజనం కూడా పొందలేదు. రాజకీయాలలో కూడా ఇదే పరిస్థితి. మండల కమిషన్ నివేదిక ప్రకారం దేశ జనాభాలో 52శాతం బిసి సామాజికవర్గాలు ఉన్నప్పటికీ చట్టసభలలో బిసి సభ్యుల సంఖ్యఏనాడు 20 శాతానికి మించలేదు. అగ్రకులాలు ప్రాధాన్యత కలిగిన హర్యానా, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర వంటిరాష్ట్రాలలో బిసి పార్లమెంటు సభ్యుల సంఖ్య 12 శాతానికి మించడం లేదు. తెలుగు రాష్ట్రాలలో మొత్తం జనాభాలో 52 శాతం బిసిలు ఉన్నారంటూ రాజకీయ పార్టీల నేతలు పదేపదే వ్యాఖ్యానిస్తుంటారు. జనాభా నిష్పత్తి ప్రకారం చూస్తే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీలో ఉన్న 296 స్థానాలకుగాను కనీసం 148 స్థానాలు బిసిలకు చెందాలి. కాని ఆయా పరిస్థితులు, పార్టీ అవసరాలను బట్టి 90 నుంచి 100 స్థానాలను మాత్రమే బిసిలకు కేటాయిస్తున్నారు. ఆ స్థానాలను కూడా సంఖ్యాపరంగాను, ఆర్థికంగా ముందున్న కొన్ని కులాలకు చెందిన వారికిమాత్రమే కేటాయిస్తున్నాయి. బిసిలలో తీరప్రాంతంలో సంఖ్యాపరంగా ఎక్కువగా ఉండే అగ్నికుల క్షత్రియులు, తెలంగాణలో ఎక్కువగా ఉన్న ముదిరాజ్‌లకు మాత్రం రెండు స్థానాలను కేటాయిస్తున్నారు. సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్న ఆయా సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు సీట్లు ఇస్తే చాలు, మిగిలిన బిసి కులాలను ఖాతరు చేయాల్సిన అవసరం లేదనే భావనలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. నిజానికి సంఖ్యాపరంగా యాదవ, గౌడవంటి కులాలు ఆధిక్యత కలిగిఉన్నప్పటికీ మిగిలిన నాయీ బ్రహ్మణ, విశ్వబ్రాహ్మణ, శాలివాహన, రజక, మహేంద్ర వంటి కులాల సంఖ్య కలిపితే 52 శాతం బిసి జనాభాలో 30 నుంచి 32శాతం ఉంటారు. కాని విడివిడిగా ఆయా కులాల సంఖ్యాబలం తక్కువగా ఉండటం వల్ల వారిని పట్టించుకొనే స్థితి కనిపించడం లేదు. ఉద్యోగాల విషయంలో కూడా ఏ ప్రభుత్వ కార్యాలయంలో కూడా నిష్పత్తి ప్రకారం కనిపించదు. ఇటువంటి అనేక సమస్యలకు జస్టిస్ రోహిణి కమిషన్ నివేదిక ద్వారా పరిష్కారం లభిస్తుంది. అందువల్ల రోహిణి కమిషన్ తక్షణం నివేదిక సమర్పించేలా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, వాణిజ్యరంగాలలో ఇంతటి వివక్షత కొనసాగుతుండగా కేంద్రప్రభుత్వం వివక్షతను తొలగించడానికి బదులుగా నూతన విద్యావిధానం పేరుతో అసలు రిజర్వేషన్లను రద్దుచేయాలనే ఆలోచన చేస్తోంది. వెనుకబడిన తరగతులకు తీవ్ర ద్రోహం కలిగించే నూతన విద్యావిధానం 2020ను తక్షణం విరమించుకోవాలని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఆదర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఎంప్లాయిస్ వెల్‌ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జి.కరుణానిధి డిమాండ్ చేస్తున్నారు. స్వాతంత్ర్య భారతదేశంలో ఇప్పటివరకు శాస్త్రీయంగా వెనుకబడిన కులాల వివరాలను సేకరించలేదు. బ్రిటిషు ప్రభుత్వ కాలంలో 1931లో జరిగిన జనాభా గణన సమయంలో కులాల వారీగా జనాభా గణన చేశారు. మండల కమిషన్ బిసి గణన చేసినప్పటికీ, ఈ కమిషన్ కూడా 1931 సంవత్సరం నాటి జనాభా గణాంకాలనే ప్రామాణికంగా తీసు కొంది. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా కులాలవారీగా బిసి వర్గాల జనాభా వివరాలు సేకరించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. త్వరలో జరగబోయే జనాభా లెక్కల సేకరణలో భాగంగా వెనుకబడిన కులాల వివరాలు సేకరించనున్నారు. ఒబిసి కులాల జనాభా వివరాల సేకరణ నిర్ణయంతోపాటు ఒబిసిలకు రాజకీయంగా కూడా రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయం చేసినట్లయితే దేశ చరిత్రలోనే కాకుండా ఒబిసిల హృదయంలో ప్రధానమంత్రి మోడీ శాశ్వతంగా నిలిచిపోతారు. ●

# నాయకుల ప్రవర్తనలో మార్పు రావాలి!

రావుశ్రీ

మన స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితాలను త్యాగంచేసి, సాధించిపెట్టిన ప్రజాస్వామ్యం నేటి వివిధ పార్టీల నేతల వలన మూకస్వామ్యంగా మారటం పట్ల ప్రజాస్వామ్య వాదులు ఆందోళన చెందుతున్నారు.ఒక మతాన్ని, ఒకవర్గాన్ని లక్ష్యంగా చేసుకుని, కావాలనే కించపరిచే విధంగా, మాట్లాడటం ద్వారా ఆయా పార్టీల మెప్పు పొందడానికి, హీరోగా మారడానికి, మీడియా, పత్రికల్లో పతాక శీర్షికన నిలవడానికి ఒకరికి మించి ఒకరు ఇటీవల పోటీపడుతూ ఉండుట విస్మయానికి గురిచేస్తోంది.కొన్ని సందర్భాల్లో అభాసుపాలుఅవుతున్నారు. నుపూర్‌శర్మ, రాజాసింగ్ తాజా ఉదాహరణలుగా మనముందు కనపడుతున్నారు. శృతిమించి ప్రవర్తించుట వలన సొంత పార్టీ నుంచే బయటకు పంపే పరిస్థితి ఏర్పడింది. తస్మాత్ జాగ్రత్త. మరెందరికో ఇది ఒక గుణపాఠం వలే తీసుకోవాలి. అసలు ప్రజాస్వామ్యవ్యవస్థలో, అధికారంలోకి వస్తే,ఏమి చేసేరో, ఏమి చేస్తామో, చెప్పి ప్రజలను ఓట్లు అడగాలి.కానీ ఇటీవల కాలంలో ఏ ఎన్నికలు జరుగుతున్నా, వివిధ ప్రాంతాల ప్రజల మధ్య చిచ్చు రాజేసే విద్వేష ప్రసంగాలు చేస్తూ ఓట్లు దండుకునే పరిస్థితికి దిగజారడం భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయని మచ్చలా తయారవుతుంది. ఇకనైనా అన్ని పార్టీలు తమ సభ్యులకు ప్రవర్తనా నియమావళి కఠినంగా అమలు చేయాలి. లేకపోతే ఉగ్రవాదుల కంటే ప్రమాదంగా తయారై, దేశంలో అనేక ప్రాంతాలను కలహాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చివేస్తారు. ఉద్రిక్తత స్థలాలుగా మారిపోతాయి. శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడుతుంది. ప్రజలమధ్య అనైక్యత పెరిగి, తరచూ సమస్యాత్మక గ్రామాలుగా,పట్టణాలుగా మారిపోయి తరచూ 144సెక్షన్, కర్ఫ్యూలతో భయం గుప్పిట్లో ప్రజలు తిరిగే పరిస్థితి ఏర్పడుతుంది. ఇదేనా ఈ 75 సంవత్సరాల అమృతోత్సవం సంబరాలవేళ మనం సాధించిన ఘనత, అవినీతి మీద వేలు వేసుకొనే పరిస్థితి ఏర్పడుతుంది. ఇది ఏమాత్రం ఎవరికీ, శ్రేయోస్కరం కాదు అని గ్రహించాలి. ఇప్పటికే అంతర్జాతీయంగా, భారత దేశంలో లౌకికవాదానికి విఘాతం కలుగుతోందని అనేకదేశాలు, సర్వేలు చెబుతున్నాయి. విద్వేష ప్రసంగాలు, అన్‌పార్లమెంటరీ పదాలు ప్రయోగించడం, అసభ్యంగా ప్రవర్తించడం, అవినీతికి పాల్పడటం వంటివి దాదాపు దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నేతల్లో సర్వసాధారణంగా మారిపోతున్నాయి. ఇకనైనా అన్ని పార్టీలు సమాలోచనలు జరిపి, ప్రజాస్వామ్య పార్లమెంటరీ విధానానికి అనుగుణంగా చికిత్స ప్రారంభించాలి. లేకపోతే ఉగ్రవాదులు అయితే కొంతమందిని, కొన్ని ప్రాంతాలను టార్గెట్ చేస్తారు. కానీ ఈ నవీన ఉగ్రవాదులు తమ మాటలు చేష్టలు, ద్వారా మొత్తం దేశాన్నే ప్రమాదంలో పడేస్తారు. నిన్నటిదాకా ఉత్తరభారతదేశంలో కనపడే ఇటువంటి విద్వేష నేతలు, ప్రసంగాలు, ప్రాంతాలు, ఇప్పుడు మన దక్షిణాదిలో పెరుగుట ఆందోళన కలిగిస్తుంది. ఇది చాలా ప్రమాదకరం అని అందరూ గ్రహించాలి. నియమ నిబంధనలు అతిక్రమించి ప్రవర్తిస్తున్న నేతలు, ప్రజాప్రతినిధులపై తక్షణమే ఆయా పార్టీలు కఠిన చర్యలు తీసుకోవాలి.అప్పుడు మాత్రమే ప్రజాస్వామ్య విలువలు కాపాడబడతాయి. ప్రపంచంలోనే భారత్, ఉన్నత ప్రమాణాలు గల దేశంగా మన్ననలను పొందుతుంది. టీవి డిబేట్‌లలో పాల్గొనే రాజకీయ నాయకులు తరచూ ఉద్రేకపడటం,నోరుజారడం, అన్‌పార్లమెంటరీ పదాలు ప్రయోగించడం పరిపాటిగా మారుతుంది. సభ్యసమాజం, మహిళలు, చిన్న పిల్లలు విస్తుపోవడం జరుగుతుంది.విచిత్రం ఏమిటంటే ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ డే సందర్భంగా ఇచ్చే సందేశాల్లో కూడా దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడే ప్రధాని, ముఖ్యమంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా సంబంధిత సందేశం ఇవ్వకుండా ఎన్నికల సభల్లో మాట్లాడే భాష, వేషాలతో ప్రత్యర్థిపార్టీలను, నేతలను టార్గెట్ చేస్తూ మాట్లాడం ఎంతవరకూ సమంజసం?కొందరు పదవీలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో కనీసం మీడియా సమావేశంలో మాట్లాడుట లేదు.కనీసం వారు చేసే పాలన బేరీజు వేసుకోవడం లేదు. వారివారి పార్టీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తప్పు చేస్తున్నా, చూసి చూడనట్టు ఉంటున్నారు. క్రమశిక్షణా చర్యలు తీసుకోవడంలేదు. అందుచేతనే దురుసు ప్రవర్తన, విద్వేష ప్రసంగాలు రోజురోజుకు పలు చోట్ల పెరుగుతుంది. అందరూ గమనించాలి.అటువంటి వారికి, ప్రజలే తమ ఓటుతో గుణపాఠం చెప్పాలి. ●

# భవిష్యత్తు అంతా సోషలిజానిదే!

జె.జె.సి.పి. బాబూరావు

జార్ చక్రవర్తుల నియంతృత్వ పాలన నుండి రష్యాని విముక్తి చేసి ప్రపంచ చరిత్రలో తొలిసారి మార్క్సిస్ట్ సిద్ధాంతాన్ని అన్వయించి సోషలిస్ట్ ప్రభుత్వాన్ని స్థాపించి తద్వారా యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్‌ని తీర్చిదిద్ది లెనిన్ సరికొత్త చరిత్రని సృష్టించారు. సోషలిస్ట్ వ్యవస్థని ఆచరణలో శాస్త్రీయంగా ఆవిష్కరించిన లెనిన్ స్వల్ప కాలంపాటు మాత్రమే పాలించి రష్యాని ఆధునీకరించి సూపర్ పవర్‌గా తీర్చిదిద్దడంలో విశేషకృషి చేశారు. క్రమంగా సామ్రాజ్యవాద అమెరికాని ఢీకొట్టే దిశగా రష్యా ఎదగడం మొదలైంది. రష్యా మొదటి ప్రపంచ యుద్ధంలో ఆసక్తి చూపడం కన్నా ఆధునిక రష్యాన్ని తీర్చిదిద్దే దిశగా లెనిన్ అనుసరించిన విధానాలు దేశ ప్రగతికి ఎంతగానో దోహదం చేశాయని ఘంటాపథంగా చెప్పవచ్చు. లెనిన్ కాలం తర్వాత ఉక్కు మనిషి జోసెఫ్ స్టాలిన్ కాలంలోనూ రష్యా ఉత్కృష్ట ప్రగతిని సాధించింది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాలు చతికిలపడి పలచనమవడం దరిమిలా అమెరికన్ ఆధిపత్యాన్ని సవాల్‌చేసే దిశగా రష్యా ఎదిగి అమెరికా ఏకధృవ ప్రపంచానికి అడ్డుకట్ట వేయడం ద్వారాప్రపంచ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించింది. నిజానికి లెనిన్, స్టాలిన్‌ల పాలనా కాలాన్ని సోషలిస్ట్ పాలనలో ఉత్కృష్టయుగంగా పేర్కొనవచ్చు. ఆ తర్వాత వచ్చిన పాలకుల పాలనలో నామమాత్రంగా సోషలిస్ట్ విధానాలు అమలు కావడం గమనార్హం. జోసెఫ్ స్టాలిన్ పాలనతో ప్రభావితుడై కమ్యూనిస్ట్ పార్టీలో చేరి అంచెలంచెలుగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యునిగాను, కేంద్ర కార్యదర్శిగాను అంతిమంగా దేశ అధినేతగాను ఒదిగి, ఎదిగిన మిఖాయిల్ గోర్బచెవ్ ప్రారంభంలో సరికొత్త ఒరవడిని సృష్టించారు. ఆయన జాతీయంగాను, అంతర్జాతీయంగాను అనేక సమస్యలు పరిష్కరించారు. అమెరికా, రష్యాల మధ్య సుదీర్ఘ కాలంపాటు కొనసాగిన ప్రచ్ఛన్న యుద్ధాన్ని ముగించే దిశగా ప్రయత్నించి అప్పటి అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్‌తో జరిపిన చర్చలు ఫలప్రదం కావడం ఫలితంగా ప్రచ్ఛన్న యుద్ధం ముగిసింది. అయిననూ నేడు పలు దేశాలు తమ ఆధిపత్యం చెలాయించడం కోసం యుద్ధాలు సాగిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా అమెరికా తనకు అనుకూలంగా లేని అనేక దేశాలపై యుద్ధోన్మాదాన్ని నిరాటకంగా కొనసాగిస్తూనే కీలుబొమ్మ ప్రభుత్వాలని ఏర్పరచడంలో అమితాసక్తిని ప్రదర్శిస్తూ పైకిమాత్రం ప్రజాస్వామ్య సూత్రాలు వల్లిస్తూ అంతర్గతంగా నిరంకుశంగా వ్యవహరిస్తుంది. తాజాగా రష్యా ఉక్రెయిన్ దేశాల యుద్ధం, చైనా, తైవాన్ దేశాల యుద్ధ సన్నాహాలు ఉదాహరణలుగా పేర్కొనవచ్చు. తైవాన్ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా అనవసరంగా తలదూరుస్తూ అసహేతుకంగా వ్యవహరిస్తుంది. మిఖాయిల్ గోర్బచెవ్ నోబెల్ శాంతి బహుమతితోపాటు అనేక పురస్కారాలు పొందారు. ఆయన మొదట్లో నిబద్ధత కలిగిన కరుడుగట్టిన మార్క్సిస్ట్ లెనినిస్ట్‌గా పేరు గడించి శాస్త్రీయంగాను మార్క్సిజం, లెనినిజానికి కట్టుబడి ఉన్నాడు. అయితే క్రమంగా ఆయన సంస్కరణలు అవశ్యమని భావించి ప్రతిసారి స్టాలిన్ విధానాలను మెరుగుపరుస్తున్నని పేర్కొంటూనే స్టాలినిస్ట్ వ్యతిరేక వైఖరితో ముందుకు సాగాడు. ఆయన క్రమానుగతంగా స్టాలిన్ విధానాలను నిరసించసాగాడు. నికిటా కృశ్చెవ్ అనుసరించిన డీస్టాలినైజేషన్ సంస్కరణలను సమర్థించాడు. సంస్కరణలే సోషలిస్ట్ వ్యవస్థని మరింత ఉన్నంతంగా తీర్చిదిద్దబడతాయని భావించి ఆయన ఆ దిశగా ముందుకు సాగారు. కాని ఆ సంస్కరణలు అంతిమంగా సోవియట్ యూనియన్ పతనానికి దారితీయడం విషాదకరం. మిఖాయిల్ గోర్బచెవ్ చివరి దశలో దార్శనికతని విస్మరించి పెరిస్ట్రోయికా, గ్లాస్ నాస్త్ వంటి సంస్కరణలు ప్రవేశపెట్టారు. సంస్కరణల ద్వారా ఆర్థికరంగంలో మరింతగా వృద్ధి జరుగుతుందని ఆయన అసహేతుక నిర్ణయాలతో తప్పటడుగులు వేశారు. ప్రజలకు లభించిన అపరిమిత స్వేచ్ఛ తన ప్రభుత్వ మనుగడకు సవాలుగా నిలిచింది. జనాగ్రహం కట్టలు తెంచుకోవడంతో అంతిమంగా యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్ పతనానికి దారితీసింది. మిఖాయిల్ గోర్బచెవ్ అనుసరించిన దార్శనికత కొరవడిన అసహేతుక విధానాలతో దాదాపు డెబ్బైఐదేళ్లపాటు నిరాటకంగా కొనసాగిన తొలి సోషలిస్టు స్వప్నం ముక్కచెక్కలుగా ఛిద్రంకావడం పెను విషాదకరం. నేడు మిఖాయిల్ గోర్బచెవ్ మరణానంతరం సోషలిస్ట్ వ్యతిరేక వ్యక్తులు, శక్తులు గొప్ప యోధునిగా కీర్తిస్తున్నాయి. జన వ్యతిరేకతని పోగు చేసుకొని తీవ్ర ఆగ్రహావేశాలు కలిగి ఉన్న ఆయన సోషలిస్ట్ వ్యతిరేక శక్తులకు యోధుడుగా ఎలా కనిపిస్తున్నాడో అర్థంకావడం లేదు.ప్రపంచానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపిన లెనిన్ పోరాటం, స్టాలిన్ ఉక్కు సంకల్పాన్ని అంతిమంగా సోషలిస్ట్ వ్యవస్థ నిట్టనిలువునా కూలిపోవడానికి దోహదపడిన ఆయనను సోషలిస్ట్ వ్యతిరేకశక్తులు ఆ విధంగా ఆయనను కీర్తించడం సహజమే. అయితే గోర్బచెవ్ ప్రపంచ చరిత్రలో గొప్ప యోధుడు ఎంతమాత్రం కానేకాదు అనేది సాధారణీకరణ శ్రామిక జన బహుళ్యంలో గూడుకట్టుకొని ఉంది. సంక్షిప్తంగా చెప్పాలంటే అధినేతగా ఆఖరుదశలో నూతన ప్రపంచ ఉషోదయాన్ని సంస్కరణలతో అడ్డుకొని సోవియట్ యూనియన్‌లో సోషలిజం విచ్ఛిన్నానికి కారణభూతుడిగా నిలిచి తనచరిత్రని తానే సమాధి చేసుకున్న నేతగా ఆయనను పరిగణించవచ్చు. అయితే సోవియట్ యూనియన్‌లో సోషలిజం పతనం కావడంతో మానవజాతి మహాప్రస్థానం పెట్టుబడిదారీవిధానంతోనే పురోగమిస్తుంది. అని పెట్టుబడిదారులు నాడు కోడైకూశారు.కానీ అనతికాలంలోనే లాటిన్ అమెరికాలో పలుసోషలిస్ట్ ప్రభుత్వాలు ఏర్పడి నిరాటకంగా కొనసాగుతున్నాయి.ఏదిఏమైనా పెట్టుబడిదారీ పీఠాలు కదిలిపోవడం ఖాయం. భవిష్యత్తుఅంతా సోషలిజానిదే అనిఘంటాపథంగా చెప్పవచ్చు.●

# ప్రజావాక్కు



## ఆర్థిక అసమానతలను తగ్గించాలి

దేశంలో నానాటికీ పెరుగుతున్న అసమానతలను తగ్గించేందుకు కృషి చేయాలన్న ఆర్థిక మండలి సూచనలు ప్రభుత్వాలకు శిరోధార్యం కావాలి. దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న వారి సంఖ్య గతఅయిదేళ్లలో12శాతం పెరగడం,టోకు ద్రవ్యోల్బణం ప్రభావం రిటైల్ ద్రవ్యోల్బణంపై పడిన కారణంగా నిరుపేదల సంఖ్యపెరగడం తిరోగమనానికి సంకేతం. కరోనా ముందు కనిష్ఠ నెలసరి ఆదాయం లేనివారు 40 శాతం కాగా ప్రస్తుతానికిఅది70శాతానికి పెరిగింది.కరోనా మిగిల్చిన కష్టాలను తీర్చడంపై ఆర్థికశాఖ దృష్టి సారించడం లేదని ఆర్థిక మండలితోపాటుక్రిసిల్ అధ్యయనం కూడా తేటతెల్లం చేస్తోంది. చమురు, గ్యాస్‌ధరలను ప్రభుత్వం స్వల్పంగా తగ్గించినా ఆ ప్రభావం నిత్యావసర సరుకులపై ఇంకా పడలేదు. మహిళలకు, యువకులకు కొవిడ్ ముందు ఉపాధి అవకాశాలను పునరుద్ధరించాలి. నానాటికీ పెరుగుతున్న ఆర్థిక అంతరాలను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలి.

-ఎం.కనకదుర్గ, తెనాలి,గుంటూరుజిల్లా

## పట్టిసీమ నీరు విడుదల చేయాలి

కృష్ణాడెల్టాకు ముందుగా సాగునీరు వదిలిన ప్రభుత్వం ఇప్పటివరకు పట్టిసీమ నీటిని విడుదల చేయడంలో మౌనం వహించడం సరికాదు. కృష్ణాడెల్టా ఆయకట్టులో లేని గన్నవరం, మైలవరం, దెందులూరు నియోజకవర్గాలలోని కొన్ని గ్రామాల భూములకు పట్టిసీమ నీరే దిక్కు. ఇప్పుడు వర్షాలు కూడా ఆశాజనకంగా లేవు. వర్షాలు లేక వరిపొలాలు బెట్టకు వస్తున్నాయి. ఈపరిస్థితుల్లో ప్రభుత్వం మరింత ఆలస్యం చేయకుండా పట్టిసీమ నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలు కాపాడాలి. ఈ ప్రాంతం ప్రజాప్రతినిధులు చొరవ చూపి, నీరు విడుదల చేయించి, రైతులను ఆదుకోవాలి.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## గుంతలు పూడ్చండి!

ఎన్నికలకు ముందే మూడు రాజధానులంటూ ఓ కొత్త మంత్రిగారు ఊకదంపుడు మొదలెట్టారు. సంపూర్ణ మద్యనిషేధం అమలు జరిపే ప్రజలను ఓట్లుఅడుగుతామన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసే ఎన్నికలకు వెళతాం అని మరో మాట చెప్పారు. ఇలా పాలకుల బడాయి కబుర్లకు కొదవ లేదు. కనీసం రోడ్లపై పడిన గుంతలను పూడ్చలేని వారి సొల్లు కబుర్లకు ప్రజలు నవ్వుకుంటున్నారు.

-తలశిల రాజేంద్రప్రసాద్, పెనమలూరు, కృష్ణాజిల్లా

## ప్రజల ప్రాణాలకు భరోసా ఏది?

రాష్ట్రంలో అతిసార, డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు, విషజ్వరాలతో ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. నగరాలు, పట్టణాలు, పల్లెల్లో పారిశుధ్యం పూర్తిగా లోపించింది. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఈ వ్యాధులు విజృంభిస్తున్నా పాలకులుఅప్రమత్తం కావడంలేదు.వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేదు. అధికారుల్లో జవాబుదారీతనం అంతకంటే లేదు. పత్రికల్లో పూర్తి ఆధారాలతో ప్రభుత్వ శాఖల్లో లోపాలను ప్రచురిస్తుంటే అధికారులు నిర్లజ్జగా పొంతన లేని సమాధానాలు, వాదనలతో దిగజారి మాట్లాడుతున్నారు. ఇంతకన్నా సిగ్గుచేటు ఏముంది?.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## సంస్కారవంతులు

పిచ్చివాడి చేతిలోరాయిలా మనరాజకీయ నాయకులు వ్యాఖ్యలు చేస్తుండడం దురదృష్టకరం. అవి స్త్రీలపట్ల వారి ఆలోచనను తేటపరుస్తున్నాయని చెప్పుకోవచ్చు. ఈ పురుషాధిక్య సమాజంలో స్త్రీలు ఇంకా అల్పులుగా, అధములుగా భావించబడడం మహాఘోరం.శారీరకంగాను,మానసికంగాను వారు బలిపశువులుగా లెక్కింపబడడం మరింతఘోరం. జీవితఖైదు అనుభవిస్తున్న కిరాతక మృగాళ్లు సంస్కారవంతులుగా పరిగణించబడి ప్రభుత్వం వారికి శిక్షలలోనూ రాయితీ ప్రకటించి విముక్తులను చేసి విడుదల చేయడం ఒక దుష్టసాంప్రదాయానికి సంకేతంగా నిలిచిపోతుంది. దానికితోడుగా విడుదలైన ఆ మృగాళ్లకు స్వాగతాలు పలకడం,సత్కారాలు జరపడం ఆందోళన కలిగించడమే కాకుండా సమాజం ఇంతగా దిగజారిపోయిందా, పతనం అయిపోయిందా అని ఆశ్చర్యం కలిగిస్తోంది. అది ఎటువంటి సంకేతాలకు హెచ్చరికలకు స్థానం అయిందో వేచిచూడాలి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

## అన్న క్యాంటీన్ల ధ్వంసం సరికాదు

రాష్ట్ర ప్రభుత్వం అటకెక్కించిన అన్న క్యాంటీన్ల పథకాన్ని ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నిర్వహించడానికి ముందుకు వస్తే పాలకపక్షం ఆ క్యాంటీన్ల ధ్వంసానికి పూనుకోవడం సరికాదు. వాస్తవానికి అధికార పక్షం అంతకంటే మెరుగైన భోజనం పేదలకు పెట్టి వారి మెప్పుపొందాలి. అలాకాకుండా పేదల కడుపు కొట్టే ఉన్మాద చర్యలను ఎవరూ హర్షించరు, ఆమోదించరు. ఇలాంటి ప్రజావ్యతిరేక కార్యకలాపాలతో పాలకులు ప్రజలకు మరింత దూరమవుతున్నారు. ఇదే ధోరణి కొనసాగితే వచ్చే ఎన్నికల్లో భంగపాటు తప్పదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, మర్లపాలెం, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

6-09Pg5:Layout 1 9/6/22 12:27 AM Page 1



## ఒక్కరోజులో కరోనా కేసులు 5903, మృతులు 9
## దేశంలో మొత్తం బాధితులు 4,44,59,867

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5903 కేసులు నమోదయ్యాయి.9మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,59,867కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38,80,464 మంది కోలుకోగా51,396మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,007కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,04,854కి చేరగా,79,48,226మంది వరకు కోలుకున్నారు.1,48,264మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 67,61,424కి చేరింది.అందులో 66,80,691మంది కోలుకున్నారు. 70,857మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,54,746కి చేరింది.అందులో 40,09,287మంది కోలుకున్నారు. 40,247 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,70,567కి చేరింది.అందులో35,27,521మంది కోలుకున్నారు.38,036మంది మరణించారు.

# బెంగళూరులో వర్ష బీభత్సం

### నదులను తలపిస్తున్న రోడ్లు, రంగంలోకి బోట్లు



**బెంగళూరు, సెప్టెంబరు 5:** బెంగళూరు నగరం గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అతలాకుతలమవుతోంది. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. సోమవారం తెల్లవారుజాము నుంచే కురుస్తున్న భారీవర్షాలకు రోడ్లు నదులను తలపిస్తున్నాయి. అనేక ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి. వరదల కారణంగా కాలనీలు నీటమునగటంతో పలువురు నీటిలో చిక్కుకుపోయారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి అధికారులు విపత్తు నిర్వహణ బృందాలను రంగంలోకి దింపారు. బోట్ల సహాయంతో అధికారులు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ప్రయత్నం చేస్తున్నారు. బెంగళూరులోని వర్తూరు శివారులో వరదలకారణంగా బోట్‌లను రంగంలోకి దింపారు. ఐటి హబ్ ఏరియా ముంపుకు గురైంది. బెల్లందూర్, సర్జాపుర రోడ్, వైట్‌ఫీల్డ్, ఔటర్ రింగ్ రోడ్, బిఇఎంఎల్ లే అవుట్ వంటి ప్రాంతాలు ఎక్కువగా భారీ వర్షాల కారణంగా ప్రభావితమయ్యాయి. ప్రజలు వరదలతో ముంపునకు గురైన ప్రాంతాల దృశ్యాలను ట్విట్టర్‌లో పంచుకుంటున్నారు. ఇదిలా ఉండగా, భారత వాతావరణశాఖ సెప్టెంబరు 9 వరకు కర్ణాటకలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బెంగళూరు, కోస్తా కర్ణటకలోని మూడు జిల్లాలు, రాష్ట్రంలోని కొండ ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

**వరదలతో ఐటి సంస్థలకు రూ.225 కోట్ల నష్టం**

నగరంలోకి ఐటి కారిడార్‌ను కూడా వర్షం ముంచెత్తింది. పలు కంపెనీ ఆఫీసుల్లోకి వరదనీరు చేరింది. దీంతో ఉద్యోగులు ఇంటి నుంచే పనిచేయాలని అమెజాన్, విప్రో, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థలు సూచిస్తున్నాయి. వర్షం కారణంగా తమ కంపెనీలకు రూ.225 కోట్ల నష్టం వాటిల్లినట్లు బెంగళూరు ఔటర్ రింగురోడ్ కంపెనీస్ అసోసియేషన్ రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైకి లేఖ రాసింది. దీనిపై చర్చలు జరిపి నిర్ణయం తీసుకుంటామని సిఎం హామీ ఇచ్చారు. బెంగళూరులో సెప్టెంబరు 9 వరకు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు అంచనావేస్తున్నారు.

## భారత్‌లో బంగ్లా పిఎం హసీనా
### నాలుగురోజుల పర్యటన



**ఢాకా, సెప్టెంబరు 5:** భారత్‌తో ఉన్న బహుముఖ సంబంధాలను మరింత సుస్థి రంచేసుకోవడానికి నాలుగురోజుల అధికార పర్యటన నిమిత్తం బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్ హసీనా సోమవారం భారత్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె భారతఅగ్రశ్రేణి నాయకత్వంతో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా రైల్వేలు, శాస్త్ర, సాంకేతిక రంగం, నదీజలాల నిర్వహణ తదితర ఏడు ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకోనున్నారు. బిమన్ బంగ్లాదేశ్ విమానాశ్రయానికి చెందిన వివిఐపి విమానంలో ప్రధానమంత్రి షేక్ హసీనా, ఆమె పరివారం ఢాకా నుంచి బయలుదేరి న్యూఢిల్లీలోని పాలెం అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ ఆహ్వానం మేరకు తమ దేశ ప్రధాని షేక్ హసీనా నాలుగురోజుల అధికార పర్యటన వెళుతున్నారని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డా.ఎ కె.అబ్దుల్ మీనన్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. భారత, బంగ్లాదేశ్ ప్రధానుల మధ్య జరిగే చర్చల్లో ముఖ్యంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణా, మానవఅక్రమ రవాణాపై పోరాటంతోపాటుగా నదీ జలాల వాటాలు, జలవనరుల నిర్వహణ, సరిహద్దు నిర్వహణ, పెట్టుబడులు, ఇరు దేశాల భద్రతా సహకారం, వర్తక వాణిజ్యాల సంబంధాలు పెంపుదల, విద్యుత్, ఇంధన రంగాల్లో సహకారం వంటివాటిపై ప్రధానంగా దృష్టి సారించే అవకాశం ఉందని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డా. ఎకె అబ్దుల్ మీనన్ వివరించారు. అయితే ఈ అధికారిక పర్యటన సందర్భంగా నీటి నిర్వహణ, రైల్వేలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సమాచార, ప్రసార రంగాలపై ఇరు దేశాల మధ్య ఒప్పందాలు జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. దాదాపు ఏడు ఒప్పందాలపై సంతకాల తర్వాత ఇరువురు ప్రధానాలు ఉమ్మడిగా ప్రకటన చేస్తారని ఆయన అన్నారు. ఈ ఉన్నతస్థాయి అధికారిక పర్యటన విజయవంతం అవుతుందని తాను ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2019 తర్వాత తొలిసారిగా బంగ్లాదేశ్ ప్రధాని హసీనా భారత్‌లో పర్యటిస్తున్నారు. కాగా, ప్రధాని బృందంలో ఆ దేశ విదేశాంగ మంత్రి మీనన్, వాణిజ్య శాఖ మంత్రి టిపు మున్షీ, రైల్వే మంత్రి మహ్మద్ నురుల్ ఇస్లాం సుజన్, లిబరేషన్ వార్ మంత్రి ఎకెఎం మొజమ్మెల్ హక్, ప్రధానికి ఆర్థికవ్యవహారాల సలహాదారు ఎకెఎం రహమాన్ ఉన్నారు. ఈపర్యటన ద్వారా భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య బహుముఖ సంబంధాలు మరింత బలపడాయని ముఖ్యంగా చారిత్రక, సాంస్కృతిక బంధాలు మెరుగుపడతాయని, అలాగే పరస్పర విశ్వాసం, అవగాహన రెండు దేశాల మధ్య పెంపొందుతాయని ఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ పేర్కొన్నది. ఈపర్యటనలో భాగంగా భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖండ్‌లతో భేటీ కావడంతోపాటు వివిధశాఖల ముఖ్యులతో బంగ్లా ప్రధాని షేక్ హసీనా ద్వైపాక్షిక సంప్రదింపులు జరుపనున్నారు.



## నమ్మకద్రోహానికి శిక్షపడాల్సిందే: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**ముంబయి, సెప్టెంబరు 5:** ఉద్ధవ్‌థాకరే బిజెపికి నమ్మకద్రోహంచేసాడని ఆతడికి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన ప్రకటనలు ఇపుడు మహారాష్ట్ర రాజకీయాల్లో సంచలనం కలిగించాయి. రాజకీయాల్లో నమ్మకద్రోహాన్ని సహించలేమని ఆయన అన్నారు. బిఎంసి ఎన్నికల్లో థాకరేకు గట్టిగా బుద్ధిచెప్పాలని అమిత్‌షా పిలుపునిచ్చారు. రాజకీయాల్లో ఏదైనా సహించవచ్చేమోకానీ నమ్మకద్రోహాన్ని మాత్రం భరించలేమని షా పేర్కొన్నారు. త్వరలో జరగనున్న బృహన్‌ముంబయి కార్పొరేషన్ ఎన్నికల్లో మిషన్ 150 సాధించడం ద్వారా ఉద్ధవ్‌థాకరేకు బుద్ధిచెప్పాలని అమిత్‌షా బిజెపి నేతలకు స్పష్టం చేసారు. ఈమేరకు అమిత్‌షా తమ పార్టీనేతలకు కర్తవ్యబోధన చేయడం ఇపుడు థాకరే వర్గంలో గుబులురేకెత్తుతోంది. మిత్రపక్షాలుగా ఉన్న శివసేన, బిజెపి తర్వాత బద్ధశత్రువుల్లా మారాయి. ఇటీవల శివసేనలో షిండే సంక్షోభంతో రెండుపార్టీలమధ్య ఉప్పునిప్పుతరహా వాతావరణం నెలకొన్నది. శివసేనలో చీలిక వచ్చిందంటే అందుకు ఉద్ధవ్‌థాకరేయే కారణమని తదనంతర పరిణామాలకు సైతం ఆతడే బాధ్యుడని షా పార్టీ సమావేశంలో పేర్కొన్నారు. ఏక్‌నాథ్‌షిండే తిరుగుబాటులో బిజెపి హస్తం ఉన్నదన్న వార్తలను ఆయన కొట్టిపారేసారు. థాకరే ఆధ్వర్యంలోని ఎంవిఎ ప్రభుత్వాన్ని కూల్చడంలో కూడా తమ పాత్ర ఏమీలేదన్నారు. ఆయనకున్న అధికారకాంక్ష ఒక్కటే ఆతడిని, ఆయన పార్టీని ముంచివేసిందన్నారు. థాకరేకు ముఖ్యమంత్రి పదవి ఇస్తామని ఎప్పుడూ చెప్పలేదని బహిరంగంగానే పారదర్శక రాజకీయాలు చేయడం మాకు సాంప్రదాయమని, తలుపులుమూసేసి రాజకీయాలుచేయడం మా పార్టీకి అలవాటులేదన్నారు. రాజకీయాల్లో మోసం చేసిన వారిని శిక్షించాల్సిందేనని షా ప్రకటించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మిషన్ 150గా పనిచేయాలని ఆయన దిశానిర్దేశంచేసారు.

# కౌన్సిలర్ నుంచి బ్రిటన్ ప్రధాని వరకూ లిజ్‌ట్రస్

**లండన్, సెప్టెంబరు 5:** బ్రిటన్‌లో దాదాపు 40 యేళ్ల కిందట ఓ పాఠశాలలో నిర్వహించిన నాటకంలో ఓ బాలిక మార్గరేట్ థాచర్ పాత్ర పోషిం చింది. ఆ నాటికలో ఉత్తుత్తి ఎన్నికలు నిర్వహించారు. దానికి ముందు అభ్యర్థులు ప్రసంగించాలి. ఆ బాలిక కూడా అలాగే చేసింది. కానీ ఒక్క ఓటు కూడా ఆ బాలికకు రాలేదు. చివరికి తన ఓటు కూడా తనకు వేసుకోలేదు. దాదాపు 39 యేళ్ల తర్వాత ఆ బాలిక ఇప్పుడు దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నారు. బ్రిటన్‌లో ఈ అత్యున్నత పదవి చేపడుతోన్న మూడో మహిళగా సరికొత్త చరిత్ర లిఖించారు. ఆమే లిజ్ ట్రస్! బ్రిటన్ ప్రధాని పదవి నుంచి బోరిస్ జాన్సన్ వైదొలగుతారని తెలగానే ఆయన వారసుడిగా తొలుత వినిపించిన పేరు రిషి సునాక్. కానీ ప్రధాని పదవికోసం కన్జర్వేటివ్ పార్టీలో పోటీ ముదిరే కొద్దీ మెల్లగా సునాక్‌ను అధిగమించి లిజ్ ట్రస్ పేరు మార్మోగింది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో టోరీలు లిజ్ ట్రస్‌ను ఎన్నుకున్నారు. కన్జర్వేటివ్ పార్టీ అధ్యక్షురాలిగా ఎన్నికైన ఆమె దేశ నూతన ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నారు. 1975లో అక్స్‌ఫర్డ్‌లో వామపక్ష భావజాలం ఉన్న కుటుంబంలో లిజ్ జన్మించారు. ఆమె తండ్రి లెక్కల ప్రొఫెసర్ కాగా తల్లి నర్స్. వారి కుటుంబం తర్వాత గ్లాస్గోకు వలసవెళ్లింది. ఆమె చిన్నప్పుడు తల్లితో కలిసి అణ్వాయుధ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొంది. అప్పట్లో అమెరికా అణ్వాయుధాలను రాయల్ ఎయిర్‌పోర్స్ బేస్‌లో ఉంచాలని నిర్ణయించారు. ఆ తర్వాత రౌండేలో స్కూల్ విద్యాభ్యాసం పూర్తిచేసి, ఆక్స్‌ఫర్డ్‌లో చేరారు. అక్కడ ఫిలాసఫీ, పాలిటిక్స్, ఎకనామిక్స్‌ను ఎంపిక చేసుకున్నారు. విద్యార్థి రాజకీయాల్లో లిబరల్ డెమొక్రాట్ల తరఫున చురుగ్గా పాల్గొన్నారు. 1994లో ఆమె పార్టీలో ప్రసంగిస్తూ రాజరికాన్ని అంతమొందించాలన్నారు. లిబరల్ డెమొక్రాట్లు అందరికీ అవకాశాలు ఇవ్వడాన్ని విశ్వసిస్తారని పేర్కొన్నారు. పాలించడం కోసమే కొందరు పుడతారనే దానిని విశ్వసించబోమని చెప్పారు. ఆ తర్వాత కొన్నేళ్లకే ఆమె కన్జర్వేటివ్ పార్టీకి మారారు. డిగ్రీ తరువాత ఆమె అకౌంటెంట్‌గా పనిచేశారు. ఆసమ యంలో ఆమె హ్యూ ఓ లయారిని పెళ్లి చేసుకున్నారు. వారికి ఇద్దరు సంతానం. 2001లో ఎన్నికల్లో కన్జర్వేటివ్‌పార్టీ తరపున ట్రస్ హెమ్స్‌వర్త్ నుంచి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపో యారు. మరోసారి 2005లో కాల్డర్ వ్యాలీలో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత తొలిసారి ఆగ్నేయ లండన్ లోని గ్రీన్‌విచ్ నుంచి కౌన్సిలర్‌గా విజయం సాధించారు. 2008లో రైట్ ఆఫ్ సెంటర్ రిఫార్మ్ థింక్‌ట్యాంక్‌లో డిప్యూటీ డైరెక్టర్‌గా చేరారు. కన్జర్వేటివ్ పార్టీ నేత డేవిడ్ కేమరూన్ 2010లో జరిగిన ఎన్నికలకు ఆమెను అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఆ ఎన్నికల్లో ఆమె నార్‌ఫోక్ నుంచి పోటీ చేయడానికి ఎంపికయ్యారు. అక్కడ 13వేల ఓట్లతో గెలిచారు. 2012లో ఆమె వ్యకిగత జీవితంపై విమర్శలు రావడంతో పదవి నుంచి తప్పించాలనే యత్నం జరిగినా అది ఫలించలేదు. అదే యేడాది ఆమె విద్యాశాఖ మంత్రి అయ్యారు.

ఈ క్రమంలో పాఠశాల సంస్కరణలపై డిప్యూటీ ప్రైమినిస్టర్ నిక్‌తో ఆమె గొడవపడ్డారు. 2014 నాటికి ఆమెను ప్రధాని కేమరూన్ తన కేబినెట్‌లోకి తీసుకుని పర్యావరణ శాఖ సెక్ర టరీగా నియమించారు. 2015లో కన్జర్వేటివ్ సదస్సులో ఆమె 'మనం మూడింట రెండువంతులు చీజ్ దిగుమతి చేసుకొంటున్నాం' అంటూ చేసిన ప్రసంగం బ్రిటన్ దృష్టిని ఆకర్షించింది. లిజ్‌ట్రస్ మాస్కోకు వ్యతిరేకంగా బ్రిటన్ తరఫున గళం వినిపించారు. కానీ ఇది ఐరోపాలో తీవ్ర సంక్షోభం కావడంతో ఆమె పాత్రను బ్రిటన్ ప్రదాని బోరిస్ జాన్సన్ ఎక్కువగా పోషించాల్సి వచ్చింది. ఫలితంగా ట్రస్ అనుకొన్నంత పేరు రాలేదనే చెప్పాలి. కానీ బోరిస్ ప్రధాని పదవి నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించడంతో మరోసారి లిజ్‌ట్రస్ పేరు తెరపైకి వచ్చింది. రిషిపై జాన్సన్ గుర్రుగా ఉండడంతో ట్రస్‌కు తెరవెనుక ఆమెకు మద్దతు పెరిగింది. ఫలితంగా రేసులో ముందు కొచ్చిన ఆమె ఇప్పుడు ప్రధానిగా విజయం సాధించారు.

## 61కోట్లకు పైబడిన ప్రపంచ కరోనా బాధితులు
## 65.04 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, సెప్టెంబరు 5:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 78వేలమందికిపైగా కరోనా బారినపడుతుంటే 834 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో ఇప్పటివరకూ 61.05 కోట్లమందికి కరోనాసోకి 65.04 లక్షలమంది చనిపోయారు. మరో 42,317 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.73 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.66 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.22కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.05 లక్షలమంది చనిపోయారు. మరో 9109 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 41.16 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.47 కోట్లమందికి కరోనా సోకి 15.26 లక్షలమంది చనిపోయారు. మరో 9090 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.85 కోట్లవరకూ ఉంటే మరో 46.20 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.49 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.69 లక్షలమంది చనిపోయారు. మరో 12,444 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 17.68కోట్లవరకూ నమోదుకాగా మరో 65.93లక్షలమంది ఇప్పటికీవైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.37 కోట్లకుపైగా నమోదుకాగా 13.26 లక్షలమందిచనిపోయారు. మరో 10,504 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.51 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,57,418 చనిపోయారు. 1.19కోట్ల మంది రికవరీకాగా మరో 4.15లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతూ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల పరంగాచూస్తే మొత్తం 1.22 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19,642 మంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లవరకూ నమోదుకాగా మరో 1.95 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

## గుజరాత్ ఓటర్లకు రాహుల్ భారీ హామీలు



**అహ్మదాబాద్, సెప్టెంబరు 5:** గుజరాత్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకోసం రాజకీయాలు వేడెక్కాయి. రాజకీయ పార్టీలు వేటికవే హామీలు ఎక్కువ కురిపిస్తున్నాయి. ఇప్పటికే ఆమ్ ఆద్మీ పార్టీ తనవంతుగా హామీలు కుమ్మరిస్తోంది. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ హామీలను అగ్రనేత రాహుల్ గాంధీ సోషల్‌మీడియాలో ప్రకటించారు. గుజరాత్ సోదర సోదరీమణులందరికీ తాను మాటిస్తున్నానంటూ ఆయన పరివర్తన్ సంకల్ప్ సమ్మేళన్‌పేరిట కీలక అంశాలు వెల్లడించారు. రూ.500కే గ్యాస్‌సిలిండర్,300 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్, రూ.10 లక్షలఖర్చువరకూ ఉచిత వైద్యం, రూ.3 లక్షలవరకూ రైతులకు రుణమాఫీ, రాష్ట్రంలోమూడువేల ప్రభుత్వ ఇంగ్లీషుమీడియం పాఠశాలల ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కరోనా మృతుల కుటుంబాలకు రూ.4 లక్షలపరిహారం చెల్లిస్తామని, లీటరుకు రూ.5 చొప్పున పాల ఉత్పత్తిదారులకు సబ్సిడీ ఇస్తామని ప్రభుత్వ ఉద్యోగాల్లో కాంట్రాక్టు విధానానికి స్వస్తిచెప్పి నిరుద్యోగులకు మూడువేల చొప్పున నిరుద్యోగ భృతి కల్పిస్తామని ప్రకటించారు. దేశంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రత్యేకించి బిజెపి అధికారంలోకి వచ్చినతర్వాత మతవిద్వేషాలు, మతపరమైన హింస పెచ్చుమీరిపోయిందని ప్రకటించిన సంగతి తెలిసిందే. మెహంగాయ్‌పర్ హల్లాబోల్, భారత్ జోడో యాత్రలతో ఇపుడు కాంగ్రెస్ పార్టీకి నూతనోత్తేజం తెచ్చేందుకు పార్టీ అగ్రనాయకత్వం కృషి చేస్తోంది. ఇందులోభాగంగానే మోడీ అమిత్‌షాల స్వరాష్ట్రం గుజరాత్‌లో ఈసారి గెలిచితీరాలన్న లక్ష్యం, పట్టుదల పార్టీ కేడర్‌లో ఉంది.

# అతిపెద్ద కార్ల దొంగ ఢిల్లీలో అరెస్టు

### ముగ్గురుభార్యలు, ఏడుగురు పిల్లలు, 180 కేసుల దొంగ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ఢిల్లీపోలీసులు దేశంలోనే అతిపెద్ద కార్లదొంగను అరెస్టుచేసారు. అనిల్‌చౌహాన్ అనే ఈ నిదింతుడిని ఆరెస్టుచేసి మొత్తం వివరాలు రాబట్టారు. 52 ఏళ్ల అనిల్ విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడు. ఆతడి కెరీర్‌లో ఐదువేల కార్లను దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి దొంగిలించాడు. ఢిల్లీ, ముంబయి, ఈశాన్యరాష్ట్రాల్లోకూడా ఆతడు స్థిరచరాస్తులను కొనుగోలుచేసాడు. గడచిన 27 ఏళ్లలో సుమారు ఐదువేలకుపైగా కార్లను దొంగిలించి వారిని తిరిగి విక్రయించడంద్వారా భారీ సొమ్ములు కూడబెట్టాడు. విశ్వసనీయసమాచారం అందడంతో ఢిల్లీపోలీసులు ఆతడిని దేశ్‌బంధుగుప్తారోడ్డులో అదుపులోకి తీసుకున్నాడు. ప్రస్తుతం ఆయుధ స్మగ్లింగ్‌లో కార్యకలాపాలు జోరుగా సాగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఉత్తరప్రదేశ్‌నుంచి ఆయుధాలు తెచ్చి ఈశాన్యరాష్ట్రాల్లోని నిషేధిత సంస్థలకు సరఫరాచేస్తున్నాడు. అనిల్ చూడటానికి ఆటోరిక్షా డ్రైవర్‌గాకనిపిస్తాడు. ఢిల్లీలోని ఖాన్‌పూర్ ఏరియాలో నివసిస్తూ 1995నుంచి కార్లను దొంగిలించడం ప్రారంభించాడు. మారుతి 800 కార్లను దొంగిలించడంతో బహునేర్పరిగా నమోదయ్యాడు. చౌహాన్ దొంగతనం చేసిన కార్లను నేపాల్, జమ్ముకాశ్మీర్, ఈశాన్యరాష్ట్రాలకు పంపించి విక్రయించేవాడు. దొంగతనాల సమయంలో టాక్సీ డ్రైవర్లను కూడా హత్యలుచేసాడు. క్రమానుగతంగా అస్సాంకు మారి అక్కడ బసచేసాడు. అక్రమ సంపాదనసొమ్ముతో స్థిరచరాస్తులను దండిగా కూడబెట్టాడు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా ఆతడిపై మనీలాండరింగ్ కేసులు నమోదుచేసారు. గతంలోకూడా అనేకసార్లు చౌహాన్ అరెస్టు అయ్యాడు.2015లో ఒకసారికాంగ్రెస్ ఎమ్మెల్యేతోపాటు అరెస్టుఅయ్యాడు. ఆ తర్వాతఐదేళ్లపాటు జైలులోనే ఉండి 2020లో మళ్లీ విడుదలయ్యాడు. అనిల్‌చౌహాన్‌పై ఇప్పటి వరకూ 180కేసులు దాఖలయినట్లుతేలింది. అనిల్‌కు ముగ్గురు భార్యలు,ఏడుగురుపిల్లలున్నారు. అస్సాంలో ప్రభుత్వ కాంట్రాక్టరుగాకూడా మారాడు. స్థానిక నాయకులతో మంచి పరిచయాలు కలిగిఉన్నట్లు పోలీసులకుతెలిసింది. అంతేకాకుండా చౌహాన్ నుంచి ఆరుపిస్తోళ్లు,ఏడు కాట్రిడ్జ్‌లను స్వాధీనంచేసుకున్నారు.

## సంజయ్‌రౌత్ రిమాండ్ 14రోజులు పొడిగింపు



**ముంబయి, సెప్టెంబరు 5:** మనీలాండరింగ్‌కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టుచేసిన శివసేన ఎంపి సంజయ్‌రౌత్‌కు మరో 14 రోజులపాటు జ్యుడిషి యల్ కస్టడీని పొడిగిస్తూ ముంబయిలోని ఇడి ప్రత్యేక కేసుల విచారణకోర్టు సోమవారం ఆదేశాలు జారీచేసింది. పాత్రాచాల్ కుంభకోణంలో రౌత్‌పాత్ర ఉం దని ఆరోపించిన ఇడి అధికారులు రౌత్ ఇల్లు, కార్యాలయం, ఆయన బంధువుల ఇళ్లల్లో పలుదఫాలుగాసోదాలుచేసిన తర్వాత మనీలాండరింగ్ కింద కేసు నమోదుచేసారు. తర్వాత ఆయనను అరెస్టుచేయగా ఇడి కస్టడీ ముగిసిన తర్వాత కోర్టు ఆయనకు రిమాండ్ విదించిన సంగతి తెలిసిందే. కోర్టు తొలుత విధించిన రిమాండ్ గడువు సోమవారంతో ముగిసింది. ఇడి అధికారులు ఆయన ను కోర్టులో హాజరుపరిచారు. కేసు దర్యాప్తు ఇంకా పూర్తికానందున రౌత్‌ను తిరిగి జ్యుడిషియల్ రిమాండ్‌లోనే ఉంచాలని ఇడి తరపు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. అదే సమయంలో బెయిల్ ఇవ్వాలంటూ రౌత్ కూడా పిటిషన్ ఏమీ దాఖలుచేయలేదని ఆయన తరపున న్యాయవాదికోర్టుకు తెలిపారు. దీనితో ఇడి వాదనతో ఏకీభవించిన కోర్టు రౌత్‌కు 14 రోజులపాటు రిమాండ్‌ను పొడిగించింది. కాగా ఈకేసులో ఇప్పటివరకూ తనకు బెయిల్ మంజూరుచేయాలని కోరుతూ సంజయ్‌రౌత్ పిటిషన్ దాఖలు చేయకపోవడం చర్చనీయాంశంగా మారింది.

# లైంగిక ఆరోపణలతో ఉరేసుకున్న బసవ సిద్ధలింగ స్వామి



**బెలగావి, సెప్టెంబరు 5:** కర్ణాటకలో పీఠాధిపతులపై లైంగిక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పోక్సో కేసులో చిత్రదుర్గ మురుగ మఠాధిపతి శివమూర్తి శరణారు ఏకంగా అరెస్టు అయ్యాడు. హైస్కూల్ స్టూడెంట్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలతో ప్రస్తుతం శివమూర్తి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. తాజాగా ఈ తరహా ఆరోపణలు ఎదుర్కొన్న మఠాధిపతి ఒకరు సోమవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడ్డారు. బెలగావిలోని శ్రీ గురు మడివాలేశ్వర్ మఠ్‌కు చెందిన బసవ సిద్ధలింగ స్వామి ఉరి వేసుకుని ప్రాణం తీసుకున్నాడు. ఘటనా స్థలంలో సూసైడ్ నోట్ దొరికింది. అయితే అందులో ఏముందనేది మాత్రం పోలీసులు వెల్లడించలేదు. తన క్వార్టర్స్‌లోనే ఆయన ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు అనుచరగణం పోలీసులకు వెల్లడించింది. అయితే తాజాగా ఇద్దరు కర్ణాటకలోని మఠాలలో జరుగుతున్న లైంగిక దాడుల గురించి ప్రస్తావిస్తూ ఓ విడియోను విడుదల చేశారు. అది సంచలనంగా మారింది అక్కడ. అందులో లింగాయత్ కమ్యూనిటీకి చెందిన బసవ సిద్ధలింగ పేరు కూడా ప్రస్తావన వచ్చింది. దీంతో ఆయన మనస్తాపం చెంది ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు అనుచరులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## సిబిఐ ఒత్తిడి వల్లే డిప్యూటీ లీగల్ అడ్వైజర్ మృతి: డిప్యూటీ సిఎం సిసోడియా

### అవాస్తవమని కొట్టిపారేసిన సిబిఐ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ విధానంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా ఇల్లు, కార్యాలయాలపై సిబిఐ దాడులు నిర్వహించింది. ఎన్ని దాడులు చేసినా ఎటువంటి ఆధారాలను సంపాదించకపోయిందని సిసోడియా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ లీగల్ అడ్వైజర్ జితేంద్ర కుమార్ సిబిఐ సోదాలు నిర్వహించిన సందర్భంలో ఆయనపై ఒత్తిడి తేవడం వల్లే చనిపోయాడని సిసోడియా సిబిఐని తప్పుబట్టారు. దీంతో సిబిఐ ఎదురు దాడికి దిగింది. ఢిల్లీ ఎక్సైజ్ కుంభకోణం ఆరోపణలకు మృతిచెందిన డిఎల్‌ఏ జితేంద్రకుమార్‌కు ఎటువంటి సంబంధం లేదని సిబిఐ వివరించింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసుపై జరుగుతున్న పరిశోధనను పక్కదారి పట్టించడం కోసమే సిసోడియా ఈ ఆరోపణలు చేస్తున్నారని సిబిఐ స్పష్టం చేసింది. ఆయన చేస్తున్న ఆరోపణలు అసంబద్ధంగా ఉన్నాయని కూడా పేర్కొంది. మృతి చెందిన ఆఫీసర్ జితేంద్రకుమార్‌కు కేసు విషయంలో జరుగుతున్న సోదాలకు ఎటువంటి సంబంధం లేదని, సిసోడియా బాధ్యతారహితంగా తమపై ఆరోపణలు చేస్తున్నారని సిబిఐ తీవ్రంగా విమర్శించింది. ఢిల్లీలో చార్జిషీట్‌లు నమోదైన కేసులను డిప్యూటీ లీగల్ అడ్వైజర్ ఇన్‌చార్జ్ అయిన జితేంద్రకుమార్ పర్యవేక్షిస్తారని అది ఆయన చేసే పని అని సిబిఐ ఒక నివేదికలో వెల్లడించింది. ఆఫీసర్ మరణానికి కారణాలను ఢిల్లీ పోలీసులు ఎంక్వైరీ చేస్తున్నారని, ఆత్మహత్య చేసుకున్న జితేంద్రకుమార్ సూసైడ్ నోట్‌లో ఎవరినీ ప్రస్తావించలేదని కూడా పేర్కొన్నారు. ఎక్సైజ్ పాలసీ కేసుపై పరిశోధన కొనసాగుతున్నదన్నారు. ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి ఎవరినీ నిందితులుగా పేర్కొనలేదని, అదేవిధంగా ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని కూడా చెప్పారు. కేసు విచారణను పక్కదారి పట్టించడం కోసమే బాధ్యతగల అధికారి చనిపోవడానికి తామే బాధ్యులమంటూ సిసోడియా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని సిబిఐ దుయ్యబట్టింది. 2021, 22 ఢిల్లీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఎక్సైజ్ పాలసి విధానంలో అక్రమాలు జరిగాయంటూ ఎఫ్ఐఆర్ నమోదయింది. దాంతో ఆగస్టు 19న ఫెడరల్ ప్రోబ్ ఏజెన్సీ ఢిల్లీ డిప్యూటీ సిఎం సిసోడియా ఇల్లుతో పాటు 31 చోట్ల సోదాలు నిర్వహించింది. బిజెపి ప్రభుత్వం సోదాల వల్ల సాధించేదేమీ లేదని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడిపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తారని సోసిడియా అన్నారు. సిబిఐ అధికారి ఒత్తిడితోనే నాపై తప్పుడు కేసు పెట్టారన్నారు. సిబిఐ పెట్టిన మానసిక ఒత్తిడి తట్టుకోలేక జితేంద్రకుమార్ రెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఇది ఎంతో దురదృష్టకరం. నేను చాలా బాధపడుతున్నానని సిసోడియా విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు.

## కత్తులతో రెచ్చిపోయిన దుండగులు
## 10 మందిని హత్యచేసి పరార్..



**ఒట్టావా, సెప్టెంబరు 5:** కెనడాలో ఇద్దరు దుండగులు కత్తులతో రెచ్చిపోయారు. సంప్రదాయ తెగలు నివసించే ప్రాంతాలే లక్ష్యంగా విచక్షణా రహితంగా దాడు లకు తెగబడ్డారు. కనిపించిన వారినల్లా పొడుచుకుంటూ వెళ్లారు. మొత్తం రెండు ప్రాంతాల్లో 13 చోట్ల విధ్వంసం సృష్టించారు. ఈ మారణకాండలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. కెనడా చరిత్ర లో ఇప్పటి వరకు ఇలాంటి దారుణ ఘటన జరగలేదు. అమెరికాలో మాత్రమే తరచూ మాస్ షూటింగ్‌లు, హత్యలు జరుగుతుంటాయి. ఈ ఘటనపై కెనడా ప్రధాని ట్రుడో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తన హృదయం ముక్కలైందని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరోవైపు ఇద్దరు నిందితులు డెమియన్ సాండర్సన్ (31), మైల్స్ సాండర్సన్ (30) కోసం పోలీసులు ముమ్మర గాలింపు చేపట్టారు. వీరి ఫోటోలను కూడా విడుదల చేశారు. అయితే నిందితులు ఏ కారణంతో దాడి చేసి ఉంటారనే విషయం మాత్రం ఎవరికీ అంతుపట్టడం లేదు. మృతులంతా జేమ్స్ స్మిత్ క్రీ నేషన్, వెల్డన్ గ్రామానికి చెందిన వారని పోలీసులు తెలిపారు. జేమ్స్ స్మిత్ క్రీ నేషనల్‌లో 3,400 మంది మాత్రమే నివసిస్తారు. వ్యవసాయం, వేట, చేపలు పట్టడమే వీరి వృత్తి. వెల్డన్‌లో 200 మంది మాత్రమే జీవిస్తారు. ఈ ప్రాంతాల్లో ఎవరినో లక్ష్యంగా చేసుకునే దుండగులు ఈ కిరాతక చర్యకు పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

## బీహార్‌లో ఘోర పడవ ప్రమాదం: 10 మంది గల్లంతు



**పాట్నా, సెప్టెంబరు 5:** బీహార్‌లో ఘోర పడవ ప్రమాదం జరిగింది. గంగానదిలో పడవ బోల్తా పడింది. పశువుల మేతను తీసుకుని తిరిగి వస్తున్న 55 మంది అకస్మాత్తుగా గంగానదిలో పడిపోయారు. ఈత వచ్చిన వారందరూ సురక్షితంగా బయటపడినప్పటికీ, మరికొందరు గల్లంతయ్యారు. పడవ మునిగిపోవడంతో అంతా నదిలోకి దూకేశారు. అందులో ఈత వచ్చిన వారు ఒడ్డుకు చేరగా, మిగిలిన వారు గల్లంతయ్యారు. చిన్నబోటులో పరిమితికి మించి ప్రయాణించడమే ఈ ప్రమాదానికి కారణమని చెబుతున్నారు స్థానికులు. ఈ ఘటనలో 10 మంది గల్లంతయ్యారు. 45మంది ఒడ్డుకు చేరారు. రంగంలోకి దిగిన రెస్క్యూ సిబ్బంది నదిని జల్లెడ పట్టారు. ఎంత వెతికినా గల్లంతైన వారి ఆచూకీ లభ్యం కాలేదు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. గజ ఈతగాళ్లు,రెస్క్యూ టీమ్ రంగంలోకి దిగి గల్లంతైన వారి కోసం గాలిస్తున్నారు. రోజులానే పశువుల మేత తెచ్చేందుకు కొందరు, కూరగాయలు కోసేందుకు మరికొందరు గంగాహార ద్వీపానికి బయలు దేరారు. తిరిగి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. నదీ తీరానికి చేరి కన్నీరు మున్నీరవుతున్నారు.

# రష్యా దౌత్యకార్యాలయంపై బాంబుదాడి

### ఇద్దరు దౌత్యవేత్తలు సహా 20మంది మృతి

**కాబుల్, సెప్టెంబరు 5:** అఫ్గానిస్థాన్ రాజధాని కాబుల్‌లోని రష్యాదౌత్య కార్యాలయంపై బాంబుదాడి జరిగింది. ఈ ఘటన లో ఇద్దరు దౌత్యవేత్తలు సహా 20 మంది మృతి చెందారు. దౌత్యవేత్తల మరణాన్ని రష్యా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో ధ్రువీకరించింది. రష్యా వార్తా సంస్థ ఆర్ఐఎ నొవెస్టీ ప్రకారం కాబుల్‌లోని దౌత్య కార్యాలయం బయట ఈ పేలుడు జరిగింది. కాబుల్‌లోని దారుల్‌మాన్ రోడ్డులోని ఈ కార్యాలయం వద్ద వీసాలకు దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన వారి పేర్లను పిలిచేందుకు దౌత్యవేత్త బయటకు వచ్చిన సమయంలో ఈ పేలుడు చోటు చేసుకుంది. ఒక వ్యక్తి బాంబును శరీరానికి పెట్టుకొని వచ్చి పేల్చుకొన్నట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో ఇద్దరు దౌత్య సిబ్బంది కూడా చనిపోగా, మరో దౌత్య సిబ్బంది, సెక్యూరిటీ గార్లు గాయపడినట్లు తెలుస్తోంది. అఫ్గానిస్థాన్‌లో దౌత్య కార్యాలయం నిర్వహిస్తున్న అతికొద్ది దేశాల్లో రష్యా కూడా ఒకటి. ఇప్పటి వరకు ఈ దాడిపై తాలిబన్లు ఎటువంటి ప్రకటన చేయలేదు. మరోవైపు దాడికి బాధ్యత తీసుకోవడానికి ఏ సంస్థ ముందుకు రాలేదు. అమెరికన్లు ఆఫ్గాన్ గడ్డపై నుంచి వెళ్లిపోయినప్పటి నుంచి ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ దాడులు చేస్తోంది. ఈ సంస్థ లక్ష్యాల్లో తాలిబన్లే ఎక్కువగా ఉంటున్నారు.

6-9Pg6exHMNWJQE:Layout 1 9/6/22 12:26 AM Page 1





# బాలన్యాయ చట్టప్రకారం మార్గదర్శకాలు అమలు చేయాలి

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ అప్పారావు

**నెల్లూరుటౌన్,సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** మహిళలు,పిల్లలకు సంబంధించిన కేసులలో తగు జాగ్రత్తలు తీసుకుని బాలన్యాయ చట్టం ప్రకారం మార్గదర్శకాలను సక్రమంగా అమలు చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసాలి అప్పారావు, సభ్యులు జంగం రాజేంద్రప్రసాద్‌లు సూచించారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా పర్యటనలో భాగంగా సోమవారం కేసాలి అప్పారావు,జంగం రాజేంద్రప్రసాద్‌లు ఐసిడియస్ ప్రాజెక్టు టి.ఉమామహేశ్వరీ ఆద్వర్యంలో జరిగిన అవగాహన సదస్సుల్లో పాల్గోన్నారు.అంతక ముందు కమీషన్ ఛైర్మన్‌ను జిల్లా కలెక్టర్ కెవి.యన్ చక్రధర్‌బాబు,జిల్లా ఎస్పీ విజయరావులను మరా ్యద పూర్వకంగా కలిసారు.జిల్లా ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో ఉన్న దిశా పోలీసుస్టేషన్‌లో ఉన్న సః వన్‌స్టాప్ సెంటర్‌లను సందర్శించారు.దిశా పోలీసుస్టేషన్ సందర్శనలో భాగంగా పోలీసు సిబ్బంది ఫోస్కో కేసు గురైన బాధితులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.దిశాపోలీసుస్టేషన్‌కు వచ్చిన పిల్లలతో బాలన్యాయ చట్టాలకు అనుగుణంగా వ్యవహరించాలన్నారు.అనంతరం పడారుపల్లిలోని వికలాంగుల కాలనీలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని అంగన్‌వాడీ కార్యకర్తలను దుస్సాలువాతో సత్కరించి సన్మానం చేశారు.అంగన్‌వాడీ సెంటర్ ద్వారా చిన్నారులకు అందుకు విద్యావిదానాన్ని పరిశీలించారు.అదేవిధంగా వికలాంగుల కాలనీలో ఉన్న సచివాలయాన్ని సందర్శించి సిబ్బందికి దిశనిర్ధేశం చేశారు.1098ని ప్రతి సచివాలయంలో పెద్ద అక్షరాలతో ప్రచురించాలని ఆదేశించారు.ప్రతి 50ఇళ్లకు ఒక వాలంటీర్ ఉన్నారని,వాలంటీర్ సర్వీస్‌ను ఉపయోగించుకుని ఎక్కడ కూడా బాల్యవివాహాలు జరగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.శిశుగృహ,నెల్లూరు బాలసదన్‌లను సందర్శించి శిశుగృహలో ఉన్న సదుపాయాలను,అక్కడ ఉన్న పరిశుభ్రమైన వాతావరణం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.తదుపరి అన్నిశాఖల సమన్వయంతో బాల కార్మికుల నిర్మూలన కొరకు ఏర్పడిన జిల్లా టాస్క్‌ఫోర్సు వారితో ఇంట్రక్షన్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో జిల్లా పథక సంచారకులు టి.ఉమామహేశ్వరీ,బాలల సంరక్షణ అధికారి బి.సురేష్,జిల్లా బాలల సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్ మాధవి,జిల్లా బాలల కమిటీ సభ్యులు బిబిప స్టేట్ కో-ఆర్డినేటర్ తిరుపతిరావు,చంద్రశేఖర్,ఉపకార్మిక కమీషనర్ యం.వెంకటేశ్వరరావు,సహాయ కార్మిక కమీషనర్ షేక్.గౌస్,యన్‌జిఓ శ్రీనివాసరావు,కవితరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

## లారీ ఢీకొట్టడంతో వృద్ధ దంపతుల మృతి

**రావులపాలెం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** కోనసీమ ముఖ ద్వారం రావులపాలెం గౌతమీ గోదావరి బ్రిడ్జి సమీపంలో జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం మద్యాహ్నం లారీ ఢీకొట్టడంతో వృద్ధ దంపతులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆలమూరు మండలం జొన్నాడకు చెందిన గన్ని బాబూరావు (65), గన్ని కృష్ణవేణి (60) దంపతులు ఆదివారం మద్యాహ్నం మోటార్ సైకిల్‌పై రావులపాలెం మండలం రావులపాడులోని బంధువుల ఇంటికి బయలు దేరారు. గౌతమీ గోదావరి బ్రిడ్జి దాటి రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా వచ్చే సరికి వెనుక నుంచి వేగంగా వస్తున్న లారీ ఢీకొట్టి ఆగకుండా వెళ్ళిపోయింది. ఈ ప్రమాదంలో లారీ చక్రాలు వారి మీద నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలతో వారు అక్కడికక్కడే మృతిచెందారు. శరీరాలు నుజ్జునుజ్జు కావడంతో ఘటనా స్థలం రక్తసిక్తంగా మారి చూపరులను కలిచివేసింది. ఎస్సై జి. చంటి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం కొత్తపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రమాదాలకు రహదారిగా.. నత్తనడకన సాగుతున్న వంతెన మరమ్మతు పనులు?

రావులపాలెం-జొన్నాడల మధ్య ఉన్న గౌతమీ గోదావరి పాత బ్రిడ్జి మరమ్మతు పనులు నత్తనడకన సాగుతుండటంతో వాహనాల రద్దీ పెరిగి కొత్త బ్రిడ్జి ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. కొత్త బ్రిడ్జి పై పరిస్థితిని వార్త దినపత్రిక ముందుగానే హెచ్చరించింది. ఆదివారం ఇంకెన్నాళ్లు మరమ్మతులు అనే ప్రత్యేక కథనం వెలువడించింది. అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు కొనసాగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బ్రిడ్జికి అటువైపు జొన్నాడ, ఇటువైపు రావులపాలెం నుంచి బ్రిడ్జి పైకి వాహనాలను మళ్ళించే ప్రక్రియ గందరగోళంగా ఉంటుంది. ఆయా చోట్ల ఏర్పాటు చేసిన డివైడర్ల మధ్య నుంచి బ్రిడ్జి పైకి రావడం, బ్రిడ్జిపై నుంచి కిందకి వచ్చే క్రమంలో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆదివారం జరిగిన ప్రమాదం కూడా జాతీయ రహదారిపై నుంచి వాహనాలను మళ్ళించే ప్రాంతంలోనే జరిగింది. సామాన్య ప్రజలు, వృద్ధులు ఇక్కడ రోడ్డు దాటడం చాలా కష్టతరంగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కొత్త బ్రిడ్జిపై రోడ్డు వెడల్పు మార్గం తక్కువగా ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మూడు నెలల్లో పాత బ్రిడ్జి పనులు పూర్తవుతాయని హైవే అధికారులు చెప్పగా ఆరు నెలలు దాటినా ఇంకా పనులు పూర్తవకపోవడంతో కొత్త బ్రిడ్జిపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా నేషనల్ హైవే ఆథారిటీ అధికారులు మేల్కొని పాత బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.



# నెల్లిమర్లలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

## లాంఛనంగా ప్రారంభించిన ఎం.పి.బెల్లాన చంద్రశేఖర్

## పది జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరు

**నెల్లిమర్ల, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా నెల్లిమర్లలో సోమవారం రాత్రి రాష్ట్ర స్థాయి ఆహ్వానపు కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి.జిల్లా పరిషత్ ఛైర్మన్, వైసిపి జిల్లా కమిటి అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వైసిపి నెల్లిమర్ల మండల, పట్టణ కమిటీలు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను విజయనగరం పార్లమెంటు సభ్యుడు, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు (సురేష్‌బాబు) లాంఛనంగా ప్రారంభించారు.తొలి మ్యాచ్ నెల్లిమర్ల, తూరు ్పగోదావరి జిల్లా జట్ల మధ్య ప్రారంభమయింది. మండల పరిషత్ అధ్యక్షురాలు అంబళ్ల సుధారాణి, నగర పంచాయితీ ఛైర్‌పర్సన్ బంగారు సరోజిని కబడ్డీ పితామహుడు స్వర్గీయ భగవాన్‌దాస్ చిత్ర పటం వద్ద జ్యోతి వెలిగించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ పోటీల్లో రాష్టం లోని పది జిల్లాల నుంచి పది సీనియర్ పురుషుల జట్లు పాలొ ్గంటున్నాయి. రెండు రోజుల పాటు జరుగునున్న ఈ పోటీలు మంగళవారం రాత్రితో ముగియనున్నాయి. ఈ సందర్భంగా ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుడ్యానికి తోడ్పడతాయని అన్నారు. రాష్ట్రంలో నెల్లిమర్ల ప్రాంతానికి క్రీడల్లో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయని అన్నారు. నాయకుడి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్తాయి పోటీలు నిర్వహించడం ఆనందకరమని అన్నారు. క్రీడా కారులు క్రీడా పటిమను ప్రదర్శించాలని అన్నారు.క్రీడాకారులు ఐక్యతా భావంతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబుతో పాటు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జి.ఈశ్వర్ కౌషిక్, పోటీల నిర్వాహకులు, డిసిసిబి వైస్ ఛైర్మన్ చనమల్లు వెంకటరమణ, పార్టీ నగర పంచాయితీ అధ్యక్షుడు చికా ్ల సాంబశివరావు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు,వైసిపి సీనియర్ నాయకుడు కెవి సూర్యనారాయణరాజు(పులిరాజు), రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, ఆర్అండ్‌బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు నగరపంచాయితీ వైస్ ఛైర్మన్‌లు సముద్రపు రామారావు,కారుకొండ వెంకట కృష్ణారావు,డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ డి.జోగిజగన్నాధరాజు (గిరిబాబు), రిటైర్డ్‌ఫిజికల్ డైరెక్టర్ బొమ్మన రామారావు,జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కాళ్ల సూరిబాబు, పోటీల నిర్వాహక కమిటి ప్రతినిధులు పతివాడ శ్రీనివాసరావు,పైడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకంలో వైభవంగా రథ ప్రతిష్ట

కాణిపాకం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త: కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలో భాగంగా సోమవారం రథ ప్రతిష్టను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారికి రథోత్సవం జరుగనుంది. ఈమేరకు మూడురోజులు ముందుగా స్వామివారు ఊరేగే రథంకు రథ ప్రతిష్ట నిర్వహించడం ఆనవాయితీ. ఆలయం వద్ద భద్రపరచిన రథంను బయటకు తీసి వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ అర్చక స్వాములు శాస్త్రోక్తంగా రథ ప్రతిష్ట చేశారు. ముక్కోటి దేవతలను ఆవాహనం చేసుకునేందుకు వీలుగా ఈరథప్రతిష్టను నిర్వహిస్తుంటారు. ఉదయం రథసారధి అయిన బ్రహ్మ, ప్రధాన కలశాలను అలంకార మండపంలో వుంచి, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహావాచనం, నూతన కలశాలకు అభిషేకం నిర్వహించారు. అనంతరం వీటిని గ్రామపురవీధుల్లో ఊరేగించి ఆలయం వద్దనున్న రథం వద్దకు తీసుకువచ్చి ప్రతిష్టించి పూజలు చేశారు. ఈసందర్భంగా రథానికి కూష్మాండబలి ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.



**చిలుకవాహనంపై ఏకదంతుని రాజసం** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం ఉభయదేవేరులతో కలిసి చిలుకవాహనంపై భక్తులకు అభయహస్తం అందించారు. గత ఏడాది నుండి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి చిలుకవాహనసేవను నిర్వహిస్తున్నారు. ఈమేరకు ఉభయదారులైన కాణిపాకం ఆర్యవైశ్యులచే స్వామివారికి చిలుకవాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉభయదారులు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా...ఆలయ ప్రధాన అర్చకులు దర్మేశ్వర్ గురుకుల్ ఆధ్వర్యంలో తొలుత స్వామివారి మూలవిరాట్‌కు శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకాలు, పూజలు నిర్వహించి ధూపదీపనైవేద్యాలను సమర్పించారు. అనంతరం సిద్ధిబుద్ధి సమేత గణనాథుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ అలంకరించి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం శోభాయమానంగా అలంకరించిన చిలుకవాహనంపై స్వామి అమ్మవార్లను వుంచి గ్రామ పురవీధుల గుండా మంగళవాయిద్యాలు నడుమ ఘనంగా ఊరేగించారు. అనంతరం స్వామివారికి ఊంజల్‌సేవ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, ఏసీ కస్తూరి, ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమాధవరెడ్డి, సూపరెంటెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, రమేష్, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.





**శ్రీవారి సేవలో హాస్యనటుడు బ్రహ్మానందం**

# రంగమార్తాండ చిత్రం విజయవంతం కావాలి

**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** రంగ మార్తాండ చిత్రం త్వరలోనే విడుదలై ప్రేక్షకుల ముందుకు రానుందని, ఈచిత్రం విజయవంతం కావాలని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్ధించినట్లు హాస్యనటుడు బ్రహ్మానందం తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంకు చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అదికారులు దర్శనం ఏర్పాట్లుచేసి స్వామి వారి దర్శనానంతరం వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల అభిమానులు బ్రహ్మానందంతో సెల్ఫీలు తీసుకునేందుకు, కరచాలనంకు ఉత్సాహం చూపారు.

# ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచిన ఆర్‌జెయుపి అధ్యక్షుడు టి. గోపాల్

**తిరుపతి(క్రీడ), సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో 33 సంవత్సరాల అంకిత భావంతో పని చేసి విద్యార్ధి దశ నుండి విద్యార్ధి నాయకుడిగా, ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడిగా సామాజిక సేవాకర్తగా బిసి ఉద్యోగుల సంఘం నాయకుడిగా ఎంతో మందికి సహాయ సహకారాలు రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు టి. గోపాల్ అందించారు. ఉపాధ్యాయ లోకానికి ఉపాధ్యాయ ఉద్యమ నాయకులకు ఆదర్శంగా నిలిచారని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎక్కడా రాజీ పడకుండా విలువలకు కట్టుబడి ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన కలిగి రిటైర్డ్ అయిన తరువాత కూడా రిటైర్ట్ ఉద్యోగులకు క్రియాశీల నాయకుడుగా సేవలు చేస్తూ వేలాది మంది పెన్షనర్లకు 2022 పిఆర్‌సి జీవోలు ప్రకారం వేతన స్థిరికరణ చేయుటకు తదననుగుణంగా పెన్షనర్లకు పిఆర్సి బెనిఫిట్స్ పొందటకు రాజీ లేని పోరాటం చేస్తున్నటువంటి గొప్ప నాయకుడుగని అయనకు గురుపూజోత్సవం సందర్భంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కోటక్ మహేంద్ర బ్యాంక్ ప్రతినిధులు, సీనియర్ ఉపాధ్యాయుల ప్రధానో పాధ్యాయులు గోపాల్‌ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోటక్ మహేం ద్ర బ్యాంక్ ఆర్గనైజర్లు శ్రీనాథ్ రెడ్డి, మురళినాథ్ రెడ్డి, శివప్రసాద్, గఫూర్, ఉపాధ్యాయ సీనియర్ నాయకులు, ప్రధానో పాధ్యాయులు, జయ రామయ్య, విద్యాసాగర్, దొరస్వామిరెడ్డి, మునిరత్నం, సూర్య ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘం సీనియర్ నాయకులు జై రామయ్య, మునిచంద్ర నాయుడు, మునిరత్నం, మేజర్ భాస్కర్, బాగ్యలక్ష్మి, మమత, ప్రమీల, రమణప్ప, ఆంటోని దాస్, కల్వ చిన్నబ్బా తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు టి. గోపాల్‌ని సన్మానిస్తున్న దృశ్యం

# రాకెట్ల గ్రామంలో కొనసాగుతున్న ఉద్రిక్తత

## కవ్వింపు చర్యలకు దిగిన ఎస్సి, బిసి వర్గాలు, కుల ఘర్షణల నేపథ్యంలో

## 100 మంది పోలీసులతో భారీ బందోబస్తు

## కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలవద్ద ఆందోళన చేసిన ఎస్సీలు

**ఉరవకొండ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా ఉరవకొండ మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో ఉద్రికత్తత కొనసాగుతోంది. వినాయక నిమజ్జనంలో భాగంగా ఆదివారం రాత్రి విగ్రహాలను ట్రాక్టర్లలో తరలిస్తున్న క్రమంలో మాటమాట పెరిగి ఎస్సీ, బీసీ వర్గాలు ఘర్షణ పడిన విషయం తెలిసిందే. అయితే పోలీసులు రాత్రే గ్రామానికి చేరుకొని ఇరువర్గాలతో సమావేశం నిర్వహించి పరిస్థితి చేయిదాటిపోకుండా శాంతింపజేశారు. అయితే సోమవారం ఉదయం మరొకమారు ఇరువర్గాలు ఘర్షణకు కాలుదువ్వారు. ఈ క్రమంలో గ్రామంలో ఏ క్షణాన ఏమైనా జరుగవచ్చన్న అనుమానంతో గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప నేతృత్వంలో సబ్ డివిజన్‌లో వివిధ సర్కిళ్ల సీఐలు, ఎస్ఐల పర్యవేక్షణలో దాదాపు 100 మంది పోలీసులతో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. కాగా గ్రామానికి చెందిన ఎస్సీ వర్గీయులు కొందరు తమపై బీసీ వర్గీయులే దాడికి దిగుతున్నారని పిర్యాదు చేయడానికిగాను ఉదయం జిల్లా కేంద్రం అనంతపురం వెళ్లి కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలవద్ద ఆందోళన చేసినట్లు సమాచారం. కాగా సాయంత్రం గ్రామానికి చెందిన ఎస్సీలు ఉరవకొండకు చేరుకొని స్థానిక పోలీస్ స్టేషన్ ముందు ప్రధాన రోడ్డుపై బైటాయించి తమపై దాడి చేసిన బీసీలను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. దీంతో పెద్దఎత్తున ట్రాఫిక్ స్తంభించిపోగా పోలీసులు కలుగజేసుకొని వారిని ఆందోళన విరమింపజేయడానికి ప్రయతి ్నంచగా కొద్దిసేపు వాగా ్వదం చోటు చేసుకుంది. ఈక్రమంలో గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్పతో దళిత సంఘాల నేతలు బాధితుల సమక్షంలో చర్చలు జరిపి దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు పెట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో సుదీర్ఘ చర్చల అనంతరం బాధితులు పిర్యాదు చేసి ఆందోళన విరమించారు. ఇదిలావుండగా గ్రామంలో ఇప్పటికి పరిస్థితి అదుపులోనే ఉన్నా ఇరువర్గాల్లో ఏ ఒక్కరు సహనం కోల్పోయినా పెద్దఎత్తున ఘర్షణలు జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అయితే గ్రామ పెద్దలు కొందరు కలుగజేసుకొని ఎస్సీ, బీసీ వర్గాలతో ప్రత్యేకంగా సమావేశమై సయోధ్య కుదర్చడానికి ప్రయత్నాలు మోదలు పెట్టినట్లు తెలుస్తోంది.

# 12 గంటల ఆలస్యంగా నడుస్తోన్న గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** నైరుతి రైల్వే, బెంగుళూరు డివిజన్‌లోని యశ్వంతపూర్ నుంచిసోమవారం సాయంత్రం బయల్దేరి, ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా గోరఖ్‌పూర్ వెళ్లాల్సిన నెంబర్ 12592 గోరఖ్‌పూర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ నిర్ణీత సమయం కంటే దాదాపు 12 గటల ఆలస్యంతో నడుస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు. యశ్వంతపూర్ నుంచి సోమవారం సాయంత్రం 5:20 గంటలకు గోరఖ్‌పూర్‌కు బయల్దేరాల్సిన ఈరైలు, యశ్వంతపూర్‌కు నిర్ణీత సమయం కంటే తీవ్ర ఆలస్యంగా రావడంతో, తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్‌నుంచి గోరఖ్‌పూర్‌కు బయల్దేరాల్సిన 12592 గోరఖ్‌పూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ దాదాపు 12 గంటల నిరవధిక ఆలస్యంతో మంగళవారం ఉదయం 5 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరుతుంది. దీంతో ఈ రైలు నిర్ణీత సమయంకంటే దాదాపు 12 గంటల నిరవదిక ఆలస్యంతో నడుస్తున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి.

# ఉరవకొండలో మటన్, చికెన్ మార్కెట్‌లో దుకాణాలు ధ్వంసం!

## -మటన్ వ్యాపారి దారుణ హత్యకు గురైన క్రమంలో పలువురి దాడి

## -పోలీసు బందోబస్తు మధ్య హతుడు సునీల్ అంత్యక్రియలు



**ఉరవకొండ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీకు చెందిన మటన్, చికెన్ మార్కెట్‌లోని దుకాణాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. తక్కువ ధరకు మటన్ విక్రయంపై ఆదివారం ఇద్దరు మటన్ వ్యాపారుల మధ్య ఘర్షణ జరుగగా దూదేకుల వన్నూరుస్వామి అనే వ్యాపారి మరో వ్యాపారి ఎరికల సునీల్‌ను కత్తితో పొడవగా అతను మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆదివారం చీకటిపడిన తరువాత కొందరు మార్కెట్‌లోకి ప్రవేశించి దుకాణాలను ధ్వంసంచేసి వెళ్లినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న గ్రామ పంచాయతీ సిబ్బంది సోమవారం ఉదయం ధ్వంసమైన స్టాళ్లను పరిశీలించి మార్కెట్‌పై దాడికి ఎవరు పాల్పడ్డారన్న విషయమై విచారించినట్లు తెలిసింది. అయితే మార్కెట్ ధ్వంసంపై పంచాయతీ ద్వారా పోలీసులకు మౌఖికంగా పిర్యాదు అందినట్లు తెలుస్తోంది. కాగా మార్కెట్ ధ్వంసం కావడం, తోటి వ్యాపారి హత్యకు గురి కావడంతో మార్కెట్‌లో మటన్, చికెన్ అమ్మకాలు కొనసాగలేదు. కాగా హత్యకు గురై సునీల్ మృతదేహాన్ని పోలీసు బందోబస్తు మధ్య అంత్యక్రియలు నిర్వహించారు.

# ప్రభుత్వ విద్యా ఛానల్ మన టీవీ విద్యావ్యవహారాల రిసోర్స్‌పర్శన్ గర్నెపూడి సునీతకు ఉత్తమ అధ్యాపకురాలి అవార్డు

## - సిఎం జగన్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన సునీత



విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి: ప్రభుత్వ విద్యా ఛానల్ మన టీవీ విద్యావ్యవహారాల రిసోర్స్‌పర్శన్ గర్నెపూడి సునీతకు ఏపీ ప్రభుత్వం ఉత్తమ అధ్యాపకురాలిగా అవార్డును ఇచ్చి సత్కరించింది.విజయవాడ ఏ1 కన్వెన్షన్ సెంటర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన గురుపూజోత్సవంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.1998లో జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగంలో చేరిన సునీత పలు కళాశాలల్లో పనిచేసారు.ఎన్‌సిసి కేర్‌టెకరుగాను వ్యవహరించారు. తరువాత డిప్యూటేషన్‌పై బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్‌లో చేరి వివిధ హోదాల్లో పనిచేసారు.కొంత మంద అధ్యాపకుల సహకారంతో మన టీవీలో నాణ్యమైన ఆడియో విజువల్ పాఠాలను రూపొందించి విద్యార్ధులకు అందజేసారు.ఇంటర్ సిలబస్ తయారీలో కీలక పాత్ర వహించారు.ఉద్యోగులకు పనిభారం తగ్గి ంచడానికి అదనపు వ్యయం అరికట్టడానికి స్కీ- మ్యాక్స్,బిల్‌డెస్క్ అప్లికేషనులను తయారు చేయడంలో తన వంతు కృషిచేసారు,మూడేళ్ళ నుండి విఐటీ అమరావతి, నల్‌సార్ వంటి జాతీయ సంస్థల్లో విద్యార్ధులు సీట్లు సాధించేందుకు తన వంతు కృషి చేసారు.ఆమె సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందించింది.

# చేతబడి అనుమానంతో మహిళ గొంతుకోసిన యువకుడు

**దేవీపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** దేవీపట్నం మండలంలోని డియన్ పాలెం గ్రామంలో చేతబడి అనుమానంతో మహిళను హత్య చేసిన సంఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... డియన్ పాలెం గ్రామంలో నివాసం ఉంటూ ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కుండ్ల భాస్కర్ తల్లి కుండ్ల సోమలమ్మ అదే గ్రామంలో ఉంటున్న చిరుగురి శ్రీనివాస్ రెడ్డి తల్లి చెట్టు మీద నుండి జారిపడి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. అయితే ముందు నుండి అనుమానంతో ఉన్న శ్రీనివాస్ రెడ్డి (20 ) సంవత్సరాలు. తన తల్లిని చేతబడి చేసి చంపేసింది అనే అనుమానంతో ఇంటికి వచ్చి చూసి వెళ్తున్న కుండ్ల సోమలమమను (56) సంవత్సరాలు కల్లు గీసుకునే గీతకత్తితో పీక కోసెయ్యడంతో అక్కడికక్కడే మృతి చెందింద. తన బృందంతో కలిసి ఘటన స్థలానికి చేరుకున్న దేవీపట్నం ఎస్సై కెవి నాగార్జున మృతురాలి పంచనామా నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.





## వైవీ సుబ్బారెడ్డి నేడు రాక

విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వ యకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మంగళవారం సాయంత్రం నగరానికి రానున్నారు. ఆయన విశాఖ ఎయిర్‌పోర్టుకు సాయంత్రం నాలుగు గంటలకు చేరుకుంటారు. అక్కడ నుంచి నేరుగా మద్దిలపా లెంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి చేరుకుంటారు.

## శ్రీసంపత్ వినాయగర్ విద్యా గణపతిగా దర్శనం

అల్లిపురం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఆశీలమెట్ట దరి శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయంలో వినాయకచవితి మహోత్సవాలలో భాగంగా శ్రీ స్వామివారిని సోమవారం విద్యా గణపతిగా అలంకరించి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. నగర విద్యార్థిని విద్యార్థులు శ్రీ స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



## కార్యకర్తలను బలిపశువులను చేయనున్న చంద్రబాబు

**ఈనాడు రోజులు కావు ఇంటర్నెట్ యుగం ఇది-రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి**

ప్రభాతవార్త, విశాఖపట్నం



కార్యకర్తలు చట్టాన్ని ధిక్కరించి జైలుకు వెళ్తే అధికారంలోకి వచ్చాక స్వాతంత్ర సమరయోధుల తరహాలో పెన్షన్లు, సౌకర్యాలు కల్పిస్తావా ? అన్యాయం కాదా బాబన్నా ? అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడుపై మండిపడ్డారు. అమాయకులను జైళ్ళకు పంపి మీ తండ్రీ కొడుకులు తమాషా చూస్తారా ? ఆ త్యాగాలేవో చెయ్యొచ్చు కదా, కుల మీడియా ఫుల్ కవరేజి ఇస్తుందని ఎద్దేవా చేశారు. సోమవారం పలు అంశాలపై ఆయన ట్విట్టర్‌లో స్పందించారు. 1995కు ముందు దేశంలో ఇంటర్నెట్ అందుబాటులో లేని రోజుల్లో కంప్యూటర్ మీద బాబు ఏం పని చేశాడబ్బా ? వీడియో క్యాసెట్లు వేసుకుని చూసేవాడా ? అప్పటికాదా కంప్యూటర్లు పరిశోధనా సంస్థలో తప్ప మిగతా చోట్ల అలంకారప్రాయాలుగానే ఉండేవన్నారు. టిడిపి మీడియా ప్రచార విభాగం బాబు పరువు తీస్తోందని పేర్కొన్నారు. రాజకీయ పోరాటం ఎప్పుడూ ప్రజల జీవితాలను మార్చే ఎన్నికల రణ క్షేత్రమై గెలుపు ద్వారా సాధించుకోవాలని తెలుగుదేశం పార్టీకి హితవు పలికారు. సాముగరిడీల చంద్రబాబు కుల మీడియా విషపు రాతలతో విజయం సిద్ధిస్తుందనే భ్రమలో ఉన్నారని మండిపడ్డారు. ఈనాడు రోజులు కావు ఇంటర్నెట్ యుగం ఇది అని తెలుగుదేశం పార్టీకి హితబోధ చేశారు.

### ఫోన్ కాల్‌తో వైద్య సేవలు...

జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని సమర్థంగా అమలుచేసేందుకు ప్రత్యేక యాప్‌ను రూపొందిందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి పీహెచ్‌డీ వైద్యుడికి మొబైల్ ఫోన్‌ను సమకూరుస్తోందని చెప్పారు. గ్రామంలో ఎవరికి ఏ చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా ఫోన్ నంబర్ ద్వారా వైద్యుడిని సంప్రదించవచ్చునన్నారు.



## సమసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులే కీలకం

**నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి**

ప్రభాతవార్త, విశాఖపట్నం

సమసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులే కీలకభూమిక పోషిస్తున్నారని, తల్లిదండ్రుల తరువాత పిల్లల పట్ల అంత బాధ్యత ఉపాధ్యాయులే తీసుకుంటున్నారని నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యా దినోత్సవ వేడుకలు విఎంఆర్‌డిఎ బాలల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను ప్రభుత్వ తరపున సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న నగర మేయర్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆశయాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు పని చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ రవీంద్రబాబు మాట్లాడుతూ విద్య కారణంగానే ఇంతమంది ఇక్కడ ఉన్నవారందరూ ప్రస్తుత స్థాయికి చేరుకున్నామని అందుకు కారణం ఉపాధ్యాయులే అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పెయిన్‌తో కూడిన వృత్తి అన్నారు. జీవితంలో ప్రతి దశలో ఉపాధ్యాయుడు ఉంటారన్నారు. విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలన్నింటిని నాడు-నేడు పథకం కింద అభివృద్ధి పరిచిందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయులందరికీ ఈ సందర్భంగా గురుపూజోత్స శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరికి మొదటి గురువు తల్లిదండ్రులేనని అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఎన్నో రంగాల్లో ప్రతిభను చూపారని, తత్వవేత్త, ఉపాధ్యాయుడు, ఉపరాష్ట్రపతి ఇలా ఎన్నో ఉన్నతమైన పదవులను అలంకరించారు. అన్నింటిలో వారికి అత్యంత ఇష్టమైనది, సంతృప్తి ఇచ్చిందీ ఉపాధ్యాయ వృత్తి అని తెలిపారన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఏదో ఒక సమయంలో ఉపాధ్యాయడి పాత్ర పోషిస్తారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య, వైద్యరంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అత్యధికంగా నిధులను కేటాయించారన్నారు. నాడు-నేడు కింద పాఠశాల భవనాలను, మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించడం జరిగిందన్నారు. విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు ఇంకా కృషి చేసి జిల్లాలో విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జె.సుభద్ర, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్, వరుదు కళ్యాణి, విఎంఆర్‌డి చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, చైర్‌పర్సన్‌లు, జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ, సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి శ్రీనివాస్ పలువురు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలువురు ఉత్తమ ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్, నగర మేయర్, ఎమ్మెల్సీలు ఘనంగా సన్మానించారు.

## మంత్రి బూడి ముత్యాలనాయుడును కలిసిన వీసం

నక్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయితీ రాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడును తన నివాసంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, పాయకరావుపేట నియోజకవర్గపు వైకాపా నాయకులు వీసం రామకృష్ణ సోమవారం మార్యద పూర్వకంగా కలిసి పలు సమస్యలు ఆయన దృష్టికి తీసకువెళ్లారు. ఆయనతోపాటు పిఏసిఎస్ అద్యక్షులు అయినంపూడి మణిరాజు, పొడగట్ల పాపారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు ఎంపీటీసీ గంటా తిరుపతిరావు, కొలుకులూరి సురేష్ వర్మ, గొర్ల గోవిందు, సాదిరెడ్డి శ్రీను, భార్గవ్ తదితరులు ఉన్నారు.



## 'మత్తుపై టాస్క్‌ఫోర్స్ సమరం'



- డ్రగ్ టాబ్లెట్స్ విక్రయాలపై కొరడా
- ఏడుగురితో కూడిన ముఠా అరెస్ట్
- 8 వేల మత్తు మాత్రలు, 5 కేజీల గంజాయి స్వాధీనం

దేశ భవిష్యత్‌కు పునాది వేయాల్సిన యువత అసాంఘిక కార్యకలాపాల వైపు మొగ్గు చూపుతూ భవితను అంధకారం చేసుకుంటున్నారు. తల్లిదండ్రుల పర్యవేక్షణ కొరవడటంతో మత్తుకు బానిసవుతూ చెడుమార్గం వైపు వెళ్తున్నారు. మత్తుకు అలవాటు పడిన యువత అవసరాన్ని ఆసరా చేసుకొని కొందరు మాత్రలు, ఇంజక్షన్లు, పౌడర్, ఎండిఎం రూపాల్లో డ్రగ్స్ విక్రయాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. విశాఖ నగరంలో డ్రగ్స్ అమ్మకాలపై ప్రత్యేక దృష్టిపెట్టిన టాస్క్‌పోర్స్ పోలీసులు ఎప్పటికప్పుడు డ్రగ్స్ విక్రయాలపై కొరడా ఝులిపిస్తూనే ఉన్నారు. తాజాగా మత్తు మాత్రలు విక్రయిస్తున్న ఓ ముఠా ఆటకట్టించారు.

11లో

**నిజాయతీకి నిలువుటద్దం 'బూడి'**

## నిత్యం జనంతో మమేకం

**ఎమ్మెల్యేలకే ఆదర్శం మాడుగుల ఎమ్మెల్యే**

**'బూడి' ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

మాడుగుల నియోజకవర్గం ముద్దుబిడ్డ, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలంలో చేపట్టిన 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మండలం పరిధిలోని ప్రతి గ్రామంలోనూ కూడా బూడి ముత్యాల నాయుడికి ఘనంగా స్వాగతం పలుకుతూ.. జనం నిరాజనాలు అందించారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్య క్రమంలో భాగంగా ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు గ్రామాల్లో వున్న వారిని పేరు పేరునా.. అందర్నీ పలకరిస్తూ.. ప్రతి ఇంటికి వెళ్ళి, జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అందుతు న్నాయా? లేదా? అడిగి తెలుసుకున్నారు. వార్డు సభ్యుడు, వార్డు సర్పంచ్ స్థాయి నుంచి ఉప ముఖ్యమంత్రి అయ్యారంటే.. ఆయన మంచితనంతో పాటు నిత్యం జనంతో ఉంటూ ప్రజాసేవకే పరిమితమవుతూ వుంటారు. ప్రజల కోసం పనిచేసేందుకు ఎప్పుడూ ముందుడడమే కాదు... జగనన్న ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతీ ఇంటికి అందేలా కృషిచేస్తున్నారు బూడి ముత్యాలనాయుడు. మాటల్లో కాదు.. చేతల్లో పనిచేసి చూపించడమే తన ధ్యేయంగా పెట్టుకున్నారాయన. బూడి ముత్యాలనాయుడు ఎవరికైనా ఒక మాట ఇచ్చారంటే... అది తప్పకుండా నెరవేర్చుతారని.. చాలా సందర్భాల్లో నిరూపించారాయన.

### అక్కడికక్కడే పరిష్కారానికి కృషి

లంకవానిపాలెం గ్రామంలో పాఠశాల భవనం మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆ గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు కోరగా.... తక్షణం స్పందించిన ఆయన 'నాడు-నేడు ఫేజ్-2' కింద రూ.25 లక్షలను మంజూరు చేశారు. లంకవానిపాలెం పంచాయతీ కార్యాలయం మరమ్మతులకు మరో రూ.5 లక్షలు మంజూరు చేసినట్టు లంకవానిపాలెం గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు వివరించారు. డ్రైనేజీ పనులను కూడా త్వరలోనే చేయిస్తానని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేచలపు దొరబాబుతో పాటు లంకవానిపాలెం మాజీ సర్పచ్ సోంబాబు, గ్రామ ప్రజలందరూ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.



## నాడు- నేడు పనులు వేగవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున**



ప్రభాతవార్త, విశాఖపట్నం

నాడు - నేడు ద్వారా చేపట్టిన పనులు వేగవంతం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నాడు నేడు ద్వార చేపట్టిన పనుల పురోగతిపై జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజూరైన స్కూల్ భవనాల పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణాల్లో అలసత్వంవహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా కొత్తగా మంజూరైన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల మిగతా11లో

## విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత గురువులదే

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



పాడేరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయులపైనే ఉందని, గిరిజన విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. సోమవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా మిగతా11లో

## దళితుల సమస్యలంటే లెక్కలేదా..!

- అంటరానిదానివంటూ మహిళను కులం పేరుతో దూషణ
- భర్తను ఎక్కడ దాచారో చూపించాలని కోరినందుకే
- వీడియో కాల్ ద్వారా భర్తను చూపించి చేతులు దులుపుకున్న పోలీసులు
- దళిత మహిళను దూషించిన వారిపై చర్యలేవి..?

: పోలీస్ కమిషనర్ శ్రీకాంత్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

కులం చిచ్చు కత్తుల బోను దళితుల్ని క్షణక్షణం ఊచకోతలకు గురి చేస్తూనే ఉంది. అంటరానితనం రకరకాల రూపాల్లో విశృంఖలంగా అమలవుతూనే ఉంది. ప్రతిక్షణం, ప్రతి మలుపులో, ప్రతి గాయంలో కులం నత్త నెత్తిమీద గూడులా వెన్నాడుతోంది. పట్టుక మనిషి విలువలను నిర్ణయించే అర్హతగా కొనసాగుతూనే ఉంది. కుల అసమానతలు తొలగిపోలేదు. సామాజికంగా మిగతా11లో

## ఆత్మ విశ్వాసం వుంటే ఏదైనా సాధించవచ్చు

**రవివర్మ విశాఖకు గర్వకారణం -ఆయన స్ఫూర్తితో వికలాంగులు విజయాలు సాధించాలి -రాష్ట్ర పరిశ్రమల మంత్రి అమర్నాథ్**

అల్లిపురం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఆత్మవిశ్వాసం వుంటే ఏదైనా సాధించవచ్చు అని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. విశాఖకు చెందిన వైసీపీ నాయకులు బిఎన్ రాజు కుమారుడు రవి వర్మ కొంతకాలం మిగతా11లో





## ఘనంగా బ్రాండిక్స్-3 యూనిట్ మొదటి వార్షికోత్సవ వేడుకలు

ప్రభాతవార్త, విశాఖపట్నం

బ్రాండిక్స్-3 యూనిట్ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేలాది మంది ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కరోనా కారణంగా గత రెండు ఏళ్ళుగా వార్షికోత్సవ వేడుకలు జరగ లేదు. దీంతో మిగతా11లో






## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఆచార్యులకు పురస్కారం



నక్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

రాష్ట్రఉత్తమఉపాధ్యాయుడిగా నక్కపల్లి హైస్కూలు తెలుగుఉపాధ్యాయుడు ఎన్‌విఎస్ ఆచార్యుల ను ప్రభుత్వం ఎంపికచేసింది. ఈనేపధ్యంలో సోమవారం విజయవాడకన్వెన్షన్ సమావేశమందిరం లనిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలలో ఆయనకు గౌరవముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, మంత్రులబొత్స సత్యనారాయణ తదితర మంత్రులు అధికారుల చేతులమీదుగా ఆచార్యులకు ఉత్తమ ఉపాధ్యాయుడిగపురస్కారాన్ని అందచేసారు. జ్ఞాపికతోపాటు ప్రశంసాపత్రం గోల్డుప్లేటెడ్ సిల్వర్ మెడల్‌రూ20వేల నగదు శాలువా ఆచార్యులకు అందచేసారు. పాఠశాలలో భోదనతోపాటు పర్యావరణంకోవిడ్‌నివారణ, మధ్యలో బడిమానేసిన విద్యార్థులు ఇండ్లకు సందర్శించి తల్లిదండ్రులతో మాట్లాడబడికి వచ్చేలా చూడటం పూర్వవిద్యార్థులను సమీకరించి పాఠశాలకు కావలసిన వనరులనసమకూర్చడం పదవతరగతిలో మంచిఫలితాలు సాధించే దిశగా అనేక సామాజిక కార్యక్రమాలలోఆయన ఉత్సాహంగా పాల్గొనేవారు. పాఠశాల గ్రంధాలయాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్ది విద్యార్థులకు గ్రంధాలయాలపట్ల ఆకరి ్షతులయ్యేలా చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూతనకు పాఠశాలే దేవాలయంగా భావిస్తున్నానని తన 22సంవత్సరాల కాలంలో అంకితభావంతపనిచేసానని విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే తనలక్ష్యంగా చెప్పారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగఎంపికచేయడం పట్ల స్థానిక ఎమ్మెల్యే గొల్లబాబూరావు, కాపుకార్పోరేషన్‌ప్రతినిధి వీసంరామకృష్ణకొప్పిశెట్టి వెంకటేష్, పాఠశాల చైర్మన్ కెపద్మ, పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతరసిబ్బందిఆచార్యులను అభినందించారు.

## శర్మ మాష్టారుకు తోట సన్మానం

పాయకరావుపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా టీచర్సుడే గురుపూజోత్సవం వంటి కార్యక్రమాలుపురస్కరించుకుని సోమవారం బీజేపీరాష్ట్రనేత తోటనగేష్ విశ్రాంతి డ్రిల్, తెలుగు ఉపాధ్యాయులు శర్మను ఆయన ఇంటికి స్వయంగా వెళ్ళి పూల దండ పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. ఆయనవద్ద విద్యను అభ్యసించిన శిష్యులు తోటనగేష్‌తో పాటుగా పలువురు శర్మకు పాదాలకు ప్రణమిల్లారు. ఈసందర్భంగాతోటనగేష్ మాట్లాడుతూ శర్మమాష్టారుతో అప్పట్లో టీచర్సుకు విద్యార్థులకు అవినాభావసంభందఉండేదన్నారు. స్కూలు అభివృద్ధిలో ప్రత్యేకశ్రద్ద తీసుకునేవారన్నారు. శర్మ ఎన్నో ప్రవచనాలు చెప్పడం జరిగిందన్నారు. సేవాకార్యక్రమాలలో ముందుండేవారన్నారు. రాజుగారి బీడులో వెంకటేశ్వరస్వామి ఆలయం అభివృద్ధి, మంగవరంరోడ్‌లో శిధిలావస్థలో ఉన్న సీతారామస్వామి ఆలయాన్ని వానరసేన పేరిట కమిటీవేసి పునర్నిర్మాణం దిశగా ఆయక కృషి అభినందనీయ మన్నారు. శర్మకు విరాళాలు ఇచ్చేందుకు అనేకమంది దాతలు ముందుకు వచ్చేవారన్నారు. వేయిపడగల రచయితగా పేరుగాంచారన్నారు. పేటకు బాపు, కళాతపస్వి కెవిశ్వనాద్, వేటూరిసుందరరామ్మూర్తి సిరివెన్నెల సీతారామశాస్త్రి, తనికెళ్ళభరణి వంటి సినీప్రముఖులను తీసుకువచ్చారన్నారు. శర్మమాష్టారు చలనచిత్రాలలో నటించడం కూడా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో న్యూహోప్‌పౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ మంచా నాగమల్లేశ్వరి, ఇంజరపుసూరిబాబు, పెంకేశ్రీను. కడిమినాగు, కంభంపాటిరమణ, తోట నాగేశ్వరరావు, జిసత్యనారాయణ జగతాశ్రీధర్, వేములవెంక టరమణ, పెన్నింటిసూరిబాబు, చేపలశ్రీరామ్మూర్తి, దాడికన్నారావు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల భూముల విషయంలో అధికారులు స్పందించాలి

పాయకరావుపేట రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం కుమారపురం రెవెన్యూలో 1999లో సర్వేనెంబర్ 318లో 270 మందిలబ్ధిదారులకు పట్టాలు ఇవ్వడం జరిగిందని అయితే ఆభూముల విషయంలో పెత్తనం చలాయిస్తున్నవారిపై చర్యలు తీసుకుని అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ జాతీయమత్స్యకారసంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోసాఅప్పలరాజు, న్యూహోప్‌పౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ మంచానాగమల్లేశ్వరిపలువురు లబ్ధిదారులు సోమవారం తహసిల్దారు జయప్రకాష్‌కు ఇచ్చిన వినతిపత్రం ద్వారాతెలియచేసారు. ఈసందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ ఆర్ధికపరిస్థితులకారణంగా కొంతమంది లబ్ధిదారులు ఆభూములను కౌలుకు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఆభూములలోనికిలబ్ధిదారులు వెళుతుంటే వ్యతిరేకిస్తున్నారన్నారు. కొన్నిపేర్లు మార్పిడిచేసి పెత్తం దారీతనంచూపెడతున్నట్లు చెప్పారు. భర్తమృతిచెందినవారి భూములు భార్యపేరిట మార్పుచేసేవిషయంలో కాలయాపన చేస్తున్నట్లు తెలిపారు. కొన్ని ఆన్‌లైన్ అవ్వలేదన్నారు. అధికారులు ఈవిషయంపైస్పందించకపోతే ఉద్యమాలు చేసేందుకు వెనుకాడబోమన్నారు. న్యూహోప్‌పౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ మంచానాగమల్లేశ్వరి మాట్లాడుతూ రైతులకు సంబంధించిన భూముల విషయం ఒకపార్టీకోలేకపోతే ఒకవ్యక్తికి సంభందించింది కాదన్నారు. పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకున్యాయం చేయాలన్నారు. అర్హులు అనుభవించాల్సిన భూములను అడ్డుకోవడం మంచిపద్ధతికాదన్నారు. ఈవిషయంలో తహసిల్దార్ జయప్రకాష్ సానుకూలంగా స్పందించ దంజరిగి ఒదన్నారు. ఈకార్యక్రమంలో జగతాశ్రీధర్, చేపలశ్రీరామమూర్తి, ముత్తిబెజవాడ, పెంకేవరహాలరావు, చంద్రరావు, గురువులు, మసేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర మత్స్యకార అధ్యక్షుడిగా మోసా అప్పలరాజు

పాయకరావుపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



జాతీయమత్స్యకారసంఘం ఆంధ్రరాష్ట్ర మత్స్యకార అధ్యక్షుడిగా (నాఫ్) అనకాపల్లిజిల్లా పాయకరావుపేటమండలం కొర్లయ్యపేట గ్రామానికి చెందిన మోసాఅప్పలరాజు నియమితులయ్యారు. ఈమేరకు చెన్నైలో నేషనల్‌చైర్మన్ సభాపతి ఆదేశాలతో ఆశాఖ సెక్రెటరీ జనరల్ అనంతనగేష్‌బాబు చేతులమీదుగా మోసా నియామకపత్రం అందుకున్నారు. మోసా అప్పలరాజు ఇప్పటికే అనేక పదవులలో సేవలు అం దించారు. గత18 ఏళ్ళుగా నాఫ్‌లో ఉన్న అప్పలరాజు అంచెలంచెలుగా ఎదిగారు. స్టేట్‌వర్కింగ్‌ప్రెసిడెంటుఇంకా అనేకపదవులలో పనిచేసారు. మోసాఅప్పలరాజు చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం జాతీ యమత్స్యకారసంఘం ఆంధ్రరాష్ట్రమత్స్యకారఅధ్యక్షుడిగా (నాఫ్) నియమించింది. తనకు ఈ పదవివచ్చేందుకు కృషిచేసిన అందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు మోసాఅప్పలరాజు ఈ సందర్భంగా తెలియచేసారు.

## పేట జూనియర్ కాలేజీలో సత్తాచాటిన విద్యార్థులు

పాయకరావుపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



అడ్వాన్సుడు సప్లమెంటరీ పరీక్షల ఫలితాలలో పేటజూనియర్‌కాలేజీ విద్యార్థులు తమసత్తాచాటారు. విద్యార్థులు కష్టపడికాకుండా ఇష్టపడి చదివితే సునాయాసంగా మంచిఉత్తీర్ణతా ఫలితాలుసాధిం చగలరని కాలేజీ ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్ తెలియచేసారు. పాయకరావుపేట ప్రభుత్వజూనియర్ కళాశాలలోఅడ్వాన్సుడు సప్ల మెంటరీ పరీక్షలలోమొదటిసంవత్సరం సైన్సు, ఆర్ట్సు విభాగాలలో అత్యధిక మార్కులు సాధించినవిద్యార్థులను ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్ అభినందించారు. మొదట సంవత్సరం ఎంపిసి గ్రూపులో పడాలదీపికకు 470మార్కులకుగాను 413మార్కులు సాధించినట్లుతెలిపారు. మొదటిసంవత్సరం సిఇసి గ్రూపులో కర్రిలక్ష్మీకాంతం 500మార్కులకుగాను435మార్కులు పొందినట్లు చెప్పారు. అత్యధికంగా 400లకు పైగా మార్కులు సాధించినవిద్యార్థులను ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్ అభినందించి ప్రోత్సహించారు.

## సింహాద్రినాధుని హుండీ ఆదాయం రూ. కోటి పన్నెండు లక్షల తొంభై ఆరు వేలు

సింహాచలం ప్రభాతవార్త :



సింహాద్రి పై కొలువైన ఉన్న శ్రీవరహ లక్ష్మీనృసింహ స్వామివారి హుండీ ఆదాయం రూ.1.12.96లు, భక్తులు స్వామివారిపై ఉన్న భక్తి కొలది ముడుపులు, కానుకలు, మొక్కు బడుల రూపంలో 19 రోజులుగాను హుండీలో బంగారం 0.061.000 గ్రాముల, వెండి 08,500 గ్రాములు. స్వామివారికి భక్తులు సమర్పించారని కార్యనిర్వహణాధికారి భ్రమరాంబ తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బందితో పాటు శ్రీహరి, శ్రీహరి సేవా సంస్థలు పాల్గొన్నాయి ఇన్‌చార్జ్ కార్యనిర్వ హణధికారి తెలిపారు.

## నృసింహా దీక్షలపై శాశ్వత తేదీలు ప్రకటించండి

సింహాచలం ప్రభాతవార్త



శ్రీవరహాలక్ష్మీనృసింహాస్వామివారి భక్తులు ప్రతిఏటా ఆచరించే నృసింహా దీక్షల (చందన దీక్షలు) నిర్వహణ పై స్పష్టమైన ప్రకటన చేయాలని సింహాద్రి మఠం ప్రతినిధి బృందం దేవస్థానం ఇవో భ్రమరాంబ ను కలిసి సోమవారం వినతి పత్రం సమర్పించారు. వేలాది మంది భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో దీక్షలను ఆచరిస్తున్నారని మఠం వ్యవస్థాపకుడు కశిరెడ్డి సురేంద్రబాబు ఇవోకి తెలియజేశారు. దీక్షలను అధికారికంగా దేవస్థానం ప్రవేశరెడ్డి నిర్ణయించిన తేదీలు ఉన్నాయని వాటిని కాదని ఏడాదికో తేదిని ప్రకటిస్తూ భక్తులను గందరగోళానికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల దీక్షలకు ,32 రోజుల దీక్షలకు నిర్దేశమైన తేదీలు ఉన్నాయని అన్నారు. గతంలో మాదిరిగానే ప్రతియేటా డిసెంబర్ 2,10 దీక్షలు స్వీకరణ .జనవరి 11న విరమణ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తప్పకుండా పరిశీలిస్తామని ఇవో చెప్పినట్లు సురేంద్రబాబు తెలిపారు. దేవాదాయశాఖ కమిషనర్ కి కూడా విన్నవించనున్నట్లు ఆయన వెల్లడించారు.


## కర్రి అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేయూత

సింహాచలం ప్రభాతవార్త -



కర్రి అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కర్రి. అప్పలస్వామి ఆర్థిక సహాయం తో పాతఅడవివరం లో నివాసం ఉంటున్న పట్నాల వెంకన్న గృహం అగ్ని ప్రమాదమునకు ఆహుతై వాళ్ల నిత్యావసర వస్తువులు మరియు వస్త్రాలు అగ్ని ప్రమాదానికి గురై ఆహుతి అయినవి ఆ బీద కుటుంబాని ఆదుకోవడానికి కర్రి అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వారికి నిత్యావసర వస్తువులతో పాటు కాయగూరలు ,చీరలు దుప్పట్లు వారికి ఇవ్వడమే కాకుండా వారికి ఆర్థిక సహయంగా 2000 రూపాయలు నగదు ఇవ్వడం జరిగినది. కర్రి అప్పలసా ్వమి చారిటబుల్ ట్రస్టు ఎవరు అయితే బీదవారు కష్టంలో ఉన్నరో వారిని ఆదుకోవడానికి ట్రస్ట్ ముందు ఉంటుందని ట్రస్ట్ అధ్యక్షులు కర్రి అప్పలస్వామి అన్నారు .ఈ కార్యక్రమంలో అడవివరం కో-ఆపరేటివ్ సొసైటి పాలకవర్గ సభ్యులు లండ. వెంకటరమణ ,ఆకుల ,నాగరాజు,మజ్జి .ధర్మరాజు, లండ.భాస్కరరావు ,పిల్లి .సుకన్య ,వెల్లంకి లక్ష్మి తదితరలు పాల్గొన్నారు.

## భస్మ అలంకరణలో గణపతి



చోడవరం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త

చోడవరం స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 6వ రోజు భస్మ అలంకరణలో కార్యసిద్ధి గణపతి స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి నిర్వహించారు.

## ఘనంగా రాధాష్టమి వేడుకలు

నర్సీపట్నం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త



పట్టణంలో వెంకునాయుడుపేటలో హరే కృష్ణ మందిరం ఆధ్వర్యంలో శ్రీ రాధాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరాధిక అవిర్భావ మహోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మహిళలు, బాలికలు, యువకులు, పెద్ద లు, పిల్లలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా హరే కృష్ణ మందిరం అధ్యక్షులు శ్రీ రోహినేయ దాస్, ప్రవచనకర్త గౌరీదాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాధాకృష్ణ అష్టమి మహోత్సవ ప్రాముఖ్యత తెలుసుకోవాలన్నారు. భక్తి మార్గంలోని ఆధ్యాత్మిక మార్గంలోని పయనించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత కాలంలో ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరు అలవాడు చేసుకుంటున్నారని ఇది ఎంతో శుభప్రదమన్నారు. ప్రతి ఒక్కరు విలువలు కలిగి వుండాలని ఎదుటి వారికి సాయం చేసే గుణం కలిగి వుండాలని అన్నారు. ప్రజలంతా సక్రమమైన మార్గంలో నడవాలని చెప్పారు. భక్తిని ఆరాధన అంటారని ఇందులో రాధా అనే పదం చాలా ప్రధానమైందని అభివర్ణించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## 7న స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జాబ్‌డ్రైవ్

నర్సీపట్నం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త

ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా ఇండస్ట్రియల్ కస్టమైజ్డ్ స్కిల్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ కార్యక్రమంలో భాగంగా కా వ్రంట్రా కంపెనీతో ఈ నెల 7న విశాఖ కంచరపాలెంలో వున్న నైపుణ్యాభివృద్ధి జిల్లాశాఖలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయికృష్ణ చైతన్య తెలిపారు. 2020/21/22 అకాడమిక్ ఇయర్‌లో డిప్ల మా మెకానికల్ పూర్తి చేసి అలాగే డిగ్రీ బీఏ, బీకామ్, బీఎస్సీ, చదివి ఉద్యోగం కోసం ఆసక్తి కలిగి వున్న యువకులు ఆరోజు ఉదయం 9గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వున్న నైపుణ్యాభివృద్ధి జిల్లా శాఖలో హాజరు కావాలన్నారు. ఎంపికైన యువకులకు మంచి వేతనం నిర్ణయించబడుతుందన్నారు. ఎంపికైన వారు దువ్వాడ ఏపీ సెజ్ అచ్చుతాపురం మరియు హైదరాబాద్‌లో జాబ్ చేయాల్సి వుంటుందని తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారు అప్‌డేటెడ్ రెస్యూమ్ మరియు సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9014772885 నెంబరులో సంప్రదించాలని సాయికృష్ణ చైతన్య తెలియజేశారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

కశింకోట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు సంధర్భంగా మండలంలోని అన్ని పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిపారు.ముందుగా మాజీ రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులను పలు ఆటలు ఆలు ఆడించి,పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు.గెలిచిన ఉపాధ్యాయులకు బహుమతి ప్రధానం విద్యార్థులు చేసారు.కొ సోమవారం విద్యార్థులు ఉపాధ్యాయల అవతారమెత్తి ఉపాధ్యాయలకు పాఠాలు బోధించారు,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని మలసాని రమణశ్రీ మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.


## పాడిరైతులకు 75శాతం గడ్డి విత్తనాల పంపిణీ

కశింకోట, సెప్టెంబరు 5, ప్రభాతవార్త

మండలంలో పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 75 శాతం రాయితీపై గడ్డి విత్తనాలు పంపిణీ చేస్తున్నట్టు కశింకోట పశువైద్యాధికారిణి ఆల్ఫేన్సా జార్జ్ సోమవారం తెలిపారు.జొన్నటు 5 కేజిల ప్యాకెట్ 460 రూపాయలకుగాను,345 రాయితీ పోనురైతులకు 115 రూపాయలకే విత్తనాలు ఇస్తున్నట్టు తెలిపారు.గడ్డి విత్తనాలు కావలసిన రైతులు తమ సమీపపశువైద్య కేంద్రాల వద్ద గానీ, రైతు భరోసా కేంద్రాల వద్ద గానీ సంప్రదించాలని ఆల్ఫేన్సా జార్జ్ తెలిపారు.

## జగనన్న చేయూత ట్రస్ట్

### అనకాపల్లి జిల్లా చైర్మన్‌గా వియ్యపు నాయుడు నియామకం



కశింకోట/చోడవరం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త

జగనన్న చేయూత ట్రస్ట అనకాపల్లి జిల్లా చైర్మన్‌గా అనకాపల్లి జిల్లా బుచ్చెయ్యపేట మడలం పెదమదీనా గ్రామానికి చెందిన వియ్యపు నాయుడు యాదవ్‌ను నియమించినట్లు నాయుడుయాదవ్ తెలిపారు.ఈ మేరకు రాష్ట్ర ట్రస్ట్ చైర్మన్ కొలుసు మోహన్‌యాదవ్ నుంచి ఉత్తర్వులు అందినట్లు తెలిపారు. నమ్మకంతో తనకు భాధ్యతలు అప్పగించారని,పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయనని శక్తివంచన లేకుండా పార్టీ కోసం పని చేస్తానని నాయుడుయదవ తెలపారు.తనకు పదవి రావడానికి కారకులైన వారికి కృతజ్ఞతలు తెలిపారు

## 'సారా'పై పోలీసు దాడి - 1500 లీటర్ల పులుపు ధ్వంసం



కొయ్యూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

సోమవారం మండలంలోని రాజేంద్రపాలెం శివారులో నాటుసారా బట్టీలపై కొయ్యూరు ఎస్ఐ రాజారావు నేతృత్వంలో పోలీసులు దాడులు నిర్వహించి సుమారు 1500 లీటర్ల సారాపులుపును ధ్వంసం చేశారు. ఆపరేషన్ పరివర్తనలో భాగంగా నాటుసారా, గంజాయిలకు దూరంగా ఉండాలని ఇటీవల పోలీసుశాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం విధితమే. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో డ్వాక్రా మహిళలు పరివర్తనచెంది నాటుసారా నిర్మూలనకు నడుం బిగించిన విషయం కూడా విధితమే. అయినప్పటికీ ఇంకా నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడుతుండటంతో పోలీసులు దాడులు చేయకతప్పడంలేదు. ఈ సంధర్భంగా కొయ్యూరు ఎస్ఐ రాజారావు మాట్లాడుతూ నాటుసారా తయారుచేసినా, విక్రయించినా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

## చింతాలమ్మ ఘాట్‌లో ఇటుకల ట్రాక్టర్ బోల్తా

కొయ్యూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



సోమవారం మండలంలోని చింతాలమ్మ ఘాట్‌రోడ్డులో ఇటుకులట్రాక్టర్ బోల్తాపడటంతో ఆ ట్రాక్టర్‌డ్రైవర్‌తో పాటు పలువురు గాయాలపాలయ్యారు. కేడిపేటనుండి కొయ్యూరు ఇటుకలతో వస్తున్న ట్రాక్టర్ ఘాట్‌రోడ్డులో అదుపుతప్పి ప్రమాదవుశాత్తూ రోడ్డు పక్కగా పల్టీకొట్ట డంతో ట్రాక్టర్‌పై ఉన్న కూలీలు, డ్రైవర్ చెల్లాచెదురుగా పడిపోవడంతో గాయాలపాలయ్యారు. ఇందులో ఒకవ ్మహిళ ట్రాక్టర్‌ఇంజన్‌ప్రక్క చిక్కుకుపోవడంతో ఇది తెలిసిన చింతలపూడిగ్రామస్థులు సంఘటనాస్థలానికి చేరుకుని ఇరుక్కుపోయిన మహిళను క్షేమంగా బయటకు లాగారు. ఇదేసమయంలో అటుగా వస్తున్న రాజేంద్రపాలెం పిహెచ్‌సివైద్యాధికారి సంపత్‌బాబు క్షతగాత్రులను తనసొంతకారులో ఎక్కించుకుని రాజేంద్రపాలెం పిహెచ్‌సికి తీసుకువెళ్లి చికిత్స అందించారు. ఈ ట్రాక్టర్‌బోల్తా ఘటనలో ఎటువంటి ప్రాణహాని కలగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## టిడిపి నేత వర్ధంతి, పేదలకు దుస్తుల పంపిణీ



కొయ్యూరు, సెప్టెంబర్5, ప్రభాతవార్త

టిడిపి సీనియర్ నేత దివగంత అనిశెట్టి సత్యనారాయణ ద్వితీయ వర్ధంతి సంధర్భంగా సోమవారం కొయ్యూరులో కుటుంబీకులు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దివంతగత సీనియర్ టిడిపి నేత అనిశెట్టి సత్యనారాయణ పార్టీకి, ప్రజలకు చేసిన సేవలను, ఆయన ప్రజలతో మెలిగిన విధానాన్ని, స్నేహపూర్వక మనస్థత్వాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాకాడ బాలరాజు, అనిశెట్టి సత్యనారాయణ కుటుంబసభ్యులు అనిశెట్టి చిరంజీవి, అనిశెట్టి నాగేశ్వర్రావు, అనిశెట్టి నాగేశ్వర్రావు, అనిశెట్టి రమణయ్య, మొట్టడం అశోక్, జర్తా చిన్నబ్బాయి, జర్తా చెల్లయ్య, జర్తా బాలయ్య తదితర కుటుంబ సభ్యులు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పోలీసులు నిర్దేశకులు, మావోయిస్టులు నిరోధకులు

### యువతా మేలుకో-వెలసిన మావోయిస్టు వ్యతిరేక పోస్టర్లు

కొయ్యూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



పోలీసులు సామాజిక, వ్యక్తిగత అభివృద్ధికి మార్గనిర్దేశకులని, అదే మావోయిస్టులు అభివృద్ధినిరో ధకులనీ, వినాశన కారకులని, యువత ఇప్పటికైనా మేల్కొని గ్రహించాలన్న సందేశంతో కూడిన మావోయిస్టువ్యతిరేక వాల్‌పోస్టర్లు సోమవారం మండలం లోని పలుగ్రామాల్లో వెలిసాయి. పోలీసులు కల్పించిన ఉచితశిక్షణలతో ఎంతోమంది యువత ఉపాధి అవకాశాలు పొందగా, మావోయిస్టులు చెప్పిన కల్లబొల్లి కబుర్లు నమ్మిన యువత మాత్రం అర్ధాంతరం ప్రాణాలు కోల్పోయిందని ఈ పోస్టర్లలో వివరించారు. ఇప్పటికైనా గిరిజన యువత మేల్కొని మావోయిస్టుల మాయమాటలను నమ్మకుండా, పోలీసులు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగపర్చుకుని వ్యక్తిగత, సామాజిక అభివృద్ధిని సాధించాలని గిరిజన యువత భవిత పేరుతో వెలసిన ఈ పోస్టర్లలో కోరారు. ఈ పోస్టర్లను స్థానికులు ఒకింత ఆసక్తిగా, ఒకింత ఆశ్చర్యంగా తిలకిస్తున్నారు.

## రొయ్యల చెరువులకు అనుమతులొద్దు



పాయకరావుపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

నిభందనలకు విరుద్దంగా రొయ్యలచెరువులకు అనుమతులు ఇవ్వొద్దంటూ పాయకరావుపేట మండలం రాజవరం పంచాయితీ గజపతినగరం గ్రామ ప్రజలు తహసిల్దార్ జయప్రకాష్‌కుసోమవారం వినతిపత్రం అందచేసారు. ఈసంధర్భంగా వీరు తెలియచేస్తూ తామంతాగజపతినగరం గ్రామానికి చెందిన ఎస్సీ, బిసి కులస్థులమని భూమిలేని నిరుపేదలుఎక్కువగా జీవిస్తున్నట్లు తెలిపారు. గజపతినగరం గ్రామం ఉమ్మడివిశాఖజిల్లాలోనేలోతట్టుప్రాంతంగా మొదటిస్థానంలో ఉందన్నారు. తరచూ తాండవానుంచివచ్చే వరదలకు గురిఅవుతూ నీటమునిగిపోయే పరిస్థితులు ఉన్నట్లు చెప్పారు. వరదలసమయంలో వచ్చే నీరంతా రాజవరం రెవెన్యూకి సంభందించిన సర్వేనెంబర్‌పరిధినుండి నేరుగా సముద్రంలోనికి చేరడంతో ఆస్థినష్టంనుంచి తప్పించుకోలేకపోయినా ప్రాణనష్టంజరుగకుండా అప్రమత్తగా ఉంటామన్నారు. అయితే ఈమధ్యకాలంలో 150 సర్వేనెంబర్‌లో రొయ్యలచెరువులు త్రవ్వేందుకు కొంతమందిఅనుమతులకోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. చెరువులు త్రవ్వకాలద్వారాగుట్టలుగా వేయడం వలన వరదసమయాలలో సముద్రంలోనికి చేరాల్సిన నీరంతాగ్రామంలోనికి చొరబడి ప్రాణ ఆస్థినష్టం సంభవించే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇటువంటి క్లిష్టపరిస్థితులు రాకుండా నిభందనలకు విరుద్దంగా చెరువులకుఅనుమతులు ఇవ్వొద్దంటూ గ్రామస్థుడు ఏడిద సురేష్ తదితరులు తహసిల్దార్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈవిషయంపై సంభందిత అధికారులకు తెలియచేయడం జరిగినట్లు సురేష్ ఈసంధర్భంగా తెలియచేసారు.

## గంగానగర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం

గాజువాక, సెప్టెంబర్5, ప్రభాతవార్త



గంగానగర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా 59వ వార్డు వైసీపీ అధ్యక్షులు పుర్రె సురేష్‌యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫొటోకి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్కూల్ మాష్టారు కన్న బాబుని ఘనంగా సత్కరించారు. అలాగే ఉపాధ్యాయ దినో త్సవం సందర్భంగా చిన్న పిల్లలకు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నక్కన అప్పారావు, వాసవి డెంటల్ వారిచే దంత పరిక్షలు నిర్వహించారు. పిల్లకు టూత్ బ్రష్‌లు, పేస్టులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం గంగాభవానీ, షేక్‌ఖాన్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



**అక్కిరెడ్డిపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్న ఇస్మాయిల్ మాష్టార్‌కి ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు లభించింది. నగరంలోని అతిధులు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. (గాజువాక, ప్రభాతవార్త)**

## ఉపాధ్యాయురాలు ఉమాదేవికి సత్కారం

గాజువాక, సెప్టెంబర్5, ప్రభాతవార్త.



సోమవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడి దివ్యాంగుల స్కూల్‌లో ఉపాధ్యాయురాలు ఉమాదేవిని వైసీపీ జిల్లా కార్యదర్శి బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఫిజియోతెర్పిస్ట్ అర్చన, వార్డు ప్రెసిడెంట్ చిత్రాడ వెంకటరమణ, ఆడారి శ్రీను, చిత్రాడ రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక పూజా మహోత్సవాల్లో ఎమ్మెల్యే గణబాబు

గాజువాక, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక పూజా మహోత్సవాలు సందర్భంగా పారిశ్రామిక ప్రాంతం 62వ వార్డు దుర్గానగర్‌లో గణేష్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు ముఖ్యఅతిధులుగా విచ్చేసి అన్నసమారాధనను ప్రారంభించారు. అలాగే భక్తులు కూడా భారీ సంఖ్యలో విచ్చేసి స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మజ్జి మాలినాయుడు, నాయకులు నీలాపు జోగి, కోరుమిల్లి రాము, మురళి, గంగాధర్, నర్సింగరావు, శ్రీను, చంద్రశేఖర్, గణేష్ ఫ్రెండ్స్ సభ్యులు, స్దానిక మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సత్కరించిన కెఎన్‌ఆర్

గాజువాక, సెప్టెంబర్5, ప్రభాతవార్త.



గాజువాక కణితి రోడ్డులో గల భారతీయ విద్యా కేంద్రం ఉన్నత పాఠశాలలో కర్సపాండెంట్ డా.శేషుప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా గాజువా నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు హాజరయి ఆయన చేతుల మీదుగా ఉపాధ్యాయులు కృష్ణ తదితరులను శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్బంగా నర్సింగరావు మాట్లాడుతూ భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతి భారతరత్న డా.సర్వేపల్లి రాధాకృష్ణన్‌జన్మదినం పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా ఉపాధ్యాయులను విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో గూటూరు శంకర్‌రావు, నాగేశ్వరరావు, గోలి శంకర్‌రావు, పుష్పలత, గీతాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక






పెదగంట్యాడ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

వాళ్లందరూ అదే స్కూల్‌లో 2001-02లో పదో తరగతి వరుకు చదువుకున్నారు. పదో తరగతి పాస్ అయ్యి ఎంతో అభివృద్ధి చెంది వ్యక్తిగత జీవితాల్లో స్దిరపడి ఇప్పటికి 20 సంవత్సరాలు గడుస్తున్న వాళ్లందరూ మరల వాళ్ళు చదువుకున్న పాఠశాలలోనే ఆత్మీయంగా కలుసుకో వాలను కున్నారు. ఎక్కడెక్కడో దూరాన ఉన్న పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కమిటీ మెంబర్లు ఉపాధ్యాయ దినోత్సవం ముందు రోజు నాడు కలుసుకొని విద్యా బుద్దులు నేర్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించారు. ఉదయం నుంచి తమ స్దాయిని మర్చిపోయి చిన్నపిల్లల్లాగా అల్లర్లూ చేస్తూ పాత జ్ఞాపకాల్లో నెమరు వేసుకుంటూ మధ్యాహ్నం వరుకు ఎంతో ఉత్సాహంగా గడిపారు. అనంతరం గురువులైన సుధాకర్, పార్వతి, హనోక్, రాము, నారాయణ, విజయ, ప్రకాశ్, రాజు, శ్రీనివాస్, రమణమూర్తి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కమిటీ సభ్యులు అమిత్, సీహెచ్ అప్పలరాజు, ఎన్.రమణ, తాతారావు, నాని, కె.శ్రీను, రామకృష్ణ, మీనా, వెంకటలక్ష్మీ, భారతి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## వినాయకుని నవరాత్రి మహోత్సవాల్లో బోగాది సన్నీ

గాజువాక, సెప్టెంబర్5, ప్రభాతవార్త.



జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెం మర్రిచెట్టు ప్రాంతంలో ఏర్పాటు చేసిన వినాయకుని మహోత్సవాల్లో వార్డు వైసీపీ అధ్యక్షులు, ఏపీ ఔట్‌సోర్సింగ్ డైరక్టర్ బోగాది సన్యాసిరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం జరిగిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ నిర్వాహాకులు కనిమిరెడ్డి సంజీవరావు, సురేష్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## 60వ వార్డులో అన్నసమారాధనను ప్రారంభించిన పీవీ సురేష్



గాజువాక, సెప్టెంబర్5, ప్రభాతవార్త.

పశ్చిమనియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డులో జవహర్‌నగర్ టు టెంపుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వరసిద్ది వినాయక పూజా మహోత్సవం సందర్భంగా సోమవారం అన్నసమారాధనను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ హాజరయి అన్నసమారాధనను ప్రారంభించారు. కార్యక్రమంలో కలిదిండి బద్రీనాథ్, ఉమామహేశ్వరరావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 'స్పందన'కు 77 ఫిర్యాదుల తాకిడి



విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

జీవీఎంసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'స్పందన' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ నిర్వహించిన ఈ స్పందన కార్యక్రమానికి 77 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శ్రీనివాసరావు, సీఈ రవికృష్ణరాజు, సీసీపీ సురేష్, అమృత్ జేడీ విజయభారతి, డీసీఆర్ ఫణిరామ్, ఎఫ్ఎ అండ్ ఎఓ మాలికాంబ తదితరులు పాల్గొన్నారు.

## జంతు ప్రేమికులకు అందుబాటులో డోర్ స్టెప్ జస్ట్ గ్రూమ్ మొబైల్స్

### సీఈఓ చైత్రసాయిదాసరి



అల్లిపురం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త

మానసిక ఉల్లాసానికి పెంపుడు జంతువుల పెంపకం ఎంతోగానో దోహదపడుతుందని తద్వారా ఆరోగ్యవంతమైన జీవనం సాగించవచ్చునని జస్ట్ గ్రూప్ పెట్ మొబైల్ స్పా సంస్థ సీఈఓ చైత్రసాయిదాసరి తెలిపారు. ఈ సందర్భంగా వైఎంసిఎ వద్ద బిగ్ భేష్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జస్ట్ గ్రూమ్ మొబైల్ స్పాసెలూన్ వెహికల్‌ను బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషన్ బీఎన్ ఐ ఈడి కే వీ టి రమేష్ ప్రారంభించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ మానవ జీవన విధానంలో పెంపుడు జంతువులను పెంచుకోవడం వలన ఆరోగ్యవంతమైన జీవితాన్ని సాగిస్తున్నారన్నారని అనేక అధ్యాయనాలు గుర్తించయన్నారు. అటువంటి జంతువలను ఇళ్లల్లో పెంచుకుంటున్న జంతుప్రేమికుల కోసం ఇంటివద్దకే పెట్ గ్రూమింగ్ వ్యవస్థను మొబైల్ ద్వారా అందుబాటులోకి జస్ట్ గ్రూమ్ పెట్ మొబైల్ స్పా తీసుకురావడం అభినందనీయమన్నారు. ఏపీలో మొట్టమొదటి సారిగా విశాఖలో ఈ మొబైల్ వ్యవస్థ ప్రారంభించిందన్నారు. ఒక్క ఫోన్ 9030038100కి కాల్ చేస్తే పెట్స్‌కి సంబంధించిన అన్ని రకాల హెయిర్ ట్రిమ్ బాత్ నెయిల్ ట్రిమ్ అన్ని రకాల సర్వీసులు తాము అందిస్తున్నారు. అన్ని సర్వీస్‌లపై ప్రత్యేకంగా 15శాతం రాయితీ ఇస్తున్నామని వెల్లడించారు.

## కీ.శే.అక్కరమాని అప్పలనాయుడు మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్



భీమునిపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

కీ.శే.అప్పలనాయుడు జ్ఞాపకార్థం సెప్టెంబర్ 5 నుంచి 11వ తేదీ వరకూ శ్రీ పోలమాంబ ఫుట్ బాల్ క్లబ్ మెంటర్ విశాఖ జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఆయన అక్కరమాని చినబాబు ఆధ్వర్యంలో (గత 3 సంవత్సరాలుగా జరుగుతున్నవి) జరిగే ఉత్తరాంధ్ర అక్కరమాని అప్పలనాయుడు మెమోరియల్ నాకౌట్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి మాజీ క్రీడాశాఖా మంత్రి స్థానిక శాసనసభ్యులు విశాఖ జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు విచ్చేసి మ్యాచ్ ప్రారంభించి క్రీడాకారులకు అభినందనలు తెలియజేసి విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమని తెలిపి క్రీడాకారులను ప్రోత్సహించారు. అక్కరమాని చిన్నబాబు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన చిట్టివలస ఫుట్ బాల్ గ్రౌండ్లో యువ క్రీడాకారులను తయారు చేయడమే తన ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పరేటర్ అక్కరమాని రామునాయుడు, మంగరాజు, అక్కరమాని కుటుంబ సభ్యులు వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో 0.5 శాతం మరణాలకు సూక్ష్మపోషకాల లోటుకారణం

### గీతం వర్క్‌షాప్‌లో డబ్ల్యుఇసి చైర్‌పర్సన్ డాక్టర్ సురేఖ



రుషికొండ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

దేశంలో 0.5 శాతం మరణాలకు సూక్ష్మ పోషకాహారం సరైన స్థాయిలో తీసుకోక పోవడం ప్రధాన కారణమని ముఖ్యంగా పోషకాహార లోపాలు బాలలు, మహిళల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని గీతం విమెన్ ఎంపర్‌మెంట్ సెల్ (డబ్ల్యుఇసి) చైర్‌పర్సన్ బయోఇన్ఫ్రరేమ్యాటిక్స్ నిపుణురాలు డాక్టర్ సురేఖ చల్లా పేర్కొన్నారు. పోషకాహార వారోత్సవాలలో భాగంగా సోమవారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆమె ప్రసంగించారు. కేంద్ర కుటుంబ ఆరోగ్య సంక్షేమ మంత్రిత్వశాఖ జరిపిన సర్వేల ప్రకారం 6 నుంచి 59 నెలల మధ్య బలాలు, 15 నుంచి 49 సంవత్సరాలు మధ్య వయస్సు గల మహిళలలో రక్తహీనత అధికంగా ఉన్నట్లు గుర్తించారని డాక్టర్ సురేఖ తెలిపారు. పోషకాహారం ముఖ్యంగా జింక్ బి 12, విటమిన్ ఎ లోపాలు గల వారిలో మెదడు అభివృద్ధి చెందక పోవడం శరీరంలో ఎదుగుదల మందగించడం, హార్మోన సమస్యలు తెలెత్తుతాయని ఆమె పేర్కొన్నారు. బాలలకు మహిళలకు పోషకాహారం తగినంత ఇవ్వడం ద్వారా దేశ విద్యా ఆర్థిక, ఆరోగ్య రంగాలలో ప్రమాణాలు పెరుగుతాయన్నారు. గీతం విమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ స్వాతి చిక్కాల మాట్లాడుతూ పోషకాహారంపై అవగాహనలేక పరిశుభ్రత లేని ప్రాంతాలలో విక్రయించే తినుబండారాలపై బాలలు ఆసక్తి పెంచుకుని అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు. విటమిన్‌లు, సూక్ష్మపోషకాలు అధికంగా ఉండే తాజాపండ్లు కూరగాయాలతో పాటు చిరుధాన్యాలతో చేసిన మాల్టీలను తీసుకోవడం ద్వారా పోషకాహార లోపాలను అధిగమించవచ్చునని తెలిపారు. సరైన పోషకాలు లభిస్తే బాలలో మహిళలో ఆరోగ్యాలు అడ్డుకట్ట వేయవచ్చునన్నారు. ఈ సందర్భంగా మహిళలకు పోషకాహార తయారీ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## యువత సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకోవాలి

### కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్



ఆరిలోవ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

జీవీఎంసీ 12వ వార్డు పరిధిలోగల నెహ్రూనగర్‌లో వార్డు అధ్యక్షులు కన్నేటి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 134వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ హాజరై రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ముందుకు నడవాలంటూ సర్వేపల్లి గొప్పతనాన్ని వివరించారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి, వైకాపా నాయకులు అర్జున్, మోహన్, సంతోష్, మైనారిటీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పలకలు, పుస్తకాలు పంపిణీ



ఆరిలోవ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

జీవీఎంసీ 9వ వార్డు పరిధిలోగల హనుమంతవాక క్రాంతినగర్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో సోమవారం బొప్ప పద్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్నారులకు పుస్తకాలు, పలకలతో పాటు అంగన్వాడీ కేంద్రానికి గ్యాస్ స్టవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ఈ డబ్ల్యుఐడిసి డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి హాజరై ఆమె చేతుల మీదుగా పుస్తకాలు, పలకలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ రాజశేఖర్, ట్రస్ట్ ఫౌండర్ బొప్ప దేవుడు, వై.కృష్ణవేణి, పతివాడ కనకరాజు, కెటరిపి ప్రసాద్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికవేత్త రాజశేఖర్‌కు ఘన సత్కారం



అల్లిపురం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఆధ్యాత్మికవేత్త రాజశేఖర్‌కు సోమవారం దొండపర్తి ఏరియా వెంకట్రావు నగర్లో గల శ్రీ లలితాదేవి అనుగ్రహ పీఠం 60 వసంతోత్సవ సందర్భంగా లోక కళ్యాణార్థం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవాన్ని ముగింపు కార్యక్రమంలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ విష్ణుసహస్రనామ పారాయణ శ్రీ లలితా సహస్రనామ పారాయణ గోవిందనామ సంకీర్తన నిర్వహించి తదుపరి విశాఖలో గత 30 సంవత్సరాలుగా ఆలయాలకు ఆధ్యాత్మిక సంస్థలకు సంకీర్తన సంస్థలకు నిస్వార్థంగా సేవలందిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్‌ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ లలిత అనుగ్రహ పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ ఎస్వి సుబ్రహ్మణ్యం ధనలక్ష్మి దంపతులు, ఆధ్యాత్మిక సంస్థల సత్సంగ మాతృమండలి, శ్రీ లలితా పీఠం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో రాష్ట్రంలో బడ్జెట్ దారి తప్పుతోంది

### -దేశంలో ఎక్కడ లేనివిధంగా మన రెండు తెలుగు రాష్ట్రాల్లో పథకాలు
### -లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్‌నారాయణ



అల్లిపురం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

దేశంలో రాష్ట్రంలో బడ్జెట్ దారి తప్పుతోందని, దేశంలో ఎక్కడ లేని విధంగా మన రెండు రాష్ట్రాలు మధ్య వర్తులు ప్రమేయం లేకుండా లంచం లేకుండా పథకాలు అందుతున్నాయని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ అన్నారు. సోమవారం స్థానిక డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్రెయిన్ యుద్ధంతో గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని అన్నారు. కొన్ని విషయాల్లో వాళ్ళు కంటే బలంగా ఉన్నాం అన్నారు. కుటుంబంలో ఎలా ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తామో అలాగే ప్రభుత్వాలు క్రమశిక్షణ పాటించాలి. అప్పులు చేసి పప్పుకూడు తినడం అని అన్నారు. కనీసం అప్పు చేసిన డబ్బు రోడ్లు, నీటి పారుదలకు ఖర్చు చేయాలని కోరారు. అప్పు చేసి సాధారణ ఖర్చులు చేయకూడదు అని, రాజకీయ నాయకులను తిట్టుకోకూడదు, గుజరాత్ చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. దివాళా తీస్తున్న రాష్ట్రాల నుంచి ఏది నేర్చుకోకూడదు అని అన్నారు. ఎప్పుడు నాయకుల భజన కోసం తప్పు దేశం కోసం ఆలోచించే ఆలోచన లేదు అని అన్నారు. విశాఖ జిల్లాలో 42ఏళ్ల క్రితం అడుగు పెట్టాను ఆరోగ్యాలు విషయం కోస్తే కోవిడ్ సమయంలో అందరూ చూసాం మన ఆరోగ్య వ్యవస్థ ఎంత బలహీనంగా ఉందో కోవిడ్ సమయంలో తెలిసిపోయింది. విద్యా విధాన విషయంలో ముఖ్యమంత్రిని అభినందించారు. విద్యా విధానంలో నూతన ఒరవడి తీసుకొచ్చారన్నారు. నూటికి 40మందికి విద్యార్థులకు గడియారం సమయం చెప్పడం కూడా వచ్చేది కాదు. కేంద్ర నాయకత్వం ప్రవర్తించే తీరు సరకాదు అంటున్నాము. దివంగత మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావు, వాజపేయి లాంటి వారు మెజారిటీ లేకపోయినా అందరిని కలుపుకొని వెళ్ళే వారు అని అన్నారు. విభజన చట్టంలో హామీలు అమలు చేయాలి అన్నారు. స్టీలు ప్లాంట్ ప్రవేటీకరించిన, ప్రభుత్వ రంగంలో ఉంచినా నష్టం లేదన్నారు. స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు వారి కావాల్సిన హక్కులు కోసం పోరాడాలి అని తెలిపారు.

## సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకోవాలని మేయర్ గొలగాని, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ



విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఉపాధ్యాయుడి నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ లక్ష్మీశ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో డాక్టర్ సర్వేపల్లి చిత్రపటానికి వీరిద్దరూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్వేపల్లి ఈ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ శ్రీనివాస్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

## లెబెన్షిల్ఫేలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ప్రతినిధి రమక్క ఆధ్వర్యంలో సోమవారం ఎంవీపీ కాలనీలో వున్న లెబెన్షిల్ఫేలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ప్రతినిధి రమక్క, లెబెన్షిల్ఫే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మణరావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లెబెన్షిల్ఫే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మణరావు, లెబెన్షిల్ఫే ఉపాధ్యాయులు టిఎస్ఎన్ మూర్తి, డివిజిఆర్ రెడ్డి, డి.రాధా, పద్మావతిలను ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ప్రతినిధి రమక్క శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లెబెన్షిల్ఫే ప్రిన్సిపల్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రగతికి అధ్యాపకులే మూలకారణం

### గీతంలో ప్రఖ్యాత శాస్త్రవేత్త పద్మశ్రీ పి.బలరాం



రుషికొండ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

గడిచిన ఏడు దశాబ్దా కాలంలో దేశం శాస్త్ర సాంకేతిక ఆర్థిక రంగాలలో పురోభివృద్ధి సాధించడం వెనుక సమర్థవంతమైన మానవ వనరులను దేశానికి అందించిన అధ్యాపకులే మూలకారణమని పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రఖ్యాత ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.బలరామ్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం జరిగినవేడుకలలో ఆయన పాల్గొని స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పించిన అనంతరం ప్రసంగించారు. బోధన, పరిశోధన ఒకే నాణేనికి రెండు వైపుల వంటివని అధ్యాపకులు నిరంతర విద్యార్థిగా ఉన్నప్పుడే ఉత్తమ బోధన పరిశోధన సాధ్యపడుతాయన్నారు. ప్రకృతిని మించిన గురువు ఎవరూ లేరని శాస్త్ర పురోభివృద్ధి మతాలు, బౌగోళిక రాజకీయాలు ఎన్ని ఉన్నప్పటికి ప్రకృతి నుంచి వచ్చిన కోవిడ్-19 ను ముందుగా అర్థం చేసుకోలేక పోయాయన్నారు. చుట్టూ ఉన్న ప్రపంచాన్ని చదవడం కొత్త విజ్ఞానాన్ని ఆవిష్కరించ గలగడం ద్వారా విశ్వవిద్యాలయాలలోని అధ్యాపకులు తమ నైపుణ్యానలు మెరుగుపరచుకోవచ్చునని సూచించారు. గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ మాట్లాడుతూ కాలానుగుణ మార్పులను అర్థం చేసుకుని ఎదగడం ద్వారా అధ్యాపకులు బోధన, పరిశోధనలలో రాణించవచ్చునన్నారు. కోవిడ్-19 తదనంతరం ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల మనుగుడ ప్రశ్నార్థంగా మరిందని తిరిగి విద్యార్థులను తరగతి గదిలో నిలకడగా కుర్చోచెట్టడం సవాలుగా మారిందిన ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయంగా ఎదగడానికి గీతం అధ్యాపకుల సహకారం అవసరమన్నారు. గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొ.దయానంద సిద్దవట్టం మాట్లాడుతూ అధ్యాపకులు అందించే స్ఫూర్తి ఒక్కోసారి విద్యార్థులను ఉన్నత శిఖరాల వైపు శిఖరాల వైపు ప్రయాణించేలా చేస్తుందన్నారు. అధ్యాపకుల మధ్య విజ్ఞాన వినిమయం, చర్చ నూతన ఆవిష్కరణలకు దారితీస్తాయని పేర్కొన్నారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ వందన సమర్పణ చేశారు. ఉపాధ్యాయదినోత్సవంలో భాగంగా గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ సీనియర్ ప్రొఫెసర్ వైవిఎస్ వరప్రసాద్‌ను ఉత్తమ అవార్డు అందించారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్ గంగాధరరావు, ప్రొ-వైస్ ఛాన్స్‌లర్ ప్రొ.వై.గౌతమ్‌రావు, ప్రొఫెసర్ జయశంకర్‌వారియర్ ప్రొ.బి గీతాంజలి, కళాశాల డీన్‌లు, డైరెక్టర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురుపూజా దినోత్సవం వేడుకలు సమాజ నిర్దేశకులు గురువులు

### డా.సర్వేపల్లి జయంతి జ్ఞానాన్ని పంచేవారు గురువులు : రాజీవ్ గాంధీ మానవసేవ అవార్డు గ్రహీత రూపాకుల



అల్లిపురం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

శ్రీ గాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ మరియు రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ నిర్వహణలో ప్రకృతి చికిత్సలయం మహారాణిపేట ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న రూపాకుల రవికుమార్, డాక్టర్ ఎస్ శ్రీ లక్ష్మి ముందుగా సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయంలో గురువులకు పెద్దపేట వేస్తారని అన్నారు. పురాణ పురుషులు కూడా ఆశ్రమాలకు వెళ్ళి విద్యను అభ్యసించారని అన్నారు. ప్రథమ గురువు తల్లి తరువాత గురువుదే గురువు జీవిత తత్వాన్ని జీవన విధానాన్ని నేర్పిస్తారు. డాక్టర్ సర్వేపల్లి జన్మదినోత్సవాన్ని ఉపాధ్యాయులు దినముగా జరుపుకొనుట నేడు గురువులకు సత్కరించుకోవడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ లక్ష్మీనారాయణ, జి మైథలి, ఎస్ మహేష్, రమణ, దాకమర్రి బాలాజీ, రాము, గేదెల శ్రీహరి, ఏ మంగా, జి రమణ, కొండమ్మ, బంగారమ్మ, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల అవగాహన సదస్సు



పాడేరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:

వైసిపిప్రభుత్వం పంచాయితీ నిధులు కాజేసి పంచాయితీల అభివృద్ధి చెందకుండా నిర్వీర్యం చేస్తుందని పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్రప్రసాద్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా టిడిపికార్యాలయంలో జరిగిన సర్పంచుల అవగాహన సదస్సుకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి, పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రానాగరాజు పాల్గొని సర్పంచులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ చాంబర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గురుపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తంశెట్టి





భీమునిపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన గురుపూజాత్సోవ కార్యక్రమంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ టీచర్స్ డే సందర్భంగా ముందుగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి సుమాంజలి ఘటించడం జరిగింది అనంతరం శాసనభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికల అందించి అభినందించడం జరిగింది. అనంతరం గురుపూజోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాలయం దేవాలయం అయితే విద్యను ఆర్థించే విద్యార్థికి విద్యను దారాదత్తం చేసే దేవుడే ఉపాధ్యాయుడు క్రమశిక్షణతో కూడిన నడవడిక అవలంబించాలంటే కేవలం అది విద్యాయాలును రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నాడు నేడు లో భాగంగా పలు విధాలైన పథకాలు తో కార్పొరేట్ స్కూల్‌కి దీటుగా చేశారని ప్రభుత్వ పాఠశాలలో ఎడ్మిషన్‌లు కూడా దొరకని పరిస్థితి నెలకొంది అని గురుపూజోత్సవం రోజున గురువులను సన్మానించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో మేయర్ గొలగాని ప్రయాణం



విశాఖపట్నం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

కాలుష్య నియంత్రణలో భాగంగా ప్రతిఒక్కరూ కనీసం వారానికి ఒక రోజైనా తమ సొంత వాహనాలు వదిలి ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అన్నారు. సోమవారం ఆమె యథావిధిగా తన క్యాంపు కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్‌స్టాప్ వరకు నడుచుకుంటూ వెళ్లి.. ఆ తరువాత అక్కడనుంచి సిటీ బస్సులో జీవీఎంసీ కార్యాలయానికి చేరుకున్నారు. నడక ద్వారా ఆరోగ్యాన్ని కూడా సంరక్షించుకోవచ్చన్నారు. జీవీఎంసీ సిబ్బంది కూడా ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకుంటూ... అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 29 ఫిర్యాదులు



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు ప్రతివారం జరిగే స్పందన కార్యక్రమాన్ని అడ్మిన్ ఏడీసీపీ ఎం.రామకృష్ణంరాజు సోమవారం విశాఖ సిటీ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. అలాగే అన్ని పోలీస్ స్టేషన్లలో జరిగిన స్పందన కార్యక్రమాలను సీపీ పర్యవేక్షణలో వీడియో కార్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించారు. అందులో భాగంగా సిటీ పోలీస్ సమావేశ మందిరంలో జరిగిన స్పందనలో అడ్మిన్ ఏడీసీపీ రామకృష్ణరాజు స్వయంగా స్పందన పిటీషనర్లతో మాట్లాడి ఫిర్యాదులను పరిశీలించారు. తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పందనలో ప్రజలు కుటుంబ కలహాలు, భూవివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయంకు సంబంధించిన 29 ఫిర్యాదులను అందజేశారు.

## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



అల్లిపురం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

గురుపూజోత్సవ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 55వ వార్డు కంచరపాలెంలో శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్ లో స్కూల్ యాజమాన్యం జె సోమేశేఖర్, జె అనురాధ, ఆధ్వర్యంలో గురుపూజ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో 55వ వార్డు కార్పొరేటర్ కె వి ఎన్ శశికళ కె పి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాస్, గంగామహేష్, యర్రంశెట్టి శ్రీనివాస్, వై సిద్దార్థ సొండి సురేష్, మధు, లక్ష్మి, శివారెడ్డి, అనురాధ, రవి, ధర్మేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర కళాకారుల ప్రతిభ ప్రశంసనీయం

### ఘనంగా గురుశిష్య ప్రతిభా పురస్కార్ అవార్డుల ప్రధానం



అల్లిపురం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాలు అంటేనే కవులు, కళాకారులకు ప్రసిద్ధిగా పేరుగాంచిందని అటువంటి కళాకారులను గుర్తించి గురుపూజోత్సవం రోజు సత్కరించడం ఎంతో గర్వకారణంగా ఉందని శ్రీ గణేష్ యువజన సేవా సంఘం అధ్యక్షులు అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు కొనియాడారు. సోమవారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో గురుపూజోత్సవం సందర్భంగా గురుశిష్య ప్రతిభా పురస్కార్ అవార్డులను రమేష్ ఎంటర్ ట్రైనర్ అధినేత చదలవాడ రమేష్‌బాబు, ఆర్టీసీ కండక్టర్ ఝాన్సిలకు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గంట్ల శ్రీనుబాబు పాల్గొని మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కవులు, రచయితలు స్వచ్ఛంధ సంస్థలతో పాటు కళాకారులు పాత్ర కూడా అత్యంత ప్రశంసనీయమన్నారు. ఆయా రంగాల్లో ప్రతిభా పాటవాలను ప్రదర్శించిన వారిని గుర్తించి తమ సంస్థ ద్వారా గతంలో 45మంది మహిళా పోలీసులను సత్కరించామని ఆ తరువాత కళాకారుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులను, స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ బాల కళాకారులను సత్కరించామన్నారు. ఇక గురుపూజోత్సవం సందర్భంగా ఏటా గురువులను సత్కరించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గణేష్ యువజన సేవా సంఘం గడిచిన 39ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ సంవత్సరం చదలవాడ రమేష్, ఝాన్సీలకు గురుశిష్యులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. అనంతరం వారు గణేష్ యువజన సేవా సంఘంకు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా అనేకమంది ప్రజల మన్ననలు మరింత పొందే విధంగా అందరి ఆశీస్సులు కోరుతున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ కళాకారులు మెరుగ్గా ఉంటేనే ఆయా ప్రాంతాలు సస్యశ్యామలంగా ఉంటాయన్నారు. ప్రతిభా పాటవాలు ఉంటే ఎప్పటికైనా తమకు గుర్తింపు లభిస్తుందని చెప్పడానికి తాజాగా తమకు లభించిన ఆదరణే నిదర్శనమన్నారు. ప్రభుత్వం కూడా కళాకారులని ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రమేష్ మాస్టర్ బృందం నిర్వహించిన డాన్సులు అలరించాయి. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ నిర్వాహకుడు ఆర్ నాగరాజుపట్నాయక్, దాడి రవికుమార్, ఎంఎస్ఆర్, ఈశ్వరరావు వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు రాజ్‌మా విత్తనాలు పంపిణీ చేసిన పాడేరు సర్పంచ్ ఉషరాణి



పాడేరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:

పాడేరు పంచాయితీ రైతుభరోసా కేంద్రంలో రైతులకు రాజ్‌మా విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషరాణి ప్రారంభించారు. సోమవారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో గిరిజనరైతులకు 20 కేజీల రాజ్‌మా బస్తాలను 10 మంది లబ్ధిదారులకు సర్పంచ్ చేతుల మీదుగా అందజేసారు. ఎడిఎ రవికుమార్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు, వార్డు సభ్యులు గోపాల కృష్ణ, కొట్టగుల్లి రమేష్ నాయుడు, ఎఒ సూర్య నారాయణ, ఎఈఒ పార్వతి రైతులు పాల్గొన్నారు.

ప్రభాత వార్త

కంప్యూటర్ ఆపరేటర్ కావలెను

కంప్యూటర్ ఆపరేటర్‌కు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు — స్థానికంగా నివాసం — డిగ్రీ

కంప్యూటర్ ఆపరేటర్ కావలెను

రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 07-09-2022 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్లు 9848306312

## మల్లు దొర విగ్రహం ఏర్పాటు అనుమతికి వినతి




**నర్సీపట్నం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు సాయుధ పోరాటంలో సహకరించిన అనుచరుల కుటుంబాలను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు అన్నారు. సోమవారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలకులపై సాయుధ పోరాటం నడిపిన అల్లూరి వెంట అనేక వందల మంది గిరిజన యోధులు నడిచారని నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని గొలుగొండ మండలం కృష్ణాదేవి పేటలోని అల్లూరి స్మారక పార్కులో అల్లూరి ప్రధాన అనుచరుడిగా, అంగరక్షకుడుగా పనిచేసిన గాం మల్లు దొర విగ్రహాన్ని తమ సంఘం తరఫున ప్రతిష్టించేందుకు ప్రభుత్వ అనుమతి కోరామన్నారు. కృష్ణాదేవిపేట అల్లూరి పార్కులో గాం మల్లుదొర విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాల్సిందిగా జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం తరఫున సోమవారం వినతిపత్రం అందజేసామని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు తెలిపారు. సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు పీవీ సత్యనారాయణరావు కార్యనిర్వాహక కార్యదర్శి శ్యామల వరలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శులు అంబటి వరహాలరాజు, మాకాడ బూరుగులయ్య పాల్గొన్నారు. గొలుగొండ మండలంలోని కృష్ణాదేవిపేటలో గల అల్లూరి పార్కును ఆదివారం పడాల వీరభద్రరావు పరిశీలించారు. తగిన అనుమతులతో పార్కు ఆవరణలో అల్లూరి ప్రధాన అనుచరుడైన గాం మల్లు దొర విగ్రహం ఏర్పాటుకు అనువైన స్థల పరిశీలన జరిపారు. ఈయన వెంట సంఘ ప్రతినిధులు వరలక్ష్మి, వరహాలరాజు, భూరుగులయ్య, లక్కాకుల బాబ్జి తదితరులు ఉన్నారు కృష్ణాదేవిపేటలోని పోలీస్ స్టేషన్‌కు, గ్రంథాలయానికి అల్లూరి చిత్రపటాలను పడాల అందజేశారు.

## వైభవంగా వినాయకచవితి నవరాత్రి మహోత్సవాలు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



విశాఖ సాగరతీరంలో వినాయకచవితి నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. విగ్రహాలను ప్రతిష్టించడమే కాకుండా సేవ కార్యక్రమాలను నిర్వహించడంలోనూ నిర్వాహకులు ప్రముఖ పాత్రను పోషిస్తున్నారు. నగరంలో శంకర్ నగర్ యూత్ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాదవధార వద్ద అత్యంత ఘనంగా గత 15 ఏళ్లుగా జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా ఈ సారి కూడా విగ్ర హాన్ని ఏర్పాటు చేసి అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డబ్బీరు కుమారస్వామి హాజ రయ్యారు. శనివారం రోజున కన్నులపండుగగా నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వా హకులు తెలిపారు. శంకర్ నగర్ యూత్ కమిటీ ఆర్గనైజర్ సాయి కిరణ్, సాంబ, అప్పల నాయుడు, మోహన్, సంతోష్ కుమార్, బాబ్జీ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ స్వచ్ఛ వాతావరణ దినోత్సవము




**పిఎం పాలెం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

ఉష్ణోగ్రతల పెరుగుదల వల్ల భారత్ వంటి దేశాల్లో వడగాల్పులు అధికమవుతాయని ఫలితంగా వాతావరణంలో పెను మార్పులు చోటు చేసుకుంటాయని 21వ శతాబ్దం చివరి నాటికి భారత్‌లో వానాకాలం సుదీర్ఘంగా ఉంటుందని ఓ నివేదికలో శాస్త్రవేత్తలు వ్యాఖ్యానించారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కె. విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మంచు కరుగుతోందని, తత్ఫలితంగా సముద్ర మట్టాలు పెరుగుతున్నాయని ఈ పరిస్థితి ఇప్పటికే తీవ్రం కావడంతో వాతావరణ పరిస్థితుల్లో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయని భవిష్యత్తులో మరింత ప్రకృతి విపత్తులు సంభవించే పరిస్థితి ఉంటుందని దీనిని నిరోధించేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. స్టేట్ ఎన్‌పీసీసీహెచ్‌హెచ్ కన్సల్టెంట్ డా.స్టేఫే ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.సమత, డిఈఎంఓ నాగేశ్వరరావు, వైద్యులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫాబ్ ఆధ్వర్యంలో మాజీ సుబేదార్‌కి సన్మానం

**భీమునిపట్నం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంతో మంది విద్యార్థులకు ఫిజికల్ ఫిట్నెస్, పర్సనాలిటీ డెవలప్మెంట్ విషయాల్లో నిస్వార్థంగా శిక్షణ ఇస్తున్న విశ్రాంత ఆర్మీ సుబేదార్ ఎం.ఎ.ఎన్. రెడ్డి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) తరఫున సోమవారం చిరు సత్కారం చేశారు. ఫాబ్ ప్రతినిధి సూర్య శ్రీనివాస్ ముసునూరి మాట్లాడుతూ 2014లో ఆర్మీ నుంచి పదవీ విరమణ పొందిన ఎం.ఎ.ఎన్. రెడ్డి అప్పటినుండి వివిధ సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారని కొంతమంది మాజీ సైనికులతో కలసి మిలట్రీ సేవాదళం పేరుతో సేవలందించారని అన్నారు. సన్మాన గ్రహీత ఎం.ఎ.ఎన్. రెడ్డి మాట్లాడుతూ ఆర్మీ నుంచి పదవీ విరమణ పొందిన తరువాత సమాజానికి ఉపయోగపడాలని, విద్యార్థినీ విద్యార్థులలో దేశ భక్తిని పెంపొందించడంతో పాటు, ఫిజికల్ ఫిట్నెస్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని ఎం.ఎ.ఎన్.రెడ్డి ఉచిత ఫిజికల్ ఫిట్నెస్ సెంటర్ ప్రారంభించానని, 120 మంది విద్యార్థులు ఉన్నారని చెప్పారు. ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఫాబ్ సభ్యులు, డాక్టర్ లావణ్య కాళ్ళ పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ ఆదర్శమూర్తులు సర్వేపల్లి : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా



**భీమునిపట్నం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

భారతదేశ ఔనత్యాన్ని నలుమూలలా వ్యాపింపచేసిన ఆదర్శ మూర్తులు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ, మదర్ థెరీసా అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజక వర్గం పరిశీలకులు గంటా నూకరాజు వ్యాఖ్యానించారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, మదర్ థెరీసా వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ భీమిలి జోన్ 3వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. గంటా నూకరాజు మాట్లాడుతూ దేశమంతా గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణ అని అందుకే ఆయన జయంతి రోజున ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటామని గంటా నూకరాజు అన్నారు. మదర్ థెరీసా త్యాగమూర్తి అని అందరికీ ఆదర్శమని గంటా నూకరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పల నాయుడు, సంకురుబుక్త జోగారావు, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, పిల్లా తాతారావు, అప్పికొండ నూకరాజు, కె.ఎస్.ఆర్. కృష్ణారావు, జలగడుగుల మురళి, అర్ధపాకల గురునాథ్, వియ్యపు పోతురాజు, పైడిపల్లి నర్సింగరావు, మట్టా కొండ, కందుల సుందర్ రావు, వాసుపల్లి వంశీ, వాడమొదలు రాంబాబు, లక్ష్మణరావు, దాసరి రామారావు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ కార్యక్రమం

**యలమంచిలి, సెప్టెంబర్5 ప్రభాతవార్త**



యలమంచిలి మండలం ఏటికొప్పాక మేజర్ పంచాయితీ ఎంపీపీ స్కూల్లో సోమవారం ఉపాధ్యాయుల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూలు ఆవరణలో స్వతంత్ర సమరయోధులు దేశ నాయకుల విగ్రహాల ప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ బోదుపు గోవింద్ జెడ్పిటిసి సంధ్య రాణి రాము పాల్గొన్నారు. ఎంపీపీ గోవింద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత విద్యకు పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు. యలమంచిలి జెడ్పిటిసి సేనాపతి సంధ్యా రాము మాట్లాడుతూ పేద పిల్లల అభ్యున్నతి కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ అట్టసాయి రాజు సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా పుస్తకాలు ప్లాంక్‌లు, పెన్నులు ఇవ్వడం జరిగింది. సర్పంచు భజంత్రీలు లక్ష్మి ఎంపీటీసీలు నగిరెడ్డి దేవుడమ్మ ఎంపీటీసీ అచ్చి నాయుడు కర్ణం రవి గాడి తిరునాదు యుటిఆర్ కె.వెంకటరావు అన్నం వెంకట్రావు వీసం వాసు అన్నం బాబ్జి కాండ్రకోట చిరంజీవి వార్డు మెంబర్లు కర్రి సింహాచలం దిమిలి రమణబాబు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడేరు గురుకులంలో వైద్య శిబిరం ఏర్పాటు



**పాడేరు, సెప్టెంబర్5, ప్రభాతవార్త**

సోమవారం చింతలవీధి ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని గురుకుల బాలికల పాఠశాలలో మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో చిన్నచిన్న వ్యాధులతో బాధపడుతున్న 150 విద్యార్థినులను పరీక్షించి ఉచితంగా మందులు సరఫరా చేయడం జరిగింది. 42 మంది విద్యార్థులకు కార్ఫ్బే వ్యాక్సిన్ టీకాలు అందించడం జరిగింది. సాధారణ జ్వరంతో బాధపడుతున్నా 10 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు, ఆర్‌డిటి చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డా.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఆరోగ్య సలహాలు అందించారు. సి.హెచ్.ఓ అన్నపూర్ణ, పి.హెచ్.ఎన్ లలిత, ఆరోగ్య సిబ్బంది సిబ్బంది, అన్నపూర్ణ, నాగరాజు కృష్ణవేణి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**మాధవధార, సెప్టెంబర్5 ప్రభాతవార్త**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బాలభాను విద్యాలయంలో వెలసియున్న విజయ గణపతికి కొబ్బరికాయలు, తేనెతో అభిషేకం జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్ వి.పార్వతి, పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.శుభశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పూజ అనంతరం వరల్డ్ టీచర్ ట్రస్ట్ ఇంటర్నేషనల్ చైర్మన్ మాస్టర్ పార్వతీ కుమార్ టీచర్‌ని ఉద్దేశించి మాట్లాడిన అనంతరం పూల మొక్క, రూ.5వేల నగదు అవార్డును అందించారు. కరెస్పాండెంట్ బిఆర్‌కే రాజు, డైరెక్టర్ సత్యదేవ్, యూపీ ఇన్ వర్మ, రవిశంకర్, సందీప్, రవి, పాఠశాల ప్రిన్సిపల్ శుభశ్రీ, వైస్ ప్రిన్సిపల్ రమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషకాహార వారోత్సవాల కార్యక్రమం



**జి.మాడుగుల, సెప్టెంబర్5 ప్రభాతవార్త**

జి.మాడుగులలో అంగన్వాడీ కేంద్రం వద్ద సోమవారం పోషకాహార వారోత్సవాల కార్యక్రమం జరిగింది. పాడేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎం.గాయత్రి, ఎంపిటిసి విజయకుమారి చేతుల మీదుగా లబ్ధిదారులకు పాలు, గుడ్లు, కందిపప్పు వంటి పోషక విలువలు కలిగిన ఆహారం అందజేశారు.

## ప్రతి అసెంబ్లీలో వీధి సమావేశాలు నిర్వహించాలి

**బీజేపీ గిరిజన మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి బి.బాబీ**



**పాడేరు, సెప్టెంబర్5, ప్రభాతవార్త**

అరకు పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలోను 30 స్థలాల్లో వీధి సమావేశాలు 500 జనాభాతో నిర్వహించాలని బిజెపి పార్టీ శ్రేణులకు బీజేపీ గిరిజన మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి బి.బాబీ పిలుపు నిచ్చారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరు ఎన్జీవో సంఘ భవనం ఆవరణలో సోమవారం అల్లూరి జిల్లా బీజేపీ జిల్లా పదాధికారుల సమావేశం బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఇన్‌చార్జి బి.బాబీ మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతం, సంస్థగత విషయాలపై పాడేరు, అరకు, రంపచోడవరం నియోజకవర్గాల నాయకులతో చర్చించి సమావేశంలో పలు తీర్మానలను ఆమోదించామన్నారు. సెప్టెంబర్ నుంచి అక్టోబర్ 02 వరకు ప్రజాపోరుయాత్ర సమావేశాలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రజా వ్యతిరేక, దోపిడీ విధానాలను ప్రజలకు వివరించాలని ఆమె సూచించారు. బిజెపి అరకు ఇన్‌చార్జి పరశురామరాజు మాట్లాడుతూ సెప్టెంబర్ 17న భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపు నిచ్చారు. బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడ కృష్ణ రావు, బీజేపీ రాష్ట్ర కోశాధికారి బి.వి.భారతి జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్ల రామకృష్ణ, కె.రాఘవేంద్రరావు, ఈ. బుల్లి కొండలు దొర, జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్, ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండ బాబు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్. ఉమామహే శ్వరరావు, ఏం.గోపాల్ పాత్రుడు, ట్రేడ్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి.అబ్బులు, 3 నియోజకవర్గాల బీజేపీ జిల్లా, రాష్ట్ర నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, బీజేపీ మండల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి జీవితం ఆదర్శనీయం: పాడేరు ఎమ్మెల్యే

**పాడేరు, సెప్టెంబర్5, ప్రభాతవార్త**



రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన ఓ సాధారణ ఉపాధ్యాయుడు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం ఆదర్శనీయమని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం పాడేరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి అరకు ఎంపి మాధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెండు సార్లు ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిగానూ సర్వేపల్లి ఈ దేశానికి ఎనలేని సేవలందించారని దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు చాలా కీలకంగా వ్యవహరించిన వ్యక్తి అని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తమర్భ నరసింగరావు, మాజీ ఎంపిపి మంగ్లన్నదొర, పాడేరు వైస్ ఎంపిపి కనకాలమ్మ, సర్పంచ్‌లు సీదరి, రాంబాబు, వంతాల రాంబాబు లంకెలు చిట్టమ్మ, ఎంపీటీసీ నరసింహామూర్తి, గిడ్డి విజయలక్ష్మి, పాస్టర్స్ బాబురావు, మాజీ సర్పంచ్ మినుములు కన్నాపాత్రుడు, అల్లాడనగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మాణానికి భూమి పూజ



**పాడేరు, సెప్టెంబర్5, ప్రభాతవార్త**

అల్లూరిజిల్లా హుకుంపేట మండలం భీమవం గ్రామంలో సెల్ టవర్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్ అభిషేక్ సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో నిర్మాణం పనులు పూర్తి చేసుకొని జియో సేవలను అందుబాటులోకి రానున్నాయని వారు పేర్కొన్నారు.

## మాడుగుల హైస్కూల్లో సర్వేపల్లి విగ్రహ ఆవిష్కరణ

**మాడుగుల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మాడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డా.సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాన్ని ఎంపీపీ వీ రామధర్మజ ఆవిష్కరించారు. ఇదే పాఠశాలలో 1998-99 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు బీవి జగన్నాథరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర్ మహేశ్వరి, షేక్ ఉనిస బేగం, వైసిపి నాయకులు బి.శ్రీనివాసరావు, కే మోదకొండ, పూర్వ విద్యార్థులు నల్లబిడ్డి నాగరాజు, ఎస్.జగన్ మోహన్, జగనీ రంజిత్, లక్ష్మీరావు త్రినాధరావు, నాగేశ్వరరావు, గంగ, జి.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయురాలికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు




**మాడుగుల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

మాడుగుల ఆర్‌సిఎం బాలిగొన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న దున్న రమణమ్మ (రమణి టీచరు) ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా ఉత్తమ క్రీడా ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడంతోపాటు అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యురాలు బీసెట్ సత్యవతి, జిల్లా కలెక్టర్ రవి పటాన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను శాలువతో సత్కరించి అభినందించారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు సత్యవతి కూడా మాడుగుల ఆర్‌సిఎం పాఠశాలలోనే విద్యను అభ్యసించడంతో ఆమె కూడా వ్యాయామ ఉపాధ్యాయురాలుని అభినందిస్తూ తమ పాఠశాలకు మంచి పేరు తెచ్చారంటూ కొనియాడారు. అలాగే పాఠశాల యాజమాన్యం, గ్రామస్తులు కూడా రమణి టీచర్ను అభినందించారు.

## బడుగు బలహీన వర్గాల సంక్షేమమే జగనన్న ధ్యేయం

**చోడవరం సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



రాష్ట్రంలో పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం చోడవరం పంచాయతీ పరిధిలో గల పిఎస్ పేటలో గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ప్రజల నుంచి తీసుకున్న సమస్యలను నోట్ చేసుకుంటూ వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలంటూ అధికారులను ఆదేశించారు. ఇంకా సంక్షేమ ఫలాలు అందలేనివారు ఎవరైనా ఉంటే వెంటనే వారి వివరాలు తెలియజేయాలని కోరారు. చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడవకు సత్యారావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్కవరం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**చోడవరం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

చోడవరం మండలం లక్కవరం పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎస్‌వి రమణ ఆధ్వర్యంలో గ్రామస్తులు అధికారులు ఉపాధ్యాయులను సత్కరించి నమస్కరించారు. స్థానిక యూనియన్ బ్యాంక్ మేనేజర్ పాల సంఘం అధ్యక్షుడు, పెద్దలు పాల్గొని పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## సర్వేపల్లి ఆలోచనలను అమలు చేయండి

**ఉపాధ్యాయులకు సూచించిన జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర**

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



విద్యబోధనలో ఉపాధ్యాయులంతా మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆలోచనలను, సూచనలను పాటించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర తెలిపారు. మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని విశాఖలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఆమె ప్రసంగించారు. గుణాత్మక విద్యతోనే విద్యార్థిలో సమూల మార్పులు వస్తాయన్న సర్వేపల్లి ఆలోచనలను ఉపాధ్యాయులంతా అర్థంచేసుకోవాలని రేపటి తరం ఎలా ఉండాలో ఈ రోజే నిర్ణయించే భవిష్యత్ నిర్ణేతలు ఉపాధ్యాయులేనని ఆమె అన్నారు. కలెక్టర్ మల్లికార్జున్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, మేయర్ హరివెంకటకుమారి, వీఎంఆర్డీఏ చైర్మన్ అక్కరమాని విజయనిర్మలపాల్గొన్నారు.

## కెజిహెచ్‌లో గిరిజనులకు మెరుగైన వైద్యం అందివ్వండి

**సూపరింటెండెంట్‌ను కోరిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు సివేరి అబ్రహాం**

**అరకులోయ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



విశాఖపట్నం కెజిహెచ్‌లో గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కేజీహెచ్ సూపరిం టెండెంట్‌ను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం కోరారు. సోమవారం కేజీహెచ్‌ను సందర్శించిన సివేరి అబ్రహం సూపరింటెండెంట్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అబ్రహం ఎస్టీ సెల్ ద్వారా గిరిజనులకు అండగా ఉండి వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. అనంతరం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న గిరిజనులకు పరమర్శించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. టీడీపీ నేత రెహమాన్, సివేరి సురేష్, తెలుగు యువత దయానిధి, ఆనంద్, మోహన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురువుల రుణం తీర్చుకోలేనిది : సర్పంచ్

**చింతపల్లి (నర్సీపట్నం) సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



విద్యాబుద్ధులు నేర్పిన గురువుల రుణం తీర్చుకోలేమని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, జెడ్పిటిసి పోతురాజు బాలయ్యలు అన్నారు. దేశ మొదటి ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టిన రోజైన సోమవారం ఉపాధ్యాయ దినోత్స వం సందర్భంగా మండల కేంద్రంలోని మల్లవరం గ్రామంలో రూ.12 లక్షల వ్యయంతో నాడు-నేడు పనులలో భాగంగా పాఠశాల భవనానికి మరమ్మతు పనులు ప్రారంభించారు. మండల విద్యాశాఖాధికారి పి.ప్రసాద్, ప్రధానో పాధ్యాయుడు రామకృష్ణ, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, మండల మైనార్టీ అధ్యక్షుడు షేక్ పెద నాగూర్, కో-ఆప్షన్ నెంబర్ ఎస్‌కె నాజర్ వల్లి(బిబిసి), విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన

**ఎస్.రాయవరం. సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



ఎస్.రాయవరం మండలంలో పెదగుమ్ములూరు వద్ద 12 కోట్లతో రేవుపోలవరం నుండి నర్సీపట్నం రోడ్డు నిర్మాణం పనులకు పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు కొబ్బరికాయ కొట్టి శంఖుస్థాపన చేశారు. అడ్డురోడ్డు నుండి ఇందేశమ్మవాక వరకు సుమారు 9.4 కి.మీ. రోడ్డు వెడల్పు పెంచి రోడ్డు నిర్మాణ పనులకై శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గొల్లబాబురావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదప్రజల అవసరాలు తీర్చేందుకు లక్షా అరవై ఐదువేల కోట్ల రూపాయలు అణగారిన వర్గాల కోసం మూడు సంవత్సరాలు పాలనలో ఖర్చు చేశారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు నుండి విశేష ఆదరణ లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేదల ఆర్థికాభివృద్ధి చెందుతున్నారన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో రోడ్లు, ఇంటింట కుళాయి మంచినీటి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందుతుంటే ప్రతిపక్షానికి కళ్ళుండీ చూడలేని ధృతరాష్ట్రుడిలాగా ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు విద్యాసాగర్ ప్రమీల, వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీపై సంతృప్తి



**నక్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

కాకినాడ జిల్లా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ చేసుకుని చికిత్స పొందుతున్న మహిళా పింఛన్ దారుడు గ్రామ వాలంటీరు పింఛన్ అంద జేసిన విషయంపై కుటుంబ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. నక్కపల్లి సచివాలయ పరిధిలో ఉన్న నక్కపల్లి వాసి వానపల్లి సూర్యావతికి ఆ వీధి వాలంటీరు బంగారు నాగజ్యోతి సోమవారం ఉపసర్పంచ్ వీసం రాజు, ఇవో పివిపి రాజశేఖర్, సర్పంచ్ నేతల జయరత్నకుమారిల ఆధ్వర్యంలో 150 కి.మి. ప్రయాణించి పింఛన్ సమయం దాటిపోకుండా అందజేశారు. నాగజ్యోతిని సర్పంచ్, ఇవో, ఉపసర్పంచ్‌లు అభినందించారు.

## తహాశీల్దార్‌కు రోడ్డు విషయమై వినతి

**నక్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



వ్యవసాయపనుల కోసం తోటల్లోకి వెళ్లేందుకు సక్రమమైన రహదారి మార్గం లేదంటూ, వ్యవసాయ పనులు చేసుకునేందుకు నానా అవస్థలు పడుతున్నామని కోరుతూ ఆ ప్రాంతపు రైతులు, తహాశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రికి సోమవారం స్పందనలో భాగంగా వినతిపత్రం అందజేశారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆధ్వర్యంలో జి.జగన్నాధపురం శివారు సీతానగరం గ్రామానికి చెందిన రైతులు బి.జమీలు, కృష్ణ, లోవరాజు, రాజబాబు, అచ్చన్న, త్రిమూర్తులు, తాతారావు, వెంకటరమణ, ఈశ్వరరావు, గోవిందు, సత్తిబాబులు కొన్ని సం.లు రహదారి లేక ఇబ్బంది పడుతున్నామని, ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ ఎటువంటి ఫలితం లేకుండా పోయిందని, గతంలో రహదారి ఉండేదని తహాశీల్దార్‌కు విన్నవించుకున్నారు. ప్రధానంగా కొంతమంది రైతులు ఆ రహదారిని ఆక్రమించుకున్నారని తక్షణమే తొలగించి న్యాయం చేయాలని రైతులు కోరగా స్పందించిన ఆయన సర్వే చేయించి చర్యలు తీసకుంటానని తెలిపారు.

## కేజీబివిలో తుప్పలు తొలగింపు



**నక్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

నక్కపల్లి కేజీబీవి పాఠశాలల్లో పేరుకుపోయిన తుప్పలను సోమవారం ప్రత్యేక మిషన్ ద్వారా తొలగించారు. నక్కపల్లి మండలం వేంపాడు కాగిత టోల్‌ప్లాజా యాజమాన్యం పాఠశాల చుట్టు ఉన్న తుప్పలను సిబ్బంది తొలగించి పాఠశాల ప్రాంగణమంతా శుభ్రం చేశారు. మేనేజర్ చిరంజీవి నాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక మిషన్స్‌తో తొలగింపు చేశారు. ప్రిన్సిపాల్ త్రివేణి, ఉపాధ్యాయులు టోల్‌ప్లాజా యాజమాన్యాన్ని అభినందించారు.

## ఉపాధ్యాయులకు సత్కారాలు




**నక్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని పలువురు ఉపాధ్యాయులను పలు గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ, స్కూల్ చైర్మన్‌లు సంయుక్తంగా సత్కరించారు. ఈ మేరకు బహుమతులిచ్చి ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. నక్కపల్లి వెంకటనగరం పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు జయరాజు, సహ ఉపాధ్యాయురాలితో పాటు జెడ్పీహెచ్ గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం పుష్యరాగం, కేజీబీవి పాఠశాల ప్రిన్సిపాల్ త్రివేణిలను మండల టీడీపీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, కొప్పిశెట్టి హేమలతలతోపాటు పలువురు ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెదిరెడ్డి రమేష్, అల్లాడ తాతారావు, కక్కిరాల సురేష్‌లతో పాటు పలువురితోపాటు చైర్మన్ అమలకంచి దేవి, అప్పారావు ఉన్నారు.



**నక్కపల్లి బాలికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.పుష్యరాగంను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించిన కొప్పిశెట్టి వెంకటేష్, హేమలత, చైర్మన్ అమలకంటి దేవిలు ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)**

## శ్రీఅక్షర హైస్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

పాడేరు,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాడేరులో ఉన్న శ్రీఅక్షర హైస్కూల్‌లో యాజమాన్యం ఉపాధ్యాయుల దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాడేరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్స్‌పాల్ సిహెచ్ రమాదేవిని, హుకుంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ కొట్టగుల్లి సింహాచలం నాయుడును అలాగే సీనియర్ ఉపాధ్యాయులకు అక్షర హైస్కూల్ యాజమాన్యం శాలువాలు కప్పిపూల బొకెలను అందజేసి జ్ఞాపికలను బహూకరించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్స్‌పాల్ ఐ.రాజేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

### నిర్వాహణకై ఉత్సవ కమిటీ ఏర్పాటు



పాడేరు,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త

పాడేరు ఆర్టీసి కాంప్లెక్సు సమీపంలో ఉన్న శ్రీ దుర్గాదేవి ఆలయం వద్ద ఈ ఏడాది శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఈనెల 26వ తేదీ నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకూ ఘనంగా నిర్వహించనున్నారు.ఈ ఉత్సవాలు నిర్వాహణకై సోమవారం శ్రీ దుర్గాదేవి ఆలయంలో సోమవారం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసారు,అనంతరం దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు శ్రీ మోదమాంబ జీపు యూనియన్ మరియు ఆటో చూనియన్ సంయుక్తంగా ఉత్సవాలు నిర్వహించనున్నామని నిర్ణయించారు.ఈ సందర్భంగా ఉత్సవాలు నిర్వాహణకై ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసారు.ఈ కమిటీ అధ్యక్షులుగా వియ్యపు వెంకటేష్,మరియు డొంకిన నాగు,సెక్రటరీగా కిడిదాసు నాగరాజు,కొట్టగుల్లి మత్స్యరాజు,బండారుబుజ్జి,వంతల కొండబాబు,గబ్బాడి సింహాచలం,వంతాల హరి,వి.రవి,కమిటీ సభ్యులుగా అప్పారావు,బాబు,గూడేశ్రీను,గోవింద్,వియ్యపు హరి,సంతోష్,రేమో శ్రీను,నాయుడు తదితరులను ఎన్నుకున్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా కె.గంగరాజు

మాకవరపాలెం సెప్టెంబరు 5 ప్రభాతవార్త



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత కామిరెడ్డి గంరాజును జిల్లా కలెక్టర్ రవి సుభాష్ అనకాపల్లి ఎం.పి సత్యవతి చేతుల మీదగా సత్కారం జరిగింది. ఈమేరకు సోమవారం ఉపాధ్యాదినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు కలెక్టర్ చేతుల మీదగా కొంతమంది ఉపాధ్యాయులను సత్కరించడం జరిగింది. దీనిలో భాగంగా మాకవరపాలెం మండలం జంగాపల్లి ఎంపియుపి స్కూల్‌లో ప్రదానోపాధ్యాయులుగా పనిచేస్తున్న కె.గంగరాజు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రవి సుభాష్ ఎం.పి సత్యవతి జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వరరెడ్డి చేతుల మీదగా సత్కరించారు. ఈ సత్కారంలో ఉపాధ్యాయుడు గంగరాజు దంపతులను అధికారులు సత్కరించారు. మాకవరపాలెం మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుగు గంగరాజు తెలుగు భాషలో మంచి నైపుణ్యత కలిగిఉండడమే కాకుండా తెలుగు సాహిత్యం పట్ల విశేషమైన ప్రావీణ్యం కలిన వ్యక్తిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం జంగాపల్లి ఎంపియుపి స్కూల్ ప్రధానోపాధ్యాయుగా పాఠశాల అభివృద్ధి గ్రామపెద్దలు గ్రామప్రజలను భాధ్యులగా చేయడంలో గంగరాజు కనబరిచిన కృషికి పలువురు ప్రశంసలు అందుకున్నారు. ప్రభుత్వం నిధులకోసం ఎదురు చూడకుండా గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు సమావేశాలు తరచూ నిర్వహించి పాఠశాల అభివృద్ధిలో వారి భాగస్వామ్యలను చేయడంలో గంరాజు చేసిన కృషి ఎనలేనిది. ఉపాధ్యాయులు గంగరాజు జంగాపల్లిలోని కొంమంది దాతల సహకారంతో పాఠశాలలోని విద్యార్థులు అవసరమైన బోధనా పరికరాలు సమకూర్చడంతో అయన కనబరిచిన కృషికి స్థానిక ప్రజలు అభినందించారు. జిల్లా ఉపాధ్యాయుడుగా గుర్తింపు పొందిన గంగరాజును జంగాపల్లి గ్రామపెద్దలు సీనియర్ నాయకులు అల్లుఅప్పలనాయుడు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## అవంతి కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాలు



మాకవరపాలెం సెప్టెంబరు 5 ప్రభాతవార్త

అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘణంగా నిర్వహించారు. ఈమేరకు సోమవారం స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ సి.మెహన్‌రావు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కె.రాంజీ అంబేద్కర యూనివర్సిటీ మాజీ వైస్‌చాన్సలర్ పాల్గొని అధ్యాపకుల భాధ్యతలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. తరగతి గదిలో విద్యార్థులు ఏకాగ్రతగా పాఠాలు వినేలా అధ్యాపకులు చెప్పాలన్నారు. కార్యక్రమంలో అంధ్రాయూనివర్సిటీ ప్రొపేసర్ పళ్ళంశెట్టి మాట్లాడుతూ సర్వేరాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తిపట్ల అయనకు ఉన్న అంకితభావం గూర్తి తెలియజేసారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహన్‌రావు అతిదులతో కలిసి ముందుగా సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘణంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో అవంతి అధ్యాపకులు విధ్యార్ధులు అవంతి కళాశాల పరిపాలనాధికారి డానియేల్‌రాజు తదితరులు పాల్గోన్నారు.

## అమర్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

చోడవరం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త



చోడవరం పట్టణంలో కోఆపరేటివ్ కాలనీలో వున్న అమర్ కాన్సెప్ స్కూలులో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఉపాధ్యాయ వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోట వెంకటసుబ్బారావు శర్మ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ప్రాచీన కాలం నుంచి ఉపాధ్యాయులకు ప్రాముఖ్యతను వివరించి ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులను గౌరవిస్తూ విద్యాబుద్దులు నేర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరస్పొండెంట్ ప్రిన్సిపాల్ శ్రీరామరాజు, వైస్ ప్రిన్సిపాల్ పద్మకళ, భవాని, బుజ్జి, అమ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ధర్మశ్రీకి సత్కారం



చోడవరం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త

చోడవరం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి ధన్యవాదాలు తెలిపిన అనకాపల్లి జిల్లా వైసీపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కోరాడ చందు యాదవ్, కో కన్వీనర్లు బూరె బాబురావు, దంట్ల నాగసీతాలక్ష్మి, బైలపూడి నానిబాబు, సూరంపూడి శ్రీకాంత్‌లు వున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అత్యవసరంగా సోషల్ మీడియా నియోజకవర్గం మరియు మండల కమిటీలు నియామకం చేరయాలని కోరుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలో జిల్లా మంత్రి వర్యులు ఎమ్మెల్యే సహకారంతో మీ సూచనలు మేరకు పార్టీ నాయకత్వంలో పార్టీ బలోపేతం చేయడానికి నిరంతరం అందరూ కలిసి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి పార్టీ నాయకత్వానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## సోనీ నుంచి ఎక్స్‌సిరీస్ వైర్‌లెస్ స్పీకర్లు

అల్లిపురం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

సోనీ నుంచి ఎక్స్ సిరీస్ ఎస్ఆర్ఎస్ ఎక్స్ జీ 300, ఎస్ఆర్ఎస్ ఎక్స్ఈ 300, ఎస్ఆర్ఎస్ ఎక్స్ఈ 200, వైర్‌లెస్ స్పీకర్లు అందుబాటులోకి వచ్చినట్టు సోనీ ఇండియా హెడ్ చెప్పారు. ఎక్స్ బాలెన్స్డ్ స్పీకర్ యూనిట్, ఇది సౌండ్ క్వాలిటీని ఇంకా పవని పెంచుతుంది. లైవ్ సౌండ్ మోడ్ వినియోదారుల వాస్తవిక అలాగే 3డైమెన్షనల్ సౌండ్ రిప్రొడ్యూస్ చేయడానికి అనుమతిస్తుంది. యాంబియంట్ ఇల్యూమినేషన్‌తో లైగింగ్ పార్టీ లేదా రోజువారీ ఉపయోగం కోసం మ్యూజిక్ బీట్‌లతో స్టైలిష్ ఇంకా సూక్ష్మమైన సింక్రొనైజేషన్ ఉత్పత్తి చేస్తుంది. ముడుచుకునే హ్యాండిల్ బీచ్ లేదా పార్క్ వద్ద నీరు ధూళినితట్టుకునేలా ఎస్ఆర్ఎస్ ఎక్స్‌జీ 300, ఎక్ ఈ 300, ఎక్సీ 200, వైర్‌లెస్ స్పీకర్లు రూపకల్పన చేశారు. 25 గంటల లాంగ్ బ్యాటరీ లైఫ్ వుంటుందన్నారు.

## 'మత్తుపై టాస్క్‌ఫోర్స్ సమరం'

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

మత్తు పదార్థాలకు మనిషి ఒక్కసారి అలవాటు పడితే ఆ అలవాటు నుంచి దూరం కావడం అసాధ్యం. ఆ మత్తుకు బానిస కావాల్సిందే. ఆస్పత్రుల్లో శస్త్రచికిత్సలు చేసే సమయంలో రోగులకు నొప్పి తగ్గడానికి వైద్యులు అవసరమైన మోతాదులో కొన్ని రకాల మత్తు మాత్రలు ఇస్తుంటారు. ఇలాంటి డ్రగ్స్‌ను అవసరమైన దానికంటే ఎక్కువగా ఉపయోగిస్తే మనిషిపై తీవ్ర ప్రభావం చూపించడంతో పాటు నిత్యం కావాలనిపిస్తుంటుంది. ఇలాంటి మత్తును రుచి చూసినవారికి జీవితాంతం కావాలని కోరుకుంటారు. ఆ విధమైన డ్రగ్స్‌కి అలవాటు పడిన యువత అవసరాలను ఆసరాగా తీసుకుని కొందరు డ్రగ్ పెడలర్స్‌గా అవతారం ఎత్తి విక్రయాలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ తరహా డ్రగ్స్ విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్, ఎస్‌బి ఏడిసిపి ఆనందరెడ్డి ఆదేశాల మేరకు ఎస్బీ ఏసిపీ, సిటిఎఫ్ ఇంచార్జ్ ఏసీపీ గోవిందరావుకు అందిన సమాచారం మేరకు సిటీఎస్ నార్కోటెక్ సెల్ ఎస్సై శంకరరావు తన సిబ్బందితో కలిసి సోమవారం హార్బర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మత్తు విక్రయాలపై నిఘా వేశారు. ఈమేరకు మత్తు మాత్రలు, గంజాయితో ఓ ముఠాను గుర్తించారు. కంచరపాలెంకు చెందిన దేవర కళ్యాణ్ అలియస్ గొల్ల (23), పంచదార్ల చైతన్య అలియాస్ చైతు (23), వర్జిపర్తి రాజేష్ (22), పిల్లా అమర్ (19), హరియాల శివకుమార్ అలియాస్ జీబ్రా (30), మురుముళ్ల సింహాచలం (30), బెహరా గౌరీ (44)లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 3560 ఆల్ప్రా జోలం, 720 స్పాస్మో ప్రోక్సీవోన్, 3720 పీవోస్ స్పాస్ ప్లస్ మాత్రలను స్వాధీనం చేసుకొన్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను హార్బర్ పోలీసులకు అప్పగించారు.

## విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత గురువులదే

7వపేజీ తరువాయి



డా.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిపై అపారమైన గౌరవం ఉందన్నారు. ఏజెన్సీలో ఉపాధ్యాయులు కొండలు, గుట్టలు ఎక్కి పాఠశాలలకు వెళుతున్న కష్టాలు నాకు తెలుసునని ఉపాధ్యాయుల కష్టాలు పిఓకు, కలెక్టర్‌కు తెలియవని అనుకోవద్దన్నారు. ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మంచి ఉపాధ్యాయులు విద్యార్థుల మనస్సుపై చెరగని ముద్ర వేస్తారని, గురువు లేకుండా విజ్ఞానం, విద్య ఉండదన్నారు. గిరిపుత్రులకు ఐఐటి, జెఇఇ, నీట్, ఎంసెట్, లాసెట్ ప్రవేశ పరీక్షలకు శిక్షణ అందిస్తున్నామని ఏజెన్సీలో క్రీడా పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.1కోటి 40 లక్షల నిధులు విడుదల చేసిందన్నారు. అనంతరం 106 మంది ఉపాధ్యాయులకు ఎంఇఓలకు, ఎటిడబ్ల్యూఓలకు ఉత్తమ పురస్కారాలు అందజేశారు. డిఇఓ డా.పి.రమేష్, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండల రావు, ఎటిడబ్ల్యూ ఓలను, ఎంఇఓలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు, ఎటిడబ్ల్యూఓలు, సిఆర్‌టీలు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఎంఐసి కోఆర్డినేటర్లు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





## దళితుల సమస్యలంటే లెక్కలేదా..!

7వ పేజీ తరువాయి

దళితుల్ని హీనంగానే చూస్తున్నారు. అందరూ సమానమేనని రాజ్యాగంలో రాసుకున్నది కాగితాలకే పరిమితమవుతున్నది. దీంతో దళితుల సమస్యలను కూడా పోలీసులు తేలికగా తీసుకొంటున్నారు. దళితుల సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని నాయకులు, అధికారులు ఇస్తున్న స్టేట్మెంట్స్ కాగితాలకే పరిమితమౌతున్నాయి. తాజాగా ఓ దళిత మహిళను కులం పేరుతో దూషించగా పిఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అక్కడ సరైన న్యాయం జరగకపోవడంతో బాధితులు పోలీస్ కమిషనర్ శ్రీకాంత్‌కు ఫిర్యాదు చేశారు. బాధితుల సమాచారం మేరకు మల్లయ్యపాలెంకు చెందిన కాకర రమణమ్మకు రాంబాబుతో 2003లో వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు గునవర్ధన్, జీవన్‌కుమార్‌లు ఉన్నారు. ఈ నేపథ్యంలో కొన్నళ్ల క్రితం కాకర రాంబాబు వేరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని అదృశ్యమయ్యాడు. దీంతో భార్య రమణమ్మ కొత్తవలస పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి రాంబాబును కనిపెట్టి తీసుకొచ్చారు. ఆ సమయంలో మధురవాడ, కృష్ణా కాలనీకి చెందిన శంకరరావు అతని స్నేహితుడు కిషోర్ అనే వ్యక్తులు ప్రత్యక్షమయ్యి రాంబాబుతో పని ఉందని అతన్ని మంచిగా మారుస్తామని భార్య రమణమ్మకు చెప్పి నమ్మించారు. దాంతో వారిని నమ్మిన రమణమ్మ భర్త మారడమే తనకు కావాలని చెప్పి అంగీకరించింది. తర్వాత రోజులు గడుస్తున్నా తన భర్త ఎక్కడున్నాడో చెప్పడం గానీ చూపించడం గానీ సదరు కిషోర్, శంకర్రావు (చౌదరి)లు చేయకపోవడంతో రమణమ్మ నిలదీసింది. ఈమేరకు రమణమ్మను దారుణంగా కులం పేరుతో దూషించారు. ఇదిలా వుండగా ఆదివారం రాత్రి కూడా సదరు వ్యక్తులకు రమణమ్మ ఫోన్ చేయగా కులం పేరుతో దూషించి రాంబాబును చూపించను. ఏం చేసుకొంటావో చేసుకో పో.. అని మరోసారి ఆమెను కులం పేరుతో దూషించారు.. ఇక లాభం లేదని ఆమె సోమవారం ఉదయం మధురవాడలో ఉన్న శంకరరావు ఇంటికి వెళ్లి తన భర్తను ఒకసారి చూపించాలని వేడుకొంది. దాంతో అంటరాని వాళ్లు మా ఇంటి గుమ్మం ఎక్కుతారా అంటూ విచక్షణారహితంగా కుల దూషణ చేశారు. దీంతో బాధితులు అక్కడ నుంచే డయల్ 100కి ఫోన్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కానీ పోలీసులు స్పదించలేదు. స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేయాలని చెప్పారు. దీంతో కాకర రమణమ్మ పిల్లలతో సహా పిఎంపాలెం పిఎస్ స్పందనలో ఫిర్యాదు చేశారు.

### 'పిఎంపాలెం పిఎస్‌లో న్యాయం జరగకపోవడంతో సీపీకి ఫిర్యాదు'

దళితులైన తమ పట్ల కిషోర్, శంకరరావు (చౌదరి) అనే వాళ్ళు అనుచితంగా ప్రవర్తించడంతో పాటుగా సభ్యసమాజం సిగ్గుపడేలా కుల దూషణ చేశారని బాధితులు సీపీకి వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేశారు. తన తండ్రిని 50 రోజులు తమ దగ్గర పెట్టుకొని తమకు దూరం చేశారని, ఒకసారి తమ తండ్రిని చూపించాలని కోరగా కులం పేరుతో అనరాని మాటలు అన్నారని కాకర రమణమ్మ కుమారుడు గుణవర్ధన్ ఫిర్యాదులో పేర్కొన్నారు. న్యాయం చేయాలని పిఎంపాలెం పోలీసులను ఆశ్రయంచగా సదరు పోలీసులు తమను దూషించిన వారిని పెద్ద మనుషులుగా చెబుతూ వాళ్ల నిర్బంధంలో ఉన్న తమ తండ్రిని తమ వద్దకు చేర్చడానికి కూడా శ్రద్ధ చూపలేదని సీపీకి పంపిన ఫిర్యాదులో ఆరోపించారు. వీడియో కాల్ ద్వారా తమ తండ్రిని వినిపించి చేతులు దులుపుకొన్నారని, తమను కులం పేరుతో దూషించిన కిషోర్, శంకర్రావు (చౌదరి)లపై చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఈ కారణాల చేత దళితులకు పోలీస్ స్టేషన్లో న్యాయం జరగదని తమకు అనిపించిందనీ దళితులకు అన్యాయం జరిగితే పోలీసులు ఇంత తేలికగా తీసుకొంటారా అంటూ ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేశారు. పిఎంపాలెం పోలీస్ స్టేషన్లో తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం లేదని సీపీకి పంపిన వాట్సప్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదిలా వుండగా దళిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పిఎంపాలెం సిఐ రామకృష్ణ వెనువెంటనే కేసు దర్యాప్తు ప్రారంభించి ఆరోపించబడుతున్న శంకరరావు, కిషోర్‌లను స్టేషన్‌కు పిలిపించి విచారించారు. రమణమ్మ భర్త ఆచూకీ తెలుసుకొని రమణమ్మ భర్త విజయవాడలో వున్నట్టు సదరు వ్యక్తుల ద్వారా తెలుసుకొని వీడియో కాల్ ద్వారా బాధితులకు చూపించారు. వీలైనంత త్వరగా తమ ఎదుట కాకర రాంబాబును హాజరుపర్చాలని శంకరరావు, కిషోర్‌లను హెచ్చరించారు. ఈ కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తామని ప్రభాతవార్తకు తెలిపారు.

### ఘనంగా బ్రాండిక్స్-3 యూనిట్

## మొదటి వార్షికోత్సవ వేడుకలు

7వ పేజీ తరువాయి

ఈ ఏడాది సంస్థ భారీ ఎత్తున వార్షికోత్సవ వేడుకలు నిర్వహించింది. దాదాపు 3వేల మంది మహిళా ఉద్యోగులు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దొరైస్వామి మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు అందిస్తున్న చేయూత మరువలేనిదని వారి సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తున్నట్టు ప్రకటించారు. ముఖ్యంగా గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తున్నామని ఆయన అన్నారు. గ్రామీణ మహిళల ఉపాధికి మొదటి ప్రాధాన్యత నిస్తున్నామన్నారు. వందశాతం హాజరుతో నిలిచిన ఇద్దరు మహిళా ఉద్యోగులకు పలు ప్రోత్సాహాలను ప్రకటించారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి పెద్ద ఎత్తున బహుమతులు ప్రధాన చేశారు. 'ఇట్స్‌మైడే' పేరిట నిర్వహించిన ప్రోగ్రాం పలువురిని ఆకట్టుకుంది. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో పాటుగా నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతం అయింది.

## ఆత్మ విశ్వాసం వుంటే ఏదైనా సాధించవచ్చు

7వ పేజీ తరువాయి

కిందట రోడ్డు ప్రమాదానికి గురైఏన సందర్భంలో ఆయన వెన్నుపూజ పూర్తిగా దెబ్బతింది. అయినా మనో నిబ్బరం కోల్పోకుండా వీల్ చైర్ మీద 27వేల కిలోమీటర్లు దేశంలోని 28 రాష్ట్రాలలో తిరిగి, మార్గమధ్యంలో దివ్యాంగులను కలుసుకొని వారిలో స్ఫూర్తి నింపాడు, రెగ్యులర్ యాక్సిస్ ఫర్ మొబిలిటి సంస్థ (ర్యాంపు) స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆయన ఇప్పటికీ వికలాంగులకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. దేశవ్యాప్త పర్యటనను ముగించుకుని వచ్చిన రవివర్మను స్థానిక బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన సభలో మంత్రి అమర్నాధ్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అమర్నాధ్ మాట్లాడుతూ వీల్ చైర్ మీద దేశవ్యాప్త పర్యటన చేసి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడని అన్నారు. అన్నీ ఉండి దేనికి ప్రయత్నించండి వాళ్ళు వికలాంగులతో సమానమని, అంగవైకల్యం ఉన్నప్పటికి ఇంతటి సాహస ప్రయాణం చేసిన రవివర్మ వికలాంగుడు ఎలా అవుతాడు అని ఆయన ప్రశ్నించారు. ఆయన పట్ల జాలి కాదు ఆయన స్ఫూర్తిని అందరికి తెలియజేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఏ కుటుంబంలో అయినా ఇటువంటి సంఘటన చోటు చేసుకుంటే ఆ కుటుంబ సభ్యులు ఎంత బాధపడతారన్న విషయం తనకు తెలియదని అమర్నాధ్ అన్నారు.తన చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయానని అయినప్పటికీ నా తల్లి నాకు ఇచ్చిన స్ఫూర్తితో ఇంతటి వాడిని అయ్యానని ఆయన చెప్పుకొచ్చారు. రవివర్మ దేశ పర్యటనకు తాను ప్రోత్సహించానని అన్నారు. మార్గమధ్యంలో ఉత్తరాఖండ్లో రవివర్మ కు హెలికాప్టర్ అవసరం ఏర్పడినప్పుడు తనకు సంబంధిత అధికారుతో చర్చించి దానిని ఏర్పాటు చేశానని అమర్నాధ్ తెలియజేశారు. రవివర్మ సహాయకుడిగా పనిచేసిన ఆయన డ్రైవర్ సతీష్‌ని కూడా ఆయన అభినందించారు. దివ్యాంగులు వీల్ చైర్ మీద దేవాలయాలకు వెళ్లేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు లేఖలు రాస్తానని అలాగే ప్రభుత్వ పరంగా కూడా చర్యలు తీసుకుంటామని మంత్రి అమర్నాధ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి రవివర్మ తండ్రి ర్యాంపు ఫౌండేషన్ చైర్మన్ బి ఎన్ రాజు అధ్యక్షత వహించి ఆయన మాట్లాడుతూ తన కుమారుడు ప్రమాదానికి గురైన వెంటనే తాను పూర్తిగా నిరాశా నిస్పృహలకు గురయాయ్యనని కానీ తన కుమారుడు తనకు ధైర్యం చెప్పి వారిని వెలుగులోకి తీసుకువస్తానని దేశ పర్యటనకు వెళ్లాడని అన్నారు. తన కుమారునికి మంత్రి అమర్నాధ్ అన్నివిధాలా సహాయ సహకారాలు అందించినందుకు రాజు ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే గణేష్‌కుమార్ మాట్లాడుతూ రవివర్మ అనేకమంది వికలాంగులకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. కె కె రాజు మాట్లాడుతూ రవివర్మ దేశపర్యటకు వెళ్లినప్పుడు మేమంతా భయపడ్డామని వర్మ మాకు ధైర్యం చెప్పి ముందుకు సాగారని అన్నారు. కమీషనర్ లక్ష్మీశా మాట్లాడుతూ వర్మ ప్రమాదం జరిగిన తరువాత ఆయన కుటుంబ ఎంత ఆందోళన చెందిందో ఊహించ గలమని అన్నారు. రవివర్మ రోడ్డు ప్రమాదాలపై జనానికి అవగాహన కల్పించి ప్రపంచానికి మంచి సందేశం అందించాలని ఆయన అన్నారు. వర్మ వీల్ చైర్ మీద దేశ పర్యటన చేయడం ముదావహం అని అన్నారు. ఆయన జీవితం హాయిగా సాగిపోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ వంశీకృష్ణ మాట్లాడుతూ రానున్న రోజుల్లో వర్మ మరింత ధైర్యంగా ముందుకు సాగాలని కోరారు. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి వైకల్యం శరీరానికి కాని మనసుకు కాదని వర్మ నిరూపించారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ సంకల్పం వుంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన వ్యక్తి వర్మ అని అన్నారు. నగర మేయర్ హరివెంకటకుమారి మాట్లాడుతూ రవివర్మ ప్రమాదం జరిగిన తరువాత కూడా నిరాశకు గురికాకుండా, ఆత్మ నిబ్బరంతో ముందుకు సాగారని అన్నారు. వర్మ సోదరి మాట్లాడుతూ మన పని మనం చేసుకోగలమని వీల్ చైర్ మీద , కార్ మీద 28రాష్ట్రాలు తిరిగి వచ్చి వర్మ నిరూపించాడని అన్నారు. టూరిజం ప్రాంతాల్లో దేవాలయాల్లో వీల్ చైర్ పర్సన్స్‌కి సులభంగా ప్రవేశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమెమ్మెల్యే తైనాల విజయకుమార్, తిప్పల గురుమూర్తిరెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీధర్, కార్పొరేటర్ బాణాల శ్రీనివాస్, వైసీపీ నాయకులు సతీస్ వర్మ, కొయ్యి ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాడు- నేడు పనులు వేగవంతం చేయండి

7వ పేజీ తరువాయి

నిర్మాణాలను వేగవంతం చేయాలని రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. అంగన్ వాడీ బిల్డింగ్‌ల మరమ్మతులు, నూతన భవనాల నిర్మాణాలు నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని పంచాయతీ శాఖ అధికారులను ఆదేశించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం, వైయస్ఆర్ జలకళ, జీవన్‌మిషన్ అమలు తీరు గురించి సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ గృహ నిర్మాణాల వివరాలను గృహ నిర్మాణాల శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్టోబర్ 31 నాటికి ఏ లబ్ధిదారుడి గృహ నిర్మాణం బేస్మెంట్ లెవెల్ కన్నా తక్కువ ఉండరాదని, అందుకు అనుగుణంగా సొంతంగా గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులతో పనులు త్వరితగతిన పూర్తిచేయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా డిసెంబరు 20 నాటికి లబ్ధిదారుల గృహ నిర్మాణాలు పూర్తికావాలని అందుకు ప్రతి నెలా టార్గెట్ నిర్ణయించుకుని పని చేయాలని గృహ నిర్మాణశాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శోభారాణి, డ్వామా, జివిఎంసీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సింహగిరిపై ప్రారంభమైన పవిత్ర ఉత్సవాలు

సింహచలం ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీవరహలక్ష్మినృసింహస్వామివారి దేవస్థానంలో సోమవారం వార్షిక పవిత్రోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభం అయ్యాయి. స్థానాచార్యులు డా.టి.పి. రాజగోపాల్ ఆధ్వర్యంలో హవల్దార్ సాతులూరి సూర్యనారాయణ ఆచార్యులు పర్యవేక్షణలో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఏటా సంప్రదాయబద్దంగా నిర్వహించే ఈ ఉత్సవాలను ఏడాది కూడా శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించటానికి ఆలయ ఇవో భ్రమరాంబ విస్తృత ఏర్పాట్లు చేయించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అంకుర్పారణ పూజల్లో కార్యనిర్వహణదికారి శ్రీయుత దర్భ ముళ్ళ భ్రమరాంబ పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు ,దినేష్‌రాజు సాయి నిర్మల రాజేశ్వరి శ్రీదేవి వర్మ, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. స్వయంగా ఉత్సవాలను ఆస్వాదిస్తూ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్వామివారికి జరిగిన తిరువీధి మహోత్సవంలో వీరంతా పాల్గొన్నారు. తొలిరోజు మృత్యంగ్రహణం, అంకుర్పాణ హోమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చక వర్గాలు ఉత్సవ విశేషాలను వివరించారు. 6వ తేది మంగళవారం విశేష హోమాలు ,పారాయణ జరగనున్నాయి. అలాగే అదివాసములు పారాయణలు నిర్వహిస్తారు. 7న విశేష హోమాలు పారాయణలు ,రాత్రికి పవిత్రాలు సమర్పణ గావిస్తారు. 8వతేది విశేష హోమాలు ,పారాయణలు జరిపి రాత్రికి పూర్ణాహుతి ,పవిత్ర విసర్జన రధబలి కార్యక్రమాలు జరుపుతారు. 9న ఉదయం ఏకాంత స్నపన ంతో పవిత్రోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. నేటి నుంచి దర్శనాలు మార్పులు /ఆర్జిత సేవలు రద్దు నేటి నుంచి 9వరకు సింహాద్రినాధుని అన్ని ఆర్జిత సేవలు నిత్యకల్యాణం రద్దు చేయడం జరిగిందని భక్తులు గమనించాలి అంటూ ఆలయ వర్గాలు కోరాయి. అలాగే నేటి నుంచి ప్రతిరోజు రాత్రి 7 తరువాత స్వామి దర్శనాలు భక్తులకు లభించవని ఆలయ ఇవో భ్రమరాంబ స్పష్టం చేశారు. భక్తి శ్రద్దలతో ఉత్సవాలను ,పవిత్రాలు సమర్పణ చేయాలని అలాగే ఆలమం ఉపరితలం మాద సమర్పణ చేసేటప్పుడు సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇవో ఆదేశించారు.

## సింహగిరిపై అప్పన్న తిరునామాలు ఏర్పాటు- ప్రారంభించిన ఇవో భ్రమరాంబ

సింహచలం ప్రభాతవార్త

శ్రీవరహలక్ష్మినృసింహస్వామివారి దేవస్థానం సింహచలంలో స్వామివారి కొండపై గల సత్తమ్మ తల్లి గుడి దగ్గరలో దాతల సహకారముతో ఏర్పాటు చేసిన తిరునామాలను దేవస్థానం ఇవో శ్రీయుత దర్భముళ్ళ భ్రమరాంబ అత్యంత వైభవంగా ప్రారంభం చేశారు. ఇది నగరంలో అనేక ప్రాంతాల ప్రజలకు కనిపిస్తుందని ప్రధానంగా మాధవదార పోర్ట్ ఏరియా ఇలా పలు ప్రాంతాల వైపు స్పష్టంగా కనిపిస్తుందని ఇవో తెలిపారు. దీని నిర్మాణం కోసం సుమారు 6 లక్షల రూపాయలు ఖర్చు అయ్యిందని దాతలు దాత కోట్ని .ఈశ్వరరావు భార్య సీతారత్నం నాగేశ్వరరావు లక్ష్మిబాయి దంపతులు జ్ఞాపకార్థం మూడు లక్షల రూపాయలు అందించగా ,స్వామివారి తిరునామమునకు అవసరమగు ఎల్ఈడి లైటింగ్ సమకూర్చారు.మరోదాత గాదిరాజు ప్యాలెస్ అధినేత గాదిరాజు రామకృష్ణరాజు మరో మూడు లక్షలు ఎల్ఈడి లైటింగ్ కు విరాళంగా ఇచ్చి మొత్తంగా ఆరు లక్షలు వ్యముతో కొండపైన శ్రీస్వామివారి తిరునామమును ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పునరుద్ధరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఇన్‌చార్జ్ ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల. శ్రీనుబాబు ,దినేష్‌రాజు ,శ్రీదేవివర్మ, తదితరలు పాల్గొన్నారు.

## అత్యంత భద్రతా నగరంగా విశాఖ

### - ప్రాజెక్ట్ సేఫ్ సిటీ పేరిట కార్యక్రమం

### - సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకొనని వారిపై చర్యలకు సిద్ధం

### భద్రతా కెమెరాలు లేని భవనాలను గుర్తించి నోటీసుల జారీ

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

అత్యంత భద్రతా నగరంగా విశాఖను తయారు చేయడానికి సిటీ పోలీసులు కార్యాచరణ రూపొందించారు. ప్రాజెక్ట్ సేఫ్ సిటీ పేరిట కార్యక్రమాన్ని నిర్వహించడానికి రంగం సిద్ధం చేశారు. విశాఖ నగరంలో ఇటీవల జరిగిన సైకో హత్యలు, ఇతర దొంగతనాల నేర పరిశోధనలో భాగంగా వివిధ ప్రాంతాల్లోని సిసి కెమెరాల పనితీరును పరిశీలించినప్పుడు చాలా ప్రాంతాల్లో షాపింగ్ మాల్స్, అపార్ట్‌మెంట్స్ నిర్మాణంలో వున్న బహళ అంతస్తుల భవనాల వద్ద సరైన సిసి కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం వలన తీవ్రమైన భద్రతా లోపాలు కొట్టొచ్చినట్టు ప్రస్పూటంగా కనిపించినట్టు పోలీసులు గుర్తించారు. దీంతో నగర పౌరుల భద్రతను దృష్టిలో వుంచుకొని విశాఖ నగాన్ని అత్యంత భద్రతా నగరంగా తయారు చేసే క్రమంగా భాగంగా విశాఖపట్నం సిటీ పోలీసులు ప్రాజెక్ట్ సేఫ్ సిటీ అనే కార్యక్రమాన్ని చేపట్టారు.గృహ సముదాయములు, వ్యక్తిగత గృహ యాజమానులు వారి వారి భద్రతను వారి వారి దృష్టిలో వుంచుకొని, వారు కూడా సిసి కెమెరాలను అమర్చుకోన్నచో, నేరాలను నిరోధించడంలో భాగస్వాములౌతు ప్రాజెక్ట్ సేఫ్ సిటీ కార్యక్రమానికి తోడ్పాటు అందిస్తారని కోరారు. విశాఖ నగర పోలీస్ వ్యవస్థకు ప్రజలు చేయూతనందించి, విశాఖ నగరాన్ని సురక్షిత నగరంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

### బాధితుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకున్న అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలి

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

బాధితుల ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలి అధికారులను ఆదేశించారు. సోమవారం అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందననకు వివిధ సమస్యల సంబంధించి రిసెప్షన్ వద్ద ఉన్న బాధితుల దగ్గరకు జిల్లా ఎస్పీ నేరుగా వెళ్లి ఫిర్యాదుదారుల సమస్యలు ఆలకరించారు. అనంతరం సానుకూలంగా స్పందించి, సత్వర పరిష్కారానికి సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒలతో నేరుగా ఫిర్యాదుల గురించి వివరించారు. నిర్దేశిత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో భాగంగా 33 ఫిర్యాదులను అందుకున్నారు. వాటిలో ముఖ్యగా భూవివాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితరాలు ఉన్నాయి. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిని చట్టపరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులకు జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశించారు.

## 10,11న డిస్ట్రిక్ట్ ఓపెన్ చెస్ టోర్నమెంట్

**మాధవధార, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

మైండ్ మాస్టర్స్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 10, 11వ తేదీల్లో ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ సహకారంతో డిస్ట్రిక్ట్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ మాధవధర, మాధవస్వామి కళ్యాణ మండపం ప్రాంగణమునందు నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు వివిధ కేటగిరీల్లో రూ.50,000 క్యాష్ ప్రైస్ గెలుచుకుంటారని విశాఖపట్నం జిల్లా ప్లేయర్లు అందరూ అర్హులని మరిన్ని వివరాలకి టోర్నమెంట్ డైరెక్టర్ వి.త్రినాథ్, ఎంవిఎస్ ప్రసాద్‌ని సంప్రదించగలరని కోరారు.

## ఎమ్మెల్యే చొరవతో కాలువ సమస్య పరిష్కారం

**భీమునిపట్నం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



జీవీఎంసి 1వ వార్డు బంగ్లామెట్ట బాయ్స్ హాస్టల్ దగ్గర ఎన్నో రోజులుగా వున్న కాలువ సమస్య స్థానిక శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవతో భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్, కార్పొరేటర్ అక్కరమాని రామునాయుడు ఆధ్వర్యంలో సమస్య పరిష్కరించబడింది. వార్డు ప్రెసిడెంట్ జగుపిల్ల ప్రసాద్, ప్రధానకార్యదర్శి వెంపాడ రమణ, పందిరి విజయ్, తమ్మిన నర్సింగ్, ప్రచారకమిటీ అధ్యక్షుడు తమ్మిన అశోక్, చిల్ల భాస్కర్ రెడ్డి, చిల్ల సూర్యనారాయణ, ఏ.ఈ సుమన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**భీమునిపట్నం, సెప్టెంబర్5 ప్రభాతవార్త**

జీవీఎంసీ 2వ వార్డు ఆదర్శనగర్ టీచర్స్ కాలనీలో బీజేపీ 1,2 వార్డు అధ్యక్షులు శీరపు రామలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం సర్వేపల్లి రాధా కృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఆదర్శనగర్ టీచర్స్ కాలనీలో ముందుగా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు పండిట్, గెజిటెడ్ హెచ్ఎం రిటైర్డ్ ఐనటువంటి బులుసు వెంకటేశ్వర్లు వారి సతీమణికి దుశ్శాలువ కప్పి సన్మానించడం జరిగింది. జనరల్ సెక్రటరీ కవిత, సీనియర్ నాయకులు తోనాంగిరాము కరుణ మంగవేణి సుబ్రహ్మణ్యం నర్సుబాయి వెంకటరెడ్డి పవన్ భార్గవ్ చైతన్య పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూజోత్సవం

**భీమునిపట్నం, సెప్టెంబర్ 5ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా, భీమిలి మండలం, చిప్పాడ గ్రామం పంచాయితీ పరిధిలో సిటీ నగర్‌లో శ్రీ సత్య సరస్వతి విద్యానికేతన్ హైస్కూల్‌లో ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించడం జరిగింది. విద్యార్థిలు ఉపాధ్యాయులకి శాలువాతో కప్పి సత్కరించారు. విద్యార్థుల ఉపాధ్యాయులకి బహుమతులు ఇచ్చి గురువులను పూజించారు. ప్రధాన ఉపాధ్యాయులు ఐ.వెంకట్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా గురుపూజ దినోత్సవం

**యలమంచిలి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

యలమంచిలి పట్టణంలో శ్రీ చైతన్య విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఋుషికేసుదాస్ మాట్లాడుతూ గురువుల విద్యార్థులు ఎంత విధేయతగా ఉంటారో విద్యార్థుల పట్ల గురువులు కూడా అంతే విధంగా ఉండాలని పిల్లలను తీర్చిదిద్దడంలో ప్రధాన పాత్ర గురువులు దేనిని తెలిపారు. ఆర్ఐ రమణ అసిస్టెంట్ లోవేశ్వరరావు ఏవో ప్రకాష్ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సొలభంలో నాడు నేడు కార్యక్రమం

**జి.మాడుగుల, సెప్టెంబర్5 ప్రభాతవార్త**



సొలభం పంచాయితీ ఎస్.పెదబయలు జీపీ స్కూల్లో నాడు నేడు కార్యక్రమంలో 15.90 లక్షలతో స్థానిక సర్పంచ్ ఐసారం హనుమంతరావు చేతులమీదుగా భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్యాం సుందరరావు, ఐ.మత్యకొండబాబు, విద్యాకమిటి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వాలంటీర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**గొలుగొండ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

గొలుగొండ మండలం, ఎల్లవరంనకు చెందిన కూంద్రపు పెంటయ్య అనే వ్యక్తి స్కూటీపై వెళుతుండగా జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. పురుగు మందులు కొనేందుకు నర్సీపట్నం వెళ్లిన పెంటయ్య తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళుతూ ఎల్ల వరం గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తూ అదుపుతప్పి పడిపోయాడు. ఈ ఘటనలో పెంటయ్య తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మరణించాడు. కేసు నమోదు చేసిన ఎస్.ఐ. నారాయణరావు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## వచ్చేనెలతో ముగియనున్న గ్రామీణ బీమా పథకం

**మాడుగుల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



గ్రామీణ వికాస్ బ్యాంక్ ద్వారా అమలవుతున్న జనరల్ పర్పస్ బీమా పథకం వచ్చే నెలాఖరుతో ముగుస్తుందని మాడుగుల గ్రామీణ బ్యాంకు మేనేజర్ డి.సుబ్బు కృష్ణ చెప్పారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఖాతాదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం పరచుకోవాలన్నారు. ఏడాదికి వెయ్యి రూపాయలు ప్రీమియం చెల్లిస్తే పాముకాటు వల్ల, పిడుగుపాటు వల్ల, హార్ట్ ఎటాక్ మూలంగా, సాధారణ ప్రమాదాలు మూలంగా మృత్యువాత కు గురైతే 20 లక్షల రూపాయలు బీమా పరిహారం అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ ప్రీమియం పొందేందుకు 18 నుంచి 65 సంవత్సరాలు లోపు వారే ఉండాలని చెప్పారు. కాబట్టి యావన్మంది ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. అలాగే ఏడాదికి 430 రూపాయలు చెల్లిస్తే 2 లక్షల రూపాయలు ప్రమాద బీమా లభిస్తుందని చెప్పారు. బీమా సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వాసవి యూత్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**చోడవరం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కేసీ గుప్తా పుట్టినరోజు సందర్భంగా నిర్వహిస్తున్న వాసవి వారోత్సవాలలో భాగంగా 5వ రోజు సోమవారం ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చోడవరంలో ఉపాధ్యాయులుగా ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో సేవలందిస్తున్న వారిని, విశ్రాంత ఉపాధ్యాయులను శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో సత్కరించారు. జిల్లా గవర్నర్ శ్రీవాత్ శ్రీనివాసరావు, మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ కంగ్రెస్ శేషగిరి రావు, రీజినల్ చైర్‌పర్సన్ బలభద్రని రాజేష్, జోన్ చైర్ పర్సన్ ఉప్పల కృష్ణాజి, తక్షణ మాజీ అధ్యక్షులు ఉప్పల చిరంజీవిలింగ గుప్తా, యూత్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ సత్యనరావు శ్రీనివాసరావు, క్లబ్ ప్రెసిడెంట్ పూసర్ల రామకృష్ణ సెక్రటరీ భత్తుల శ్రీనివాస్, ట్రెజరర్ మలికొండ చక్రవర్తి, యూత్ క్లబ్ డైరెక్టర్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. యూత్ క్లబ్ టీమ్ డైరెక్టర్ కొల్లూరు ఈశ్వర్ కుమార్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించగా, ఆయన్ని సభ్యులు సోదరులు అభినందించారు.

## మండలంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**గూడెం కొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలం జర్రెల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలలో డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాధాకృష్ణన్ గొప్పతనాన్ని గుర్తి మాట్లాడడం జరిగింది. గసాడి పద్మనాభం, కృష్ణారావు, హెడ్‌మిస్ట్రెస్ శివరాం, ప్రసాద్, చంద్రశేఖర్, విజయ్ కుమార్, చిన్నబ్బాయి, కృష్ణంరాజు పాల్గొన్నారు.

## రైతులకు రాజ్మా విత్తనాల పంపిణీ

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 5ప్రభాతవార్త**

గూడెం కొత్తవీధి మండలంలో వంచుల రైతు భరోసా కేంద్రంలో స్థానిక సర్పంచ్ వనపల కాసు బాబు, ఎంపీటీసీ జోరంగి సరస్వతి రాజ్మా విత్తనాలను పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ రైతులు తీసుకున్న రాజ్మా విత్తనాలను వేసిన పంటకు ఈక్రాప్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని అన్నారు. వైసిపి నాయకులు రాజేష్, లింజా గణపతి, అరడ సత్తిబాబు, గంగరాజు, జోరంగి ప్రసాద్, ఉసర్పంచ్ శ్రీధర్, కంకిపాటి సడిపి పాడల్ అసిస్టెంట్ సింహాచలం, మహిళా పోలీస్ శాంతి పాల్గొన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**చింతపల్లి (నర్సీపట్నం)5 సెప్టెంబరు ప్రభాతవార్త**

డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చింతపల్లిలో ఉంటున్న సీనియర్ రిటైర్డ్ ఉపాధ్యాయని భానుమతిని పిఆర్‌టియు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. 1967 సంవత్సరంలో జికె వీధి మండలంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టి 1997 సంవత్సరంలో చింతపల్లి గవర్నమెంట్ పాఠశాలలో పదవీ విర మణ చెసిన భానుమతి ఉపాధ్యాయురాలను సన్మానం చేయటము సంతోషంగా ఉందని అన్నా రు. రాష్ట్ర కార్యదర్శి యువి గిరి, మండల గౌరవ అధ్యక్షులు మెహనరావు అధ్యక్షులు మచ్చ లింగము మధుబాబు, కుడుమల వెంకటరమణ, సరోజిని, రామలక్ష్మి, దామెదర్ పాల్గొన్నారు.

## సాడిపేటలో వాహనాల తనిఖీ

**చింతపల్లి (నర్సీపట్నం)5 సెప్టెంబరు, ప్రభాతవార్త**



చింతపల్లి మండలం సాడిపేట గ్రామానికి చెందిన సుర్ల సాయికుమార్ ర్యాష్ డ్రైవింగ్ వలన అతని మీద ఎఫ్ఐఆర్ నమెదు చేశామని చింతపల్లి ఎస్ఐ ఆలీ తెలిపారు. సోమవారం ఆయన మోటారు వాహనాలు తనిఖీ చేశారు. మోటారు సైకిల్ రైడర్‌కు ర్యాష్, నిర్లక్ష్యంతో వాహనాలు నడపటం మానవ ప్రాణలకు ముప్పు కలిగిస్తుందని, అది శిక్షార్హమైన నేరమని వివరించి వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## గిరి ప్రజలకు ప్రభుత్వ శాఖలు అండగా ఉంటాయి : సిఐ

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబరు 5 ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలంలో పలు కార్యక్రమాలలో జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సిఐ అశోక్ కుమార్ పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఉన్నత అధికారులు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు చింతపల్లి ఏఎస్పీ ప్రశాంత్ శివకిషోర్ సూచనలతో సోమవారం గూడెంకొత్తవీధి మండలంలోని గంజాయి ప్రభావిత గ్రామాల్లో సిఐ అశోక్ కుమార్ రాయితీపై దామనపల్లి పంచాయితీలో డేగలపాలెం, మాడెం, నల్లబిల్లి, సిగనాపల్లి గ్రామాల్లో రైతులకు రాజ్మా విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. యువత చేడు వ్యసనాలు జోలికి వెళ్లరాదని బాగా చదివి తమ లక్ష్యాలను ఛేదించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్విని యో గం చేసుకోవాలని, చట్టవ్యతిరేక కార్యక్రమాలు చేపడితే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఎంపీపీ బోయిన్ కుమారి, ఏఎంసి చైర్ పర్సన్ హాలియా రాణి, వ్యవసాయాధికారి మధుసూధన రావు, మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్ దామనపల్లి సర్పంచి కుందేరి రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్న వైసీపీ నాయకులు

**ఎస్.రాయవరం. సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



మండలంలోని కొరుప్రోలు గ్రామంలో స్థానిక వైసీపీ నాయకులు కొరుప్రోలు కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీరామ చంద్రరాజు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి గ్రామంలోని తాగునీరు, పారిశుద్ధ్యం నిర్వహనపై తదితర అంశాలను తెలుసుకున్నా రు. స్థానికంగా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈయన వెంట ఉప సర్పంచ్ కొరపాటి గోపాలం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అవార్డులు అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయులు





**నక్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అనకాపల్లి జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా మండలం నుంచి ఎంపికైన ఉపాధ్యాయులు, విద్యాశాఖాధికారులు సోమవారం అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకున్నారు. అవార్డులకు ఎంపికైన నక్కపల్లి మండల విద్యాశాఖాధికారి డివిడి ప్రసాదు, హైస్కూల్ హెచ్ఎంలు వేమగిరి నూకరాజు, కోడి శ్రీనివాసరావు, సహాయ ఉపాధ్యాయులు ఏడిద వెంకట్రావు కుమార్, నల్లల చలపతిరావు, కుందూరురాజులను జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ భీశెట్టి సత్యవతి, జిల్లా కలెక్టర్ రవిసుభాష్‌లతో పాటు పలువురు ఘనంగా వీరిని సత్కరించి షీల్డులు బహూకరించారు. అవార్డు దక్కడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

## రాజకీయాలకు అతీతంగా సేవకుడిలా పనిచేస్తా : ఎమ్మెల్యే బాబూరావు

**నక్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



రాజకీయాలకు అతీతంగా పనిచేయడమే మీ ఎమ్మెల్యే గొల్లబాబూరావు ముందున్న కర్తవ్యమని, అందుకోసం సేవకుడిలా నిత్యం మీ మధ్యనుంటు అభివృద్ధి చేస్తానని ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, శాసన సభ్యులు గొల్లబాబూరావు గడప గడపకు కార్యక్రమంలో ప్రజలతో ముఖాముఖిగా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడప కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన మండలంలోని కాగిత గ్రామంలో పర్యటించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు సర్పంచ్ పోతంశెట్టి రాజేష్, బాబ్జి, దేవవరపు శివ, అనపర్తి పాండులతో పాటు పలువురు పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఎండీవో దెందుకూరి సీతారామ రాజు, తహశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రిలతో పాటు ఇవోఆర్డీ వెంకటనారాయణలతో పర్యటించారు. గ్రామంలో డ్రైనేజీ సమస్యలు, ఇండ్ల స్థలాలు, ఇండ్ల నిర్మాణాలు, మంచినీటి సమస్యలు, విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులకు పూర్తిస్థాయిలో లబ్దిదారులు వివరాలు సేకరించి వారికి అర్హతను బట్టి పరిష్కారానికి కృషి చేయండని, వేగవంతంగా వారికి న్యాయం చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే గొల్ల బాబూరావును సర్పంచ్ పోతంశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రతీ ఒక్కరినీ పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో ప్రమాదానికి గురైయ్యి ఇంటివద్ద చికిత్స పొందుతున్న ఒక యువకుడిని కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం కోసం వైద్యులతో మాట్లాడుతానని చెప్పారు. ఆయనతోపాటు సింహాచలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ, వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి, సూరకాసుల గోవిందు, సర్పంచ్ రెడ్డి వరహాలు, పంచాయితీ కార్యదర్శి నర్సింహామూర్తి, వీఆర్వో ఇకెపి, ఎన్ఆర్‌జిఎస్ ఎపిఓ ఈశ్వరరావులు ఉన్నారు.

## రైతులకు న్యాయం చేయండి : నిర్వాహితులు వినతి



**నక్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

పిసిపిఐఆర్ భూసేకరణలో భాగంగా కోస్టల్ కారిడార్ భూసేకరణ విషయమై విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూములిచ్చే రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని మండలంలోని కాగిత గ్రామ రైతులు ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు విజ్ఞప్తి చేశారు. గడప గడప కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఆయనకు సర్పంచ్‌లు పోతంశెట్టి రాజేష్, రెడ్డి వరహాలు ఆధ్వర్యంలో దేవవరపు సుధాభాస్కర్, గుమ్మిళ్ల గోవిందు, పోతంశెట్టి బాబ్జీలు కలిసి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూములివ్వాలంటే ఎకరా ఒక్కంటికి కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని, స్థానికులకు ఉద్యోగాలు, ఆర్ఆర్‌ప్యాకేజీ వర్తింపజేయాలని, ఆర్‌నెంబరు కేటాయించాలని వినతి పత్రంలో కోరారు. స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, ఎపిఇఐసి చైర్మన్ దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు.



**నక్కపల్లి జిల్లా పరిషత్ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కుందూరు రాజుకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు రావడం పట్ల హెచ్ఎం రాణిలత ఆధ్వర్యంలో సాటి ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్కరించిన దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)**

## రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా వీసం ప్రమాణస్వీకారం

**నక్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**





రాష్ట్రకాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా రాజధానిలోని తాడేపల్లిలో రాష్ట్ర డైరెక్టర్‌గా పాయకరావుపేట కాపు నాయకులు, ప్రమాణస్వీకారం చేశారు. కార్పొరేషన్ కమిషనర్ చైర్మన్ అడపాశేషుల ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం వీసం రామకృష్ణను చైర్మన్ శేషు, కమిషనర్‌లు ఘనంగా సత్కరించారు. డైరెక్టర్‌గా నియమించడం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, చైర్మన్ శేషు, ఎంపీ విజయ సాయి రెడ్డి, టీడీపీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు.

## కాపు కార్పొరేషన్ చైర్మన్ శేషును సన్మానించిన వీసం

**నక్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషును రాష్ట్ర కాపుకార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పాయకరావుపేట, నక్కపల్లి పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. ముందుగా శేషుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతోపాటు పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, పొడగట్ల పాపారావు, సర్పంచ్‌లు ఎంపిటీసీలు గంటా తిరుపతిరావు, తళ్ల భార్గవ్, కొలుకుబారి సురేష్ వర్మ, గొర్ల గోవిందు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు (అదనపు) వెలగా ఈశ్వరరావు, చేనేత నాయకుడు జి.రాజులు ఉన్నారు.

## అహ్మదాబాద్‌లో శ్రీవారి ఆలయ నిర్మాణానికి భూమి ఇస్తాం : టీటీడీ చైర్మన్‌కు సిఎం హామీ

**విశాఖపట్నం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



అహ్మదాబాద్‌లో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి అనువైన భూమి కేటాయిస్తామని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర రజనీకాంత్ పటేల్ హామీ ఇచ్చారు. టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పాలక మండలి సభ్యులు కేతన్ దేశాయ్‌తో పాటు సోమవారం ముఖ్యమంత్రిని కలిశారు. సిఎంకు శ్రీవారి ప్రసాదం అందించి శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో టీటీడీ దేశవ్యాప్తంగా సనాతన హిందూ ధర్మ ప్రచారానికి చేపట్టిన చర్యలను ముఖ్యమంత్రికి వివరించారు. జమ్మూలో శ్రీవారి ఆలయ నిర్మాణం జరుగుతోందని, ఇటీవలే భువనేశ్వర్‌లో శ్రీవారి ఆలయం ప్రారంభించామన్నారు. త్వరలోనే ముంబైలో స్వామివారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేయనున్నామని చెప్పారు. గుజరాత్‌లో కూడా స్వామివారి ఆలయ నిర్మాణానికి టీటీడీ కి ఉచితంగా భూమి కేటాయించాలని కోరారు. సుబ్బారెడ్డి ప్రతిపాదన పట్ల గుజరాత్ ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. అధికారులతో చర్చించి టీటీడీ కి అనువైన ప్రదేశంలో అవసరమైనంత భూమి కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

## అంకం రెడ్డి జమీల్‌ను పరామర్శించిన వైవీ సుబ్బారెడ్డి

**విశాఖపట్నం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

అనారోగ్యంతో మెడికోవర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న నాతవరం వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు అంకం రెడ్డి జమీలును వైవీ సుబ్బారెడ్డి ఫోన్లో పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితి గురించి జమీల్ అల్లుడు వెంకటేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆయనకు అవసరమైన వైద్య సేవలను త్వరితగతిని అందించాలని ఆసుపత్రి వర్గాలను కోరారు. రేపు సాయంకాలం స్వయంగా వచ్చి కలుస్తానని తెలిపారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**విశాఖపట్నం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



రైల్వే న్యూకాలనీలోని గవర్నమెంట్ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జి.కె.సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ లెక్చరర్‌ను ఆహ్వానించి టీచర్స్, పాత స్టూడెంట్స్ సి.డి.కుమార్ రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ ఎస్త్రార్లు స్కూల్ స్టాఫ్ ఘనంగా సన్మానించారు. అనంతరం అతనికి అర్పిత సంస్థవారు అందచేసిన అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డుకు అభినందించారు.

## దారకొండలో రాయితీపై విత్తనాల పంపిణీ

**గూడెం కొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

గూడెం కొత్తవీధి మండలం దారకొండ పంచాయతీలో స్థానిక సర్పంచ్ నడిగట్ల రాజు ఆధ్వర్యంలో రైతులకు 90%శాతం సబ్సిడీ పై ప్రభుత్వం మంజూరు చేసిన రాజ్ మా చిక్కుళ్ళు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు గతంలో మండలానికి వెళ్లి విత్తనాలు తీసుకునేవారని కానీ ఇప్పుడు అలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల దగ్గరికే విత్తనాలు తీసుకువచ్చి రైతు భరోసా కేంద్రలలో ఇవ్వటం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు పిల్లా బుజ్జి, గ్రామస్థులు రెడ్డి రామారావు, మాజీ ఎంపీటీసీ శెట్టి కాసులమ్మా, మహిళ పోలీస్ పూజారి పద్మ, అగ్రికల్చర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**నర్సీపట్నం, సెప్టెంబర్5 ప్రభాతవార్త**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పిఆర్టియు ఆధ్వర్యంలో సామాజిక సేవలో భాగంగా నర్సీపట్నం వాసవి కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమం అనకాపల్లి జిల్లా పిఆర్టియు అధ్యక్షులు గోపీనాథ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో నర్సీపట్నం డివిజన్ పరిధిలో గల మండలాల ఉపాధ్యాయులు పాల్గొని రక్తదానం ఇవ్వడం జరిగినది. రక్తదానం మరొకరి ప్రాణదానం అని గ్రహించాలని ఈ కార్యక్రమం నిర్వహించిన నర్సీపట్నం పిఆర్టియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వరహాలునాయుడు జివి రమేష్‌లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, నారాయణరావు, డివిఆర్ మూర్తి మొదలగువారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ జయరాం పటాస్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం శుభ పరిణామం అన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎంపిక

**నర్సీపట్నం, సెప్టెంబర్5 ప్రభాతవార్త**

గురుపూజోత్సవ సందర్భంగా బి.సి. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్‌కి ఎంపిక కాబడినారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పఠాన్ చెట్టి, పార్లమెంట్ సభ్యులు సత్యవతి ఆధ్వర్యంలో అనకాపల్లిలో విద్యా శాఖ వారు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వీరికి అవార్డును అందచేయడం జరిగింది.

## దళితుల భూములు దళితులకే చెందాలి :కెవిపిఎస్

**నర్సీపట్నం, సెప్టెంబర్5 ప్రభాతవార్త**

కోరుకుంట మండలం కొవ్వూరు రెవెన్యూ పరిధిలో దళితుడైన కొక్కుల కొవ్వూరు 404/2 64 సెంట్లు ప్రభుత్వం వారు ఇచ్చారని ఆ భూమిని అల్లపారానికి చెందిన బప్పిన రాజు అనే వ్యక్తి 409/5 డిఫారం రెండు ఎకరాలు భూమి ఇచ్చి ఉన్నారని 409/5 సర్వే నంబర్లు పట్టాను చూపించి 404/2 64 సెంట్లు గల దళితుడు భూమిని నాది అని ఆక్రమకు ప్రయత్నం చేస్తున్నాడని ఈ భూమిని దళితులదని నర్సీపట్నం సబ్ కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని దళితులు భూమి దళితులకు ఇవ్వాలని దళితులు భూమికి దళితులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈ చిరంజీవి సిపిఎం జిల్లా నాయకులు డి సత్తిబాబు కెవిపిఎస్ నాయకులు మంగళగిరి లవరాజ్ బాధితులు పాల్గొన్నారు.



**గడప గడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని కాగిత గ్రామంలోని పురవీధుల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గొల్లబాబూరావు తదితరులు ఉన్న దృశ్యం (నక్కపల్లి -ప్రభాతవార్త)**

శ్రీకాకుళం వార్త 25



# ఉపాధ్యాయులకు మార్గదర్శికుడు సర్వేపల్లి

### ఎంపిపి కడియాల పద్మప్రకాష్

కవిటి,సెప్టెంబరు5ప్రభాతవార్త:



ఉపాధ్యాయులకు మార్గదర్శికుడు గుర్తింపుతెచ్చిన వ్యక్తి మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక్రిష్ణ అంటూ కవిటి ఎంపిపి కడియాల పద్మప్రకాష్‌తోపాటు కవిటి ఎంఇఓ ధనుంజయ మజ్జి అన్నారు.ఈమేరకు సోమవారంనాడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భముగా కవిటి ఎంఇఓ కార్యాలయంవద్ద ఎంఇఓ ధనుంజయ మజ్జి సర్వేపల్లి వి గ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు.అనంతర ం కవిటి ప్రభుత్వఉన్నతపాఠశాలవద్ద ఎంపిపి కడియాల పద్మ,మండలపార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాష్,కవిటి సర్పంచ్ పూడి రోజా లక్ష్మణరావు,మండలపరిషత్ ఉపాధ్యక్షులు పూడి నేతాజి,అలానే మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్‌లు సర్వేపల్లి రాధాక్రిష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు.అనంతరం ఎంపిపి కడియాల పద్మతోపాటు ఎంఇఓ ధనుంజయ మజ్జి మాట్లాడుతూ సమాజానికి దిక్సూసి ఉపాధ్యాయుడు ఆ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన వ్యక్తి సర్వేపల్లి అంటూ కొనియాడారు.మనమంతా ఆయన అడుగుజాడల్లో పయనించి ఉపాధాయ వృత్తికి వన్నె తేవాలని కోరారు.అలానే కవిటి ఎస్‌విజె విద్యాసంస్థలు,కళ్యాణి విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవాలను ఘనంతా నిర్వహించారు.కవిటి ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో పలువురు ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమములో బర్ల నాగభూషణం,పాఠశాల కమిటీ చైర్మన్ మొగులిపురి క్రిష్ణారావు,దువ్వు క్రిష్ణారెడ్డి,ఎస్‌విజె విద్యాసంస్థల డైరెక్టరు బివివి ప్రసాదరావు,ఎంపిటిసి దుద్ది హేమలత దర్మారావులతోపాటు స్థానిక పెద్దలు వైసిపి నేతలు అలానే పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# శ్రీసిద్ధివినాయక లడ్డూ రూ. 45 వేలు

కవిటి,సెప్టెంబరు 5ప్రభాతవార్త



శ్రీసిద్ధివినాయక లడ్డూను 45వేల వేల రూపాయిల తూగ భాగ్యం కైవసం చేసుకున్నారు. మండలం కవిటి అగ్నికులక్షత్రియ(పల్లి)వీదిలో జరిగిన శ్రీసిద్ధివినాయక చవితి ఉత్సవాలను ఐదురోజులపాటు ఘనంగా నిర్వహించారు. సోమవారం నాడు శ్రీసిద్ధివినాయక నిమజ్జనం సందర్భముగా లడ్డూను వేలం వేయగా కవిటి(బల్లిపుట్టుగ) గ్రామానికి చెందిన తూగ భాగ్యం 45వేలరూ పాయిలకు కైవసం చేసుకోగా ఈ లడ్డూను అగ్నికులక్షత్రియ కులపెద్ద పొల్లాయి దానయ్య,పొల్లాయి మండల అప్పారావు,పొల్లాయి సింహాద్రి,పొల్లాయి సింహాచలం,కీలు ఆనందల చేతుల మీదుగా తూగా భాగ్యంకు అందించారు.అలానే మరో లడ్డూను దున్న జానకమ్మ పదివేలరూపాయిలకు కైవసం చేసుకోగా,మరో లడ్డూను పొల్లాయి మహాలక్ష్మిలు కైవసం చేసుకున్నారు.రైజింగ్‌స్టార్ అద్వర్యంలో నిర్వహించిన ఈ నిమజ్జన కార్యక్రమములో యర్ర సరోజినికి అందించిన ఈ లడ్డూను పురవీధుల్లో ఊరేగింపు చేస్తూ భక్తులకు ఆనదింపజేసారు.ఈ కార్యక్రమములో రైజింగ్‌స్టార్ యువజనసంఘం సభ్యులు,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

సీతంపేట,ప్రభాతవార్త సెప్టెంబర్ 5ః



సీతంపేట ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జీవనజ్యోతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వే పల్లి రాధాక్రిష్ణ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు.ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతి గుర్చి విద్యార్థులకు ప్రిన్సిపల్ వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యా కమీషనర్,టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

**పెద్దూరులోః** గురుపూజోత్సవం సందర్భంగా పెద్దూరు పాఠశాలలో కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు నెల్లి సత్యంనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్దూరు పంచాయతీ సర్పంచ్ హెచ్ ఆదిలక్ష్మి పాల్గొని మాట్లాడారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన వాడే నిజమైన ఉపాధ్యాయులని సర్పంచ్ అన్నారు.ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉత్తమ ఉపాధ్యాయులు సత్యంనాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ కళావతి,హెచ్ఎం సవర ప్రసాద్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం

### పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన స్పీకర్ తమ్మినేని

పొందూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వం జగన్మోహనరెడ్డి నాయ కత్వంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వంగా ఇప్పటికే రుజువు చేశారని ఆముదాలవలస ఎంఎల్ఏ, శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. పొందూరు మండలంలో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. మండలంలోని దల్లిపేట గ్రామంలో 46 లక్షలతో జలజీవన్ మిషన్, బురిడి కంచరాంలో కోటీ పది లక్షల రూపాయలతో ఇంటింటీ కుళాయి(జలజీవన్ మిషన్). అలగాం ప్రాథమికోన్నత పాఠశాలలో నాడు నేడు పనుల కింద 65 లక్షల రూపాయలతో నూతన భవన నిర్మాణాలను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో పొందూరు మండలాధ్యక్షులు పప్పల రమేష్, ఎంపిపి కిల్లి ఉషారాణేశ్వరరావు, జెడ్పిటిసి లోలుగు కాంతారావు, ఎఎంసి చైర్మన్ బాడాన సునీల్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, సర్పంచ్ కంబాపు నీలవేణి సూర్యారావు,, దల్లిపేట ఎంపిటిసి కొన్నాదాల రమేష్, సీనియర్ నాయకులు దల్లిపేట పాపినాయుడు, బురిడికంచరాం మాజీ పిఎసిఎస్ చైర్మన్ గంట్యాడ రమేష్, సర్పంచ్ గంట్యాడ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గురువును మించిన దైవం లేదు

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



గురువును మించిన దైవం లేదని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సెక్రటరీ జోహార్ ఖాన్ అధ్యక్షతన దివంగత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇదే జ్ఞానభారతిలో ఒకప్పుడు ఉపాధ్యాయురాలిగా పని చేసి ప్రస్తుతం మున్సిపల్ చైర్‌పర్సన్ హోదాలో ముఖ్య అతిథిగా రావడం ఆనందదాయకంగా ఉందని చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి అన్నారు. ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్ఎం రహీమున్నిసా, ఎ.ప్రేమ్‌సత్యార్థన్, మేనేజర్ ప్రమోద్ బెహరా తదితరులు పాల్గొన్నారు.

**జెసిఐ ఆధ్వర్యంలో...:** స్థానిక జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల ఆవరణలో ఎంఇఓ కె.అప్పారావు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెసిఐ అధ్యక్షులు డిల్లేస్, కె.మల్లేస్, సంతోష్ ఆచారి పాల్గొన్నారు.

**నర్మదాభారతి ఆధ్వర్యంలో...:** స్థానిక నర్మదాభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదిత్య ఫంక్షన్ హాలులో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, ఎఎంసి మాజీ చైర్‌పర్సన్ చాట్ల సుజాతారెడ్డి, మాజీ కౌన్సిలర్ చాట్ల సత్యవతి, చాట్ల నవీన, చాట్ల నిర్మల, జగదీష్, చిన్ని, కప్ప జానకీరావు, వాణి, లీలాలక్ష్మి పాల్గొన్నారు.

# 9 రోజుల చిన్నారికి ప్లాస్మా దానం చేసిన ఆ నలుగురు సంస్థ


ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



నరసన్నపేట మండలం సింగుపురం గ్రామానికి చెందిన హరికిరణ్, రమ్య దంపతులకు 9 రోజుల బాబు శ్రీకాకుళం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాబుకు ఎ పాజిటివ్ ప్లాస్మా అవసరం కావడంతో రక్తంలో ప్లేట్‌లెట్లు తగ్గడంతో ఆ నలుగురు సేవా సంఘం సభ్యులను సంప్రదించారు. సింగిల్ డోనర్ ప్లాస్మా (ఎస్‌డిపి) 80 ఎంఎల్‌ను సంస్థ అధ్యక్షురాలు బల్ల సుభాషిణి అందించి అత్యవసర పరిస్థితిలో బాబు ప్రాణాలను కాపాడారు. అలాగే సోంపేట మండలం బంజిరినారాయణపురం గ్రామానికి చెందిన సరస్వతి అనే మహిళకు ఆ నలుగురు సంస్థసభ్యులు సంగారు జగదీష్ రక్తదానం చేశారు. ఇప్పటి వరకు 37సార్లు సుభాష రక్తదానం చేయడంపై అభినందించారు.

# నాటుసారా నియంత్రణకు పటిష్ట చర్యలు

పాలకొండ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



పాలకొండ నగరపంచాయతీ పరిధిలో రెల్లివీధిలో నాటుసారా విక్రయాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో నాటుసారా నియంత్రణకు అధికారులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు. నాటుసారా అమ్మినా, ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శివ విజయకుమార్, స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.శంకరరావులు హెచ్చరించారు. సోమవారం రెల్లివీధిలో నాటుసారా విక్రయాలపై తనిఖీలు నిర్వహించారు. అక్కడ స్థానికులతో మాట్లాడి నాటుసారా విక్రయాలపై ఆరాతీశారు. వీటిలో భాగంగా వీధుల్లో ద్విచక్రవాహనాలపై నాటుసారా ఎక్కువగా రవాణా అవుతుందని, అటువంటి వారు తమ దృష్టికి మానుకోవాలని, పట్టుబడితే అరెస్టు చేస్తామని హెచ్చరించారు. మండలంలో పాలకొండ రెల్లివీధిలో ఎక్కువగా నాటుసారా విక్రయాలు, రవాణా సాగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇటువంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలు మానుకోవాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని శివ విజయకుమార్ హెచ్చరించారు. ఈ తనిఖీలలో వీరఘట్టం, పాలకొండ, సీతంపేట ఎస్ఐలు ప్రభావతి, హరిక్రిష్ణ, శివప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సరస్వతీదేవి విగ్రహావిష్కరణ చేసిన ఎంఎల్ఏ

### ఘనంగా పెదకాపువీధి జెడ్పిపాఠశాలలో గురుపూజోత్సవం

పాలకొండ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



పట్టణంలోని పెదకాపువీధిలో వున్న జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సరస్వతీ విగ్రహాన్ని పాలకొండ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి, ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్‌లు ఆవిష్కరింపచేశారు. సోమవారం మాజీ రాష్ట్రపతి, స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణ జయంతిని పురస్కరించుకుని అక్కడ విద్యార్థులతో స్థానిక నాయకులు గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కౌని ్సలర్ దుప్పాడపాపినాయుడు ఆధ్వర్యంలో విగ్రహదాత దుప్పాడ గణేష్ దంపతులు ఏర్పాటు చేసిన సరస్వతీ వి గ్రహాన్ని వీరు ప్రతిష్టించారు. దుర్గగుడి ఆలయ అర్చకులు దార్లపూడి లక్ష్మిప్రసాద్‌శర్మ వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉన్న సర్వేపల్లి రాధాక్రిష్ణ విగ్రహానికి, మథర్‌థెరిసా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ, ఎంఎల్‌సిలు మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థులు భవితను తీర్చిదిద్దే బాధ్యత ఒక్క ఉపాధ్యాయులకే వుందని, అటువంటి గురువులను పూజించుకోవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రతినిధి యందవ మరియదాస్, వైస్ చైర్మన్ రౌతు హనుమంతరావు, బిసి కార్పొరేషన్ డైరెక్టర్ తూముల లక్ష్మణరావు, కౌన్సిలర్లు దుప్పాడ పాపినాయుడు, కడగల వెంకటరమణ, తుమ్మగుంటి శంకరరావు, కిల్లారి మోహనరావు, పల్లా భాను, కోడెం సాయిక్రిష్ణ, కమిషనర్ నడిపేన రామారావు, ఎంఇఒ నాగభూషణం, స్థానిక నాయకులు ఎద్దు లిల్లీపుష్పనాథం, దుంపల చిన్ని, టేకి రామక్రిష్ణ, ధర్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

**సిసి రోడ్డు ప్రారంభించిన ఎంఎల్ఏ**

పాలకొండ పట్టణంలోని గేదెల వారి వీధిలో 14వ ఆర్థిక సంఘ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి స్థానిక ఎంఎల్ఏ విశ్వాసరాయి కళావతి, ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ మెంబర్లు,, కౌన్సిలర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జగన్నాథపురంలో గడప గడపకు మన ప్రభుత్వం

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



సంతబొమ్మాళి పంచాయతీ జగన్నాథపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సోమవారం నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గడపగడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వ హయాంలో ఒక్కొక్క ఇంటికి ఎన్నెన్ని సంక్షేమ పథకాలు వచ్చాయో వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు, ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, వైస్ ఎంపిపి ప్రతినిధులు నక్క భీమారావు, పొందల రామకృష్ణ, ఎంపిడిఓ ఉమాసుందరి, స్థానిక సర్పంచ్ ప్రతినిధి అప్పారావు, వైకాపా రాష్ట్ర నాయకులు కోత సతీష్, చింతాడ చిన్నారావు, ఎంపిటిసి ప్రతినిధులు సిమ్మ సోమేష్, దూబ వేణు, వైకాపా నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

రేగిడి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



మండలం లక్ష్మీపురం గ్రామంలో వినాయక నవ రాత్రి ఉత్సవాలు సందర్భంగా శ్రీసాయిదుర్గా యూ త్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 130మంది రోగులకు ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ ఎం.సునీల్‌కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ రోగులకు స్థానిక ఎంపిడిఓ కాశీ విశ్వనాధరావు చేతుల మీదుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మీసాల రామకృష్ణ, సచివాలయం వైద్య బృందం చాందిని, సూకి, ఎఎన్ఎం కళావతి, ఆశాలు జగదీశ్వరి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘ జిల్లా అధ్యక్షునిగా బడ్డి మురళియాదవ్

కంచిలి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



యాదవ సంఘం జిల్లా అధ్యక్షునిగా కంచిలి మండలం చొట్రాయిపురం గ్రామానికి చెందిన బడ్డి మురళియాదవ్ నియమితులయ్యారు. ఈ విషయాన్ని యాదవ మహాసభ జాతీయ అధ్యక్షుడు కడియం అశోక్‌రత్నం, ఉపాధ్యక్షులు కొనకల విష్ణు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు కె.సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు అప్పు యాదవ్‌లుసంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యాదవ్ మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షునిగా నియమించిన యాదవ కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. యాదవుల సంఘం అభివృద్ధికి, సంక్షేమానికి యాదవుల సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా ఆహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

# కంచమ్మ తల్లి హుండీ ఆదాయం రూ.19,520

కంచిలి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

కంచమ్మతల్లి హుండీ ఆదాయం ఆగస్టు నెలకు గాను 19,520 రూపాయలు వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం స్థానిక కంచమ్మతల్లి దేవాలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. ఈ ఆదాయం ఆలయంకు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో జగదీష్‌పట్నాయక్, సాహుకారి రామారావు, రత్నాల భాస్కరరావు, పాలిన చిరంజీవులు, పైడిశెట్టి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్ల ఒక్కరోజు నిరసన

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



స్థానిక ఎల్ఐసి బ్రాంచ్‌లో లియాప్ పిలుపు మేరకు కోటబొమ్మాళికి చెందిన పలువురు ఎల్ఐసి ఏజెంట్లు ఒక్కరోజు నిరసన తెలియజేశారు. దేశ వ్యాప్తంగా ప్రతి బ్రాంచ్‌లోను సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. పట్టాదారులకు బోనస్ పెంచాలని, పాలసీలపై జిఎస్‌టి తొలగించాలని, ఏజెంట్ల గ్రాడ్యూటీ, మెడీక్లెయింలు పెంచాలని పలు డిమాండ్లతో కూడిన నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గడ్డేసు, చంద్రరావు, ఎల్.వి.రమణ, పి.చంద్రశేఖర్, ముత్యాలు, భాస్కరరావు, మోహన్, అర్చన తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

వంగర, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త




వంగరమండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు వండి పెడుతున్న మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా ప్రతి ఒక్క పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ బిహెచ్ శంకరరావు, ఎంఇఓ వై.దుర్గారావు ఆదేశించారు. సోమవారం వంగర మండల కేంద్రం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులకు వండి పెడుతున్న గుడ్లు రసం, సాంబారు, మిగతా వంటలను వారిరువురూ రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పాఠశాల నుంచి మెనూ విషయంలో ఫిర్యాదులు వచ్చిన వెంటనే చర్యలు తీసుకుని వంట ఏజెన్సీలను తొలగించడం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మెనూ అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమణమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి... ఆహ్లాదాన్ని పంచండి

వీరఘట్టం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తద్వారా ఆహ్లాదాన్ని పంచి ఆరోగ్యాలను కాపాడేందుకు వీలు పడుతుందని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. సోమవారం మండలంలోని అడారు గ్రామ రహదారికి ఇరువైపులా జగనన్న పచ్చ తో రణంలో భాగంగా మొక్కలు నాటిన సందర్భంగా మాట్లాడారు. మొక్కలు నాటడం వలన కాలు ష్యాన్ని నివారించడంతో పాటు ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ఇంటికో పువ్వు, ఈశ్వరునికో దండలాగా ప్రతి ఒక్కవ్యక్తి బాధ్యతతో మొక్కను నాటితే ఎంత మేలుదాయకంగా ఉంటుందని అన్నారు. ప్రతిదీ ప్రభుత్వమే వచ్చి చేయాలనే దానికి స్వస్తి చెప్పి స్వచ్ఛందంగా కూడా ప్రజలు, యువత ముందుకు వచ్చి రోడ్లుకు ఇరువైపులా ఇళ్ల వద్ద మొక్కలు నాటాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పచ్చదనాన్ని పెంపొందించేందుకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి జంపు కన్నతల్లి, ఎంపిడిఓ ఎం.ప్రభాకరరావు, ఎపిఓ జి.సత్యంనాయుడు, వైకాపా సీనియర్ నాయకులు సత్యంనాయుడు, సర్పంచ్ నీలాం సుధారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ నీలాం గణపతి తదితరులు పాల్గొన్నారు.



# గురుస్థానానికి వన్నె తెచ్చిన 'సర్వేపల్లి'

ఆమదాలవలస, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

విశ్వవిఖ్యాత గురువుగా, జ్ఞాన మహర్షిగా భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రసిద్ధి గాంచారని స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సోమవారం ఆయన సర్వేపల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పే గురువుకు ఏ ఒక్కరూ సాటి రారని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, గురువుల ప్రత్యేకతను భారత రెండో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఆధునిక సమాజానికి ఎలాంటి గురువు అవసరమో, గురువు ఎలా ఉండాలో సర్వేపల్లి తన స్వీయ చరిత్రలో స్పష్టంగా వివరించారన్నారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, బొడ్డేపల్లి రమణమూర్తి, మామిడి రమేష్, కుసుమంచి శ్యాంప్రసాద్, బోర చిన్నంనాయుడు, చిన్నారావు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యను అందించే గురువులపై గౌరవంగా మెలగాలి

### రణస్థలం సర్పంచ్ వెంకట భానోజి నాయుడు

రణస్థలం, సెప్టెంబరు 5 ప్రభాతవార్త



విద్యను అందించే గురువుల పట్ల గౌరవంతో మెలగాలని రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకటభా నోజినా యుడు అన్నారు. సోమవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రణస్థలం ప్రభుత్వ పాఠశాలలో గురుప ూజో త్సవ కార్యక్రమం ఘన ంగాజరిగింది. ఈ కార్యక్రమా నికి సర్పంచ్ ముఖ్యఅతిధిగా హాజరై మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళ ‍ర్పించారు. తొలిత ఆయన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర ఉపాధ్యాయులదేనని, అలాగే సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే ఎంతో కీలక భూమిక వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసీ సభ్యుడు మజ్జి వెంకట రమణ,అప్పారావు, గోవింద, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవ హక్కులపై అవగాహన సదస్సు

రణస్థలం, సెప్టెంబరు 5 ప్రభాతవార్త



ఆల్ ఇండియా హ్యూమన్‌రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ షేక్ సిరాజుద్దీన్ ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా మండల కేంద్రం జెఆర్ పురంలో సోమవారం మానవ హక్కులపై అవగా హన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవ హక్కులపై అవగాహన కలిగిఉండాలని సూచించారు. ముఖ్యంగా ఆడవారిపై జరుగుతున్న దాడుల గురించి, ముసలి తల్లిదండ్రులపై జరుగుతున్న ఆస్తి వివాదాలపై వారికి అండగా నిలబడి వారికి న్యాయం జరిగేంత వరకు వారికి బాసటగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ డైరెక్టర్ అన్నపూర్ణమ్మ, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ టెక్కలి శ్రీనివాసరావు, ఉమెన్స్ ప్రొటెక్ట్ సెల్ చైర్మన్ కె నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటీవ్ మెంబర్స్, రణస్థలం ఎఐహెచ్‌ఆర్‌పిసి సభ్యులు ఆకెళ్ల మురళి, కేశవ, ఉమెన్స్ ప్రొటెక్షన్ సెల్ జిల్లా చైర్మన్ దారపురెడ్డి ప్రశాంత్ పాల్గొన్నారు.

# కలిశెట్టి పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు

రణస్థలం, సెప్టెంబరు 5ప్రభాతవార్త



రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ పొందూరు మార్కెట్ కమిటీ మాజీ అధ్ యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలిశెట్టి అప్పలనాయుడు సోమవారం చేపట్టిన రైతు యాత్రను జెఆర్‌పురం పోలీసులు అడ్డు కున్నారు. తోటపల్లి కాలువకుతక్షణమే నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ రైతులతో కలిసి మండలంలోని దన్నానపేట నుంచి తోటపల్లికాలువ వెంబడి పాదయాత్ర చేయాలని నిర్ణయించిన కలిశెట్టి తొలిత మండల కేంద్రం రామతీర్థాలు జంక్షన్ వద్ద గల ఎన్‌టిఆర్‌విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళర్పించి అనంతరం పాదయాత్రకు సిద్ధమయ్యారు. జెఆర్‌పురం పోలీసులు అక్కడికి చేరుకొని కలిశెట్టితో సహా పాదయాత్రలో పాల్గొన్న తెదేపా నాయకులు, కార్యకర్తలు, రైతులను అడ్డుకున్నారు. పోలీసుల చర్యను కలిశెట్టి తీవ్రంగా ఖండించారు. సాగు నీరు విడుదల చేయాలని అధికారులందరికీ వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేకపోయిందనిఅన్నారు. అందువల్లే సాగునీటి సాధన కోసం పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించామని కాని పోలీసులు, ప్రభుత్వం రైతుల కష్టాలను పట్టించుకోకుండా పాదయాత్రను అడుకోవడం అన్యాయమన్నారు.

# ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం

సంతకవిటి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



సోమవారం ఎంపిడిఓ ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వైస్ చైర్మన్ సిరుపురం జగన్మోహనరావు చేతుల మీదుగా కొత్తగా ఎంపిక చేసిన సురవరం గ్రామానికి చెందిన రమ్యకి, గోవిందపురం గ్రామానికి చెందిన చంద్రరావుకు వాలంటీర్ నియామక పత్రాలను జిల్లా వైస్ చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ రఘునాధ ఆచారి, జిల్లా వైస్‌చైర్మన్, మండలంలో గల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు హాజరయ్యారు.

# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి

జలుమూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్‌లో ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఎంఇఓ బమ్మిడి మాధవ రావు అధ్యక్షతన జరిపారు. పదవీ విరమణ పొందిన 12 మంది ఉపాధ్యాయులలో 8 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి వాన గోపి మాట్లాడుతూ గురువులకు సమాజంలో ఎనలేని ప్రాధాన్యత ఉందని, ఉపాధ్యాయుల సేవలు సమాజంలో వెలకట్టలేనివని అన్నారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా జెడ్పీటిసి ప్రతినిధి మెండ రాంబాబు, ఎంపిడిఓ రవికుమార్, వైస్ ఎంపిపి తంగి మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పే గురువుకు ఏ ఒక్కరూ సాటి రారని కొనియాడారు. అదే విధంగా మండలంలో పలు పాఠశాలలో ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. జలుమూరు బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందక గోవిందరావుకు విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అదే విధంగా మండల ఉత్తమ క్లస్టర్ రిసోర్సు పర్సన్‌గా సిహెచ్.రవికుమార్, టి.నిరంజన్, పార్ట్‌టైం ఇన్‌స్పెక్టర్ ఉదయభాస్కరరావుకు మండల పరిషత్ వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వారితో పాటు సిఆర్‌పిలు వైకుంఠరావు, ఢిల్లీశ్వరరావు పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త





జిల్లా అందత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో రోటరీక్లబ్ శ్రీకాకుళం వారి సౌజన్యంతో దండు గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నేత్రదానం పక్షోత్సవాలు సందర్భంగా నిర్వహించిన కంటి ఆరోగ్యం–నేత్రదానం వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దండుగోపాలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ బి.అజయ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ బి.సుధీర్‌లు పాల్గొని విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అధికారి ఎం.ఆర్‌కెదాస్, ప్రధానోపాధ్యాయులు పి.జానకిరామయ్య, ఆరోగ్య విస్తరణాధికారులు బి.ప్రసాద్, ఎస్.రాజేంద్రప్రసాద్, వైద్య ఆరోగ్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు చర్యలపై అవగాహన


కొత్తూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో ముమ్మరంగా సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ మేరకు మండలానికి చెందిన పారాపురం, కర్లెమ్మ గ్రామాల్లో కురిగాం వైద్యాధికారి డాక్టర్ శివాజీ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు ముందస్తు చర్యలపై ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తూ అప్రమత్తం చేస్తున్నారు. ముఖ్యంగా ముందస్తు జాగ్రత్తల గురించి ప్రజలకు పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో కురిగాం పిహెచ్‌సి వైద్యాధికారి శివాజీ, బుచ్చిబాబు, కృష్ణారావు, ఎఎన్ఎంలతో పాటు ఆశా కార్యకర్త రీసి రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి కలెక్టర్ చేతుల మీదుగా ఘన సన్మానం

కొత్తూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



గురుపూజోత్సవం సందర్భంగా మండలంలోని కుంటిభద్ర పాఠశాలలో పని చేస్తున్న లోకొండ లక్ష్మణరావు మాస్టారు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సంగతి పాఠకులకు విధితమే. ఈ మేరకు సోమవారం నాడు శ్రీకాకుళంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బిలాట్కర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారంతో పాటు ప్రశంసాపత్రం అందుకున్నారు. అలాగే కలెక్టర్ శ్రీకేష్‌లాత్కర్ లక్ష్మణరావు మాస్టారుకు దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఇదే విషయమై ఉత్తమ సేవలందించి ఉత్తమ ఉపాధ్యాయులు లోకొండ లక్ష్మణరావుకు స్థానిక ఎంఇఓ బోయిన శ్రీధర్‌తోపాటు పలు ఉపాధ్యాయ సంఘాలు పలువురు ఉపాధ్యాయులతోపాటు మండల స్థాయి అధికారులు అభినందనలతో ముంచెత్తుతూ ప్రశంసలు కురిపించడం విశేషం.

# గణేష్ నిమజ్జన ఉత్సవంలో సందడే సందడి



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ తాజాగా పుష్ప ది రూల్ షూటింగ్ కోసం రెడీ అవుతున్న సంగతి తెలిసిందే.. ప్రముఖ దర్శకుడు సుకుమార్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు..మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది.. వచ్చే ఏడాది చివర్లో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నారు.. కాగా, బన్నీ తాజాగా తన ఫ్యామిలీతో విదేశాలకు వెళ్లి హాలిడే ఎంజాయ్ చేసి వచ్చారు.. గీతా ఆర్ట్స్ సంస్థలో ఏర్పాటు చేసిన గణేష్ వేడుకల్లో భాగంగా నిమజ్జనం ఉత్సవంలో ఆయన కుటుంబ సభ్యులతో పాల్గొ న్నారు.. తన కూతురు అర్హను తీసుకుని సోమవారం ఊరేగింపులో పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఊరేగింపు దారి పొడవునా అల్లు అర్జున్ ఫ్యాన్స్ చేసిన సందడి అంతా ఇంతా కాదు.. ఈ ఊరేగింపు తాలూకూ వీడియో ఇపుడు నెట్‌లో వైరల్ అవుతోంది.

# 'అల్లరి' నరేష్ 'ఉగ్రం' షూటింగ్



హీరో 'అల్లరి' నరేష్, దర్శకుడు వెంకట్ విజయ్ కనకమేడల సక్సెస్‌ఫుల్‌కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం మరింత విభిన్న కథ, కథనంతో ప్రేక్షకులను ఆకట్టుకోనుంది.. ఫస్ట్‌లుక్, టైటిల్ సూచించినట్టుగా అల్లరి నరేష్ ఉగ్రంలో ఫెరోషియస్ పాత్రలో కన్పించనున్నారు.. ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ సోమవారం ప్రారంభమైందని ఒక గ్లింప్స్ వీడియోతో ప్రకటించారు. ముఖానికి నల్లటి మాస్క్‌లా రంగు, అల్లరి నరేష్ క్లోజప్‌లో కళ్లని అటు ఇటు తిప్పి దేనికోసమో వెతకటం, ఒక చోట చూపు నిలపటం, కళ్లు ఎర్రగా మారటం.. ఇలా చాలా టెర్రిఫిక్‌గా ఉంది. నేపథ్య సంగీతం కూడ ఎమోషన్‌ను మరింత ఎలివేట్ చేసింది. టైటిల్‌కు తగ్గట్టుగా ఈ గ్లింప్స్ వీడియో అల్లరి నరేష్ పాత్ర ఉగ్రరూపాన్ని తెలియజేస్తోంది.. నిర్మాత సాహు గారపాటి, హరీష్ పెద్ది, షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం5గా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈసినిమాలో మిర్నా కథానాయికగా నటిస్తోంది. కొంత మంది ప్రముఖ నటీనటులు చిత్రంలో ముఖ్యమైనపాత్రల్లో నటిస్తున్నారు.. తూము వెంకట్ కథను అందించగా, అబ్బూరి రవి మాటలు రాస్తున్నారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ ప్రకటించారు.

# శర్వానంద్, రాశీఖన్నా కొత్త చిత్రం

ప్రామిసింగ్ హీరోశర్వానంద్ తన 33వ చిత్రం కోసం అత్యంత ప్రతిభ గల రచయిత, దర్శకుడు కృష్ణచైతన్యతో కలిసి పనిచేస్తు న్నారు. టాలీవుడ్‌లో విజయ వంతమైన నిర్మాతల్లో ఒకరైన టిజీ విశ్వప్రసాద్ ఈ ప్రాజెక్టును పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈచిత్రం పొలిటికల్ యాక్షన్ డ్రామాగా ఉండబోతోంది.. ఈచిత్రం సోమవారం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది..



నిర్మాతలు, చందూ మొండేటి, హను రాఘవపూడి, సుధీర్‌వర్మ, యువి క్రియేషన్స్ వంశీ, విక్రమ్ స్క్రిప్టును దర్శకుడికి అందించారు. తొలి సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ క్లాప్ ఇచ్చారు.. కృష్ణచైతన్య స్వయంగా దర్శకత్వం వహించారు. ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ అక్టోబర్ నుంచి ప్రారంభం కానుంది.. పవర్‌ఫుల్ స్క్రిప్టులో శర్వానంద్ ఇంటెన్స్ క్యారెక్టర్‌లో కన్పించబోతున్నారు రాశీఖన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. ప్రియమణి కీలకపాత్రలో కన్పించనున్నారు.. యువ న్ రాజా సంగీతం అందిస్తున్నారు.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని నిర్మాతలు తెలిపారు.

# కచ్చితంగా థ్రిల్ ఫీల్ అవుతారు..

ఒక మంచం నుంచి స్టార్ట్ అయిన మనం పుట్టుక చివరికి మన చావుతో ఒక మంచంపైనే ముగుస్తుంది.. ఇలా ప్రతి మనిషి జీవితంలో మంచం అనేది ప్రధాన పాత్ర పోషిస్తుంది... అయతే ఒక మానవ జీవితంలో మనిషికి, మంచానికి ఉన్న రహస్య సంబంధం ఏంటి? అనే సస్పెన్స్ థ్రిలర్ కథా చిత్రమే 'రహస్య'.. ఎస్ఎస్ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నివాస్ శిష్ణు, సారా ఆచార్ జంటగా శివ శ్రీ మీగడ దర్శకత్వంలో గౌతమ్ ఎస్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఇప్పటికే ఈసినిమా నుంచి విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు, గ్లిమ్స్‌కు, పాటలకు మంచి స్పందన వచ్చింది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 9న ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.. ఈసందర్భంగా యూనిట్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. ముఖ్య అతిథిగా మీలో ఒకడు హీరో కుప్పిలి శ్రీనివాస్, హీరో సతీష్‌తోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.. చిత్ర హీరో నివాస్ మాట్లాడుతూ, కెనడాలో ఉన్న నా దగ్గరకు ఈ కథ రావటం ఇందులో హీరోగా విశ్వతేజ అనే పాత్రలో ఎన్ఐఎ అధికారిగా నటించటం చూస్తుంటే చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందుతున్న చిత్రమన్నారు. దర్శకుడు అనుకున్నట్టే చాలా బాగా తీశారన్నారు.. నిర్మాతలు ఖర్చుకు వెనుకా డకుండా నిర్మించారని అన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో కుప్పిలి శ్రీనివాస్, చిత్ర దర్శకుడు శివశ్రీ మీగడ, ఎగ్జి క్యూటివ్ ప్రొడ్యూసర్ రాజేష్, నటుడు సతీష్, డిఒపి సెల్వకుమార్, నటుడు వేదభాస్కర్, సంజయ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.






# మిల్కీ..'బబ్లీ బౌన్సర్'గా...

పాన్ ఇండియా హీరోయిన్ తమన్నా నటిస్తున్న తాజా చిత్రం 'బబ్లీ బౌన్సర్'.. ఈచిత్రంలో తమన్నా లేడీ బౌన్సర్‌గా కన్పించనుంది.. ఈచిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ దర్శకుడు మధుర్ భండార్కర్ దర్శకత్వం వహించారు. నటి తమన్నా భాటియాను మునుపెన్నడూ చూడని విధంగా ఈచిత్రంలో చూపిస్తున్నారు దర్శకుడు.. ఈచిత్రాన్ని స్టార్ స్టూడియోస్ , జంగిలీ పిక్చర్స్ నిర్మిస్తున్నాయి.. తాజాగా బబ్లీబౌన్సర్ చిత్రం ట్రైలర్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఈ ట్రైలర్‌లో ఫుల్ ఎనర్జిటిక్ రోల్‌లో తమన్నాను చూడవచ్చు.. దర్శకుడు దృష్టిలో. తన ఐకానిక్ ఆన్‌స్క్రీన్ పాత్రలకు పేరుగాంచిన బబ్లీ బౌన్సర్ ఒక సంతోషకరమైన సరదా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఇందులో ప్రముఖ యూత్ ఐకాన్, పాన్ ఇండియా నటి తమన్నా లేడీ బౌన్సర్‌గా నటించారు. ఈచిత్రం ఈనెల 23న డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల కాబోతోంది.

# క్రైమ్, లవ్‌స్టోరీ 'నీకై నేను'

ఎన్‌జిఎస్‌పి క్రియేషన్స్ పతాకంపై శ్రీజిత్‌రెడ్డి , క్రిష్ కురుప్, అజయ్, రాజీవ్ కనకాల నటీనటులుగా కృష్ణకుమార్ అసూరి దర్శకత్వంలో నాగిరెడ్డి తారక ప్రభు, ఏ.హనీఫ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'నీకై నేను'.. ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమాలు హైదరాబాద్ రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా జరిగాయి.. ముఖ్యఅతిథులుగా ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్, హీరో,హీరోయిన్లపై తొలి షాట్‌కు క్లాప్ ఇచ్చారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ఎస్.గోపాల్‌రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు.. ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ గౌరవ దర్శకత్వం వహించారు. అనంతరం యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ, నేను ప్రిపేర్ చేసుకున్న కథను నిర్మాతలకు చెప్పగానే వారికి నచ్చి ఈ సినిమా చేయటాఇని ముందుకు వచ్చారన్నారు.. ఇక కథ విషయానికొస్తే ఇంటర్నేషనల్ బార్డర్ దగ్గరలో ఉండే ఘాట్ రోడ్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న క్రైమ్, లవ్‌స్టోరీ అన్నారు. సింగిల్ షెడ్యూల్‌లో పూర్తిచేసి డిసెంబర్‌లో రిలీజ్ చేయటానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఇలాంటి మంచి సినిమా చేసే అవకాశం ఇచ్చిన నిర్మాతలకు ధన్యవాదాలు అని తెలిపారు. నిర్మాత నాగిరెడ్డి తారక ప్రభు మాట్లాడుతూ, బిజినెస్‌లో ఉన్న తనకు సినిమా నిర్మాణం పట్ల ఇంట్రెస్ట్ ఉంద న్నారు. మంచి సినిమా తీద్దాం అనుకున్న టైంలో ఘాట్ రోడ్ నేపథ్యంలో క్రైమ్,లవ్‌స్టోరీని దర్శకుడు చెప్పగానే వెంటనే స్టార్ట్‌చేశామన్నారు. ఈనెల 15 నుంచి మునార్‌లో రెగ్యులర్ షూటింగ్ జరుగుతుందన్నారు. మంచి నటీనటులు, సాంకేతిక బృందం లభించినట్టు తెలిపారు. హీరోయిన్ క్రిష కురుప్, హీరో శ్రీ జిత్ వడ్డి మాట్లాడారు.




# సంతోష్ శోభన్, ఫరియా జంటగా...



వినోదంతో కూడిన వైవిధ్యమైన చిత్రాలు రూపొందిస్తూ, విలక్షణమైన కథాంశాలను ఎంచుకుంటూ తనకంటూ ఒక మార్క్‌ను సంపాదించుకున్నారు దర్శకుడు మేర్లపాక గాంధీ.. తన సినిమాలన్నింటిలో వినోదం ప్రధానంగా ఉండేలా చూసుకున్నారు. ప్రస్తుతం ఆయన కొన్ని సూపర్‌హిట్‌లను సాధించి తనకుంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో సంతోష్ శోభన్‌తో ఒక సినిమా చేస్తున్నారు. సంతోష్ హీరోగా నటించిన సూపర్‌హిట్ ఏక్ మినీ కథ కు మేర్లపాక గాంధీ కథ, స్క్రీన్‌ప్లే అందించినందుకు వీరి క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రమిది.. యూనిక్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న లవ్ అండ్ ఎంటర్‌టైనర్‌లో సంతోష్ శోభన్‌కు జోడీగా ఫరియా అబ్దుల్లా నటిస్తోంది.. వెంకట్ బోయనపల్లికి చెందిన నిహారిక ఎంటర్‌టైన్ మెంట్స్ తో కలిసి అముక్త క్రియేషన్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. ఈసినిమా షూటింగ్ చివరి దశలో ఉంది.. తాజాగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈసినిమా టైటిల్‌ను కూడ ప్రకటించారు. ఈచిత్రానికి 'లైక్ షేర్ సబ్‌స్క్రైబ్' అనే క్రేజీ టైటిల్ పెట్టారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. కథ చాలా విలక్షణమైనది తెలుస్తోంది. ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందిస్తున్నారు.

# బీజీఎం ఓఎస్టీ మ్యూజిక్‌కు విశేష స్పందన



'కింగ్' అక్కినేని నాగార్జునతో ప్రముఖ టాలెంటెడ్ దర్శకుడు ప్రవీణ్ సత్తారు తెరకెక్కించిన లేటెస్ట్ థ్రిల్లింగ్ యాక్షన్ మూవీ ' ది ఘోస్ట్'.. నాగార్జుకు జోడీగా సోనాల్ చౌహాన్ నటిస్తోంది.. ఈమూవీని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్లు కలిసి నిర్మిస్తుననఆనయి. ఇటీవల రిలీజ్ అయిన ఈ మూవీ ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. మూవీలో నాగార్జున స్పెషల్‌గా జపాన్‌కు చెందిన ఒక సాంప్ర దాయ లోహం తమహగనే తో తయారు చేయబడ్డ పవర్‌ఫుల్ కత్తిని కలిగి ఉండటం దాంతో విలన్స్ ను వేటాడటం జరుగుతుంది. కాగా దాన్ని ఏవిధంగా సినిమాలో హీరో నాగార్జున సిద్ధంచేశారు. అనే దానిపై ఆసక్తి రేకెత్తించే చిన్న వీడియో టీజర్ ఇటీవల విడుదలైంది.. ఈ వీడియోకు మంచి స్పందన వచ్చింది.. కాగా ఆ బీజీఎం ఓఎస్టీని సోమవారం రాత్రి యూట్యూబ్ మ్యూజిక్ సహా పలు ఆడియో ప్లాట్‌ఫామ్స్‌లో అఫీషియల్‌గా రిలీజ్ చేశారు.. ప్రస్తుతం ఈ ఓఎస్టీ మ్యూజిక్ అందరి నుంచి మంచి స్పందనతో దూసుకెళు తోంది.. సెప్టెంబర్ 30న విడుదల కాబోతోంది.



# కిచ్చా సుదీప్ 'కే3 కోటికొక్కడు'

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ హీరోగా శివ కార్తిక్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కే3 కోటికొక్కడు'.. గుడ్ సినిమా గ్రూప్ బ్యానర్‌పై శ్రేయాస్ శ్రీనివాస్, దేవేంద్ర డీకే సంయుక్తంగా నిర్మించిన ఈచిత్రం ఇప్పటికే కన్నడలో విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది.. దాదాపు రూ.60 కోట్ల పైన వసూళ్లు సాధించింది. సుదీప్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా రికార్డు సృష్టించిన ఈచిత్రాన్ని తెలుగులో కూడ భారీగా విడుదల చేస్తున్నారు. మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈచిత్రాన్ని ఈనెల 16న విడుదల చేస్తున్నట్టు నిర్మాత శ్రేయాస్ శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా నిర్మాతలు శ్రేయాస్ శ్రీనివాస్, సాయికృష్ణ విలేకరులతో మాట్లాడారు. కన్నడలో విజయవంతమైన కోటిగొబ్బ 3కి తెలుగు డబ్బింగ్ కే3 కోటికొక్కడు అని తెలిపారు. కిచ్చా సుదీప్, మడోన్నా సెబాస్టియన్, శ్రద్దాదాస్, ఆషిక రంగనాధ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారని, నూతన దర్శకుడు శివ కార్తీక్ దర్శకత్వం వహించారని అన్నారు. గత ఏడాది అక్టోబర్ 21న కన్నడలో విడుదలై సినిమా పెద్ద విజయం సాధించిందని అన్నారు. సెప్టెంబర్ 16న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నామని తెలిపారు. తెలుగు చిత్ర పరిశ్రమలో తనను సపోర్ట్ చేస్తున్న అతిరథ మహారథులు ఈసినిమాను విడుదలచేస్తున్నారు.. కే3 కోటికొక్కడు పక్కా కమర్షియల్ మూవీ అన్నారు.. సుదీప్‌గారు యాక్షన్, కామెడీ ఇలా అన్ని రకాల ఎమోషన్స్ పండిస్తారని, షూటింగ్70 శాతం విదేశాల్లో జరిగిందన్నారు. ప్రేక్షకులకు ఈచిత్రం కనులపండువగా ఉంటుందన్నారు. మా ప్రొడక్షన్‌లో కొత్తసినిమాలుగా గోదారి కథలు అని ఒక సినిమా చేస్తున్నామని, మొత్తం 5 భిన్నమైన కథలు ఒక సినిమాగా వస్తున్నాయన్నారు..ఇండియన్ స్క్రీన్‌పై మొదటి ప్రయోగం ఇదే అన్నారు. అక్టోబర్ నుంచి షూటింగ్ ఉంటుందని, మురళి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారని అన్నారు.. కళ్యాణ్‌మాలిక్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం సినిమా ప్రమోషన్స్ పరిస్థితుల్లో మార్పుల వచ్చాయన్నారు..





న్యూ ఫొటోలుక్ రాధికా ఆప్టే

# అమ్మవారి పండుగకు పనులయ్యేనా..!?

## కాంట్రాక్టర్లకు కాసులే కాసులు..!-ప్రజలకు తప్పని వెతలు..!

విజయనగరం (ప్రభాత వార్త) :



ఉత్తరాంధ్రుల ఆరాధ్యదైవం, విజయనగరం ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరాలు 'ఆ' కాంట్రాక్టర్లకు కాసులు కురిపిస్తోంది. ప్రతీ ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా పైడితల్లి అమ్మవారి పండగను సొమ్ము చేసుకునేందుకు 'ఆ' కాంట్రాక్టర్లు సిద్ధమవుతున్నారు. సిరిమాను సంబరాలు ప్రజలకు ఆధ్యాత్మిక దీవెనలు కల్పిస్తే కాంట్రాక్టర్లకు మాత్రం కాసుల వర్షాన్నే కురిపిస్తోంది. ఈ ఏడాది కూడా అమ్మవారి సిరిమాను సంబరాల సేవల్లో ఎవరి సొమ్మును వారు దక్కించుకునేందుకు కాంట్రాక్టర్లు సిద్ధమవుతున్నారు.

### కాంట్రాక్టర్లకు కాసులు!

నిజమే. శ్రీపైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరాలు కాంట్రాక్టర్లకు కాసులు కురిపిస్తాయి. ప్రతీ ఏడాది అక్టోబర్ నెల వచ్చిందంటే కాంట్రాక్టర్లు పండుగ చేసుకుంటారు. శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరాలు ప్రజలకు పండుగగా భావిస్తారు. వాస్తవానికి ఇది కాంట్రాక్టర్లదే పండగ. ఎందుకంటే అమ్మవారి పండగ పేరున నగర పరిధిలో ప్యాచ్‌వర్క్ (అతుకు పనులు) చేయిస్తారు. పేరుకే అతుకు పనులే అయినప్పటికీ ఇవన్నీ లక్షల్లోనే ఉంటాయి. ఆ కాంట్రాక్టులన్నీ ఒక వర్గానికి చెందినవారికే లభిస్తాయి. వారు చకచకా పనులు చేసేస్తారు. గోతులు పూడ్చుతారు. అతుకులు వేస్తారు. అక్కడక్కడ తారుపోస్తారు. కంకరను పైపైన చల్లుతారు. అంతే... పని అయిపోయినట్లే. రోడ్డు పనులు పూర్తయిపోయినట్లే. అమ్మవారి సిరిమాను రథం ఊరేగేప్పుడు రహదారులు సిద్ధమయిపోయినట్లే. దానితో కాంట్రాక్టర్ల పని పూర్తయినట్లే. కాంట్రాక్టర్లందరూ ఎవరికి రావాల్సిన సొమ్మును వారు రాబట్టుకుంటారు. అదేమి విచిత్రమో కానీ ఈ పనులకు మాత్రం సొమ్ము వెంటనే వచ్చేస్తుంది. కాంట్రాక్టర్ల జేబులు నిండిపోతాయి. వారు మాత్రం పత్తా ఉండరు. మళ్లీ కనిపించరు. అమ్మవారి సిరిమాను సంబరాలు ముందురోజు అయిన తొలేళ్ల ఉత్సవానికే పనులు కనిపించవు. రహదారులు అవే గుంతలతో దర్శనమిస్తాయి. వీటిని పట్టించుకునే నాథుడు ఉండడు. ప్రజలంతా ఇంటికి వచ్చిన బంధువులతో, అతిథులతో బిజీబిజీగా ఉంటారు. వారికి క్షణం తీరిక ఉండదు. అధికారుల హడావిడి అంతా ఇంతా కాదు. పని ఉన్నా లేకపోయినా వాహనాలపై అటూ ఇటూ తిరుగుతూ కనిపిస్తారు. ప్రజాప్రతినిధులు సరేసరి. ఖరీదైన వాహనాలలో ఖుషీఖుషీగా తిరుగుతుంటారు. ఇంకెవరికి రహదారుల దుస్థితి కనిపిస్తుంది. లక్షల సొమ్ము తీసుకున్న కాంట్రాక్టర్లు నిజమైన పండగ చేసుకుంటారు. పనిచేసే పైసలు తీసుకోవడం ఒక తరహా.. పని అంతంత మాత్రం చేసి మొత్తం దండుకోవడం మరో తరహా. అదిగో అదే జరుగుతుంది.

### పనులయ్యేనా..!

ఈ ఏడాది అక్టోబర్ 10, 11 తేదీల్లో శ్రీ పైడితల్లి అమ్మవారి తొలేళ్ల ఉత్సవం, సిరిమాను సంబరాలు జరుగుతాయి. ఇప్పటికే సెప్టెంబర్ మొదటివారం పూర్తికావచ్చింది. అంటే పట్టుమని నెల రోజులు కూడా లేదు. నగరం పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. మిగిలిన విషయాలను పక్కన పెడితే రహదారుల దుస్థితి అందరికీ తెలిసిందే. నగరం పరిధిలో ఏ రహదారి బాగోలేదు. గుంతలు, గతుకులతో రహదారులు నరకం చూపిస్తోంది. కనీసం శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను రథం తిరిగే ప్రధాన రహదారి పరిస్థితి కూడా అలాగే ఉంది. ఇప్పటికే నగరంలోని ప్రధాన వీధులు అధ్వాన్నంగా ఉన్నాయి. మయూరి కూడలి నుంచి రైల్వే స్టేషన్ మీదుగా వెంకటలక్ష్మి థియేటర్ కూడలి వరకు రహదారి సంగతి సరేసరి. కొన్ని సంవత్సరాలుగా ఈ రహదారి విస్తరణ పనులు సాగుతూనే ఉన్నాయి. ఎప్పటికి పూర్తవుతాయో తెలియదు. గత ఏడాది లక్షలు వెచ్చించి ఈ రహదారి అతుకు పనులు చేశారు. ఈ ఏడాదికి ఆ పనులు కనిపించకుండా పోయాయి. లక్షలు మాత్రం కాంట్రాక్టర్ల పరమయ్యాయి. ఇప్పుడు అదే పరిస్థితి. ఏ వాహనం ఈ దారివెంట వెళ్లలేని దుస్థితి. మరోవైపు అంబటి సత్రం కూడలి నుంచి కొత్తపేట నీళ్లట్యాంకు వరకు అదే పరిస్థితి. ఏళ్ల తరబడి అధ్వాన్నంగానే ఉంది. మరోవైపు సిరిమాను రథం తిరిగే మూడులాంతర్ల కూడలి నుంచి కోట వరకు రహదారి అధ్వాన్నంగానే ఉంది. దీనికి తోడు పోలీసులు రహదారులకు అడ్డంగా గుంతలు తవ్వడం, బారికేడ్లు నిర్మించడం చేస్తారు. వారికదో ఆనందం. సాధారణంగా అతుకు పనులు అయినతరువాత రోడ్డుకు మధ్యలో గుంతలు తీసి కర్రలు పాతి అదొక ఆనందం పొందుతారు. ఇప్పుడు ఇంతవరకు అసలు పనులే మొదలుకాలేదు. పండగ చూస్తే నెల రోజులు మాత్రమే ఉంది. ఇంతవరకు అతుకు పనులకు టెండర్లు కూడా పిలవలేదు. టెండర్లు పిలవకుండానే ఈ పనులు ఇవ్వడం ఆనవాయితీ. ఎవరికి ఇచ్చిన దాఖలాలు లేవు. ఎలాగూ అతుకుపనులే కదా అని పదిరోజుల ముందు ప్రారంభిస్తారేమో. ఎందుకంటే ఇప్పుడే వేసేస్తే నిజం నిగ్గు తేలుతుంది. అందుకనే వారం పది రోజుల ముందు అలా... అలా...వేసేసి గుంపులో గోవింద కింద మమ అనిపిస్తారేమో! దీనివల్ల పనిచేసినట్లు ఉంటుంది.. లక్షల సొమ్ము జేబుల్లోకి వెళతాయి.

### కాంట్రాక్టు వారికే!

కాగా ఎప్పటిలాగే ఈ అతుకుల కాంట్రాక్టు వారికేనేమో! ఎందుకంటే వారే చేయగలరు. వారికే అది చెల్లుతుంది. ప్రతీ ఏడాది ఒక వర్గంవారికే ఈ అతుకుల కాంట్రాక్టు ఇస్తుంటారు. రాజకీయంగా ఆ కాంట్రాక్టర్లకు ఆ పలుకుబడి ఉంది. వారు ఇప్పటికే సిద్ధమైనట్లు తెలిసింది. ఎప్పటిలా అతుకుల రహదారికి హడావిడి సోకు చేసి జేబులు నింపుకుందుకు అన్ని ఏర్పాట్లతో ఉన్నట్లు సమాచారం. పైగా ఈసారి కరోనా ప్రభావం కూడా ఉండదు. గత ఏడాది కరోనా ప్రభావంతో సిరిమాను సంబరాలకు భక్తులను అనుమతించలేదు. ఈసారి పరిస్థితివేరు. భక్తులు బాగానే తరలివస్తారు. నగరంలో పరిస్థితి చూస్తే అయోమయంగా ఉంది. రహదారులు నరకాన్ని తలపిస్తున్నాయి. మరి ప్రజల పరిస్థితి ఏమిటో అగమ్యగోచరమే. ఏమైతేనేం... శ్రీపైడితల్లి అమ్మవారి సంబరాలు కాంట్రాక్టర్లుకి కాసులు కురిపిస్తుంటే ప్రజలకు మాత్రం రహదారులు నరకాన్ని చూపించడం ఖాయమనిపిస్తోంది.



# గురువులపై గురుతర బాధ్యత

## ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన సర్వేపల్లి-ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

## ఘనంగా గురుపూజోత్సవం

విజయనగరం (ప్రభాత వార్త) :



సమాజాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చారని కొనియాడారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 60 వసంతాల గురుపూజోత్సవం జెడ్పి సమావేశ మందిరంలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను, చిట్టి గురువులను ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత స్థానం గురువుదేనని స్పష్టం చేశారు. సమాజాన్ని నడిపించేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. వారు అంకితభావంతో పనిచేయకపోతే వ్యవస్థకు నష్టం వాటిల్లుతుందన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ తన అసమాన ప్రతిభతో ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చారని కొనియాడారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దడమేకాకుండా వారిని సమాజానికి ఉపయోగపడేలా రూపొందించే ఒప్ప కార్యం ఉపాధ్యాయుల చేతుల్లో ఉందన్నారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ దేశానికి దశ, దిశ నిర్ణయించేది ఉపాధ్యాయులేనన్నారు. ఉపాధ్యాయులు కూడా క్రమశిక్షణ పాటిస్తూ, విద్యార్థులకు క్రమశిక్షణను అలవాటు చేయాలని కోరారు. గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, మాట్లాడుతూ ఉపాధ్యాఉలు దేవుడితో సమానమని పేర్కొన్నారు. అందుకే మన పెద్దలు గురువుని బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరులతో పోల్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి డిఇఓ కె.వెంకటేశ్వరరావు, సమగ్ర శిక్ష ఎపిసి డాక్టర్ విఎ స్వామినాయుడు, వయోజన విద్య డిడి కోట్ల సుగుణాకరరావు, జెడ్పి సిఇఓ డాక్టర్ ఎం.అశోక్‌కుమార్, డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌టి తిరుపతినాయుడు, ఎపిఆర్ఎస్‌డబ్ల్యు సొసైటీ సమన్వయకర్త చంద్రావతి, విద్యాశాఖాధికారులు, ఉపాధ్యా సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన జరిగింది.

# పిఎసిఎస్ అద్యక్షులుగా గౌరీశంకరావు

కురుపాం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :



కురుపాం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అద్యక్షులుగా కురుపాం గ్రామం శివ్వన్నపేటకు చెందిన కోదంగొల్లు గౌరీశంకరరావు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ఎంతో నమ్మకంతో ఈ పదవి తనకు ఇచ్చారని ఆమె నమ్మకాన్ని ఒమ్ము చేయనని ఆయన అన్నారు. పిఎసిఎస్‌పై తనకు పూర్తిగా అవగాహన ఉందన్నారు. పూర్తిస్థాయిలో రైతులకు రుణాలు, ఎరువులు అందేవిధంగా చర్యలు తీసుకుంటానన్నారు. ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి సహకారంతో అభివృద్ది చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, ఎంపిటిసి స్వామి, వైఎస్సార్ సిపి అధికార ప్రతినిధి నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ అందవరపు కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ షేక్ అదిల్, జిల్లా కోప్షన్ సభ్యులు నిశార్, మండల కోప్షన్ సభ్యులు జిలాని, వైఎస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దండి!



పార్వతీపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

ప్రేరణ కల్పించండి... సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దండని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు ఉన్నత లక్ష్యాల కోసం పని చేయడమే కాకుండా భావిభారత పౌరులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. సోమవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు గిరిమిత్ర సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను జిల్లా కలెక్టర్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రేరణతోనే తాను ఐఎఎస్ అధికారి కాగలిగానన్నారు. సమాజానికి మార్గదర్శకులుగా, ప్రామాణిక విద్యకు చిరునామాగా ఉపాధ్యాయులు నిలవాలని అన్నారు. ఉన్నత విలువలకు పాఠశాల ప్రదామ సోపానం కావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ సర్వేపల్లి రాదాకృష్ణన్ ఉపాద్యాయ వృత్తికి వన్నె తెచ్చారని ఆయన పేర్కొన్నారు. మహాత్మాగాంధీజీ, రవీంద్రనాద్ ఠాగూర్ వంటి మహనీయులు ఆయన్ను కీర్తించారని అన్నారు. కొన్ని విద్యాసంస్థలలో బాలికల పట్ల వివక్ష, లైంగిక వేదింపులు జరుగుతున్నాయని, అటువంటి సంఘటనలలో ఉపాధ్యాయులు కూడా బాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. జిల్లాలో అటువంటి సంఘటనలు జరగకుండా ఉపాధ్యాయులు నిబద్ధతతో వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అటువంటి కార్యకలాపాలు చోటుచేసుకొనుటకు అవకాశం ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మున్సిపల్ చైర్‌పర్సన్ బి.నాగేశ్వరి, జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి డి.మంజులవీణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె.విజయగౌరి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చేతుల మీదుగా డాక్టర్ హనుమంతరావుకు అవార్డు

నెల్లిమర్ల, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :



మండలంలోని మొయిద విజయరాంపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ జూనియర్ లెక్చిరర్ (తెలుగు) డాక్టర్ మొయిద హనుమంతరావు సోమవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డును అందుకున్నారు. విజయవాడలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా డాక్టర్ హునమంతరావును ఘనంగా సత్కరించి అవార్డును , ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి: ఎమ్మెల్యే



బొబ్బిలి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

ఉపాధ్యాయులు సేవలు వెలకట్టలేనివని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పల నాయుడు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బొబ్బిలి మండలంలో వివిద పాఠశాలలో పనిచేసి ఉత్తమ సేవలు అందజేసిన మూడడ సత్యనారాయణ,ఫరహత్ భాను,ఎం శ్రీనివాసరావు, ఎన్ శారద పివిఎల్ఎన్ సత్తిబాబు, ఎ సత్యంనాయుడు ,ఉపాద్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలు కొనియాడారు.కార్యక్రమంలో వైసిపి మండలపార్టీ అద్యక్షుడు శంబంగివేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణరావు,ఎంపిడిఓ అల్లుభాస్కరావు, ఎంఇఓ లక్ష్మణరావు,తదితరులు పాల్గొన్నారు.

# తప్పుదోవ పట్టించే మాటలెందుకు!

గజపతినగరం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :



ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అసలు విషయాన్ని తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడుతున్నారని టిడిపినేత, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.ఎ.నాయుడు అన్నారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా విషయంలో ఎమ్మెల్యే తన బినామీల పాత్రపై స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక, ఆమె భర్త బెల్లాన త్రినాథ్, వలంటీర్లు సతీష్, గణపతి బ్యాంకు అకౌంట్లులలో 2.80 కోట్లు జమ కావడం నిజం కాదా? అని ప్రశ్నించారు. బెల్లాన త్రినాద్ అకౌంట్‌లో ఒకేరోజు కోటి రూపాయల మొత్తం గరుడబిల్లి స్వీపర్ ప్యాక్టకీ కాంట్రాక్టర్ జమ చేసినట్లు తమ వద్ద ఆధారాలున్నాయన్నారు. ఎమ్మెల్యే అప్పలనర్సయ్య అకౌంట్లతో తమకేమి పని లేదన్నారు. వాస్తవాలు బయటపెడితే రాజకీయ లబ్ది అనడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలో గంజాయి విచ్చలవిడిగా సరఫరా అవుతుందని, ఎమ్మెల్యేకు ఈ విషయం పట్టదా? అని ప్రశ్నించారు. టిడిపి హయాంలో ఇసుక ఫ్రీ అన్న విషయం తెలియదా అన్నారు. మీ క్వారీ పక్కనున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఎలా వచ్చాయన్నారు. తమ అదినేత చంద్రబాబునాయుడు, నారాలోకేష్‌పై మాట్లాడే స్థాయి అప్పలనర్సయ్యకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గంట్యాడ శ్రీదేవి, మాజీ జడ్పీటీసీ బండారు బాలాజీ, పి.వి.వి.గోపాలరాజు, అటా్టడ లక్ష్మనాయుడు, మైథిలీ ప్రియాంక, ప్రదీన్ గోవింద తదితరులు పాల్గొన్నారు.

# గురువు వ్యక్తి కాదు శక్తి!

శృంగవరపుకోట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :



గురువు ఒక వ్యక్తి కాదు ఒక శక్తి అని ఎస్.కోట కాలపర్తి ఆసుత్రి అదినేత డాక్టర్ పి.వరలక్ష్మి తెలిపారు. సోమవారం ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మండలంలోని భవానీనగర్ గ్రామంలో డివిఎల్ స్కూల్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ వరలక్ష్మి మాట్లాడుతూ ఒక విద్యార్థికి గురువు అందించిన జ్ఞానం క్రమశిక్షణ ప్రభావం ఎప్పటికీ చెరిగిపోదన్నారు. అలాగే విద్యాబుద్దులను నేర్పించి బతుకు తెరువును కల్పించే గురువులకు మనం నిత్యం నమస్కరించాలన్నారు. అంతేకాకుండా అందరి కన్నా ముందు తల్లింద్రులను ప్రధమ గురువులుగా బావించి ర్పతీ ఒక్కరూ రుణం తీర్చుకోవాల్సిన బాద్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాదాకృష్ణన్ చిత్రపట్టానికి ఆమె పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ ఉపాధ్యాయులు డాక్టర్ వరలక్ష్మికి శాలువతో సత్కరించి ఉపాద్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివీఎల్ స్కూల్ ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్, డివిఎల్ స్కూల్ యాజమాన్యం కొలపర్తి రాజేంద్రప్రసాద్, పిఆర్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం వార్త

# ట్రాక్టర్ ఢీ విద్యార్థికి తీవ్ర గాయాలు

సాలూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :



సాలూరు పట్టణ పరిధిలో ఉన్న గుమడాం సమీపంలో ట్రాక్టర్ ఢీ కొనగా ఒక విద్యార్థికి తీవ్రగాయాలు అయిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సోమవారం ఉదయం రోడ్డుపై వెళుతున్న ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న చిగురుకోట హరీష్ అనే విద్యార్థిని ట్రాక్టర్ వెనుక నుంచి వేగంగా ఢీ కొట్టి యువకుని నడుమపై నుంచి వెళ్ళిపోయింది. దీంతో ఆ యువకుడికి తీవ్ర గాయాలు అవ్వగా అక్కడ ఉన్న స్థానికులు హుటాహుటీన పట్టణ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అందించిన వైద్యులు విజయనగరం ఆసుపత్రికి రిఫర్ చేయగా 108 వాహనంలో కుటుంబ సభ్యులు ఆ విద్యార్థిని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు ఎన్నుముకకు తీవ్రగాయాలయ్యాయని చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. పట్టణ పోలీస్టేషన్‌లో ఆ యువకుడి తల్లి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

# ఉత్తమ చిట్టిగురువుగా కలెక్టర్ చేతులుమీదుగా అవార్డు

బాడంగి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన కొయ్యాన జ్యోతి, స్థానిక ఉన్నత పాఠశాలలో ఎనిమిదోతరగతి చదువుకుంటూ... ఇటీవల విజయనగరం జిల్లా చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం చిట్టి గురువులలో భాగంగా 12 మంది నిరక్షరాస్యులకు ప్రాథమిక జ్ఞానం నేర్పించడంలో తనవంతు కృషి చేస్తోంది. దీనిని గుర్తించిన మండల లిటరసీ ఆఫీసర్ రవిబాబు జిల్లా అవార్డుకు తన పేరు సూచిస్త తన బోదిస్తున్న చిత్రాలను పంపించారు. జిల్లా యంత్రాంగం వాటిని పరిశీలించి జ్యోతిని జిల్లా ఉత్తమ చిట్టిగురువుగా ఎంపిక చేశారు. సోమవారం నాడు ఉపాధ్యాయదినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులకు అవార్డు ప్రదానోత్సవం నిర్వహిస్తున్న సందర్భంగా ఉపాధ్యాయులతో పాటుగా చిట్టి గురవు జ్యోతి కూడా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్తయ్యేంతవరకు ఇలాగే స్పూర్తిని కొనసాగిస్తానని జ్యోతి ఈ సందర్భంగా తెలియజేశారు. పాఠశాల ప్రదానోపాద్యాయులు త్రినాథరావు, ఉపాద్యాయ సిబ్బంది, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, స్నేహితులు అందరూ జ్యోతికి అబినందనలు తెలియజేశారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



గరివిడి, సెప్టెంబర్ 5 ప్రబాతవార్త :

గరివిడిలో ఉపాద్యాయ దినోత్సవ వేడుకలు వేఉకగా జరిగాయి. ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి వారి సేవల్ని అతిథులు కీర్తించారు. తమ టీచర్లకు సన్మానించి విద్యార్థులు గురుభక్తిని చాటుకున్నారు. మాజీ రాష్ట్రపతి, ఉత్తమ గురువర్యులు సర్వేపల్లి రాదాకృష్ణన్ జన్మదిన వేడుకలు, ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు మండలంలో ఘనంగా జరిగాయి. మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ గొర్లె బాస్కరరావు, మండల విద్యాశాఖాధికారి పి.రామారావుల ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఉత్తమ గురువులైన బండి చంద్రరావు ఎం.మోహనరావు, వి.రాంబాబు, ఎం.నారాయణరావు, బి.రమాదేవి, డి.రమణ, కె.హరిప్రియలకు ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు దుశ్శాలువతో సత్కరించి వారి సేవల్ని కొనియాడారు. ఆదర్శమూర్తులు, ఉత్తమ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులిన వారు కీర్తించారు. ఈ కార ్యక్రమంలో మీసాల విశ్వేశ్వరరావు, ఎంపిడిఓ గొర్లె బాస్కరరావు, ఎంఇఓ పి.రామారావుతో పాటు అధికారులు, ప్రజాపతినిధులు పాల్గొన్నారు. గరివిడి సెయింట్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల వద్ద సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ అనిల్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి.రమణ తదితరులు పాల్గొన్నారు. ఓం శాంతి భవనం వద్ద ఉపాధ్యాయులు యజ్జిపురపు సత్యం, వి.వి.ఎస్.ఎన్.గుప్తా, పి.కుమార్, రమణమూర్తి, జమ్ముమహలక్ష్మినాయుడు తదితరులకు ఓంశాంతి ఇన్‌చార్జి లత సత్కరించి జ్ఞాపకను అందించారు. తాటిగూడ ఉన్నత పాఠశాల వద్ద రిటైర్డ్ హెచ్.ఎం డి.ఇ.వి సత్యనారాయణకు ఉపాద్యాయులు సత్కరించారు. ఈ కార్యక్రమం సత్యశ్రీనివాస్, దనుంజయ్, జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ విగ్రహానికి విరాళం!

పూసపాటిరేగ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :



మండలంలోని లంకలపల్లి పాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగారురాజు 15 వేల రూపాయలు విరాళం లంకలపల్లి పాలెం గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ వినయ్ కుమార్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టీచర్స్‌డే!

రామభద్రపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని ఎంపిడిఓ కార్యాలయంలో సర్వేపల్లి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యమ్రంలో ఎంపిడిఓ, ఎంఇఓ, ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు భర్తడే వేడుకలు

కొత్తవలస, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :



మండలంలోని తుమ్మికాపల్లి గ్రామంలో ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ వి.హరికుమార్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పుట్టిన రోజు సందర్భంగా కంటకాపల్లి సర్పంచ్ మదిన అప్పలరాము, లక్ష్మి దంపతులు, మదిన ప్రకాష్ ఆర్థిక సహాయంతో 32 మంది ఒంటరి వృద్దులకు వస్త్రాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్‌కట్ చేసి ట్రస్టులో ఉన్న వృద్దులకు పంచిపెట్టారు. 32 మంది వృద్దులు మజ్జి శ్రీనివాసరావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో ప్రజలు మన్నన పొందుతూ సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు. ముఖ్య అతిథి అయినటువంటి మదిన అప్పలరాం మాట్లాడుతూ అన్నయ్య చిన్నశ్రీను పుట్టిన రోజు వేడుకలు ఇలా జరుపుకోవడం మాకు చాలా ఆనందంగా ఉందని అన్నయ్య ప్రతీ పుట్టిన రోజు వేడుకలు కూడా ఇలాగే చేస్తానని మాటల్లో కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు జాయింట్ సెక్రటరీ డాక్టర్ రవి, కోశాధికారి వి.శ్రావణకుమార్, తూరుబిల్లి గోవిందా, తరుబిల్లి దేముడు, గుమ్మడి సూరిదేముడు, శానపతి వెంకటరమణ, ట్రస్టు సభ్యులు గోవిందరావు, నగేష్, దర్మ తదితరులు పాల్గొన్నారు.

6-9Pg10:Layout 1 9/6/22 12:25 AM Page 1



# చాహల్, పంత్‌లపై వేటు తప్పదా?



దుబాయ్: ఆసియాకప్‌ను ఎనిమిదోసారి ముద్దాడాలన్న లక్ష్యంతో డిఫెండింగ్ చాంపియన్ హోదాలో ప్రవేశించిన భారత్‌కు ఆదివారం పాక్‌జట్టుతోజరిగిన మ్యాచ్ మంచి గుణపాఠం అయింది. సూపర్ ఫోర్‌లోభాగంగా పాకిస్థాన్‌తోజరిగినపోరులో భారత్ ఐదువికెట్లతేడాతో ఓడిపోయింది. పేలవమైన బౌలింగ్, ఫీల్డింగ్ భారత్ విజయాన్ని దూరం చేసాయి. ఫైనల్ ఆశలు సజీవంగా ఉండాలంటే భారత్ తన తదుపరి రెండుమ్యాచ్‌ల్లోను విజయాలు సాధించాల్సి ఉంది. ఈ క్రమంలో

## నేడు శ్రీలంకతో భారత్ అమీతుమీ

దుబాయ్ వేదికగా మంగళవారం శ్రీలంకతో భారత్ తాడోపేడో తేల్చుకోనుంది.

ఆఫ్ఘనిస్తాన్‌పై విజయంతో శ్రీలంక సూపర్‌నాలుగు పాయింట్లపట్టికలో అగ్రస్థానంలో ఉంది. భారత్‌ఫైనల్ ఆశలు సజీవంగా ఉండాలంటే భారత్ ఈమ్యాచ్‌లో తప్పక నెగాల్సి నపరిస్థితులున్నాయి. పాక్‌తోజరిగిన మ్యాచ్‌లో ఘోరంగా విఫలం అయిన రిషబ్‌పంత్, యుజువేంద్రచాహల్‌లను పక్కనపెట్టే అవకాశంఉంది. వీరిస్థానాల్లో దినేశ్ కార్తీక్, అక్షర్‌పటేల్‌లను బరిలోకిదింపే ఛాన్స్ లేకపోలేదు. పటేల్‌స్థానంలో రవిచంద్రన్ అశ్విన్‌ను కూడా దించవచ్చు. అశ్విన్‌ను తీసుకుంటే మాత్రం భారత్ బ్యాటింగ్‌లో ఎడమచేతి బ్యాటర్ ఉండడు. దాంతో చాహల్‌స్థానంలో అశ్విన్‌కంటేకూడా అక్షర్ పటేల్‌ను తీసుకునే అవకాశంఉంది. ఇక ఓపెనర్లు రాహుల్ రోహిత్‌లు ఫామ్‌లోకి రావడం కోహ్లీ నిలకడ చూపిస్తుండటం భారత్‌కు కలిసొచ్చే అంశాలు. అదే సమయంలో శ్రీలంకను తక్కువగా అంచనావేయడానికి వీలులేదు. టోర్నీని దారుణంగా ప్రారంభించినా జట్టు తర్వాతపుంజుకుంది. టీమ్‌లో ఆల్‌రౌండర్లు ఉండటం ఆజట్టుకు కలిసొచ్చే అంశం. 8వ వరుసవరకూ బ్యాటింగ్‌చేసే సత్తా ఉంది. అదే ఆజట్టుకు బలం. ఓపెనర్లు నిసంక, కుశాల్ మెండిస్‌లు ఫామ్‌లోఉన్నారు. మిడిలార్డర్‌లో అసలంక మాత్రమే పరుగులకోసం ఇబ్బందిపడుతున్నాడు. గుణతిలక, కెప్టెన్ షనక, రాజపక్స ఇలా అందరూ తమదైన రోజున ఎంటిచేత్తో మ్యాచ్‌ను గెలిపించగలరు. ఆల్‌రౌండర్లుహసరంగ, కరుణరత్నే ఇటు బౌలింగ్ అటు బ్యాటింగ్‌లతో కీలకంగా ఉంటారు. వీరిప్రధాన సమస్య అనుభవ లేమి. భారత్ ఎట్టిపరిస్థితుల్లోను శ్రీలంకను తక్కువ అంచనా వేయడానికివీలులేదు. టి20ల్లో ఈరెండు జట్లు ఇప్పటివరకూ 25సార్లు పోటీపడ్డాయి. అందులో భారత్ 17సార్లు గెలిచింది. ఏడుసార్లు శ్రీలంక గెలిస్తే ఒక మ్యాచ్ రద్దయింది. ఇక మంగళవారం జరిగే మ్యాచ్‌లో టీమిండియాలో రోహిత్‌శర్మతోపాటు రాహుల్, కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, హార్ధిక్ పాండ్యా, దీపక్‌హుడా, దినేశ్‌కార్తీక్, అక్షర్‌పటేల్/అశ్విన్, భువనేశ్వర్‌కుమార్, రవిబిష్ణోయ్, అర్ష్‌దీప్‌సింగ్‌లుంటారు.



## పంత్, పాండ్యాలకు రోహిత్ క్లాస్

దుబాయి: ఆసియాకప్ 2022 సూపర్‌ఫోర్ దశ మ్యాచ్‌ల్లో ఆదివారం భారత్‌పాక్‌జట్లు మధ్యజరిగిన హోరాహోరీపోరులో టీమిండియా బౌలర్లుచేసిన తప్పిదాల కారణంగా పాక్‌కు విజయం లభించింది. గ్రూప్‌దశలో రోహిత్‌సేన చేతిలో ఎదురైన పరాభవానికి పాక్‌ప్రతీకారంతీర్చుకుంది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి పాక్ ఆహ్వానంతో తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ కోహ్లీ 60 అర్ధసెంచరీతోరాణించడంతో నిర్ణీత ఏడు వికెట్ల నష్టానికి 181 పరుగులుచేసింది. ఓపెనర్లు రోహిత్‌శర్మ 28, కెఎల్‌రాహుల్ 28పరుగులతో ఇన్నింగ్స్‌కు పటిష్టమైన పునాదివేసారు. అయితే మధ్యలో రిషబ్‌పంత్ 14 పరుగులుచేసాడు. హార్ధిక్ పాండ్యా అనవసర తప్పిదాలకారనంగా భారత్ భారీ స్కోరుచేసే ఛాన్స్ చేజార్చుకుంది. పంత్ అనవసర రివర్స్ స్వీప్‌కు యత్నించి వికెట్‌ను సమర్పించుకోగా హార్ధిక్ షార్ట్‌బంతిని సరిగ్గా ఆడలేక సులువైన క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. నిర్లక్ష్యపు షాట్ ఆడిన పంత్‌పై విరుచుకుపడిన రోహిత్ మ్యాచ్‌సందర్భంగా హార్ధిక్‌తోనూ వాగ్వాదానికి దిగాడు. పంత్‌పై డ్రస్సింగ్‌రూమ్‌లో ఎగిరెగిరిపడిన రోహిత్ బ్యాటింగ్‌కు వెళ్లేముందు హార్ధిక్‌తోనూ వాదించినట్లు లైవ్‌లోకనిపించింది. రోహిత్ వీరిద్దరిపై ఆగ్రహం వ్యక్తంచేసిన విడియోలు ప్రస్తుతం నెట్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. పంత్ రోహిత్‌క్లాస్ పీకుతుంటే సంజాయిషీ చెప్పుకునే ప్రయత్నంచేయగా హార్ధిక్‌మాత్రం రోహిత్‌కు ఎదురుసమాధానం చెపుతున్నట్లు విడియోలో కనిపించింది. నువ్వేంటి నాకుచెప్పేది అన్నట్లుగా హార్ధిక్ హావభావాలున్నాయి. దీనితో వీరిద్దరిమధ్య ఏదోజరుగుతుందని నెటిజన్లు ట్వీట్లు పెంచారు. ఐపిఎల్‌లో హార్ధిక్‌ముంబై ఇండియన్స్‌ని వదిలి వెళ్లడానికి కూడా రోహిత్ కారణమని పాండ్యా అభిమానులు అంటుంటారు. పాక్‌తో మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలం అయిన హార్ధిక్ బౌలింగ్‌లోనూ దారుణంగా నిరాశపరిచాడు. నాలుగు ఓవర్లలో ఒక వికెట్‌తీసి 44 పరుగులు ఇచ్చాడు. గ్రూప్‌దశలో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో పాక్‌ను ఒంటిచేత్తో మట్టికరిపించిన హార్ధిక్ ఈమ్యాచ్‌లో టీమిండియా ఓటమికి పరోక్షంగా కారణమయ్యాడు.

### తన వివాదాస్పద గురువుకు
## దాదా టీచర్స్‌డే విషెస్




కోల్‌కతా: టీమిండియా మాజీ కెప్టెన్‌ప్రస్తుత బిసిసిఐ బాస్ సౌరవ్ గంగూలీ టీచర్స్‌డే సంద ర్భంగా తన క్రికెట్ గురువులకు శుభాకాంక్షలు తెలిపారు. తనకు ఇష్ట మైన గురువులు అంటే తనకు కోచ్‌లుగా పని చేసిన వారిని గుర్తుచేసు కుంటూ దాదా ఫేవరేట్ టీచర్ అనే విడియోను షేర్‌చేసాడు. టీచర్స్‌డే సందర్భంగా దాదా స్మరించుకున్నవారిలో ఆతని చిన్ననాటికోచ్ దివంగత దెబోమిత్రా, తన ఇష్టమైన కోచ్ జాన్‌రైట్, టీమిండియాను అత్యంత విజయవంతమైన కోచ్ గ్యారీ కిర్‌స్టన్, అలాగే టీమిండియా వివాదాస్పద కోచ్‌గ్రెగ్‌చాపెల్‌లకు టీచర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు.

గంగూలీ గుర్తుచేసుకున్న నలుగురు కోచ్‌ల్లో గ్రెగ్‌చాపెల్ పేరునుప్రస్తావించడం ఆసక్తికరంగా మారింది. చాపెల్ టీమిండియా కోచ్‌గాపనిచేస్తున్న కాలంలో దాదాను ఎంతో ఇబ్బందిపెట్టాడు. ఓదశలో కోచ్‌మాటలు విని దాదాను జట్టునుంచి కూడా తప్పించారు. చాపెల్‌కారణంగా టీమిండియాలో విభేదాలు రచ్చకెక్కాయి. ఆటగాళ్లు రెండుగ్రూపులుగా విడిపోయి గంగూలీ, చాపెల్‌గ్రూపులుగా మారారు. ఆటనుగాలికొదిలేసిన సందర్భాలున్నాయి. ఈనేపథ్యంలో గంగూలీ చాపెల్‌పేరును ప్రస్తావిస్తూ టీచర్స్‌డే విషెస్ చెప్పడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## ద్రవిడ్ మేనేజ్‌మెంట్ వెరీపూర్
### పాక్ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ ఆగ్రహం




దుబాయ్: టీమిండియా మేనేజ్‌మెంట్‌పై పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షోయబ్ ఆగ్రహం వ్యక్తంచేసాడు. ద్రవిడ్ నేతృత్వంలోని టీమిండియా మేనేజ్‌మెంట్‌కు జట్టు ఎంపిక కూడా చేతకావడంలేదని అసహనం వ్యక్తంచేసాడు. అసలు భారత్ తుది జట్టులో ఆడే ఆటగాళ్లపై తుదినిర్ణయం తీసుకోవాలని, భవిష్యత్తులో ఎలాంటి కాంబినేషన్‌ను కొనసాగించాలనుకుంటున్నారనే విషయం తెలియజేయాలన్నాడు. జట్టు ఎంపికలో ఇంత గందరగోళం ఏమిటని మండిపడ్డాడు. జట్టు ఎంపికలో రోహిత్‌సేన ఇంత గందరగోళానికి ఎందుకు గురవుతున్నదో అర్థం కావడంలేదని షోయబ్ పేర్కొన్నాడు. ముందుగా భారత్ తమ తుదిజట్టులో ఎవరిని ఆడించాలనుకుంటుందున్న అంశంపై స్పష్టంగా ఉండాలన్నాడు. భవిష్యత్తు ఆటగాడు ఎవరు రిషబ్‌పంత్, దినేశ్ కార్తీక్, దీపక్ హుడా, రవిబిష్ణోయ్‌లలో ఎవరిని కొనసాగించాలనుకుంటున్నారు ముందుగా తుదిజట్టును ఎంపికచేయండి ఎందుకంటే భారత్ జట్టు ఎంపిక గందరగోళంగా ఉంది. అసలు టీమ్ మేనేజ్‌మెంట్ ఎందుకింత అయోమయంలో ఉందంటూ ప్రశ్నలు గుప్పించాడు. సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో ఓడిన భారత్ ఫైనల్‌కు చేరాలంటే శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్‌లతో తప్పకుండా గెలవాలి. గెలవడమే కాకుండా మెరుగైన రన్‌రేట్ సాధించాలన్నది గుర్తుంచుకోవాలని అక్తర్ పేర్కొన్నాడు.

## టైటిల్ స్పాన్సర్‌షిప్ సాధించిన 'మాస్టర్‌కార్డ్'




న్యూఢిల్లీ: బిసిసిఐ ఆధ్వర్యంలో స్వదేశంలో జరిగే జాతీయ, అంతర్జాతీయ క్రికెట్‌మ్యాచ్‌ల టైటిల్ స్పాన్సర్‌షిప్ హక్కులను గ్లోబల్ పేమెంట్స్ అండ్ టెక్నాలజీ కంపెనీ మాస్టర్‌కార్డ్ సాధించింది. ఈమేరకు బిసిసిఐ సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఇప్పటివరకూ బిసిసిఐ టైటిల్ స్పాన్సర్‌గా ప్రముఖ డిజిటల్ చెల్లింపులసంస్థ పేటిఎం కొనసాగింది. అయితే పేటిఎం తప్పుకోవడంతో మాస్టర్‌కార్డ్ ఆ స్థానాన్ని భర్తీచేయనుంది. పేటిఎం అభ్యర్థనమేరకే బిసిసిఐ టైటిల్ స్పాన్సర్ హక్కులను మాస్టర్ కార్డ్‌కు మళ్లించింది. ఈ డీల్‌కు సంబంధించిన ఒప్పంద ప్రక్రియ మొత్తంపూర్తిచేసినట్లు బిసిసిఐ వెల్లడించింది. కాగా బిసిసిఐ 2015లో పేటిఎంతో నాలుగేళ్లకుగాను 203 కోట్లకు ఒప్పందం చేసుకుంది. నాటినుంచి భారత్‌లోఆడే దేశవాళీ, అంతర్జాతీయమ్యాచ్‌లకు పేటిఎం టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించింది. ఈనెల స్వదేశంలో ఆస్ట్రేలియాతోజరిగే మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌నుంచి మాస్టర్‌కార్డ్ బిసిసిఐ కొత్త టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తుంది. బిసిసిఐ మాస్టర్‌కార్డ్‌ల మధ్య ఒప్పందం 2023 మార్చి వరకూ కొనసాగుతుందని బిసిసిఐ తన ప్రకటనలో వివరించింది.

## ఒక్కరోజులో ఐటి రంగానికి రూ.225కోట్ల నష్టం

ముంబై, సెప్టెంబరు 5: ఇండియన్ సిలికాన్ వ్యాలీకి కొత్త కష్టాలు వచ్చాయి. ప్రస్తుతం ఇది ఐటి కంపెనీలకు ఆందోళన కలిగిస్తున్నాయి. కరోనా తర్వాత కోలుకుంటున్న తరుణంలో ఇబ్బందులపై ఆవేదన చెందుతున్నాయి. గత వారం బెంగళూరులో కురిసిన భారీ వర్షాల కారణంగా ట్రాఫిక్ స్తంభించిన విషయం మనందరికీ తెలిసిందే. కానీ ఈ వర్షాలు ఐటి కంపెనీలకు ఒక్కరోజే ఏకంగా కోట్లలో నష్టం వచ్చింది. దీనిపై ఐటి కంపెనీల సంఘం కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైకి లేఖ రాసింది. బెంగళూరులో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తమ ఉద్యోగులు విధులకు ఆలస్యంగా వచ్చారని ఐటి కంపెనీలు తమ లేఖలో తెలిపాయి. ఉద్యోగులు తమ ఇళ్ల నుంచి కార్యాలయాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ కారణంగా విలువైన పనిగంటలు వృధా అయ్యాయని వెల్లడించాయి. అలా తమకు రూ.225 కోట్ల నష్టం వచ్చిందని ఐటి కంపెనీలు పేర్కొన్నాయి. ముఖ్యంగా బెంగళూరులో ఓఆర్‌ఆర్ రోడ్డులో మౌలిక వసతులు అధ్వాన్నంగా ఉన్నాయని, దీంతో కార్యాలయానికి వచ్చే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రభుత్వానికి తమ గోడును కంపెనీలు వెల్లబుచ్చాయి. ప్రస్తుతం విపరీతమైన వృద్ధిని సాధిస్తున్న బెంగళూరు మౌలిక సదుపాయాల సామర్థ్యంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ప్రాంతంలో గణనీయంగా పెట్టుబడులు పెట్టిన కంపెనీలకు నష్టాలు రాకుండా మౌలిక సదుపాయాలను మెరుగుపరచాల్సి న అవసరం ఉందని కంపెనీలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఐటి కంపెనీలతో సహా అన్ని కంపెనీలకు ఆర్థికంగా నష్టం వాటిల్లకుండా చూడడం ప్రభుత్వ కర్తవ్యమని, తద్వారా బెంగళూరు నగరం, రాష్ట్ర ప్రతిష్ట దెబ్బ తినకుండా చూడాలని



లేఖలో టెక్ కంపెనీలు కోరడం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర రాజధానిలో వర్షాలు, నీరు నిలిచిపోవడం కారణంగా జరిగిన నష్టాలు, పరిహారంపై చర్చిస్తామని కర్ణాటక ముఖ్యమంత్రి తెలిపారు.

## సందిగ్ధంలో షాపూర్‌జీ పల్లోంజీ మేనేజ్‌మెంట్

ముంబై, సెప్టెంబరు 5: టాటా గ్రూప్ మాజీ చైర్మన్ సైరస్ మిస్త్రీ కారు ప్రమాదంలో దుర్మరణం చెందడం భారత్ వ్యాపార రంగంలో విషాదాన్ని మిగిల్చింది. మిస్త్రీమరణంతో 157 యేళ్ల చరిత్ర, ఎన్నో బిలియన్ డాలర్ల ఆదాయం ఉన్న షాపూర్జీ పల్లోంజీ (ఎస్పీ) గ్రూప్ భవిష్యత్‌పై



నీలి నీడలు కమ్ముకున్నాయి. సైరస్‌తండ్రి ఈ గ్రూప్ సిఇఒ పల్లోంజీ మిస్త్రీ గత జూన్ చివర్లో మరణించారు. 'దిఫాంటమ్ ఆఫ్ బాంబే హౌస్'గా ఆయన ఎంతో పేరు గడించారు. ఇప్పుడు పల్లోంజి చివరి వారసుడైన సైరస్ కూడా మృతి చెందడంతో ఈ గ్రూప్ బాధ్యతలు ఎవరు తీసుకుంటారన్నది చర్చనీయాంశమైంది. 1865లో సైరస్ ముత్తాత సీనియర్ పల్లోంజి మిస్త్రీ స్థాపించిన 30 బిలియన్ డాలర్లవిలువైన ఎస్పీ కంపెనీకి టాటా గ్రూప్‌లో 18.6 శాతం వాటా ఉంది. అక్టోబరు 2016లో టాటా గ్రూప్‌తో జరిగిన బోర్డు తిరుగుబాటులో సైరస్ మిస్త్రీని గ్రూప్ చైర్మన్‌గా తొలగించిన తర్వాత మిస్త్రీ, టాటా మధ్య గొడవ భారతదేశంలో అతిపెద్ద కార్పొరేట్ వైరాన్ని రేకెత్తించింది. సైరస్ పర్యవేక్షణలో టాటా గ్రూప్ 12.5 శాతం వృద్ధి చెందింది. కానీ అప్పులు రూ.1.89 లక్షల కోట్ల నుంచి రూ.2.29 లక్షల కోట్లకు పెరిగింది. మరోవైపు రియల్ ఎస్టేట్, కన్స్యూమర్ గూడ్స్, సౌర విద్యుత్, ఇంజినీరింగ్, నిర్మాణ రంగాల్లో 50 కంటే ఎక్కువ దేశాల్లో విస్తరించిన ఎస్‌పి కంపెనీలో 50వేల మందికిపైగా ఉద్యోగులు ఉన్నారు. డిసెంబర్ 2012లో టాటా గ్రూప్‌కు చైర్మన్‌గా నియమితులైనప్పటి నుంచి సైరస్ తన కుటుంబ వ్యాపార కార్యకలాపాలకు దూరంగా ఉన్నారు. వాటిని తన అన్న షాపూర్ మిస్త్రీకి అప్పగించారు. 2019 చివరి నుంచి ఎస్‌పి గ్రూప్‌లో పలు మార్పులు వచ్చాయి. షాపూర్ కుమారుడు 26యేళ్ల పల్లోన్ గ్రూప్ హోల్డింగ్ కంపెనీ బోర్డులోకివచ్చారు. ఆయన కుమార్తె తాన్య గ్రూప్ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యకలాపాలను నిర్వహిస్తోంది.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 104 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 126 |
| విత్ స్కిన్ | (with skin) | 183 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 208 |

## సేవల రంగంలో అత్యధిక ఉపాధి !

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: ప్రస్తుత యేడాది ఆగస్టులో భారత సేవా రంగం కార్యకలాపాలు ఊపందుకున్నాయి. అంతకుముందు జులైలో నాలుగు నెలల కనిష్టానికి పడిపోయిన తర్వాత గత నెలలో సేవల రంగం బలంగా పుంజుకుందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ సూచి (పిఎంఐ) వెల్లడించింది. కొత్త ఆర్డర్లు గణనీయంగా పెరగడం, వ్యాపార కార్యకలాపాలు పుంజుకోవడం వంటి పరిణామాలతోనే సేవా రంగం వేగవంతంగా పుంజుకుందని, ఆగస్టు పిఎంఐ సూచి 55.5 పాయింట్ల నుంచి 57.2 పాయింట్లకు పెరిగిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా పేర్కొంది. ముఖ్యంగా సమీక్షించిన నెలలో సేవల రంగానికి ఇన్‌పుట్ ఖర్చుల భారం తగ్గిపోవడంతో 14 యేళ్లలోనే అత్యధిక ఉద్యోగ అవకాశాలను కల్పించిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా నివేదిక పేర్కొంది. సాధారణంగా పిఎంఐ సూచి 50కి పైగా నమోదైతే వృద్ధిగానూ, 50కి దిగువన నమోదైతే క్షీణతగాను పరిగణిస్తారు. కొత్త వ్యాపారంలో లాభాలు, డిమాండ్ మెరుగుపడడం, ఉద్యోగాలు పెరగడంతో పిఎంఐ సూచి గణనీయంగా నమోదైందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొల్యానా డి లిమా అన్నారు. తొలి త్రైమాసికంలో భారత సేవా కార్యకలాపాలు బాగా పెరిగాయి. జులైలో నెమ్మదించిన తర్వాత తిరిగి విస్తరణను వేగవంతం చేశా యి. కరోనాపరిస్థితులు లేకపోవడం, మార్కె ట్ సానుకూలత కారణంగా కొత్త వ్యాపారాల్లో వృద్ధి మద్దతిచ్చిందని డి లిమా వివరించారు. ముఖ్యంగా రవాణా, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్, ఫైనాన్స్ అండ్ ఇన్సూరెన్స్ పరిశ్రమల్లో కొత్త వ్యాపారం వేగంగా వృద్ధి చెందినందని లిమా వెల్లడించారు.


## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, సెప్టెంబరు 5: దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సోమవారం ప్రతికూల పవనాలు వీస్తున్నప్పటికీ, దేశీయ మార్కెట్ సూచీలు మాత్రం రాణించడం విశేషం. ఆసియా-పసిఫిక్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఐరోపా సూచీలు కూడా సోమవారం ప్రతికూలంగానే ట్రేడవుతున్నాయి. ఆగస్టులో దేశంలో సేవా రంగ కార్యకలాపాల్లో బలమైన వృద్ధి నమోదైనట్లు గణాంకాలు వెల్లడించాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో సెన్సెక్స్ 58,814.08 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 442.65 పాయింట్లు పుంజుకొని 59,245.98 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,546.45 పాయింట్ల వద్ద ప్రారంభమైన చివరికి 126.35 పాయింట్లు పెరిగి 17.665.80పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.78 వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, ఐటిసి, ఎన్‌టిపిసి, రిలయన్స్, టాటాస్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎల్‌అండ్‌టి, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, కోటక్ మహీంద్రా బ్యాంకు, టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు పుంజుకున్నాయి. నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, విప్రో, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు క్షీణించాయి. ఉత్తరప్రదేశ్‌లో 4.1 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ ప్రాజెక్టును సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ కైవసం చేసుకుంది. దీంతో ఈ షేరు 4.98శాతంపెరిగి రూ.107.45వద్ద నిలిచింది.



## బులియన్ మార్కెట్ కళకళ

ముంబై, సెప్టెంబరు 5: బులియన్ మార్కెట్‌లో బంగారం ధర సోమవారం 100 నుంచి 110 మేర పెరిగింది. రెండు రోజులుగా స్థిరంగా కనిపించిన పసిడి ధర, ఇక పరుగులు పెట్టేలా కనిపిస్తోంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.100, 24 క్యారెట్ల ధర రూ.110 మేర పెరిగింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,360, 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాముల ధర రూ.51,660కు చేరింది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,750, 24 క్యారెట్ల ధర రూ.51 వేలు, ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.46,900, 24 క్యారెట్ల ధర రూ.51,160గా నమోదైంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.46,750, 24 క్యారెట్ల ధర రూ.51వేలుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.46,800, 24 క్యారెట్ల ధర రూ.51,050, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,750, 24 క్యారెట్ల ధర రూ.51,000గా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.46,750, 24 క్యారెట్ల ధర రూ.51వేలుగా పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,780, 24 క్యారెట్ల ధర రూ.51,030ల మేర పలుకుతోంది. లక్నోలో 22 క్యారెట్ల ధర రూప.46,900, 24 క్యారెట్ల ధర రూ.51,160, కోయంబత్తూర్‌లో 22క్యారెట్ల ధర రూ.47,360, 24 క్యారెట్ల ధర రూ.51,660 మేర ఉంటోంది. మధురైలో 22 క్యారెట్ల ధర రూ.47,360, 24 క్యారెట్ల ధర రూ.51,660లుగా నమోదైంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.46,750, 24 క్యారెట్ల ధర రూ.51 వేలుగా నమోదైంది.



# వాణిజ్యం

### రిలయన్స్‌తో ఎంఎస్‌టిసి టైఅప్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: ప్రభుత్వ రంగ ఇ-కామర్స్ సేవల సంస్థ ఎంఎస్‌టిసి, ప్రైవేట్ సంస్థలకు కూడా తన సేవలను విస్తరించాలని భావిస్తోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా పవర్, వేదాంత, ఎల్‌అండ్‌టితో టైఅప్ అయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సవాళ్లతోనే ఉంటుందని, వీటిని ఎదుర్కొనేందుకు చురుకైన మార్గాలను అన్వేషించాల్సి ఉంటుందని పేర్కొంది. సమీప భవిష్యత్తులో డిజిటల్‌కు మారిపోవడం కీలకంగా ఉంటుందని, సంస్థ అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషిస్తుందని ఎంఎస్‌టిసి చైర్మన్, ఎండి సురీందర్ కుమార్ గుప్తా 2021-22 వార్షిక నివేదికలో తెలిపారు. దేశంలో ప్రముఖ ఇ-కామర్స్ సంస్థగా అవతరించామని, మరిన్ని విభాగాల్లోకి వ్యాపారాన్ని విస్తరించనున్నట్లు చెప్పారు.

### విజయ డెయిరీ పాల ధర పెంపు

ముంబై, సెప్టెంబరు 5: రోజురోజుకు పాల ధరలు పెరిగిపోతుండగా, తాజాగా విజయ డెయిరీ పాల ధరను కూడా పెంచింది. గేదె, ఆవు పాల ధరలపై లీటరుకు రూ.4 చొప్పున పెంచుతున్నామని బోర్డు ప్రకటించింది. లీటరు టోల్డ్ మిల్క్ ధర రూ.51 నుంచి రూ.55 వరకు పెరిగింది. అర లీటరు పాల ధర రూ.26 నుంచి రూ.28కి చేరింది. ఇక డబుల్ టోల్డ్ మిల్క్ అర లీటరు ధర రూ.24 నుంచి రూ.26కు చేరగా, ఆవు పాలు అర లీటరు ధర రూ.26 నుంచి రూ.28కి చేరింది. డైట్ మిల్క్ ధర రూ.23 నుంచి రూ.25కి చేరినట్లు తెలిపింది. అయితే పాడి రైతులతో సమావేశం నిర్వహించి ఈ ధర పెంపు నిర్ణయం తీసుకోవాలని భావించినా, ఎలాంటి సమావేశం నిర్వహించకుండానే ధరలను పెంచేసింది. ఇక నెలవారీ కార్డులు తీసుకున్న వారికి సెప్టెంబరు 10,13 తేదీల వరకు పాత ధరలే వర్తిస్తాయని డెయిరీ యాజమాన్యం తెలిపింది. అయితే గుట్టుచప్పుడు కాకుండా మూడు రోజుల కిందటనే ధరలు పెంచినట్లు తెలుస్తోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.